అతడు తలవూపి—"నిజమే! మీరు ఆ మనుష్యులని ఏదో సత్కార్యానికి సదుద్దేశ్యంతో తీసికొంటున్నారనే సంగతే నాకు తెలియకపోయినట్లయితే నేను స్వయంగా వెళ్ళి ఆయన పక్షాన మిమ్మల్ని ప్రార్థించేవాణ్ణి" అన్నాడు.

విజయ తలఎత్తిమాత్రం చూసింది. దీన్నిగురించి ఏమీ అనలేదు. మాట్లాడుతూమాట్లాడుతూ యివ్వాళ యిద్దరూ యింకాకొంచెం ఎక్కువ దూరం వెళ్ళారు. ఆ ఒడ్డున కొంతమంది. బాలబాలురుదీక్ష నరేంద్రబాబు యింటివైపు పోతూ కనిపించారు. వాళ్ళల్లో పదిహేనుఏళ్ళనుంచి యాభై ఏళ్ళవయస్సువరకు గలవారువున్నారు. అతడు వారినిచూపుతూ-"వాళ్ళెక్కడికివెడుతూన్నారో తెలుసా? నరేంద్రబాబు స్కూల్లోచదువుకునేందుకు వెడుతున్నారు."

విజయ ఆశ్చర్యపడి—"ఇదికూడా చేస్తూన్నారా? ఎవరిదగ్గిర్నుంచీ ఏమీతీసికోరనుకుంటా! ఎందుకని?"

అతడునవ్వి—"బాగానే కనిపెట్టారు. పనికిమాలినవారు ఏ విషయాన్నీ దాచుకోలేరు!"

తరువాత యింకనూ గంభీరంగా—"మనదేశంలో నిజమైన రైతులు లేరంటాడు నరేంద్రుడు. ఇక్కడ వారికి వ్యవసాయం చేయటం తెలియదు, అందువల్ల ఈ అమాయిక రైతులు వేళా—పాళా లేకుండా రెండుసార్లుదున్ని, విత్తులునాటి, ఆకాశంవైపు నోరుతెరచుకొనిచూస్తూ కూచుంటారు. దీన్నే వ్యవసాయమంటాని ఎవరూఅనరు—ఇదిలాటరీలాటిది. ఏపొలంలో ఎప్పుడు ఏమువెయ్యాలో, దేన్ని ఎరువంటారో. నిజంగా వ్యవసాయమంటె ఏమిటో—వీరికి ఏమాత్రంకూడా తెలియదు. విదేశాల్లో డాక్టరీతోపాటు వ్యవసాయ శాస్త్రాన్నికూడా అతడు చదివాడు. ఏదోలెండి. ఒకరోజున ఆయన స్కూలును చూద్దాం? అక్కడ మైదానంలో చెట్లకింద తండ్రులూ—తాతలు మనుమళ్ళూ అంతా కూచొని చదువుకొంటూ వుంటారు!"

విజయకు అప్పటికప్పుడే వెళదామనిపించింది. కాని ఉత్సాహాన్ని అణచివేసుకొని—"వద్దులెద్దు" అనుకుంది. కాని మళ్ళా—"ఇంత పెద్ద యిల్లుంచుకొని చెట్లక్రింద ఎందుకు పాఠశాల పెడుతున్నారు?" అంది.

అతడు—"ఇలాంటివిద్యను నోటితో కేవలం పుస్తకం చదివిగాని వల్లించిగాని నేర్చుకొనేందుకు వీలుకాదు. వాళ్ళకి చేత్తో చేసిచూపించి, ఇలా చేస్తే పంట మూడు....నాలుగు రెట్లు ఎక్కువ పండుతుందని తెలియజెప్పాలి. ఇందుకని స్థలంకావాలి. వ్యవసాయంచేసి చూపించి, వారికి బోధించాలి. దేవుడిమీద భారంవేసి ఆకాశంవేపుచూస్తూ కూర్చోటం వెర్రితనమని నోటితో చెప్పినంతమాత్రాన లాభంలేదు. ఈకారణాంవల్లనే ఆయన చెట్లక్రిందనే పాఠశాల నడుపుతున్నాడు. ఆయనస్వంతంతాలూకు పొలంలో పండించిన పంట ఒక్కసారి చూశారంటే మీరు ఆశ్చర్యపోతారు. యింకా ప్రొద్దుంది—పదండి—ఇక్కడికి దగ్గరే" అన్నాడు.

విజయయొక్క ముఖభావం క్రమంగా గంభీరంగానూ, కఠినంగానూ అవుతోంది. అందువల్ల ఆమె—"ఇవ్వాళకు పోనివ్వండి" అంది. అతడు—"సరే పోనీలెండి. కొంచెందూరం మిమ్మల్ని పంపిస్తా" అని ఆమెవెంట నడవసాగాడు. అయిదారు—నిమిషాలవరకూ విజయ ఏమీ మాట్లాడలేదు. ఆమెకు లోలోపల సిగ్గువేసింది. ఎందుకు సిగ్గనిపించిందో ఎంతఆలోచించినా ఆమెకు అర్థంకాలేదు. అతడు మళ్ళా మీరైనా అయింటిని, ఏదో ధర్మకార్యానికే తీసుకొంటూన్నారు. అది అలాంటి ధర్మకార్యానికే ఎలాగూ వుపయోగపడుతోంది. అలాంటప్పుడు అస్థలాన్ని వదిలిపెడితే మట్టుకు ముంచుకుపోయేదేముంది? ఏమంటారు!

విజయ చిరునవ్వునవ్వి, గంభీరంగా—"ఇలాంటిగేందుకు ఆయన మీకేమన్నా అధికారం యిచ్చారా?"

ఇలా అని, విజయ తనుకొలకుల్లోనించి అతడివంక చూచింది. ఆసమయాన అతడు అంతులేకుండా నవ్వుతూ వున్నాడు.

అతడు—"ఆ అధికారం యిచ్చేదీకాదు పుచ్చుకునేదికాదు. మంచి పనికి భగవంతుడు ఇష్టతోనే అధికారం యిస్తాడు. యిలాంటిఅధికారాన్ని

ఒకణ్ణి యాచించి తీసుకోవలసిన పనిలేదు. మీరు కష్టంగాపోయిన ఈయాచ నవల్ల లాభంపొందేవారు నేనా? అందాం కాదు. అండలేని రైతులు. మన శాస్త్రాల్లో దరిద్రుడు భగవంతుని ఒక విశేషరూపమని వుంది. వారికి సేవచేసే అధికారం అందరికీవుంది. ఆఅధికారాన్ని నరేంద్రుడి దగ్గర నుంచి తీసుకోవలసిన అవసరం ఏమిటో మీరే చెప్పండి!" అని నవ్వ సాగాడు.

విజయ నడుస్తూ—నవ్వుస్తూ — కానీ, మనస్నేహితుడు యీపని కోసమే అక్కడ వుండలేదుగా!"

అతడు—"మరే, ఆపనంతా నాకు వప్పగించి పోవచ్చు." విజ యకు చిరునవ్వు వసాగింది. దానిని పెదవులతో అణగించి, గంభీరంగా- "నేనుకూడా యిలాగా అనుకున్నా"

"అలాగే అనుకోవాలి. పూర్వకాలంలో యీపనంతట్నీ జమీం దార్లు చేస్తూ వుండేవాడు, వారికి బ్రహ్మోత్తరం యివ్వాల్సి వచ్చేది యిప్పుడు ఆపని చేయ్యకపోగా అశయ్యాత్రం మానలేదు. అందువల్లనే ఎవ రైనా ఒకటి—అర యకరాల్ని కాజెయ్యాలని అనుకొంటే. జమీందార్లు పూర్వసంప్రదాయం వెంటనే కనుక్కో గలుగుతున్నారు."

ఇలా అని అతడు నవ్వసాగాడు. విజయకూడా అతనితోపాటు నవ్వాలనుకుంది; కానీ నవ్వలేకపోయింది. ఆ జగడి యీపరిహాసపు మాటలు ఆమె హృదయంలో సూదుల్లాగ గ్రుచ్చుకొని బాధించాయి. కొంచెం దూరంవరకు మాట్లాడకుండానే నడిచి, ఒకసారిగా—"మీరు మీస్నేహితుడికి ఆశ్రయంయివ్వలేరా?

అతడు "నేనిక్కడవుండను. ఒక నాలుగురోజుల్లో నేనక్కడ నుంచి వెళ్ళిపోవలసి వచ్చేలావుంది."

విజయ లోలోపల ఉలికిపడింది. ఆమె —"మీయిల్లు ఇక్కడ వుందిగాబట్టి తరుచు యిక్కడికి రావలసిన పని వుంటుందనుకుంటా?"

అతడు తలవూపి —" నేనికరావలసినపని వుండకపోవచ్చు."
విజయహృదయం కల్లోలపడ్డది. దీన్నిగురించియింకా ప్రశ్నించడం బాగుం డదనుకొంంది. అయినా, తన మనోభావాన్ని అణచివేసుకోలేకపోయింది. అందువల్ల నెమ్మదిగా "మీయింటివ్యవహారాలు చక్కబెట్టేందుకు యిక్కడ ఎవరన్నా వుంటారుగా: కానీ—"

అతనునవ్వి—"అలాంటివారు ఎవరూలేరు"

విజయ—"మీతల్లి—దండ్రులు—"

అతడు—"నాకు తల్లీ—తండ్రీ తోబుట్టువులూ ఎవరూలేరు. ఇదిగో మీ యింటిదగ్గరకు వచ్చేశాము. నమస్కారములు. ఇక వెడతాను." అని వెళ్ళేందుకు సిద్ధమయాడు. విజయ అతనివైపు తలఎత్తి చూడలేక పోయింది. అయినప్పటికీ కోమలమైన మందస్వరంతో— "లోపలికి రాకూడదూ? అంది.

అతడు—"లేదు, వెళ్ళేప్పటికే చీకటిపడుతుంది: నమస్కారము"
విజయ చేతులుఎత్తి ప్రతినమస్కారంచేసి సంకోచిస్తూ మెల్లగా —"ఒకసారి రాసవిహారిబాబుదగ్గరకు వెళ్ళమని మీ స్నేహితుడితో చెప్పగూడదూ?"

అతడు ఆశ్చర్యపడి—"ఆయనదగ్గరకెందుకు?"

విజయ—"మా వ్యవహారం అంతా ఆయనేగా చూస్తున్నది:"

అతడు—"ఆ సంగతి తెలుసు. ఆయన దగ్గరకు వెళ్ళమనటంలో మీ వుద్దేశ్యం ఏమిటి?"

విజయ దీనికి ఏమీ జవాబు చెప్పలేకపోయింది. అతడు క్షణంసేపు నిలబడి, జవాబుకు ఎదురుచూసినట్లు తోస్తుంది. కొంచెంఆగి— "ఇంటికి వెళ్ళేప్పటికి చీకటి పడుతుంది: ఇకవెడతాను" అని త్వరత్వరగా అడుగులు ముందుకు వేశాడు.

6

విజయ ఇంటిని ఆనుకొనివున్న తోటయొక్క యీవలిభాగం బాగా పెద్దది. ఎత్తైన మామిడిచెట్లు, పనసచెట్లపైన చీకటి బాగా ఆవరించి దట్టం కాసాగుతోంది. వృద్ధదర్వాను—"అమ్మా; అటుతిరిగి సింహద్వారంగుండా పోతే బాగుంటుంది" అన్నాడు.

ఆసమయాన విజయ యిలాటి విషయాలను గురించి ఆలోచించే స్థితిలో లేదు. 'వద్దులే' అనిమాత్రం అని, ఆచీకటిలోనే తోటమధ్యనుంచే, యింటికి వెళ్ళేందుకు బయలుదేరింది. ఆవిణ్ణి యింతసేపటినుంచీ రెండు సంగతులు బాధిస్తున్నాయి. అందులో ఒకటి, గౌరవకుటుంబంలో వారికి తగినది కాకపోవడంవల్లనూ, స్త్రీజాతికి అవమానకరమైందికావడంవల్లనూ ఆమనిషి పేరన్నా అడగలేకపోయింది. రెండవది, "రెన్నాళ్ళయాక అతను ఎక్కడికి వెళతాడు?" అని. ఈప్రశ్న కొన్ని వందలసార్లు నాలుక చివరికి వచ్చినప్పటికీ, సిగ్గువల్ల అడగలేకపోయింది. అదీగాక మరొక విషయం అతనికి సంబంధించింది ఆమెను ఆకర్షించింది. అతడు ఎవరన్నాకానీ, బాగా చదువుకొన్నవాడు, పల్లెటూళ్ళో పుట్టినప్పటికీ గౌరవకుటుంబానికి చెందిన పరాయిస్త్రీతో నిస్సంకోచంగా మాట్లాడే అలవాటువుంది. బ్రహ్మసమాజికుడు కాకపోయినప్పటికీ, యితనికి ఇలాటి శిక్షణ ఎలా, ఎక్కడ లభించింది—అనే ఆలోచనలో విజయ ఇంట్లో అడుగుపెట్టిందో లేదో, పరేశుడితల్లివచ్చి, విలాసబాబు చాలాసేపటికిందనేవచ్చి మీకోసం ఎదురు చూస్తూ బయట కూర్చున్నాడు—అంది. యీమాట వినేప్పటికి విజయకు చిరాకు పుట్టింది. ఇతడు (విలాసుడు) ఆరోజున పోట్లాడిపోయాడు, అప్పటికి ఇప్పుడే రావడం. ఇతడు ఇప్పుడు ఎందుకు వచ్చాడో, ఆమెకు బోధపడలేదు. కానీ, తనమనస్సులో యిప్పటివరకూ నిలచివున్నమనిషిని, యీవిలాసుణ్ణి ఇద్దర్నీ ఒక్కసారి పోల్చిచూచుకొని, వీరిద్దరికీ భూమ్యాకాశాలంత తేడావుందని నిశ్చయించేసుకొంది. విజయ మెల్లగా—"నేను యింటికి వచ్చానన్నసంగతి ఆయనకు చెప్పావా?"

"లేదుతల్లీ! ఇప్పుడే పరేశుణ్ణిపంపి, ఆయనతో చెప్పమనిచెపుతా" అంది పరేశుడితల్లి.

విజయ—"టీ కావాలేమో ఎవరన్నా అడిగారా?"

ప. త—"అడక్కపోవటమేమితల్లీ: అడిగాను. మీరువచ్చాక మీతో కలిసి త్రాగుతానన్నారు."

ముందుముందు విలాసబాబు యీ యింటికి యజమాని అవుతాడనే అభిప్రాయంతో, అందరూ అతణ్ణి చాలాగౌరవంగా చూస్తూవుండేవారు. విజయ ఏమీఅనకుండా పైనవున్న తనగదిలోకి వెళ్ళింది.

షుమారు యిరవై నిమిషాలయాక క్రిందికివచ్చి తలుపుతీసివున్న ఒక గుమ్మంలోనుంచి, విలాసుడు దీపందగ్గర టేబులువైపుకు వంగి ఏవోకాగితాలను చూస్తూవుండటాన్ని చూసింది. విజయ కాళ్ళచప్పుడువిని తల పైకెత్తి ఒకచిన్న నమస్కారంచేసి ఒక్కసారిగా గంభీరంగా కూచున్నాడు. తరువాత—"నాకు కోపంవచ్చి యిన్నాళ్ళనుంచీ రాలేదనుకుంటున్నారని అనుకుంటా. నేను నిజంగా ఒకవేళ కోపంతెచ్చుకొన్నప్పటికీ, అది అన్యాయంకాదని ఋజువు చేసేందుకే యివ్వాళవచ్చా" అన్నాడు.

విలాసుడు యిప్పటివరకూ యజమానురాలితో మాట్లాడినరీతిగా 'తమర'ని సంబోధిస్తూవుండేవాడు. కాని యివ్వాళ అకస్మికంగా 'మీరు' అని సంబోధించాడు. దీనికి కారణంఏమిటో తెలియక పోయినప్పటికీ విజయ ముఖాన్నిచూస్తే పై విధంగాసంబోధించటం ఆమెకు ఏమీ అనందాన్ని కలిగించలేదని తోచకమానదు. పైగా పై ప్రశ్నకు జవాబుకూడా ఏమీయివ్వలేదు. విలాసుడికి కొంచెందూరంగా వుండేలాగా ఒకకుర్చీని లాక్కొని దానిమీదకూర్చుంది. విలాసుడు యీ ధ్యాసేలేకుండా—"నేను యిప్పుడే కలకత్తానుంచి వచ్చాను. ఇంతవరకు మా నాన్నగారినైనా కలుసుకోలేదు. మీరు యిలా మెదలకుండా కూర్చోగలరు. కానీ, నేను కూర్చోలేను, బాధ్యతఅంతా నా నెత్తినవుంది. ఒకపెద్ద బాధ్యతను నెత్తి

మీద పెట్టుకొని దాన్ని నెరవేర్చకుండా వూరికే నేనుకూర్చోలేను. మన బ్రాహ్మ మందిర ప్రతిష్ఠ యీ ఎండాకాలపు సెలవుల్లో పూర్తికావాలి. కావలసిన ఏర్పాటులు అన్నీ చేసుకువచ్చాను. రావలసినవారికి ఆహ్వానాలు కూడా పంపించాను. నిన్నరోజంతా తిరుగుతూనేవున్నా. ఆపనులన్నీ అయాయి. ఆహ్వానాలు వెళ్ళినవారిపేర్లు ఒక కాగితంమీద వ్రాశాచూడండి"

అనిచెప్పి సంతోషంతో ఒకసారి దీర్ఘంగా శ్వాసించి తన ఎదుట వున్న కాగితాన్ని విజయవైపుగా ముందుకుజరిపి కుర్చీని అనుకొని కూర్చున్నాడు.

అప్పటికీ విజయ ఏమీఅనలేదు. ఆహ్వానితుల పేర్లు వినాలనే వుత్సాహాన్నికూడా చూపలేదు. ఎలాకూర్చుందో అలాగేవుంది. ఇంత సేపటివరకూ విజయ ఏమీ జవాబివ్వకపోవటంవల్ల విలాసుడు—"ఏమం టారు?" అనిఅన్నాడు.

విజయ నెమ్మదిగా—"మీరు ఆహ్వానాలు పంపినవారికి ఏమని చెప్పాలా అని ఆలోచిస్తున్నా."

"అంటే?"

"మందిర స్థాపన విషయమై యింతవరకు నేనేమీ నిర్ణయం చేసుకోలేదు."

విలాసుడు ఆశ్చర్యపోయి కుర్చీలో తిన్నగాకూర్చున్నాడు. కొంచెం సేపటివరకు తీవ్రంగా విజయముఖంవేపుచూసి—"ఇదేమిటి? ఈ సెల వుల్లోకాకపోతే మళ్ళా యింకెప్పుడన్నా తొందరగా చెయ్యగలమా? మీకు తీరికవున్నప్పుడల్లా వచ్చి బాధించేందుకు, వాళ్ళేం మీదైతులుకారు! నిర్ణయంచేసుకోలేదు—అనటంలో మీ భావంఏమిటి?"

కోపంవల్ల విలాసుని రెండుకళ్ళూ నిప్పుకణాల్లాగ మండసాగాయి! విజయ చాలాసేపటివరకు ఏమీ జవాబుచెప్పకన్నే తలవంచుకొని కూర్చొని తరువాత నెమ్మదిగా—"ఈ పనిని ఇక్కడ యింత అట్టహాసంగా చెయ్యాల్సిన అవసరంలేదని నాకుతోస్తోంది."

విలాసుడు రెండుకళ్ళనూ ఆశ్చర్యంతో విస్ఫారించి మొదర్చి— అట్టహాసం! అట్టహాసంచెయ్యాలని నేనేమీ చెప్పలేదు! శాంతుడు, గంభీరుడు అయిన ఆదేవుడికార్యాన్ని అట్టహాసంలేకుండా చెయ్యాలనే జ్ఞానం నాకూడావుంది. దీనికోసం మీరేమీ విచారపడనక్కరలేదు.

విజయ అదేవిధంగా కోమలస్వరంతో—"ఇక్కడ బ్రాహ్మ మందిర స్థాపనచెయ్యటంవల్ల ప్రయోజనం ఏమీ కనిపించటంలేదు." అందువల్ల మందిరస్థాపన జరగదు.

ఈమాట వినేప్పటికే విలాసుడి నోటివెంట మొదట్లోమాటే రాలేదు. తరువాత—"మీరు నిజంగా బ్రహ్మసమాజిస్టులు అవునా కాదా?"

ఆ తీవ్రప్రశ్నకు విజయ ఉలికిపడి తలఎత్తి అతడివైపు చూసింది. కాని క్షణంసేపటిలోనే తెలివితెచ్చుకొని, పోనివ్వండి, ఇప్పటికి మీరు యింటికి వెళ్ళిరండి; తరువాత ప్రశాంతంగా మాట్లాడుకోవచ్చు

అని చెప్పి లేవబోయింది. ఇంతలో నౌకరు టీ తేవటంవల్ల మళ్లీ కూచుంది. విలాసుడిదృష్టి అటుపోనేలేదు. బ్రహ్మసమాజికుడు అయినప్పటికీ అతడికి పరువు—మర్యాద కలిగి ప్రవర్తించటం తెలియదు. అందువల్ల నౌకరుఎదుటనే నిష్ఠురంగా—"అయితేమేము మీ సంబంధాన్ని ఒక్కసారిగా వదిలిపెట్టేస్తామన్న సంగతి తెలుసా?" అన్నాడు.

విజయ ఏమీ అనకుండా టీ కలుపుతోంది, జవాబివ్వలేదు నౌకరు వెళ్ళిపోయాక మెల్లగా—"దీన్నిగురించి బాబాయిగారితో మాట్లాడుతాను మీతోకాదు"

అని చెప్పి ఒకకప్పులో టీపోసి విలాసుడిముందు పెట్టింది. విలాసుడు టీని తాకనైనాలేదు. తనమొదటిమాటనే రెట్టించి—"మీరూ మేమూ సంబంధాలు తెంచివేసుకుంటే ఏమౌతుందో తెలుసా?"

విజయ—"తెలియదు. ఏమన్నా కానివ్వండి మీ బాధ్యతఅంటే మీకింత శ్రద్ధవున్నప్పుడు నాకు యిష్టంలేకుండా ఎవరినో ఎందుకు ఆహ్వానించాలి? అలాచేసి అవమానంకలిగించే బాధ్యతంతా మీ నెత్తినే పెట్టు

కొన్నందుకు దానిబరువుకూడా మీరే మొయ్యాలి. అందులో ఏమాత్రం కూడా నాకు జవాబుదారీలేదు. నన్ను బలవంత పెట్టనూవద్దు."

విలాసుడు రెండుకళ్ళతోనూ మిర్రిమిర్రిచూస్తూ బిగ్గరగా—"నాకు కావలసిందిపని, అదే చేస్తాను, అటులకావు జ్ఞాపకముంచుకోండి"

విజయ స్వభావసిద్ధమైన శాంతస్వరంతో—"మంచిది. మరివి పోనులెండి"

ఈ జవాబులో దాగివున్న అంతరార్థం విలాసుణ్ణి వెఱ్ఱివాణ్ణిగా చేసింది. దానితో అరుస్తూ—"సరే, మీరుమరిచిపోకుండా వుండేపనే చేసి చూసిస్తాను.

విజయ దీనికి ఏమీ జవాబివ్వలేదు. ఆమె మెదలకుండా టీ కప్పులో చెంచాపెట్టి కలుపుతోంది. ఆమె ఏమీ అనకపోవటంచూసి, విలాసుడు కూడా కొంచెంపేపు మౌనంవహించి తరువాత కొంచెం తెలివితెచ్చుకొని జాగ్రత్తగా—"అయితే మరి అంతపెద్దయిల్లు యింకెందుకు పనికి వస్తుంది? దాన్నలా ఖాళీగా ఎలావదిలిపెడతాము!"

ఇప్పుడు విజయ తలఎత్తి అతనివైపుచూసి "కాదు ఆ యింటిని తీసికొనే విషయమే యింకాతేలలేదు."

ఈ జవాబువిని విలాసుడు తన్నుతానే మరచిపోయాడు. నేలమీద కాళ్ళనులాస్తూ, అరుస్తూ—"అయిపోయింది. వందసార్లు అయిపోయింది! సమాజంలో పేరుప్రతిష్ఠలుగల పెద్దల్ని పిలిచి వారిని అవమానించలేను; ఆయిల్లు మనకు కావలసిందే. ఆయింటిని తీసుకుతీరాలి. తీసుకుతీరుతాను. అని ఆమెజవాబుకుకూడా ఎదురుచూడకుండా తొందరతొందరగా వెళ్ళిపోయాడు.

7

ఆరోజునుంచీ విజయ, ఆయువకుడు, తాను వెళ్ళిపోయేలోగా తన స్నేహితుణ్ణి వెంటబెట్టుకొనివచ్చి, తనను ఒత్తిడిచేస్తాడని అనుకుంటూ

వుంది. ఇన్నిరోజులనుంచి నరేంద్రుడి విషయమే ఆమెమనస్సున మెలగుతోంది. అతడితో మాట్లాడినమాటలన్నీ ఆమె హృదయాన్ని అంటిపెట్టుకుని వున్నాయి ఒక్కమాటనుకూడా ఆమె మరిచిపోలేదు. రాత్రింబవళ్లు అతడితో తనకు జరిగిన సంభాషణలను తర్క—వితర్కాలు చేసి యోచిస్తూ వుండేది— ఎప్పుడన్నా, ఏమాటన్నా—నరేంద్రుడు తనదగ్గరకు వచ్చినా ఏమీ లాభంవుండదనే అర్థంయిచ్చే మాటలు అన్నాడా-అని అనుకుంది. అనలేదనే ధైర్యంకలిగింది. నరేంద్రుడి తండ్రి, తనతండ్రికి స్నేహితుడని చెప్పాననికూడా జ్ఞప్తికివచ్చింది. అంతేగాదు—కొన్నాళ్ళుగడువు తీసికొని ఋణంతీర్చేశక్తి అతడికివుందా? అనికూడా అడిగింది. ఇలాగా తన ఆస్తిఅంతా పోయేటప్పుడు యీ మాత్రపు అండగొరికితే ఎవరన్నా పోగొట్టుకుంటారా? ఏమీ లాభంలేకపోయినా, అయినవాళ్ళు నలుగురూ యింకొకసారి ప్రయత్నంచేసి చూడమని చెప్తారు! ఈ నరేంద్రుడి స్నేహితుడు విచిత్రమైన వాడిలా కనిపిస్తున్నాడే!

నది ఒడ్డున దారిలో అయువకుడు కలిసికోలేదు. ప్రతిరోజూ పొద్దుటి నుంచి సాయంత్రంవరకు అతడు "ఇవ్వాళ తప్పకవచ్చి కలుసుకుంటా" డనే ఆశతో వుంటూవుంది. కాని రోజులు గడచిపోతున్నాయి. ఆ యువకుడూ రాలేదు. అతడిమిత్రుడు నరేంద్రుడూ రాలేదు.

రాసవిహారి కలుసుకొన్నప్పటికీ, విజయకూ తన కొడుకుకూ జరిగిన సంఘటనసంగతే తెలియదన్నట్లుగా నటించాడు. అంతేగాక మందిర ప్రతిష్ఠాపనకై తాముచేసిన సంకల్పం నెరవేరిపోయిందన్నట్లే కనిపించాడు అతడు యీ ప్రస్తావనే తేనందువల్ల విజయ స్వయంగా యీ ప్రస్తావన తెచ్చేందుకు సంకోచించింది. మార్గశిరం గడిచింది. పుష్యమాసంలో శుక్లపాడ్యమి వచ్చింది. సరిగ్గా ఆరోజునే తండ్రీ, కొడుకూ—యిద్దరూ కలిసివచ్చారు. రాసవిహారి—"అమ్మాయీ యిక ఎక్కువగడువు లేదు. ఈలోగా అంతా తయారుకావాలి అన్నాడు."

విజయకు విలాసుడు ఆశ్చర్యంవేసి—"అతడు యిల్లుఖాళీచేసి వెళ్ళాక ఆలోచిస్తాను" అంది. విలాసుడు తానినవ్వును తెచ్చుకొని

నవ్వాడు. అతడితండ్రి—"ఎవరినిగురించి? జగదీశుడికొడుకేనా? విన్నే వెళ్ళిపోయాడు."

ఈ వార్త బాణంవలె విజయహృదయానికి నాటిబాధ కలిగించింది. వెంటనే తన యీ మనోవేదనను ఎవరన్నా తెలిసికొంటిరేమోనని ముఖాన్ని యింకొకవైపుకు త్రిప్పింది. కొంచెంసేపటివరకు అలానేవుంది మామూలుస్థితిలోనికివచ్చి, రాసవిహారితో — "సామానుఅంతా తీసుకు పోయాడా?" విలాసుడు వెనకనుంచి వ్యంగ్యంతో కూడుకొన్న నవ్వునవ్వి "నా పూ సేపుంది. ఒక మూడుకాళ్ళమంచంవుంది—అంతే! దానిమీదే పడు కుంటున్నాడుకాబోలు. నేనుదాన్ని బయటికిలాగి చెట్టుకింద పారేశాను. ఇష్టమైతే తీసుకువెడతాడు—లేకపోతే లేదు, మనదేంపోయింది" అన్నాడు.

విజయ వూరుకుంది. ఆవిడ ముఖంమీద వేదనాచిహ్నాలు కని పించాయి. ఇదిచూచి రాసవిహారి—"నీలోవున్న లోటు యిదే విలాసూ! మానవుడు ఎంతటి అపరాధిఅయినా కానీ, భగవంతుడు అతడికి ఎలాంటి శిక్షన్నావెయ్యనీ మానవుడు ఆ వ్యక్తితోపాటు దుఃఖంలో దుఃఖించి, జాలి కలిగివుండటం విధి. ఇదే మన కర్తవ్యం. నీకు అతడివిషయమై బాధలేదని నేను అనను. బయటకుకూడా ఆబాధకనిపించేలా వుండాలి. జగదీశుడి కొడుకును నువ్వుకలుసుకున్నావా? ఒక్కసారి నన్ను కలుసుకోమని ఎందుకు చెప్పలేదు? ఏదో—విలాసుడు తండ్రిమాట పూర్తికానివ్వలేదు; తండ్రిచేసిన సౌంజ్ఞనూ వ్యర్ధంచేశాడు. పైగా ఏవగింపుతో —"ఆయన్ని కలుసుకొని బ్రతిమాలి యింటికి తీసుకొచ్చేపనితప్ప నాకింకేమిపనివుంది! మీరు చేప్పేదానికి దారీతెన్నూలేదు నేనువెళ్ళేసరికే ఆయన పెట్టె-గిట్టె అన్నీ సర్దుకుని దయచేశాడు. విదేశం వెళ్ళొచ్చిన డాక్టరు! ఎందుకూ కొరగానివాడు!—"

విలాసుడు యిలా యింకాయింకా ఏవేవో దూషణవాక్యాలు మాట్లాడుతూ వున్నాడు. కాని రాసవిహారి విజయముఖభావాన్ని ఓర కంటితోచూస్తూ ఆమెకు కష్టంగా వుండటాన్ని కనిపెట్టి కోపంగా—

"వూరుకో విలాస్, ఇలా మాట్లాడటాన్ని నేను వొప్పుకోను. ఇకనైనా సిగ్గు తెచ్చుకో, పశ్చాత్తాపపడు"

విలాసుడు ఏమాత్రమూ సిగ్గుపడకుండా పశ్చాత్తాపపడకుండా— "ఎందుకేం? పరాయివాళ్ళతోపాటు దుఃఖపడమనీ, పరాయివాళ్ళకష్టాలను తొలగించమనీ నాకెవరూ నేర్పలేదు. ఇంట్లోకివచ్చి నన్ను అవమానం చేస్తే, ఆపొగరుబోతును నేను వూరికే వొదిలిపెడతానా? అంతటి చవటను కాదు."

విలాసుడి యీ జవాబు విజయకు, రాసవిహారికీ యిద్దరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. దానిపై రాసవిహారి— "ఇంట్లోకివచ్చి ఎవరు అవమానపరచారు? ఎవరిసంగతి చెప్తున్నావు?"

విలాసుడు గాంభీర్యాన్ని తెచ్చుకొని— "జగదీశబాబు కొడుకు సంగతే; ఇక్కడే కూర్చొని ఒకరోజున వాడు నన్ను అవమానపరిచాడు. అప్పటివరకూ నేను అతణ్ణి ఎరగను. (విజయను చూపిస్తూ) ఈమెవల్లనే అతడు నన్నంత అవమానపరిచాడు. మీకీ సంగతి తెలుసా?"

విజయ ఉలికిపడి, ముఖము త్రిప్పి విలాసుడివేపు చూసింది; అది కనిపెట్టి విలాసుడు ఆమెను వుద్దేశించి—"ఆరోజున పూర్ణబాబు మేనల్లుడినని చెప్పుకొని నన్నుకూడా అవమానపరచినవాడు ఎవరనుకున్నావు? అతడే నరేంద్రుడు! ఆ సమయాన వాడు తన పూర్తి పేరు నిజంగా చెపితే తెలిసేది వాడిపని! దగాఖోరు, ఫుండాఖోరు—!"

అని విలాసుడూ, అతడి తండ్రీ ఆశ్చర్యంతో చూశారు. విజయ ముఖం క్షణంసేపు వేదనవల్ల పాలిపోయింది.

8

ఎండాకాలపు సెలవులు యింక [illegible]లేదు. ఆ [illegible] రాసబిహారీబాబు యింటిని బాగుచేయిస్తున్నారు. పెద్ద హాలుకి [illegible], గదులూ మొదలైనవి కలకత్తానుంచి వచ్చే అతిథుల [illegible] దిద్దబడుతున్నాయి. విలాసబాబే [illegible] అంతా చూస్తున్నాడు. ఇకప

సామాన్య అతిథులు కూడా చాలామంది వచ్చేవాళ్ళున్నారు. విలాసబాబు ఆప్త మిత్రులంతా వనవిహారి యింట్లోనూ, తదితరులంతా విజయ అతిథ్యంలోనూ, వుండేందుకు నిశ్చయం జరిగింది. స్త్రీలెవరన్నా వస్తే, వారు కూడా యిక్కడే వుంటారు. స్త్రీలకు కూడా అనుకూలంగా వుండేలాగునే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఆ రోజు విజయ స్నానం చేసిన తర్వాత మేడకిందికి కూర్చునే గదిలోకి పోయేటప్పుడు ముంగిలిలో ఒక మూల నుంచొనివున్న పరేశుణ్ణీ, అతని తల్లిని విజయ చూసింది. పరేశుడు ఒక చేత్తో తల్లి కొంగున కట్టివున్న ఏదో ఫలహారపు వస్తువును కొరుక్కొని-కొరుక్కొని తింటున్నాడు; రెండో చేత్తో, కట్టివేసివున్న ఆవుమెడను నిమురుతూ ఏదో చెప్పలేని ఆనందాన్ని అనుభవిస్తున్నాడు. ఆవుకూడా సుఖంగా వుండటం వల్ల కళ్ళుమూసి ఆనందిస్తోన్నది.

రెండు విరుద్ధజాతులకు చెందిన యీ రెండు ప్రాణుల మైత్రిని విజయ మనస్సులో కరుడుకట్టివున్న వేదనం గల సంయోగంతో పోల్చి చెప్పటం చాలా కష్టం కాదు. ఆ విధంగా చూస్తూవుండగా విజయ కళ్ళు కన్నీటితో నిండిపోయాయి; ఈ సంగతి ఆమె జ్ఞప్తికి రాలేదు. విజయకు యీ పిల్లవాడంటే దయ ఎక్కువ. అందువల్ల కళ్ళుతుడుచుకొని, కుర్రవాణ్ణి దగ్గరకు పిలచి ప్రేమతో—"ఏరా పరేశూ, మీ అమ్మ కొనిపెట్టిందా యీ ధోవతి? ఛీ—ఇదేం అంచురా?" అంది.

పరేశుడు తలవంచి కనుకొలకుల్లో నుంచి చూసి, లోలోపల తన పంచె అంచునూ, విజయ చీరె అంచునూ రెండింటినీ దగ్గరకు చేర్చి చూసి చాలా వ్యధపడ్డాడు. అది కనిపెట్టి విజయ తన చీరె అంచును చూపించి—"నీ పంచెకు కూడా యిలాటి అంచువుంటే బాగుంటుంది కాదు పరేశ్?" అంది. పరేశుడు వెంటనే ఒప్పుకుంటూ—"మా అమ్మకు మంచిది కొనటం చేతకాదు" విజయ—"సరేలే. ఇలాంటి పంచె ఒకటి కొని పెడతాలే, మరి నువ్వు—"

మరి—గిరీశోపుంటే అర్థం పరేశుకికి తెలియును. అందుకని వెంటనే సిగ్గూ—నవ్వూ కలిసిన గొంతుతో—"ఎప్పుడుకొని పెడతారు?"

"కొందరంగానే; మరి నే నొక మాట చెపుతా వింటావా?" "ఏమిటి?"

విజయ కొంచెం ఆలోచించి— "మీ అమ్మకీగానీ, యింకెవరికన్నా గానీ యీ సంగతి చెప్పావంటే. మరి కొనిపెట్టను."

పరేశుడు తలవూపి— "అమ్మకి ఎలా తెలుస్తుంది? చెప్పండి మరి వింటా,"

"దిబ్బ వీధి యెరుగుదువా?"

"ఆఁ తెలుసు, అక్కడ దగ్గర. సీతారామయ్యగారింటి పట్టుకునేందుకు రోజూ వెళుతూవుంటా."

"అక్కడ ఒక పెద్ద ఎర్రమేడయిల్లుంది: ఆ యిల్లెవరిదో తెలుసా?

"తెలుసు. బ్రాహ్మణయిల్లు అదిగో, ముందరి వీధి మెట్లిప్పుడూ పడిపోయింది. గోవిందు అక్కడే మిఠాయి దుకాణం పెడతాడు. దానికి దగ్గరగానే వుంటుంది అది. గోవిందు ఏమంటాడో తెలుసా అమ్మా? తానీకి అయిదు గుండాలు (ఒకరకం మిఠాయి) యిస్తాడు. అదిగానీకి రెండే యిస్తాడు. ఒక్కసారిగా చాలా డబ్బు తెస్తే నాకి అయిదున్నర చొప్పున యిస్తానంటాడు!"

"రెండు కొన్న తాసులు (తీపి తినుబండారం) తెస్తావూ?"

"ఆ! తెస్తా. ఒక చేతిలో అయిదున్నర బతాసులు పట్టుకొని, తక్కిన అయిదున్నరా రెండో చేతిలో పెట్టమంటాను: ఇచ్చాక, అప్పుడు —అమ్మగారు రెండు కొనడు యివ్వమన్నారంటా—ఏం? అప్పుడు అర్ధణా అతడికి యిస్తా—సరేనా? విజయనవ్వి—అవును, అప్పుడే డబ్బు లియ్య. దానితోపాటు గోవిందుణ్ణి, ఆయింట్లోవుంటే నరేంద్రబాబు ఎక్కడికి వెళ్ళారో కూడా అడుగు! తెలిసిందా? మరి సరిగా కనుక్కొవస్తావా? ఈ పని చేస్తే?"—పరేశుడు తలవూపుతూ—"సరే తెస్తా. డబ్బులివ్వండి. పరుగెత్తుకు వెళ్ళొస్తా"

"నేను కనుక్కోమనిన సంగతో?"

"అదికూడా కనుక్కొని వస్తా"

"బతాసులు చేతులోకి వచ్చేప్పటికి మరిచిపోవుగదా ?"

పరేశుడు చెయ్యిజాపి— "డబ్బులిద్దూ. ఇప్పుడే తెస్తా. మరిచి పోను."

"మీ అమ్మ పిలిచి ఎక్కడికి వెళ్ళావంటే, ఏమంటావు?"

పరేశుడు మహా తెలివిగలవాడులాగా నవ్వి— "బాగానే చెపుతా. బతాసులు దాచిపెట్టి—"ఆ వూళ్ళో నరేశాబాబు సంగతి కనుక్కునేందుకు పంపారని చెపుతా. అబ్బ! డబ్బులిద్దురూ!" విజయకు నవ్వువచ్చింది. ఆమె— "ఎంత వెర్రివాడివిరా పరేశా ? అమ్మతో ఎవరన్నా అబద్ధాలు చెపుతారూ ? బతాసులు కొనుక్కొనేందుకు వెళ్ళావుగా! అందుకే వెళ్ళానని చెప్పు. దుకాణదారుణ్ణి నరేశాబాబు సంగతి అడగటం మరిచిపోయేవు సుమా! మరచిపోయావంటే ధోవతిరాదు. తెలిసిందా ?" "సరే" నని డబ్బులు తీసికొని పరేశుడు పరుగెత్తుతూ పోయాడు. విజయ శూన్య దృష్టితో ఆవేపే చూస్తూ నుంచుంది. ఇన్నాళ్ళనుంచీ యీ సంగతి తెలుసు కొనేందుకు వీలుండి కూడా వూరుకొని, యీ రోజునైనా యీ వార్త తెలుసుకొనేందుకు ఆమె యింతగా ఎందుకు సంకోచించవలసి వచ్చిందో ఒక్కసారి ఆలోచిస్తే, తన యీ చాటు— మాటుపనికి సిగ్గుపడిపోతుంది. కాని తన విచారంలో సిగ్గుకలిసిపోయి రెంటినీ విడదీసి చూచేందుకు వీలుకాని స్థితిలో వుండటంవల్ల ఆ ఆలోచనే ఆమెకు కలుగలేదు.

చాలా వుత్తరాలు రాయాల్సివుంది. కాలం గడిపేందుకు విజయ టేబులు ముందు కాగితాలూ- కలమూ తీసికొని కూర్చుంది.

మనస్సు సరిగా లేనందువల్ల ఏమిరాయాలో, ఏమిరాసిందో కూడా జ్ఞప్తిలేక, రాసినవి తిరిగి చదువుకొని సరిగా లేకపోవటంవల్ల ఎన్నో వుత్తరాలను చించివేసి, చివరకు విసుగెత్తి రాయటంమానింది. పరేశుడు కూడా యింతవరకు రాలేదు. మనశ్చాంచల్యాన్ని యిక అణచివేయలేక

పోయింది. అందువల్ల మేడపైకిఎక్కి, పరేశుడు వచ్చే దారివంక చూస్తూ నుంచుంది. చాలా సేపునుంచున్నాక, నదిఒడ్డునవున్న దారిని పరుగెత్తుకొని వస్తూవున్న పరేశుడు కనిపించాడు. వణకుతోన్నకళ్ళతోనూ, శాంతి పొందిన హృదయంతోనూ క్రిందికి దిగింది. వీధి గదిలోకి వచ్చేప్పటికే బతాసుపొట్లాలు తీసుకొని పరేశుడు వచ్చాడు. అవి ఆమె ఎదుటపెట్టి—" అర్ధణాకూ పన్నెండు తెచ్చాను అమ్మగారూ!" అన్నాడు.

విజయ భయపడుతూ—భయపడుతూ—"దుకాణదారు ఏమన్నాడు?" అంది.

"కానీకి ఆరుయిచ్చానని ఎవరితోనూ చెప్పవొద్దన్నాడు. ఇంకేమన్నాడో తెలుసా—" విజయ అడ్డువచ్చి—"ఆ నరేంద్రబాబుసంగతి ఏమన్నాడు?" "ఆయన అక్కడలేడట. ఎక్కడికో వెళ్ళిపోయాడట.—గోవిందు ఏమన్నాడో తెలుసా— పన్నెండుబతాసులు—" విజయకు కోపంవచ్చి—" తీసుకుపో నీబతాసులు యిక్కణ్ణించి!—"

అని చెప్పి అక్కణ్ణించి వెళ్ళిపోయి, కిటికీదగ్గరగా నుంచొని శూన్య దృష్టితో వీధిలోకి చూస్తోంది. పాపం యీవిడకు ఎందుకు కోపంవచ్చిందో వాడికేం తెలుసు! పదకొండుబతాసులకూ పన్నెండు తీసుకువచ్చినా యీవిడకు తృప్తికలుగలేదు!— అనుకొని పరేశుడు చాలా దుఃఖపడ్డాడు. ఆ రెండు పొట్లాలనూ చేత్తో పట్టుకొని ఖిన్నవదనంతో— "ఇంతకంటే ఎక్కువ యివ్వలేదు అమ్మగారూ!" అన్నాడు.

విజయ దీనికి జవాబేమీ యివ్వలేదు. అతడివైపు చూడకపోయినప్పటికీ అతడు పడే బాధను గమనించింది. అందువల్ల కొంచెమాగి దయాయుక్త స్వరంతో—"పో-పరేశూ, వీటిని నువ్వుతిను."

పరేశు భయపడి—"అన్నీ?" "అవును, అన్నీ!, నాకివివద్దు. పరేశుకు విజయ కోపంతో అన్నదని అనుకొన్నాడు. కొంచెంసేపు అయాక తన ధోవతి సంగతి జ్ఞాపకం రాగానే— "భట్టాచార్యులుగారిని అడిగిరానా అమ్మగారూ?"

"ఏ భట్టాచార్యులు ? ఏమిటి అడుగు—"

ప్రశ్న పూర్తి కానేలేదు. నోటిలో మాట నోటిలో వుండగానే వసారాలో అకస్మాత్తుగా విజయకు నరేంద్రుడు కనిపించాడు. ఇంతలో నరేంద్రుడు వచ్చి విజయకు నమస్కారం చేశాడు.

పరేశుడు విజయ యిదివరకు వేసిన ప్రశ్నకు జవాబుగా— "నరేంద్ర బాబు ఎక్కడికి వెళ్ళారనేనా—"

విజయకు ప్రతి నమస్కారం చేసే అవకాశం కూడా లేకపోయింది. దారుణమైన సిగ్గుతో ఆవిడ ముఖం ఎఱ్ఱబారింది. వ్యథనొందిన పరేశుణ్ణి ఆపేందుకు— "ఎక్కడ్లేదులే, వెళ్ళు" పరేశుడు యింకా కోపం తగ్గనే లేదనుకున్నాడు అందువల్ల— "భట్టాచార్యులవారు యిగో ఆయన యింటికి దగ్గరలోనే వుంటారట గోపించుడు—" విజయ ఆమాట వైపు లక్ష్యం వుంచక లేని నవ్వు తెచ్చుకొని— "రండి కూర్చోండి" అంది.

తరువాత పరేశుడి వైపు చూసి— "నువ్వు వెళ్ళు పరేశా ! పోనీలే. ఇంకోరోజు అడగవచ్చు. ఇప్పుడు వెళ్ళు" అన్నది. పరేశుడు వెళ్ళిన పిమ్మట నరేంద్రుడు— "నరేంద్రబాబు సంగతేనా మీ రడిగేది ? ఆయన ఎక్కడవున్నారు. ఇక్కడేనా ?"

విజయకు అబద్ధాలు చెప్పే అలవాటులేదు. ఏదో విధంగా లోపలనే సిగ్గును అణచివేసుకొని— "ఎప్పుడో ఒకప్పుడు తెలుసుకుంటా. ఇప్పుడేమీ అవసరంలేదు."

నరేం— "మరి ఆయన జాడ ఎందుకు అడుగుతున్నారు ? పనేమన్నావుందా ?"

ఈ ప్రశ్న విజయకు పూర్తిగా వ్యంగ్యంగా తోచింది. అందువల్ల ఆమె— "పనిలేందే ఎందుకు అడుగుతాను ?"

నరేం— "అవసరముండే అడుగుతున్నారో లేకే అడుగుతున్నారో [illegible]ండి. నరేంద్రుడికీ మీకూ వున్న సంబంధం ఏదో, అది సమాప్త

మయింది. ఆలాంటప్పుడు ఆయనసంగతి మీకెందుకు? బాకీ తీరలేదా? ఇంకేమన్నారావాలా?''

విజయముఖంమీద క్లేశ చిహ్నాలు కనిపించాయి. కాని, జవాబివ్వ లేదు. నరేంద్రుడుకూడా తనబాధను దాచిపెట్టుకో లేకపోయాడు.

అతడు మళ్ళా—ఆయనయింకా ఏమన్నాబాకీ వున్నప్పటికీ, నాకు తెలిసినంతవరకూ బాకీ తీర్చుకొనేందుకు యింకేఆస్తీ అతడికి లేదు. ఆలాంటప్పుడు అతడిజాడ తెలుసుకోవటం—''

విజయ—''బాకీ తీర్చుకునేందుకని ఎవరు చెప్పారు?''

నరేం—''ఇదిగాక యింకేంకారణం వుంటుందో నాకు బోధపడట ల్లేదు. ఆయనా మిమ్మల్ని ఎరుగడు, మీరు ఆయన్నీ ఎరుగరు.''

విజయ—''ఆయన నన్నూ ఎరుగు, నేను ఆయన్నీ ఎరుగు దును.''

నరేంద్రుడు నవ్వి—''అతడు మిమ్మల్ని ఎరుగునన్నమాట నిజమే. కానీ మీరు అతణ్ణి ఎరుగరు. మాటవరసకైనా నా పేరే నరేంద్రుడన్నప్ప టికీ మీరు—'' విజయ వారించి—''ఈ యదార్థం చాలారోజుల క్రితమే మీ నోటనుండి రావలసింది నా విశ్వాసం.''

నోటితో వూది దీపాన్ని ఆర్పితే ఏ విధంగా యిల్లంతా చీకటిగా అయిపోతుందో ఆదేవిధంగా విజయయిచ్చిన యీ జవాబువల్ల నరేంద్రుడి ముఖం కూడా మలినంగా అయింది. విజయ యిది కనిపెట్టి—''దొంగ పేరు చెప్పి మిమ్మల్ని గురించి మాట్లాడటం, దాగివుండి యితరుల మాటలు వినటం—ఈ రెండూ మీ వుద్దేశ్యంలో ఒకటేనా? నా వుద్దేశ్యంలో రెండూ ఒకటే.'' మలినంగా వున్న నరేంద్రుడి ముఖం యీ మాట విన గానే సిగ్గువల్ల ఒక్కసారిగా రక్తహీనమై నల్లబడిపోయింది. కొంచెం సేపు వూరుకొని అతడు—''మీతో అనేక విషయాలను గురించి మాట్లా డుటలో నన్ను గురించి కూడా కొంత చర్చవచ్చింది. ఆవిధంగా మాట్లా డటం నా కేమీ తప్పుగా తోచలేదు. ఆఖరురోజున నా పేరు చెప్పేందుకు

చాలా ప్రయత్నం చేశాను. కాని చెప్పలేకపోయాను. ఇందువల్ల మీ కేమైనా బాధ కలిగిందా?

దానిపై విజయ—''ఒకే మనిషి అనేకవిధాల బాధించవచ్చు. నాకు కలుగవలసిన బాధ కలుగనే కలిగింది, దాన్ని పోగొట్టటం మీతరంగాదు. ఏదో అయింది, పోనివ్వండి మిమ్మల్నిగురించి ఏమన్నా తెలుసుకోవాలని —అడిగితే—మీరు—''

నరేంద్రు—''కోపంవస్తుందనా? ఎప్పుడూరాదు.''

ఇలా చెప్పి, ప్రశాంతమైన నిష్కపటమగు ఒక నవ్వు నవ్వాడు. దానితో అతడిముఖం యథాప్రకారంగా మారింది. ఇంత కాలం నుంచీ, యిన్ని పర్యాయములు అతడితో మాట్లాడినప్పటికీ తెలుసుకోలేని అతని స్వభావాన్ని, విజయ యీనవ్వులో ఒక్కసారిగా తెలుసుకుంది. స్ఫటికము వలె బయటా—లోపలాకూడా పూర్తిగా నిర్మలమైన స్వభావంగలవాడనే అభిప్రాయం యీనవ్వులో విజయకు గోచరించింది. తన ఆస్తినంతనూ తీసికొనినప్పటికీ, ఏవిధమైన దుర్భావమూ లేకుండా వుండుట ఆమెకు ఆశ్చర్యాన్ని కలిగించింది. అతడు చెప్పినదంతా నిజమేనని ఆమెకు తోచింది. అందువల్లనే యిక, అతనివైపు చూసి ప్రశ్నించలేకపోయింది. తలవంచి—''తమరు ఎక్కడవున్నారు? అతన్ని అడిగింది.

నరేం—"వేలువిడచిన మేనత్త ఒకావిడ వుంది. ఆవిడ యింట్లో వున్నాను."

విదేశాలకు వెళ్ళారనే కారణంతో మిమ్ములను వెలివేశారనే సంగతి ఆవూరివారికి తెలియదా?"— "ఎందుకు తెలియదూ."

"అలాంటప్పుడు మీరు వుండేందుకు ఏమీ అభ్యంతరం పెట్ట లేదూ?" నరేంద్రుడు కొంచెం ఆలోచించి— "నేను వుండే చోటును పూర్తిగా 'యింటిలోపల' అనేందుకు వీలులేదు. నా పరిస్థితుల్ని తెలిసిన వారగుటవల్లనూ, కొద్దిరోజులవరకే అగుటవల్లనూ, ఆయి కొడుకులు అభ్యంతర పెట్టలేదు, ఎక్కువ రోజులు వుండి వారిని కష్టపెట్టటం నాకు కూడా సమ్మతంకాదు."

అని చెప్పి కొంచెం ఆగి మరల నరేంద్రుడు— "సరేగాని, మీకీ సంగతంతా ఎందుకు? నా జాతక తెలుసుకోవాలని ఎందుకు ప్రయత్నిస్తున్నారు; మా నాన్నగారి ఋణం యింకేమన్నా శేషించిందా— ఇందుకేనా?"

జవాబివ్వాలనే అభిప్రాయంతో విజయ నరేంద్రుడి వైపు చూసి పెదవుల కదిపింది. కాని, 'అవును' అనిగాని 'కాదు' అనిగాని ఆమె నోటివెంట ఏమాటా రాలేకపోయింది.

నరేం— "తండ్రిచేసిన అప్పును ఎగగొట్టాలని చూసేవాడు, ఎవరన్నా వుంటాడేమో మీరే చెప్పండి. నా పేరగాని నాపేర లేకుండాగాని మిగిలివున్న ఋణాన్ని తీర్చేందుకు ఏమీ ఆస్తిలేదు. ఒక్క మైక్రోస్కోప్ మటుకువుంది. దాన్ని అమ్మి బర్మా వెళ్ళేందుకు డబ్బు చేసుకోవచ్చుకుందా మనే అభిప్రాయంతో వున్నాను. మా మేనత్త పరిస్థితులు కూడా ఏమంత మంచివికావు. చివరకు తిండికీ బట్టకూ కూడా సరిపోను—"

విజయ కండ్లనుండి నీరుకారింది. అందువల్ల తలను పరోకవైపుకు త్రిప్పింది.

నరేం— "మీరు దయదలచి మిగిలిన దానికి ఒకనోటు వ్రాయించుకుంటే, నా శక్తికొద్దీ ఋణం తీర్చేందుకు ప్రయత్నిస్తా. ఈ ప్రకారం చేసేందుకు రాసవిహారి గారితో కొంచెం సిఫారసుచేసి పెట్టండి; లేకపోతే ఆయన నన్ను మళ్ళా బాధ పెడతాడు"

పరిచారకుడు వచ్చి గుమ్మం బయటినుంచే— "అమ్మా" చాలా సేపయింది, వంటాయనను వడ్డించమంటారేమో అడిగిరమ్మంది మా అత్త అన్నాడు.

ఎదురుగా వున్న గోడ గడియారం వైపు చూసి నరేంద్రుడు ఉలికిపడి, లేచి నుంచున్నాడు; సిగ్గుపడుతూ— "ఓ! ఇన్నెందుకు సేపవుతుందని మిమ్మల్ని చాలా కష్టపెట్టాను, క్షమించండి."

విజయ కన్నీటిని అపుకొని— "మీరు వచ్చిన పనేమిటో చెప్పనే లేదే ?"

"పోనివ్వండి— అవుసరంలేదు లెండి."

అతను పోబోవుటను చూసి, విజయ— "మీ మేనత్తగారి యిల్లు యిక్కడికి ఎంతదూరంవుంది ? ఇప్పుడు అక్కడకు వెళ్ళి తీరాలా ?"

"అవును. దూరమే. షుమారు రెండు క్రోసులు వుంటుంది."

ఈ మండుటెండలో రెండుక్రోసులదూరం నడచివెళతారా? వెళ్ళే ప్పటికి బాదాపు షుమారుగంటలు అవుతుంది.—"

"అవుతుంది, ఏమీఫరవాలేదు. నమస్తే."

అని నరేంద్రుడు బయలుదేరేందుకు అడుగుముందుకు వేశాడో లేదో, విజయదారికి అడ్డంవచ్చి,— "ఇవ్వాళమీరు నాప్రార్థనను మన్నించాలి. భోజనం చేయకుండావెళ్ళేందుకు నేను ఒప్పుకోను."

నరేంద్రుడుఆశ్చర్యపడి—"తిని వెళ్ళనా? ఇక్కడ?"

విజయ— "ఇక్కడ భోంచేస్తే, కులం పోతుందనే భయమేమైనా వుందా?"

దీనికిజవాబివ్వటో యేమోనంటు యిదిపనలోపలెనే నరేంద్రుడికి నవ్వు వచ్చింది;

అతడు— "అబ్బే, యీభయం నాకెక్కడాలేదు. అదీగాక, యివ్వాళ భగవంతుడికి నామీద చాలా దయగలిగినట్లు కనిపిస్తోంది. లేకపోతే యీవేళప్పుడు అక్కడికి పోతే అక్కడ ఏంప్రాప్తమౌతుందో నాకు తెలుసు."

విజ—"అయితే, కూర్చోండి—ఇప్పుడేవస్తా."

అనిచెప్పి, విజయ అతనివైపు చూడకుండానే వెళ్ళిపోయింది.

౯

భోజనం పూర్తి కావచ్చేముందు మళ్ళా, నరేంద్రుడు— "ఇప్పటి వరకూ భోంచెయ్యకుండా వుండి ఎదట కూర్చొని భోంచేసేలా చెయ్య వలసిన అవసరం ఏమీలేదు. ఏ దేశంలో కూడా యిలాటి ఆచారంలేదు" అన్నాడు.

విజయ నవ్వుతూ— "మొగవాళ్ళు భోంచేసిన తర్వాత కాకుండా వాళ్ళతోపాటు భోంచేసే దేశపు స్త్రీలు చాలా దురదృష్టులని మా నాన్నగారు అంటూ వుండేవారు. నా అభిప్రాయం కూడా అంతే."

"అదేమిటి? ఇతరదేశాల సంగతి వదిలెయ్యండి. మనదేశంలో కూడా నేను అనేకమంది యిళ్ళల్లో భోంచేశాను వాళ్ళంతా స్త్రీలు, పురుషులూ, కలిసే భోం చేస్తూండేవారు."

"విజాతీయ ఆచార-వ్యవహారాలను అభ్యసించినవారి యిళ్ళల్లో అలా జరిగితే జరగవచ్చు. కాని, అందరి యిళ్ళల్లోనూ అలా జరుగదు. చాలకాలం విదేశాల్లో వుండటంవల్ల మీకిది తప్పుగా తోచక పోవచ్చు. అవసరం వస్తే ఒక్కొక్కప్పుడు పురుషుల ఎదుట తిరుగుతూ వారితో మాట్లాడుతూ తప్పుగా భావించను: అంతేకాని మేము దొరసానులమూ కాము; వారిలాగ ప్రవర్తించనూలేను."]

"వాళ్ళలాగ ప్రవర్తించరు. నిజమే. కాని, ప్రవర్తించటం మంచిదే. మంచిని ఎవరిపద్దనుంచియైనా స్వీకరించవచ్చు."

"ఏమిటా మంచి? మొగవాళ్ళతో కూర్చొని భుజించుటా!" అని చెప్పి, కొంచెంనవ్వి, తిరిగి, విజయ—"ఎదుటకూర్చొని, పురుషులను భోంచేసేలా చేయటంలో వున్నశక్తి, మీకేం తెలుసు? మా స్త్రీలకు గల ఏ అధికారాన్నైనా వదలుకొనేందుకు నేను వొప్పుకుంటానుగాని, గీన్ని మాత్రం వొప్పుకోను.— అదేమిటి, పాలన్నీ అలానే వున్నాయే.— పీల్లేదు: తలవూపినంతమాత్రంతో వూరుకోను.— కడుపునిండా తినలేదు."

"నాపొట్టనిండిందోలేదోకూడా చెప్పగలరన్న మాట! విచిత్రంగా వుంది.

అని నరేంద్రుడు లేచి నుంచొన్నాడు. నరేంద్రుడి మాట విని విజయకూడా కొంచెంగా నవ్వింది, కాని ముఖభావాన్ని పట్టిచూస్తే పాలు మిగిల్చాడనే విచారం కలిగినట్లు కనిపించింది.

సాయంత్రం అయాక, నరేంద్రుడు వెళ్ళిపోయేముందు—"ఒక సంగతిమట్టుకు నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది. మీరు నన్ను ఎండలో పోనివ్వాలేదు, భోంచెయ్యకుండా వదిలిపెట్టాలేదు, కొంచెం తక్కువగా తినేప్పటికే విచారం కలిగింది—ఇవన్నీ ఏవిధంగా నిజంగా సంభవిస్తాయా? అనిపించింది. విని అన్యథాభావించకండి—వ్యగ్యంగా గానీ శ్లేషగాగానీ అనటంలేదు. అప్పటినుంచీ యిదంతా నిజంగా సంభవ మేనా అని ఆలోచిస్తున్నా"

ఈప్రసంగాన్ని తప్పిద్దామనే అభిప్రాయంతో విజయ—"అతనివి అందరూ ఇలాగేగౌరవిస్తారు. దానికేమిగానీ, బర్మాకు ఎప్పుడువెడతారు?"

"ఎల్లుండి, కాని నేను మీకు పూర్తిగా పరాయివాణ్ణి. నాకష్ట-సుఖాల వల్ల మీకువచ్చేదీ-పోయేదీ ఏమీలేదు. అయినప్పటికీ మీరు నావిషయంలో చూపుతూన్న ఆదరణంచూసి, ఎవరూకూడా పరాయివాణ్ణి అనుకోరు. నేను సరిగా తింటానో-తిననోఅనీ, ఏమైనా లోటుపాట్లు జరుగుతాయేమో అనీ, మీరు నావద్దకూర్చొని వడ్డనచేయించారు. నాకు తోబుట్టువులులేరు. తల్లి కూడా చిన్నప్పుడే పోయింది. వాళ్ళల్లో ఎవరన్నా నేను యివ్వాళ్ళ యిలా భోంచెయ్యటం చూసివుంటే, యీమాదిరిగా ఆదరించి భోజనంపెట్టటమే మాకు చేతగాదే"అని దుఃఖపడేవారు. మీఆదరణ చూచేప్పటికి నాకు చాలా ఆశ్చర్యంవేసింది. ఈ ఆదర-సత్కారాలు నిజమైనవికావని మీకూతెలుసు, నాకూతెలుసు ఇది నిజమని అనటమే వ్యంగ్యంగాఉంటుంది. ఇదంతా కపటప్రేమ అనేందుకు నామనస్సు ఒప్పుకోటంలేదు"

విజయ రెటికేమాటకు చూస్తూవుంది. అలాచూస్తూనే —"శిష్టాచార, మనేది మీకు తెలుసా?"

"శిష్టాచారమా? బహుశా అదేఅనుకుంటా"

ఒక్కసారిగా నరేంద్రుడు నిట్టూర్పువిడిచాడు. తరువాత చెయ్యి ఎత్తి, నమస్కారంచేసి—"ఏదోవిధంగా మానాన్నగారి ఋణంఅంతా తీరి పోయింది. నాకు కావలసింది ఇదే. మీఐశ్వర్యం దినదినాభివృద్ధి పొందు గాక. ఈరోజు నాకు ఎప్పుడూ గుర్తుఉంటుంది. మంచిది వెళతున్నా"

అని ఒక్కసారిగా వెళ్ళిపోతూ, గది బయటివరకూ వెళ్ళాక, లోపలినుంచి— "కొంచెం ఆగండి" అని వినిపించింది.

నరేంద్రుడు వెనక్కి తిరుగగానే, విజయ కోమలకంఠంతో—"మీ మైక్రోస్కోపు ఖరీదెంత?"

"అయిదువందలకు పైగానే యిచ్చికొన్నాను. కానీ, యిప్పుడు ఏరెండువందలన్నర వచ్చినా యిచ్చెయ్యదలచుకొన్నా ఎవరికన్నా కావాలా? సరిక్రొత్తది."

యంత్రాన్ని అమ్మే విషయంవిని విజయ లోలోపల వ్యధపడి— "అంతతక్కువకే యిచ్చేస్తారా? దాంతో పనిలేదా మీకు?"

"పనా? ఏమీ కాలేదు."

"చాలాకాలంనుంచి మైక్రోస్కోపు కొనాలనుకుంటున్నా. కానీ కొనలేదు, రేపొకసారి తీసుకువచ్చి చూపిస్తారా?"

"ఆఁ. చూపిస్తా: దానిపద్ధతి అంతాకూడా చూపిస్తా, (కొంచెం ఆగి) బేరంచేసేందుకుగానీ, ధరకట్టించేందుకుగానీ యిక సమయంలేదు. నేను చెప్పిన ధరలో అన్యాయంలేదనిమటుకు చెప్పగలను. (మరల కొంచెం ఆగి) కొన్ని, వెలకట్టేందుకు వీలుకాని వస్తువులుంటాయి. ఇదికూడా అలాంటిదే. కానీ. వీల్లేక అమ్ముతున్నా, లేకపోతే అమ్మేవాణ్ణేకాదు.— సరే. రేపు మధ్యాహ్నం తీసుకు వస్తాలెండి."

నరేంద్రుడు వెళ్ళిపోయాక, అతడు ఎంతదూరంవరకు కనిపిస్తూ వున్నాడో, అంతదూరంవరకు విజయ అతనినే చూస్తూనుంచుంది. తరు వాత యీవలకువచ్చి ఒక కుర్చీలోకూర్చుంది. అప్పుడు ఆమెకు—తన చూపు మేరలో ఏమీ కనిపించుటలేదన్నటుల తోచింది.—ఈవిధంగా శూన్య

దృక్కులతో బయటవున్న చెట్లను, ఆకులనూ చూస్తూ, విగ్రహమువలె స్తబ్ధంగా కూర్చొని, కాలం గడుస్తున్నాననే భావంకూడా లేకుండా కూర్చుంది. ఎప్పుడు చీకటిపడ్డదో, నౌకరు ఎప్పుడు వచ్చి దీపం వెలిగించాడోకూడా తెలియదు. చివరకు కన్నీటి ధారలతో స్పృహ వచ్చింది. వెంటనే కన్నీటిని తుడుచుకుంది. చేతితో తడివి చూసుకుంది. చీరెవరకు కన్నీటిధారలతో తడసిపోయినవి. ఛీ! ఛీ!! నౌకర్లువచ్చివుంటారు, వాళ్ళిదంతాచూసి వుంటారు.—ఏమనుకున్నారో! ఈ సిగ్గుతో, పనివుండికూడా నౌకర్లను పిలవటం మానుకుంది. రాత్రికి ప్రక్కపై పడుకొని, కిటికీ తెరచి, ఉదేవనిగా బయటి అంధకారంలోకి చూస్తూవుంది. వస్తు—వర్ణాదులులేని శూన్యమైన అంధకారంలాగా తన భవిష్యత్తంతా తన కళ్ళ ముందు కనిపించసాగింది. ఆ తరువాత ఎప్పుడు నిద్రపోయిందో, ఆమెకు తెలియదు; కానీ. మెళకువవచ్చిచూచేప్పటికే ప్రాతఃకాలపు స్నిగ్ధమైన సౌందర్యముతో కూడుకొనిన ప్రకాశంతో తనగది అంతా నిండివుండటం కనిపించింది. జీవితంలో అయిదారురోజులకంటె ఎక్కువకాలం సంభాషణనైనా జరపని యితనికీ, నిద్రాసమయంలోకూడా మరవరాని తన అజ్ఞాత వేదనకూ ఎంత ఘనిష్ఠ సంయోగం వున్నదా—అని అనుకొన్నది.

బ్రొద్దెక్కసాగింది. ఎన్నోపర్యాయాలు తన యీవేదన జ్ఞప్తికి, రావటంవల్ల సిగ్గుపడింది. ఎన్నోసార్లు సిగ్గుపడవలసింది ఏమీలేదని తనలో తాను ధైర్యం తెచ్చుకుంది. కాని ప్రయోజనకారి కాలేదు. పుష్యమాసపు సూర్యుడు మెల్లమెల్లగా పశ్చిమదిశకు తిరిగి, అస్తమించనున్నాడు. పగటి వెలుగుతగ్గటంతోపాటు విజయ హృదయంకూడా నిరాశాభరితం కాసాగింది. మళ్ళా అనుకుంది- రేపుశాశ్వతంగా యీదేశాన్నివదలి విదేశానికి వెళ్ళల్సినమనిషి, యిక్కడికి తనప్రయాణ సన్నాహకార్యాలు చేసుకోటం మాని రాలేకపోవటంలో ఆశ్చర్యం ఏముంది! ఒకవేళ తనకు ఆధారంగా వున్న ఆయంత్రాన్ని ఇంకెవరికైనా ఎక్కువధరకు అమ్ముకున్నాడేమో! అందులోమటుకు ఏమితప్పువుంది! చివర సమయంలో తాను అతడితో మాట్లాడిన మాటలను జ్ఞప్తికి తెచ్చుకొని, యంత్రం తప్పక కావాలని చెప్ప

లేకపోయానే—అని చింతించింది. నేనంతపట్టిగా చెప్పకపోవటం. దాన్ని కొనేందుకు నాకేమంత యిష్టంలేదని అనుకొని మావివేశాడేమో! ఇది నాగర్వానికి తగిన శిక్షే. ఈవిధంగా విజయ తనహృదయంలో అనుకొనుటవల్ల కలిగిన బాధకు, మాటమాటికి తన హృదయంలో ధ్వనిస్తూవున్న కఠినమైన తిరస్కారమునకూ, ఎంతవెదకిననూ ఎక్కడా జవాబు దొరకలేదు. ఏదో వంకబెట్టి పరేశుణ్ణి పంపుదామా— వద్దా. పంపినప్పటికి అతడు దొరుకుతాడో—దొరకడో, దొరికినప్పటికీ వచ్చేందుకు వప్పుకుంటాడో—లేదో, ఈవిధంగా తర్క— వితర్కాలు చేసి, ఏమీ తోచక, మాటిమాటికి గడియారంవైపు చూస్తూ, బయటకుపోతూ లోపలకు వస్తూ,— యీవిధంగా—కాలంగడపటం చాలాకష్టంగా వున్న సమయంలో, పరేశుడు వచ్చి"బాబుగారు వచ్చారు, కిందవున్నారు" అని చెప్పాడు.

విజయముఖం శంకవల్ల వెలవెలబోయింది; "ఏబాబు రా?

పరే:— "నిన్న సాయంత్రం వచ్చారే—ఆబాబుగారు. చేతిలో ఏదో పెద్ద తోలుపెట్టెకూడా వుంది."

"వెళ్ళి, బాబుగారితో కూచోమని చెప్పు ఇప్పుడే వస్తాన్నా" రెండు మూడు నిమిషాలయాక విజయ వచ్చి నమస్కారంచేసింది. ఇవ్వాళ ఆమె కట్టుకొన్నచీరె, విరబోసికొనివున్న తల వెండ్రుకలూ, యివేగాదు. అన్ని విషయాలలోనూ, ఒకనూతన అలంకరణ, సౌందర్యమూ ఆమెలో కనిపిస్తూవున్నాయి. నిన్నటికీ, ఇవ్వాళికీ ఆమెలో కలిగిన యీ మార్పును చూసి, క్షణంసేపటివరకు నరేంద్రుడు మూగవానివలె ఏమీ మాట్లాడలేకపోయాడు ఆశ్చర్యంతోకూడుకొనివున్న, ఒకని ముగ్ధదృష్టిని అనుసరించి విజయదృష్టి తనమీద పడటాన్ని చూసేప్పటికే. అతడికి చెప్పరానంత సిగ్గు వచ్చింది. ఇంతవరకు చేతిలోనే వున్న మైక్రోస్కోపు పెట్టెను బల్లమీద పెట్టి నరేంద్రుడు నెమ్మదిగా—"నమస్కారములు. విదేశాలలో కొద్దిగా చిత్రకళనుకూడా అభ్యసించాను. మిమ్మల్నికూడా చాలా దఫాలు చూశాను, ఇవ్వాళ, అనేమిచిత్రమోకాని, మిమ్మల్ని చూచేప్పటికే నాకళ్ళు తెరిపిడి పడ్డాయి. చిత్రాలు గీయటంవల్సిన ప్రతిమాడూ ఇవ్వాళవున్న

మీరూపాన్ని చూస్తే చిత్రంగీయాలని నిశ్చయించు కుంటాడు. అబ్బ. ఎంతటి సౌందర్యం! మీది!

విజయ యీమాటలు విని—ఈతని మాటలా, సౌందర్యదేవి చరణ కమలములవద్ద సమర్పించిన కపటములేని భక్తుని స్వార్థరహితమైన, నిష్కళంకమైన పవిత్రపుష్పాంజలి అనిన్నీ—నిజమైన సౌందర్యోపాసకుడి యీ పవిత్రస్తుతి. అజ్ఞాతభావంతోనూ, స్వాభావిక రూపంతోనూ, వెలువడినవని తలచసాగింది. అంతేగాదు, అనేందుకు అధికారి యితడు ఒక్కడే అని కూడా అనుకుంది. అయినప్పటికీ కందిపోయిన తన ముఖాన్ని ఎలా దాచుకోవటమూ— ఈశరీర సౌందర్యాన్నంతనీ ఆచోటు నుండి ఎలా అదృశ్యం చేయటమూ—అని. సిగ్గూ,సంశయమూ కలిగింది ఆమెకు. కాని క్షణంసేపు అయాక, తనసిగ్గును అణచుకొని, తలఎత్తి, గంభీరస్వరంతో "నన్నింత సిగ్గుపడేలా చేయటం మీకు న్యాయమేనా? అదీకాక, మీదగ్గర ఏదో వస్తువు కొనేందుకు రమ్మన్నానేగాని, నాఫొటో తీసేందుకు కాదు."

ఈమాట వినేప్పటికి, నరేంద్రుడి ముఖం వాడిపోయింది. సిగ్గుచే సంకోచిస్తూ - వేరే అభిప్రాయంతో అనలేదనీ, అలా అన్యాయంగా మాట్లాడలేదనీ, అటువంటి భావమే తనకు లేదనీ—మొదలైన మాటలు చెప్పి నరేంద్రుడు క్షమాపణ కోరుకున్నాడు.

నరేంద్రుడు పశ్చాత్తాప పడటంచూచి విజయ నవ్వింది. స్నిగ్ధమైన మందహాసంతో ముఖాన్ని ఉజ్వల మొనర్చుకొని—

"ఏదీ, మీయంత్రం ఎక్కడ?"

నరేంద్రుడు—బ్రతికాం మురా - అనుకున్నాడు. "ఇదుగో, చూపిస్తాను" అని, ఒక అడుగు ముందుకువేసి, పెట్టె తెచ్చి తెరువబోయాడు. అకూర్చున్నచోట వెలుతురు తక్కువగా వుండటంవల్ల, విజయ యీ సంగతి కనిపెట్టి, యింకోగది చూపించి- "అగదిలో వెలుతురుగా వుంది; పోదాం పదండి, అక్కడికి" అంది.

"సరే, అక్కడికే పోదామని" పెట్టె తీసుకొని, నరేంద్రుడు యజమానురాలి వెనుకగా ఆగదిలోకి పోయాడు. ఒక చిన్న ముక్కాలి పీట మీద ఆయంత్రాన్ని తీసి పెట్టి, ఇద్దరూ చెరొకవైపూ కుర్చీలు వేసుకొని కూర్చున్నారు,

నరేం—"ఇదిగో, చూడండి. తరువాత దీన్ని ఉపయోగించేవిధానం చెప్తా"

"ఈ అణువీక్షణయంత్రంతో బయటనున్న బ్రహ్మాండాన్నంత చూడవచ్చు" అనిచెప్పి, నరేంద్రుడు, విజయ దృష్టి ఆవిషయంమీద పడేలాగున చేశాడు. విదేశాల్లో డాక్టరీ ప్యాసయాక, నరేంద్రుడికి జీవశాస్త్ర తత్త్వజ్ఞానాన్ని ఆర్జించేందుకు అభిలాషకలిగింది. ఆతత్త్వజ్ఞానాభివృద్ధితో పాటు జీవాణు సంగ్రహాన్నికూడా అధికం చేయసాగాడు నరేంద్రుడు. ప్రాణంకంటె మిన్నగా చూసుకొంటున్న ఆజీవాణువులనుకూడా ఆయంత్రం తోపాటు తెచ్చాడు. నరేంద్రుడు అవిలేనిదే, యంత్రంమాత్రమే కొనుక్కొన్నందువల్ల లాభం ఏమీలేదని అతని అభిప్రాయం. మొదటలో యంత్రంలో ఏమీ కనిపించలేదు విజయకు—మబ్బుగానూ, మసకగానూ కనిపించింది. నరేంద్రుడు ఏమన్నా కనిపిస్తోందా—అని ఉత్సాహంతో అడుగుతోన్న కొద్దీ, విజయకు స్పష్టంగాసాగింది. విజయ అటువైపు చూస్తుంటేనే, ఈ యంత్రంద్వారాచూసే విధానాన్ని ఎంతో సులభంగా తెలిసేటట్లు, యంత్రంలోగల ప్రతిభాగాన్నీ విప్పిచూపాడు నరేంద్రుడు. కానీ ఏం లాభం! అతడు చూపేదాన్ని ఎవరన్నా చూస్తేనా? దానిద్వారా చూసే పద్ధతిని అతడు చెపుతూవుండేవాడు. కాని అతడు చెప్పే మాటలు వింటూన్నప్పుడు విజయ హృదయం చంచలంగా వుంటూవుండేది. నరేంద్రుడు విడిచే దీర్ఘనిశ్వాసలవల్ల ఆమెకేశములు చెదరిపోతూవుండేవి, రోమములు గగుర్పాటు చెందుతూ వుండేవి. మాటిమాటికి అతడిచెయ్యి, యామెచేతికి తాకుతూ వుండటంవల్ల, ఆమె శరీరమంతయు పరవశమవుతూ వుండేది. జీవాణువుల స్వచ్ఛమైన శరీరంలో ఏమున్నదో ఏమిలేదో చూసేందుకు [illegible] విజయకు వచ్చేలాభం ఏమిటో ఏ జీవాణువులు [illegible] [illegible]

గ్రామాలను నాశనం చేస్తాయో, ఏ జీవాణువులు క్షయరోగాన్ని వ్యాపింపజేసి యింటింటిని పాడుచేస్తాయో తెలిసికొనుటవల్ల వచ్చే లాభం ఏమిటి విజయకు? పోనీ తెలుసుకుంటుంది అనుకుందాము, అందువల్ల వాటిని నివారించగల శక్తిలేదుగా? ఆమెవద్దు! ఆమె డాక్టరా—కాదు! పదినిమిషాలవరకూ అసిద్ధంగా వ్యర్థంగా ప్రయాసపడి, విసుగెత్తి, కష్టంవేసి, నరేంద్రుడు కుర్చీలో కూర్చొని—"వెళ్ళండి, దీన్ని మీరు తెలిసికోలేరు. ఇంత తెలివితక్కువ వాళ్ళను నా జన్మలో యింతవరకు చూడలేదు" అన్నాడు.

విజయ వచ్చిన నవ్వును అపుకొని—"నేను తెలివితక్కువదానినా, లేక మీరు నేర్పటం చేతకాకనా?

ఈ జవాబు విని నరేంద్రుడు సిగ్గుపడి—"ఎలా చెప్పమంటారో మీరే చెప్పండి. మీరు తెలివితక్కువవారు కానిమాట వాస్తవమే; కాని ఆలోచిస్తే, మీమనస్సు సరిగా లగ్నంకాలేదని నా నమ్మకం. నేను వాగి వాగి చస్తున్నా, మీరేమో తలపంకించుకొని నవ్వుతున్నారు."

"నేను నవ్వుతున్నానని ఎవరు అన్నారు?"

"నేనే"

"అది మీతప్పు"

"నాతప్పా? ఈ యంత్రములో ఏమి దోషంలేదే. మరి మీరు ఎందుకు చూడలేకపోయారు?"

"మీ యంత్రం చెడ్డది, అందువల్ల"

"యంత్రం చెడ్డదా! ఇంతమంచి రకపు మైక్రోస్కోపు, యిక్కడ ఎవరిదగ్గరా లేదన్న సంగతి మీకు తెలుసా! దీంట్లో చాలాస్పష్టంగా కనిపిస్తుంది—"

విసిగి తాను స్వయంగా యంత్రాన్ని పరీక్షించేందుకు ఒక్కసారిగా యంత్రంవైపు నరేంద్రుడు తలవంచాడు. అందువల్ల విజయ తలకు నరేంద్రుడి తల తగిలింది.

'ఒబ్బ!' అని విజయకల మూవలను తీసికొని, నొప్పి తగిలినచోట చేతితో సవరించుకున్నది. సిగ్గుపడిన నరేంద్రుడు ఏదో చెప్పబోయేప్పటికి విజయ నవ్వి — "తంతు తంత్రానికితే ఏమౌతుందో తెలుసా! కొమ్ములు మొలుస్తాయి!"

నరేంద్రుడునవ్వి—"కొమ్ములు మొలిస్తే, మీకేమొలవాలి."

"అవును. మీ యీ పాటయంత్రాన్ని మంచిది కాదన్నందువల్ల నాకే కొమ్ములు మొలవాలి గాదూ?

నరేంద్రుడు నవ్వాడు; కాని ముఖం వాడిపోయింది. తలవూపి —"ఈ యంత్రం చెడిపోలేదు నిజం చెబుతున్నాను, నాదగ్గర ఏమీలేదు కాబట్టి డబ్బుకోసం మోసంచేసి దీన్ని తెచ్చానని సందేహిస్తున్నారు, తరువాత చూస్తే మీకేనిజం తెలుస్తుంది"

"తరువాత తెలిస్తే ఏంలాభం? మిమ్మన్నెక్కడ పట్టుకోను?"

"అయితే దీన్ని కొంటానని ఎందుకు చెప్పారు? అనవసరంగా నన్ను ఎందుకుకష్టపెట్టాలి?"

"యంత్రం మంచిదికాదని అప్పుడెందుకు చెప్పలేదు?"

"నేను వందలసార్లు చెప్పా—యంత్రం పాడుకాలేదని. మీరు మళ్ళా అదేమాట అంటున్నారు." కోపాన్ని ఆపుకొని, లేచి, నరేంద్రుడు—"సరే, కానివ్వండి. మీతో వాదింపదలచలేదు. పాడైపోయింది లెండి. మీపల్లె రేపువెళటం పడదు. అంతకన్న పోయేది ఏమీలేదు. అందరూ మీలాటి బుద్ధివాళ్ళుగానే వుండరు. కలకత్తాలో తేలికగా అమ్ముడుపోతుంది. శెలవు. వెడతా?"

అని చెప్పి. యంత్రాన్ని పెట్టెలో పెట్టబోయాడు. ఇదిచూసి విజయ గంభీరంగా— "ఇప్పుడు ఎలా వెడతారు? తీంచేసి వెళ్ళండి."

"అవసరంలేదు."

"ఎందుకు అవసరంలేదూ"

నరేంద్రుడుతలఎత్తి — "లోలోపల నవ్వుకొంటూ, వెట్టిహాణ్ణి చెయ్యాలనా?"

"నిన్న భోంచేసినప్పుడు నేనేమన్నా అన్నానా? వీలుకాదు. భోం చేసితీరాలి. కూర్చోండి. ఇప్పుడేవస్తా."

ఈమాటఅని, పొర్లివచ్చుచున్న నవ్వును ఆపుకొంటూ గది అంతటనూ సౌందర్య తరంగాల ప్రవహింపజేస్తూ విజయ అక్కడినుంచి వెళ్ళింది. అయిదారు నిమిషాలలోనే భోజనపు పళ్ళెమును చేతబట్టుకొని ప్రత్యక్షమయింది విజయ. ఆమెవెనుక, టీ సామానులు తీసికొని నౌకరు వచ్చాడు. ముక్కాలి పీట ఖాళీగా వుండడమును చూసి విజయ— "అప్పుడే యంత్రాన్ని మూసివేశారే?— అబ్బా! ఎంతకోపమండీ!" అంది.

నరేంద్రుడు ఉదాసస్వరంతో— "మీరు తీసుకోరు-అంతేగా! ఇంత పళ్ళాన్ని మోసుకురావటం-మళ్ళా తీసుకువెళ్ళటం-ఎంతకష్టమో ఆలోచించనైనాలేదు!"

పళ్ళెమును టేబులుమీదపెట్టి విజయ-"కావొచ్చు. నాకోసంకాదుగా మీరు కష్టపడ్డది, మీకోసమేగా! భోజనానికి కూర్చోండి, ఈలోగా టీ తయారుచేస్తా."

నరేంద్రుడు అలాగే కూర్చున్నాడు. ఇదిచూసి విజయ—"పోనీ లెండి, నేనే తీసుకుంటాను. మోసుకుపోవద్దులెండి. భోంచెయ్యండి."

తనను అవమానించినట్లు తలచి నరేంద్రుడు—"మిమ్మల్ని నేనేమి ప్రతిమాలటంలేదు.

"ఒకరోజున చేశారు. మీమామగారితరఫున మాట్లాడేందుకు వచ్చినప్పుడు, గుర్తుందా?

"అవి సహాయివాళ్ళ కోసంగావి, నాకోసంకాదు, నాకీ అలవాటు లేదు."

ఆమాట ఎంతవరకు నిజమో, విజయకు తెలియక పోలేదు. అందు

కని యీజవాబువల్ల కొంచెం కష్టంకలిగింది. అప్పుడు విజయ—"ఏమన్నా కానివ్వండి, మీరు తీసుకువెళ్ళేందుకు పిలుస్తాను, ఇక్కడే వుంటుంది. భోజనానికి కూర్చోండి."

నరేంద్రుడు సందేహంతో—"అంటే? "విజయ—"అంటేనే!"

నరేంద్రుడు జవాబువిని స్థబ్ధుడిపలె కూర్చున్నాడు. యంత్రంతీసుకు వెళ్ళనివ్వకపోవటంవల్లనేనని-అనిపిస్తుంది. క్షణంసేపు ఆగి ఆత్రంగా నరేంద్రుడు—"అదే! ఏదో పనాలని-యంత్రం ... వంకబెట్టి దాన్ని యిక్కడ అటకాయించేందుకేనా? దీన్నికూడా మీకు తాకట్టుపెట్టారా మా నాన్నగారు? అలాటి పరిస్థితిలో నన్నుకూడా అటకాయించవచ్చు—నన్ను కూడా తాకట్టుపెట్టారనికూడా, అవుసరమైతే చెప్తారు!"

విజయ ముఖం సిగ్గు, వేదనలవల్ల కందిపోయింది. ఆమె వెనుకకు తిరిగి నౌకరుతో—"కాలీపద్, వున్నావా? అసామాను యిక్కడపెట్టి, తాంబూలం తీసుకురా."

నౌకరు కెటిల్ వగైరాలు అన్నీ టేబులుమీదపెట్టి వెళ్ళిపోయాడు. విజయ మెదలకుండా తలవంచుకొని టీ తయారుచేస్తుంది. కొంచెందూరంలోవున్న కుర్చీమీద నరేంద్రుడు కోపంతో ముఖంపెట్టుకొని కూర్చున్నాడు.

10

సృష్టితత్వానికి సంబంధించిన ఎన్నో తెలుసుకొనరాని విషయాలను విజయ అనేకమంది గొప్ప—గొప్ప విద్వాంసులవల్ల విన్నది. కాని, సృష్టియందలి ఏభాగము తనకు తెలుసో, అది ఎప్పటినుంచి ఆరంభం అవుతుందో, దాని పని ఏదో, దాని ఆకృతి—ప్రకృతులు ఎలాటివో, దాని ఇతిహాసము ఏదో—ఈవిషయలన్నీ ఇంతటి చక్కనివర్ణనలతో మరి ఎవరివల్లా, బహుశః ఆమె ఎన్నడూ వినియుండలేదు. కనీసము యీ అభిప్రాయము ఆమెకు వుంది. వేళాకోళముగా చెడిపోయినదని చెప్పిన ఆ యంత్రసహాయమువల్ల, ఆమెకు ఎన్నో అపూర్వమైనట్టి. అద్భుతమైనట్టి దృశ్యాలను చూసే సౌభాగ్యము యిప్పుడు లభించింది. చూచేం

డుకు రోగిష్టిగను, పిచ్చివాడుగను కనిపించే యితడు డాక్టరీ ప్యాసయ్యాడు —అనేమాటను ఒకనాడు నమ్మలేకపోయింది విజయ. కాని నేడో, నరేంద్రుడు కేవలము డాక్టరేకాదు, జీవాణువులు తదితర జీవజంతువులను గురించిన విజ్ఞానాన్ని ఎంతో ఆర్జించాడనే విశ్వాసం ఆమెకు కలిగింది. అతని అంతులేని జ్ఞానము, దృఢమైన నిశ్చయము, అసాధారణమైన జ్ఞాపకశక్తి— వీటినన్నిటినీ తెలిసికొనిన పిదప విజయ విస్మయము పొంది ఏమీ మాట్లాడలేకపోయింది. ఇంతటి మేటి పండితుడైనప్పటికి, యితనిని సామాన్యమైన మాటలతోనే, సాధారణ మానవునివలె కోపింపజేయుట ఎంతసులభము! అతడు యంత్రములనుగురించి, జీవాణువులను గురించి వివరించి చెప్పునప్పుడు, విజయ కొన్ని మాటలను వినుచుండెడిది, కొన్ని చెవిలో ప్రవేశించెడివికావు; కాని, ఆమె వీటిని వేటినీ లక్ష్యపెట్టక అతని ముఖమును మాత్రము చూస్తూ వుండెడిది. నరేంద్రుడు తన ధోరణిలో తానుండి చెప్పెడిమాటలలో, తనకు వినిపించిన విషయములందలి అతని త్యాగబుద్ధి, విశ్వాసపాత్రత, సరళత్వము మొదలైన వాటినిగురించి తనలో తానే ఆలోచించుచూ, స్నేహము, శ్రద్ధ, భక్తులలో మగ్నమగుచుండెడిది.

ఒకసారి 'నరేంద్రుడికి తాను వ్యర్థముగా వాగుచున్నానా' - అనిపించింది. అప్పుడాతడు విజయనిట్లా ప్రశ్నించాడు. —"మీరేమీవినటంలేదా?

విజయ ఉలికిపడి—"వినకపోవటమేమి!

"ఏమి విన్నారో, చెప్పండి"

"ఒక్క రోజులోనే అంతా తెలుస్తుందా ఏమి!"

నరేంద్రుడు హతాశుడయి— "లేదు, మీరేమీ నేర్చుకోలేరు. మీవంటిపరధ్యానం గలవాళ్ళను నాజన్మలో ఎక్కడా చూడలేదు."

"ఒక్కరోజులోనే అంతా నేర్చుకోగలరా? మీరు ఒక్కరోజులోనే నేర్చుకున్నారా?"

"మీరు ఒక్కరోజుకాదు, నూరు సంవత్సరాలకుకూడా నేర్చుకోలేరు అదీగాక, యిదంతామీకు నేర్పేవారెవరు?"

విజయ పెదవులు బిగించినవ్వి.—"మీరులేకపోతే ఈచెడిపోయిన యంత్రాన్ని ఎవరు తీసుకుంటారు?"

"మీరు తీసుకోనూవద్దు, నేను చెప్పనూవద్దు."

"పోనీలెండి. చిత్రలేఖనం నేర్పండి. అదైనా వస్తుందా?"

"అదీరాదు. ఏదైనా నేర్చుకోవాలంటే, అదినేర్చుకొనేటప్పుడు అన్నిటినీ మరచిపోవాలి, శరీరస్పృహకూడా వుండరాదు. అలాంటప్పుడు పరధ్యానగల మీకు చిత్రలేఖనంమట్టుకు ఎలావస్తుంది? అదీరాదు."

"చిత్రలేఖనంకూడా రాదూ?

"రాదు"

"ఏమీ నేర్చుకోలేకపోతే, మరి వచ్చే కొమ్మలో!"

"అదే నీకు తగినశిక్ష."

విజయ ముఖాన్ని యింకొకవైపుకుత్రిప్పి, నవ్వును కనిపించకుండా చేసి—"కాకపోతే ఏమిటి! నాకు నేర్పటం చేతకాదనరాదూ— ఏమయ్యారురా—ఎవరూ దీపం వెలిగించలేదు—కాస్సేపుండి. దీపంతెమ్మని చెప్పి వస్తా."

అనిచెప్పి దభాలునలేచి గుమ్మమునకున్న తెర తొలగించగానే ఎదురుగా ఆకస్మికంగా ఘోరాన్నిచూస్తే ఎలా చేష్టలులేకుండా నిలబడతామో, అలా నిలబడింది విజయ. ఎదురుగావున్న గదిలో రెండుకుర్చీలలో తండ్రీకొడుకులు, రాసవిహారి, విలాసబాబులు కూర్చొని వున్నారు. విలాసుడి ముఖం మసిపూసినటుల మాడివుంది. విజయ ఆదుర్దానుకణచుకొని ముందుకుసాగి—"ఎప్పుడు వచ్చారు బాబాయి గారూ, నన్ను పిలువ సంపకపోయారా?

రాసవిహారి వెకిలిగా నవ్వి—"సుమారు ఒక అరగంట అవుతుంది అమ్మాయీ. నువ్వు ఆగదిలో మాట్లాడుతూవున్నావు; అందుకే పిలిపించ

లేదు. అతడు, జగదీశునికి కొడుకా? ఏమంటున్నాడు? ఏమికావాలంటాడు?"

రెండవగదిలోకి వినిపించకుండా వుండేలాగున సన్నని గొంతుతో-"అతడిదగ్గర ఒక మైక్రోస్కోపువుంది. దాన్ని అమ్మి బెయ్య పోతాడట దాన్ని చూపిస్తున్నాడు."

విలాసుడు గర్జించి—"మైక్రోస్కోపా? మోసగింగిచేందుకు మరే స్థలమూ దొరక లేదా వాడికి?"

రాసవిహారి మృదువుగా—"అదేమిమాటరా? అతడి అభిప్రాయం ఏమిటో తెలుసుకోకుండానే మాట్లాడటం మంచిది కాగూడదా?"

తరువాత విజయముఖంవైపు చూసి, కొంచెంనవ్వి, తలవూపి, రాసవిహారి అన్నాడు—"ఎంగస దానిసిగురించి చెప్పటం మంచిదికాదు. అతడి అభిప్రాయం చెడ్డది కాకపోవచ్చు— ఏమంటావు?"

అని కొంచెము ఆగి, మళ్ళా—"మట్టిగా చెప్పేందుకు వీలూ కాకపోవచ్చు. ఏమున్నాకానీ, మనకు దానితో పనేమిటి?
దుర్భిణి వుంటె, ఏదన్నా దూరపువస్తువు చూసేందుకు పనికివస్తుంది. —ఎగరాపెళ్ళేది, కారి పదా?—ఒరే కాలీపద, ఆయింట్లో దీపంపెట్టేందుకు వెడుతొన్నావా? వెళ్ళు. అక్కడవున్న బాబుగారితో మేము దాన్ని తీసుకోమనిచెప్పు! వెళ్ళిపోతాడు."

విజయ భయపడుతూ— "నేను తీసుకుంటానని చెప్పాను."
రాసవిహారి కొంచెం ఆశ్చర్యపడి— "తీసుకుంటావా? ఎందుకు? దానితో పనేమిటి?"

విజయ ఏమీఅనలేదు.

రాస— "ఎంతధరచెప్పుతున్నాడు?

విజ— "రెండువందలు"

రాసవిహారి కనుబొమలు చిట్లించి— "రెండువందలా! రెండు వందలా కావాలా? అయితే విలాసుడు అబద్ధం చెప్పలేదు. ఏరా విలాస్—

కాలేజీలో ఎఫ్. ఏ క్లాసులో కెమిస్ట్రీ జాగ్రత్తగా విన్నావు కాదూ— మైక్రోస్కోపు వెల రెండువందలు వుంటుందా? పో—, కాలిపద్, అయన్ని వెళ్ళిపొమ్మని చెప్పు. ఈ దొంగవేషాలన్నీ యిక్కడ సాగవు."

ఈమాటలన్నీ నరేంద్రుడు వింటూనేవున్నాడు. కాలీపదు వెళ్ళేందుకు సిద్ధపడటాన్ని చూసి విజయ అతడితో శాంతంగా— "నువ్వు దీపం పెట్టిరా, నేను చెపుతానులే, వారితో" అన్నది.

విలాసుడు శ్లేషగా తండ్రితో—"నాన్నా! నువ్వు వృథాగా నీ పరువెందుకుపోగొట్టుకుంటావు? ఇంకేమున్నా చూడాల్సిన పనివుందేమో"

రాసవిహారి ఏమీ అనలేదు. కాని విజయముఖం కోపంవల్ల ఎర్రబడింది. విలాసుడు అదిరనిపెట్టి—"నేనుకూడా చాలా మైక్రోస్కోపులు చూశా. కానీ, అంతసేటు కడుపు చెక్కలయ్యేలాగా నవ్వాల్సిన విషయం నాకు దేంట్లోనూ కనిపించలేదు."

నిన్న నరేంద్రుడికి విందుచేసిన సంగతికూడా విలాసుడికి తెలిసింది. అంతేగాదు, యివ్వాళ నరేంద్రుడితో కడుపుచెక్కలయ్యేటట్టు విజయ నవ్వటాన్నికూడా విన్నాడు. విజయ నేడుధరించిన వస్త్రాభరణాది అలంకారాలమీదకూడా అతడి దృష్టిపడింది. ఈర్ష్యాగ్నివల్ల అతడి శరీరం వుడుకెత్తిపోతోంది. దీనిమూలకంగా అతడు పెద్దా—చిన్నా, పరువూ—మర్యాదలనుకూడా మరచిపోయాడు. ఇది కనిపెట్టి విజయ విలాసుడివైపు వీపువుండే విధంగా కూర్చొని. రాసవిహారితో "నాతో ఏమన్నా ఆవశ్యకంగా మాట్లాడవలసిన పనివుందా?"

రాసవిహారి విజయకు కనిపించనిరీతిని కొడుకును ఒక్కసారి కోపంతో చూచి. విజయతో స్నిగ్ధస్వరంతో—"ఆవశ్యకమైన పనేవుంది; దానికోసం అంతతొందర పడాల్సిందేముంది?" అని కొంచెం ఆగి.

"నేను బాగా ఆలోచించాను, జగదీశుడి కొడుక్కి నువ్వుమాట యిచ్చివుంటే, అలా చేయటమే బాగుంటుందని తలుస్తా [illegible] ఎక్కువా, మాటఎక్కువా! మాట నిలుపుకోనేదిముందు ఏదైనా చెయ్యాల్సి

వస్తుంది. అయితే, కాళీపద్‌ను పంపించి రేపువచ్చి డబ్బుతీసుకుపొమ్మని చెప్పమననా? —ఏమిటి?"

విజయ యీ అనావశ్యకప్రశ్నకు, ప్రస్తావనకూ జవాబివ్వకుండగనే —"మనం, రేపు మాట్లాడుకోగూడదూ?"

రాసవిహారికి కొంచెం ఆశ్చర్యం వేసింది. అతడు—"ఎందుకని?

విజయ ఒక్క గడియసేపు స్థైర్యంగావుండి- తనసంశయాన్ని, సంకోచాన్నీ బలాత్కారంగా నిర్లక్ష్యముచేసి—"ఆయన చాలాదూరం వెళ్ళాలి. ఇప్పటికే రాత్రి ఆలస్యమైంది. ఆయనతో కొద్దిగా మాట్లాడవలసివుంది."

విజయ నిశ్చయంగా చెప్పినయీజవాబు రాసవిహారికి కష్టాన్ని కలిగించింది. కాని అతడు, ఆకష్టాన్ని పైకి రానివ్వలేదు. కొడుకువైపు కన్నెత్తిచూచేప్పటికే, అతడికళ్ళు కోపంతో అగ్నికణాల్లాగ మండుతూ వుండటమునుచూశాడు; అంతేగాక అతడు నిష్ఠురంగా ఏదో అనాలనిసంకల్పించుకొని వస్తున్నట్టుకూడా కనిపించాడు. విచక్షణుడగు రాసవిహారి, కొడుకు యిలాటిస్థితిలో వున్నాడని వెంటనే కనిపెట్టాడు. కుటిలమైన చూపుతో కొడుకును వారించుతూ, నవ్వుతో మిళితమైన మృదుస్వరంతో —"సరేలే అమ్మాయీ, రేపు ఉదయం వస్తాను—విలాస్, చీకటిపడింది, పోదాంపద."

అనిచెప్పి అతడు లేచినుంచున్నాడు. తొందరపడి ఏమన్నా అంటాడేమో అనేభయంతో కొడుకుచేయిని పట్టుకొని లేవదీసి, వెంటనే గుమ్మందాటేవరకూ తీసుకువెళ్ళాడు. విలాసుణ్ణి అతడు మాట్లాడిన వ్యంగ్యోక్తితరువాత విజయ చూడనేలేదు. చూడకపోయినప్పటికీ, అతను క్రుద్ధుడైనాడని మాత్రము తెలిసికొన్నది. ఇద్దరూ వెళ్ళిపోయినతర్వాత కూడా, చాలసేపటివరకు విజయ నిశ్శబ్దంలో మునిగి ఆలోచిస్తూనే వుంది. కాళీపద్- యీ గదిలో దీపంవెలిగించేందుకు వచ్చి—"ఈ గదిలో దీపం వెలిగించవద్దా అమ్మా గారూ?" అన్నాడు.

'సరేలే' అని తనస్థితిని తెలిసికొని, కొంచెంసేపు అయాక, గుమ్మానికి వున్న తెరతొలగించి నెమ్మదిగా ఆ గదిలోకి వచ్చింది విజయ. నరేంద్రుడు తలవంచుకొని ఏవో ఆలోచిస్తూ వున్నాడు. ఈమె రాకనుచూసి అతడు లేచి నిలబడ్డాడు. వస్తూవున్న దీర్ఘమైన శ్వాసను ఆపేందుకు వ్యర్థమైన ప్రయత్నించేశాడు. కాని విజయ ఎదుట యీ సంగతి దాగలేదు: కొంచెంసేపు ఆగి నరేంద్రుడు విచారసూచకంగా—"దీన్ని నేను తీసుకు పోతానండి. ఇవ్వాళ ప్రొద్దున్నే లేచి ఎవరిముఖం చూశానో పాపం! మీకు అంతా చెడుగానే జరిగింది, నేనూ కష్టం కలిగించే మాటలనే మాట్లాడాను, వారున్నూ అలానే చేశారు."

అప్పుడు విజయకు మనస్సు చివుక్కుమన్నది. తలఎత్తి అతడి వైపు చూచేప్పటికే అతడి హృదయం ఎంత కష్టపడుతున్నదో అతడి కండ్లలో కనిపించింది.

ఆమె వణికిపోయిన గొంతుకతో—"రోజూ అతడి ముఖాన్నే ఉపయోగించి చూపేభాగ్యాన్ని దేవుడు కలిగించుగాక. మీరు, వారు మాట్లాడిన మాటలన్నీ వినేవుంటాడు. అందువల్ల నా ప్రార్థన ఏమిటంటే, వాళ్ళుమాట్లాడిన విషయాలన్నీ వారి మాటను మన్నించవలసిన్ని, రేపు యీ విషయాన్ని వారికి తెలియజెప్పుతాననీ మీరు విశ్వసించాలి."

అతిథిని అవమానించినందువల్ల విజయ పొందిన కష్టాన్ని నరేంద్రుడు అర్థంచేసుకున్నాడు. కాని, అతడు శాంతముగ—"అవసరంలేదు! ఈ వస్తువుల వెలలనుగురించి ఎక్కువగా తెలియనందువల్ల వారు ఆ విధంగా సందేహించి వుంటారు. లేకపోతే నన్ను బుద్ధిపూర్వకంగా అవమానించినందువల్ల వారికి వచ్చేలాభం ఏముంది? మొదట మీకున్ను సందేహం కలుగలేదా! అదినన్ను అవమానించేందుకా? వారు మీకు ఆత్మీయులు. శుభమును కోరేవారు, స్నేహితులు. నాకోసం వారిని కష్టపెట్టవద్దు—చాలా రాత్రి అయింది—ఇక వెళతా".

"[illegible]"

"రేపో ఎల్లుండో నా? ఇక సమయంలేదు. రేపువెళ్ళిపోతున్నా. రేపే బర్మా వెళ్ళనుగానీ, కొన్నాళ్ళు కలకత్తాలో వుంటాను. కాని ఇక మళ్ళా కలుసుకునేందుకు——"

విజయ కనులనుండి కన్నీరు రాసాగింది. అందువల్ల ఆమె తల ఎత్తలేకపోయింది. ఏమీ చెప్పలేకనూపోయింది. నరేంద్రుడు ఆనంతట తానేనవ్వి——"మీరు ఎదుటివాళ్ళను అంతచేటు నవ్విస్తారు. మీవిషయంవస్తే చిన్నవిషయానికి ఇంతకోపం తెచ్చుకున్నారెందుకని? నేను ఒకసారి బాగా కోపంవచ్చి, మిమ్మల్ని తెలివితక్కువవాడని అన్నమాట వాస్తవమే. అప్పుడుకూడా మీకు కోపంరాలేదు. పైగా నవ్వసాగారు. దానిమీద నాకెంతో కోపంవచ్చింది.——ఏమన్నా కానివ్వండి, మిమ్మల్నినేను ఎప్పుడూ మరిచిపోలేను——మీకు నవ్వించటం బాగా తెలుసు."

వర్షం వెలిసిన తరువాత, గాలివీతకు చెట్లఆకులమీదవున్న నీరు బొట్లుబొట్లుగా పడురీతిని నరేంద్రుడు చెప్పిన చివరిమాటవల్ల విజయకంటి నుండి కన్నీరు, బిందువులు బిందువులుగా నేలపై పడసాగాయి. కన్నీరు తుడుచుకుంటే ఇతరులుచూసి నవ్వుతారేమోనని, ఆవిధంగానే తలవాంచుకొని నిలబడివుంది.

అంతట నరేంద్రుడు— "ఈ యంత్రాన్ని తీసుకోలేకపోయానని దుఃఖపడుతున్నారా?——"

అని, ఏమోఅనబోయి ఒక్కసారిగా మధ్యలోఆగి, కర్తవ్యాకర్తవ్య జ్ఞానశూన్యుడైన ఆ వైజ్ఞానికుడు ఒక చిత్రమైన పనిని చేశాడు; ఒకసారిగా చెయ్యిజాపి, విజయ చిబుకమును పట్టుకొని, పైకెత్తి, ఆశ్చర్యముతో—— "ఇదేమిటి? ఏడుస్తున్నారా? అన్నాడు.

మెరుపువలె రెండడుగులు వెనుకకువేసి విజయ కన్నీరు తుడుచుకున్నది! నరేంద్రుడు హతబుద్ధియై "ఏమిజరిగింది?" అన్నాడు. ఈ సంగతంతా ఆ అమాయకుడి బుద్ధికి తట్టనే లేదు. అతడికి తెలిసినదంతా, జీవాణువులను గుర్తించటం, వాటి పూర్వా——పరా, కులగోత్రాలు,

కార్య—కలాపాలూ, రీతి—నీతులూ, ఆచార—వ్యవహారాలూ,—మాత్రమే: కావు, ఇదేమిటి? ఏమీతెలియనివాడివి, మూర్ఖుడివి—అని తిడుతూవుంటే నవ్వేవాళ్ళు, కృతజ్ఞతను చూపిస్తూ ప్రశంసించే మాటలను విని కన్నీరు కాల్వలుగా పారు రీతిని ఏడ్చువారు. యిలాంటి విచిత్రమైన స్వభావంగల వారితో లౌకిక వేత్తలకు పొత్తు ఎలా కుదురుతుంది? నరేంద్రుడుకొన్ని సెకనులవరకు స్తబ్ధుడిలె నిలబడి, నెమ్మదిగా దండ్రపుపెట్టెను చేతపుచ్చుకున్నాడు. అదిచూచి విజయి దుఃఖంతో— "అది నాది, అక్కడ పెట్టండి" అని, వచ్చే ఏడ్పును ఆపుకోలేక, అక్కడినుంచి లోపలికి వెళ్ళిపోయింది.

ఆ పెట్టెను అక్కడేపెట్టి హతబుద్ధునివలె రెండు మూడు నిమిష ములవరకు నరేంద్రుడు నిలబడివున్నాడు. తరువాత బయటికివచ్చి చూడగా, అచ్చట ఎవరునూ లేకపోయిరి. మరియొక నిమిషము పేపటివరకు నిరీక్షించి, ఎవరూ రానందువల్ల, చివరకు పెట్టెను అక్కడే వదలి, ఆ చీకటి రాత్రిలో యింటిదారిని బట్టాడు.

విజయ మరలివచ్చి చూచునప్పటికి, పెట్టె కనిపించింది, కాని దాని యజమాని లేకుండెను. ఆవిడ దబ్బుతీసికొనివచ్చేందుకు తన గదిలోనికి వెళ్ళి, వచ్చుచున్న దుఃఖమును ఆపుజేసికొనుటకై కొంత ఆలస్యంచేసినది. కాని ఆ దుఃఖంలో యింత ఆలస్యం అయిందనే జ్ఞానమే ఆమెకు లేక పోయింది. కేకవిని, కాళీపద్ విజయవద్దకు వచ్చాడు. ఏం చేస్తున్నావు? అని విజయ ప్రశ్నించేప్పటికే తాను చేసిన పనులన్నిటినీ వరుసగా ఏకరువుపెట్టి చెప్పి, నేను లోపల వున్నాననిన్నీ, అందువల్ల వారు ఎప్పుడు వెళ్ళిరో తెలియదనిన్నీ చెప్పాడు. దర్వాను కన్హైయాసింహుని అడిగేప్పటికే,— అతడు, వంటయింట్లో వున్నాననిన్నీ, పవ్వళించి, రొట్టెలు చేస్తున్నాననిన్నీ ఆయనఎప్పుడు వెళ్ళాడో నాకు తెలియదనిన్నీ సమాధానమిచ్చాడు.

11

బ్రహ్మమందిర స్థాపనచేసే శుభముహూర్తం సమీపించింది. ఆహ్వానింపబడిన పెద్దలు ఒక్కొక్కరే రా నారంభించారు. కేవలం కలకత్తా

నుంచేకాదు, చుట్టు-ప్రక్కలగున్న గ్రామాలనుంచి కూడా, మూగురు నలుగురు పెద్దలు పత్నీయుక్తంగా వచ్చారు. మందిర ప్రతిష్ఠచేసేరోజు రేపే. ఈరోజు సాయంత్రం రాసవిహారి తన యింట్లో ఒక విందును ఏర్పాటు చేశాడు.

ప్రపంచంలో తమ స్వలాభానికి అడ్డంకులు రాకుండేందుకుగాను స్వార్థపరులు ఎంత దూరదృష్టితో మార్గములను పన్నెదరో, ఈ క్రింద ఉల్లేఖింపబడిన యథార్థ విషయమువల్ల మనము తెలిసికొనగలము.

ఆహ్వానింపబడిన పెద్దలందరిలోను, వారిమధ్యభాగాన్ని, అర్ధనిమీలిత నేత్రములతో తన తెల్లటి గడ్డమును సవరించుకొంటూ, స్వర్గమునకేగిన తన బాల్యమిత్రుడు వనమాలిని ప్రశంసిస్తూ, గద్గదస్వరముతో వృద్ధుడగు రాసవిహారి యీవిధంగా చెప్ప ప్రారంభించెను— "భగవంతుడు ఒక్కొక్కరిని పరలోకమునకు తన వద్దకు పిలిపించుకున్నాడు. ఆయన కోరికకు విరుద్ధంగా మనమేమి చేయలేము. వనమాలి నన్ను ఎలాంటి ఒంటరి పరిస్థితిలో వదలిపోయాడో, ఆ స్థితిని నా యీ బాహ్యరూపాన్ని చూసి ఎవరూ గుర్తించలేరు. నాకు ప్రతిక్షణమూ నా మిత్రుని పవిత్రసాంగత్యం కలుగుతూ నేనీరోజు నా యింట అనుభవించుచున్న అనిపిస్తోంది: ఇక్కడినుంచి నన్ను అతిత్వరగా వచ్చేలాగున కరుణించవలెనని నేనా అద్వితీయ నిరాకార బ్రహ్మను ప్రార్థిస్తున్నాను."

అని చెప్పి రాసవిహారి చొక్కా అంచుతో కన్నీటిని ఒకసారి తుడుచుకొన్నాడు. ఆతరువాత కొంచెంసేపు ఆత్మసాక్షాత్కారంలో ఈశ్వర ధ్యానంలో మగ్నుడైన రీతిని వూరుకొని, మధుర కంఠంతో ఎక్కువ ఆనందంతో మరల ఆపూర్వ చరిత్రను చెప్ప నారంభించాడు. తానూ తన మిత్రుడూ (వనమాలి) బాల్యమున ఆడిన ఆటలనుగురించి, కిశోరావస్థనుండలి తమ చాపల్యమునుగురించీ, యౌవనావస్థలో యిద్దరూ కలసి సత్యధర్మాన్ని స్వీకరించే విషయమునుగురించి ముచ్చటించి, తదుపరి– "ఏదిఏమైనా వనమాలి యొక్క కోమల హృదయం గ్రామవాసుల దుండగాలను సహించలేకపోయింది. అందువల్ల అతను కలకత్తాకు వెళ్ళిపోయాడు. కాని, నేను గ్రామంలోనే వుండి వారినన్నిటినీ సహిద్దామని ప్రతిజ్ఞ చేసుకొన్నాను.

అబ్బ!— ఎటువంటి కష్టాలో! అయినప్పటికీ, సత్యానికే జయం కలుగుతుం దనిన్నీ, సత్యమహిమవల్ల ఒకానొకనాటికి నేనుకూడా జయిస్తాననిన్నీ నిశ్చయించేసుకున్నాను. ఆ శుభదినము నేడు ప్రాప్తించింది—అందువల్లనే నేడు తామందరూ ఇచటికి దయచేశారు.—వసంతుడు నేడు మనవద్దలేడు; కొద్దిరోజులు ముందుగా అతడు మనలను వదలిపోయాడు; కాని నేను కన్నుమూసి చూస్తూవుంటే, అతడు పైనుండి ఆనందంతో చూసి నవ్వుతూ వున్నట్టుల కనిపిస్తోంది."—అనిచెప్పి, కండ్లుమూసి ధ్యానంలో మునిగి పోయాడు రాసవిహారి.

అచ్చటవున్నవారి మనస్సులన్నియు ఉత్తేజాన్ని పొందాయి. విజయ కనులు కన్నీటితో నిండిపోయాయి. ఇంతలో రాసవిహారి కండ్లు తెరచి, కుడిచేయిసాచి—"ఇదిగో, యీమె అతని ఏకైక పుత్రిక: యీమెలో తండ్రిలోనున్న సద్గుణాలన్నీ వున్నాయి. కోమల స్వభావ అయివుండికూడా కర్తవ్యపాలనలో కఠోరస్వభావం గలది. సత్యపాలన విషయములో నిర్భీక, తొట్రుపాటులేనిది:—ఇదిగో. యితడు నాకొడుకు విలాసవిహారి, ఇతడు కూడా అదేరీతిని దృఢచిత్తుడు. వీరిద్దరూ, ఇప్పటి వరకు, [illegible] భిన్న [illegible] వున్నప్పటికీ, అంతరంగా ఏకశరీరులే.—[illegible], అతి త్వరలోనే ఒక శుభదినం రానున్నది. ఆరోజున విజయకు శుభాగమనమువల్లనూ నాగృహము పవిత్రమై తమ గిందరి శుభాశీర్వాదమువల్లనూ యీ ఇద్దరియొక్క సమ్మిళితమైన నూతన జీవితము ధన్యమవుతుంది."

ఒక అవ్యక్తమైన, మధుర కలరవముతో సభాభవనమంతయూ ప్రతిధ్వ నించింది, విజయకు సమీపంలో కూర్చొనియున్న ఒక యువతి, ఆమె చేతిని తన చేతిలోనికి తీసికొని నొక్కింది. రాసవిహారి ఒక గంభీరమైన దీర్ఘశ్వాసము విడిచి, మరల—"[illegible] మాతృభూమిని చూచినగాని మన కోరిక ఫలించదు [illegible]. కాని ఆ అపరాధం నాది! నేడు [illegible] ఎదుట, ముక్తకంఠంతో ఆదోషం నాదేనని ఒప్పుకుంటున్నాను. మనం [illegible] జీవితాలనుగురించి [illegible] నోచుకోమూ[illegible]

చూంటూ వుంటూను. కార్యసమయాన మన కీవిషయమే జ్ఞప్తియుండదను! మనసూరి యింతత్వరగా మనలనందరినీ వదలిపోతాడని ఎన్నడూ అనుకోలేదు"— అని కణం సేపటివరకూ వూరుకున్నాడు.

అతడి పశ్చాత్తాపంతో నిండియున్న హృదయ చిత్రంయొక్క ప్రతిబింబం ముఖంలో కనిపించసాగింది. తరువాత ఒకసారి దీర్ఘమైన శ్వాసను విడచి, శాంత —గంభీరస్వరముతో—"కాని యిప్పటికి నాకు తెలిసినది, అంతవల్ల నా యీ శరీరస్థితిని చూసి, రాబోయే ఫాల్గుణ మాసంవరకే ఎక్కువకాలంవరకు ఆగేందుకు నా మనస్సొప్పుటలేదు, ఇంకా ఆలస్యంచేస్తే, నేనుకూడా యీ శుభకార్యాన్ని కళ్ళార చూడలేనేమో, ఎవరు చెప్పగలరు।

మరల ఒకవిధమగు అస్పష్టధ్వని సభాభవనంలో చెలరేగింది. రాసవిహారి తన కుడి—ఎడమవైపుల చూచి, విజయను ఉద్దేశించి,-"వనమాలి తన ఆస్తియంతటితో పాటు తన కూతునుకూడ ఏభావంతో నొప్పచెప్పిపోయాడో, ఆవిషయంలో ధర్మబుద్ధితో నేను ఏమాత్రమూ లోటులేకుండా నాకర్తవ్యాన్ని నేను నెరవేరుస్తాను. ఈనూతన దంపతులు యిద్దరూ కూడా మీ ఆశీర్వాదము వల్ల దీర్ఘాయు లగుదురుగాక; సత్యమును ఆశ్రయింతురుగాక, కర్తవ్యమును పాలింతురుగాక. తన తండ్రిని వెళ్ళగొట్టిన, ఈ చోటునుండియే పునఃప్రతిష్ఠితులై సత్య ధర్మ ప్రచారము చేతురుగాక, దేవునితో యిదే నా ప్రార్థన."

వృద్ధాచార్యుడు దయాల్ చంద్రుడు యీప్రసంగముపై ఆశీర్వదించెను.

అప్పుడు రాసవిహారి విజయను సంబోధిస్తూ-"అమ్మాయీ, మీనాన్నగారు ఇప్పుడులేరు. నకేవలము నీ తల్లికూడా బాలకాలమందే స్వర్గమున కేగినది; లేకపోతే, యీసంగతి నిన్ను అడుగవలసినపని వుండేదికాదు. నిర్గుణమా. ఈ అతిథులనందరినీ వచ్చే ఫాల్గుణ మాసంలో యిచ్చటకు మరలరావలసినదిగా ఆహ్వానించనా?"

విజయ ఏమనగలదు—క్షోభ, భయము, దుఃఖములతో ఆమె కంఠము అర్థగింపబడినటుల అయిపోయింది. ఏమీ జవాబివ్వకనే తల వంచుకొని కూర్చున్నది. అప్పుడు క్షణంసేపు నిరీక్షించి, కొంచెంనవ్వి, రాసవిహారి—"చిరంజీవివై వర్థిల్లుబిడ్డా, నువ్వేమి చెప్పవద్దులే— మేము తెలిసికొన్నాము" అనిఅన్నాడు.

తరువాత నిలబడి, రెండుచేతులు జోడించి, రాసవిహారి—"వచ్చే ఫాల్గుణమాసంలో ఒకసారి దయచేయవలసినదిగా మిమ్ములనందరినీ ప్రార్థిస్తున్నాను." అని తెలియజేసెను.

అందరూ తమ సమ్మతిని వెలిబుచ్చిరి. విజయ యిక ఆగలేక పోయింది. అప్పుడామె అస్పష్టధ్వనితో—"నాన్నగారు పోయి యేడా దైనా కాలేదు—" అన్నది.

విపరీతముగ కారుచున్న కన్నీటివల్ల ఆమాటకూడ పూర్తిచెయ్య లేక పోయింది.

రాసవిహారి రెప్పపాటు సమయంలోనే విషయాన్నంతనీ కని పెట్టాడు; విచారసూచకంగా వెంటనే—"నిజమే అమ్మాయీ! ఈమాట నాకు గుర్తులేకపోయింది. నీవు నాబిడ్డవు అయినా-కాకపోయినా, యీ వృద్ధ పితపొరపాటును తెలియ జెప్పావు?"

విజయ వెంటనే పమిట చెంగుతో కన్నీటిని తుడుచుకుంది. రాస విహారి దీనినికూడ కనిపెట్టాడు. తరువాత ఒక దీర్ఘమైన శ్వాసము విడచి గద్గదస్వరంతో—"దానికికూడా యిక ఎక్కువ ఆలస్యం లేదు"

తరువాత అందరివైపు చూచుచూ "వచ్చేవైశాఖమాసంలో యీ శుభకార్యం జరుగుతుంది, — అబ్బాయీ, విలాసూ, రాత్రిఅయింది. రేపటి ఉదయంనుంచీ చాలా పనివుంది. మన అందరి భోజనాలకూ ఏర్పాట్లు—కాదు, కాదు, సౌకర్లపైన వదలటం మంచిదికాదు,—నీవు స్వయంగా వెళ్ళు; పద, నేనుకూడా వస్తున్నాను.—మరి, మీరంతా అనుమతిస్తే, నేను కొంచెం—"

అంటూ కొడుకు వెనుకనే లోపలకు వెళ్ళిపోయాడు.

యథాసమయానికి విందు జరిగింది. చాలా జాగ్రత్తగా ఏర్పాట్లు జరుగుటవల్ల ఏవిధమైన లోటూ జరుగలేదు. రాత్రి పన్నెండు గంటలప్పుడు, ఒక స్తంభంచాటున, చీకటిలో, ఒంటరిగానుంచొని విజయ పాంత్రికోసం ఎదురుచూస్తూవుంది. రాసవిహారి ఆకస్మికంగా ఆమెనుచూసి ఆశ్చర్యపోయాడు: ఉలికిపడి—"ఇక్కడ ఒంటరిగా ఎందుకు నుంచున్నావు అమ్మాయీ? రా, రా. యింట్లోక వెళ్ళిపోదాం"

విజయ తలవూపి—"లేదు బాబాయిగారు, ఇక్కడబాగానేవుంది లెండి"

"చలిగావుంది అమ్మాయీ, ఆరోగ్యంచెడుతుంది"

"లేదు చెడదులెండి"

అప్పుడు రాసవిహారి ఆమెకు దగ్గరగానుంచొని గృహలక్ష్మి 'చీకటి ప్రకాశం' మొదలైన మధురమైన విశేషణాలతో ఆమెను అభినందిస్తూ, ఒకసారి మళ్ళావిజయను ఆశీర్వదించడం ఆరంభించాడు. విజయ శాతవిగ్రహమువలె కదల మెదలక యీ స్నేహాభినయాన్నంతనూ చూస్తూ సహించి వూరుకున్నది.

ఆకస్మికముగా రాసవిహారికి ఒక విషయం జ్ఞప్తికివచ్చింది. అందువల్ల ఆతడు—"నీకీమాట చెప్పుదామని పూర్తిగా మరచిపోయాను. ఆమైక్రోస్కోపు ఖరీదు నరేంద్రుడికి ఇచ్చేశాను."

ఎనిమిదిరోజులయింది. నరేంద్రుడు యంత్రాన్ని విజయ యింట వదలివెళ్ళి. ఆరోజునుండి మరల అతడు విజయయింటికి రానేలేదు. ఈరోజు ఎంత కష్టంగాగడిచాయో, విజయకు మాత్రమే తెలుసు, నరేంద్రుడు సెనెట్ యింటిలో వుంటాడని తెలుసు, కాని, ఆయిల్లు ఏవూళ్ళోవున్నదో ఎక్కడవున్నదో, ఆమె ఎవరో! తెలియదు. ఈపొరపాటు ఆమెనుమాటిమాటికి వ్యసనపెట్టసాగింది. కాని, దానిని నివారించుకొనేందుకు ఏవుపాయ

మూలమెకు కానరాలేదు. అందువల్ల రాసవిహారి చెప్పిన యీమాట వినగానే ఉలికిపడి విజయ—"ఎప్పుడిచ్చారు?

రాసవిహారి కొంచెం ఆలోచించి—"ఆమరునాడే యిచ్చాననుకుంటా. దాన్నికొనే వుద్దేశంలోనే వుంచుకున్నావని విన్నా. ఏమన్నావో అన్నావు. మాట అన్నాక ఎక్కువేకానీ, తక్కువేకానీ, యింకేమన్నాకానీ, ఖరీదు యిచ్చేశాము. నేనుపుట్టాక నేటివరకూ మాటను నిలుపుకుంటూవస్తున్నాను. పాపం అతడికి డబ్బుకు చాలా యిబ్బందిగా వున్నట్లుంది. డబ్బురాగానే ఏదోజీవనం చేసుకొనేందుకు వెడతాడు—వెళ్ళి ఏదోవిధంగా పొట్టపోసుకుంటాడు. ఏమన్నాకానీ, అతడు మనకు పరాయివాడుకాడు, మన మిత్రుడి కొడుకు. అతడికి డబ్బుచాలా అవసరమనిన్నీ, రాగానే వెళ్ళిపోతాడనిన్నీ, తెలిసేప్పటికే. నేను వూరుకోలేకపోయాను. వెంటనే డబ్బుయిచ్చేశా. అలాంటప్పుడు నేనిస్తేనేమి, నువ్విస్తేనేమి, రెండూ ఒకటే. పదీ-పరకా ఎక్కువ తీసుకుంటే తీసుకున్నాడు. పోనీలే"

విజయ ఏమీ మాట్లాడలేకపోయింది. కొంచెంసేపు ప్రయత్నించి "డబ్బు ఎక్కడ యిచ్చారు?"

రాసవిహారి యీమాటకు ఎలా విపరీతార్థం తీశాడో దేవుడికెరుక. అతడు ఉలికిపడి—"లేదు, లేదు, ఏమిటీ, డబ్బు రెండుసార్లు తీసుకొన్నాడా? కాని అతడి ముఖంచూస్తే అలా కనిపించలేదే. ఎవరిదీ దోషము అనను? ఈవిధంగా మాటలవల్ల మోసపోతూ-పోతూ వృద్ధుణ్నే అయాను. సరే, ఏమన్నాకానీ, రెండువందల రూపాయీలు యెక్కువగా పోయాయి. సరే, ఆడబ్బు నేను యిచ్చుకుంటాను. ఇలాంటివాటితోనే గుండె రాయి అయిపోయింది. ఇక యిలాటివి జరుగదు. పోనీలే, ఆడబ్బు నేను—"

విజయ యిక సహించలేక పోయింది. ఆమె కటువుగా—"మీరు వృథాగా భయపడుతున్నారు! అతడు మోసపుచ్చి రెండు పర్యాయములు డబ్బుతీసుకునేవాడుకాదు—ఆకలితో కులుకుల మాడే సమయమైనా

అలా చేయదు? అయన్ని ఎప్పుడు కలుసుకున్నారు? అయనకు డబ్బు ఎప్పుడు యిచ్చారు?

రాసవిహారి ఏమీఎరుగనటుల దీర్ఘంగా శ్వాసను విడచి—"బ్రతికి పోయరా బాబూ! డబ్బేం కొద్దిగానా—రెండువందలరూపాయీలు! అవి ఆమె ముందునుంచి వెళ్ళిపోవాలని చాలా ఆదుర్దా పడ్డాడు! ఒక్కసారి ఎదుట ఎవరో కనిపించినట్లుగా నటిస్తు ఎవరురా అక్కడ? విలాసూ? పల్లకీ సిద్ధంచేయించావా? ఎంత చలిగావుంది! నేను చూడకపోతే, ఏపనీకాదు!"

ఇలా అంటూ అతిక్రోధంగా నటిస్తూ, బుద్ధిపూర్వకంగానే అచ్చట నున్న ఒక స్తంభాన్ని విలాసునిగా కల్పించి, తొందరగా అచ్చటినుంచి వెళ్ళిపోయాడు.

12

విలాసునకు తనను సమర్పించుకొనుట ఒకప్పుడు విజయకు ఏమాత్రమూ కష్టమైన విషయముకాదనిపించెను కాని, నేడో, విలాసుడేకాదు, ఈభూలోకమంతటను, ఇన్నికోట్లమంది మనుష్యులలో కేవలము ఒకరిని మినహాయించి వేరెవరికి విలాసుని తాకుటకుకూడ మహాపాపముగను, అసహ్యము గను తలచుచున్నది. ఈరీతిని రాసవిహారి యింటినుండి పల్లకిమీద వెళ్ళు నప్పుడు విజయ ఈ సంగతిని గురించియే తలంచుచూ యింటికి జేరెను. దీని విషయమై తన తండ్రియొక్క అభిప్రాయము ఏమో సరిగా తెలుసు కునే అవకాశము తనకు లభించలేదు. కాని, అతని మరణానంతరము తన భవిష్య జీవితము విలాసవిహారితో కలసి గడచుననే నిశ్చయము విజ యకు కలిగినది. ఇందుకు విరుద్ధముగా జరుగవలసిన పరిస్థితులు సంభ వించునని ఆమె స్వప్నములోకూడ తలంచలేదు.

ఇటువంటి పరిస్థితిలో ఒక అనాసక్తుడు, ఉదాసీనుడునగు పురుషుడు ఆకాశము నందలి ఒక కానరానిచోటనుండి ధూమకేతువువలె, ఆకస్మికంగా వచ్చి ఒక్కపెట్టుతో తానునాం కాలమునుంచి నిర్మించుకొనిన భావము

అన్నిటిని తారుమారుజేసి, చివరకు వాటి నామరూపములు లేకుండా జేసి తన మనస్సునాక్రమించి ఎక్కడికో తప్పుకొనిపోయి కానరాకుండెను. చివరకు తన జ్ఞాపకచిహ్నమునుకూడా దేనినీ విడచిపోలేదు—ఇది నిజమోలేక పూర్తిగాస్వప్నమో, ఏదైనది తెలుసుకొనవలెననే తలంపుతో నేడు విజయ, తనఆత్మను జాగరితమొనరించి యోచించుచున్నది. ఇది నిజముగా స్వప్నమే యగుచో, మోహము ఎన్నాళ్ళలో తొంగిపోవును? ఒకవేళ సత్యమే యగుచో; అది యీ జీవితములో ఏరీతిని సార్థకమగును?

ఈ ఆలోచనతో యింటికివచ్చి విజయ నిదురపోవప్రయత్నించింది. కాని తపించియున్న ఆమస్తిష్కము దాపుకు కూడా నిద్రరావటల్లేదు. కొద్దికాలమునుండి రాత్రింబవళ్ళు తనను బాధించుచున్న,యీవిషయములో ఏమైనా సత్యమున్నదా, లేక కేవలము గగన కుసుమము లాటిదేనా? అనెడి చింత ఆమెను మాటిమాటికి బాధించుచున్నది, అంతేగాదు. ఈ దారుణ సమస్యను ఎవరైన పరిష్కరించగలరా? యని మరియొక విచారముకూడ ఆమెకుగలదు,

ఆమెకు తల్లిలేదు. తండ్రి పరలోక గతుడైనాడు. సోదరీ-సోదరులు అసలేలేరు. 'నా' —అనువారు రాసవిహారి మినహా మరెవరూలేరు. అతడే, బంధువు, మిత్రుడు, ఆత్మీయుడు, క్షేమాభిలాషి. ఏశుభోద్దేశమును నెరవేర్చుకొనే సంకల్పముతో—వెంటపడి —తొందరపెట్టి —బాల్యం నుంచీ వున్న కలకత్తాయందలి సమాజమునుండి ఎడబాటుని కలిగించి, యిక్కడకు తనను తీసికొని వచ్చినాడో, ఆఉద్దేశ్యము నేడు విజయకు తేటతెల్లమయినది. అంతేకాదు నరేంద్రుని విదేశమునకు వంపుటకై అడుగకనే ధనసహాయముచేయుట, తనయింటియందు అతిథులకు భోజనాది వసతుల నేర్పాటుచేయుట, ఆహ్వానించిన ప్రతినిధులయెదుట తెచ్చిన వివాహ ప్రస్తావన. సిగ్గువల్ల మెదలక తాను వూరుకొనుటను తన అంగీకారముగా అన్వయించి అందరితోనూ యీవిషయముచెప్పుట, మొదలైన కార్యములద్వారా అన్నివిధములా తనను వశపరుచుకొనుటకు రాసవిహారి చేసిన ప్రయత్నములన్నియూ, విజయకు బోధపడినది.

కాని, ఇందులో రహస్యమైనటువంటివన్నీ, ఆశ్చర్యపడవలసినటువంటివన్నీ విషయమేమన-రాసవిహారిచేయు ఏపనియందునూ విద్రోహము చేయుచున్నాడనే భావము ఏమాత్రముకూడా కన్పించుటలేదు. అప్పటికీ, వృద్ధునియొక్కయూ వినమ్ర, స్నేహ-సరస మంగళోపచారాలకు చాటున దాగియుండి నివారించరాని ఒక మహాశక్తి విజయను ప్రతిదినము తన వలలో వేసుకొనుటకు అనుకూలముగ సమీపమునకు ఏవిధముగ తీసికొని పోవుచున్నది। దీనితోపాటు, తాను యీశక్తినుంచి తప్పించుకొనుటకు ఏమిపాయమునూ లేకపోవుట, ఆమెను, ఒంటరిగా యింటియందుండుటను కూడ మహాభయంకరముగ వేధించసాగినది. ఇటుల రాత్రంతయూ ఒక్క ఘడియసేపుకూడ నిద్ర లేకుండ గడచిపోయినది. ఆమె వెక్కివెక్కి పరలోకమునకేగిన తండ్రిని మాటిమాటికి పిలిచి—"నాన్నా, నీవు వీళ్ళ సంగతిని ఎరిగియుండికూడా నన్ను వీళ్ళగుప్పెట్లో ఎందుకు వుంచావు! వారికెందుకు వప్పగించి పోయావు।"అని వాపోవసాగింది.

ఒకానొక సమయమున తాను స్వయముగనే విలాసుడియందు పున్నటువంటి మక్కువగలిగియుండి, అతనితోకలసి,తన తండ్రి అభిప్రాయమునకు విరుద్ధముగ నరేంద్రుని సర్వవిధముల నాశన మొనర్చుదమని నిశ్చయించుకొన్నది, ఆనిశ్చయమే నేడు తన ఇచ్ఛను అంతను పోగొట్టి తన మనస్సును స్వాధీనపరచుకున్నది, ఆవి తలంపురు రాగానే ఆమెగుండె బ్రద్దలు కాసాగినటుల భావనకలిగినది. ఆమె మాటిమాటికి తనలో తాను—సర్వనాశనమునకు మూలమైన వీరిని, "స్నేహమును అంధుడై మాతండ్రి ఏల నిర్మూలన మొనర్పలేదు; ఎందుకు వీరిపై యీ సమస్తమూ వదలిపోయెను, యిలా చేసి, నన్ను స్వేచ్ఛలేనిదానిగా ఎందుకు చేసినాడు!—అని ప్రశ్నించుతూ సాగింది. ఈరీతిని దుఃఖమువలన కారిన కన్నీటితో తలదిండంతయూ తడిసిపోయింది. ఈ నా హృదయ వేదన స్వర్గవాసియగు నాతండ్రికి వినిపించుటలేదు కాబోలు? దీనికి ప్రతీకారము చేయు మార్గమేదియూ అతని చేతులందులేదా? అని ప్రశ్నించుకొన్నది.

రెండవరోజు ఉదయమున, పరేశుని తల్లి ఎన్నోమారులు పిలిచిన పిమ్మట, మెలకువ వచ్చి కనులు తెరచునప్పటికి, చాల ప్రొద్దెక్కినది.

లేచుట తడవుగా ఇంటి బయటపోవక అంతయూ ఆహ్వానింపబడిన అతిధులతోనిండియున్నటుల తెలిసినది! ఆమెవచ్చుటే ఆలస్యమట. తన యీ తప్పును త్వరలో దిద్దుకొనుట ఎలా?— నేడు కానున్న ఉత్సవమునుగురించి తలంపునకు రాగానే ఆమెకు విచారముకలిగినది. శీతకాలపు ఉదయపుయెండ తోటయందలి మామిడిచెట్లకొమ్మలపై వ్యాపించియున్నది. ఆ చెట్లఆకుల సందులనుంచి రైతులు. గొడ్లకాపరులు ఆడుచూ- పాడుచూ పచ్చిక బయళ్ళకు పశువులను మేపుటకు తోలుకొని పోవుట కనిపించ సాగినది. ఈ గ్రామానికి వచ్చిననాటినుండి ఆమెకీ దృశ్యము కనిపించుచునే యున్నది. ఒకొక్కప్పుడు తొందరపనులు వున్నప్పటికీ ఆనందకరమైన యీ దృశ్యమును చూచుటను మానెడిదికాదు. కాని, నేడు ఇందులో ఎట్టిమాధుర్యముగలదో యోచించుటకుకూడ ఆమెకు అసంభవముగనే కన్పించసాగినది. పైగా, పురాతనవస్తువువలె మొదటినుండి చివరవరకు అంతయు ఆనందవిహీనముగనే కన్పించ సాగినది. అలసియున్న తననేత్రములను విజయ యీదృశ్యముపైనుంచి మరల్చి మరొకవైపునకు త్రిప్పగనే కాలీపాదు ఒక్కొక్క-గంతుకు మూడేసిమెట్ల చొప్పునదాటుచూ అతిత్వరగా మేడపైకెక్కి వచ్చుట ఆమెకు గోచరమైనది. ఒకరినొకరు చూచుకొనుట తడవుగా, వచ్చుచున్నవాడు మధ్యలోనే ఆగి, ఏదో మునుగుకుపోవుచున్న దన్నటుల, చెయ్యెత్తి ఆమెతో,— "అమ్మా, తొందరగా రావాలి! చిన్నబాబుగారు చాలా కోపంతో వున్నారు! ఇవ్వాళ యింత ఆలశ్యం చెయ్యొచ్చా!"

నౌకరు నోటినుండి యీసమాచారమును వినగానే విజయయొక్క శరీరము, మనస్సునందు- తుపాకీమందు రాశిపైన నిప్పురవ్వవేసినరీతిని భయంకరమైన విప్లవము చెలరేగినది, పాదమునుండి తలవరకు ఒక్క త్రుటిలోనే భగ్గున మండినటుల తోచినది. కాని, దబాయన ఏమీ చెప్పజాలకపోయినది. ఆమె నేత్రద్వయము ప్రజ్వలితమైనవి, మరియు మధ్యాహ్న సూర్యభగవానుని కిరణములు స్ఫటిక ఖండముపై పడినప్పు

దేరీతివి జాజ్వల్యమాన తేజముతో వికీర్ణ మొనర్చుచుండునో, అదేరీతివి విజయి నేత్రములనుండి క్రోధాగ్నిజ్వాలలు వెడలసాగినవి. కాలీపాదు విజయయొక్క మండుచున్న నేత్రములనుచూచి భయముచే తటపటా యించి, ఏదో చెప్పబోవుచుండగా, విజయ తన క్రోధమును అణచుకొవి క్రిందివైపు సౌంజ్ఞచేయుచూ "నీవు క్రిందికిపో కాలీ" అంది.

ఈఇంటిలో "చిన్నబాబు" అన విలాసవిహారియనిన్నీ పెద్దబాబు అన రాసవిహారియనిన్నీ అర్ధమవి విజయకు తెలుసు. విజయకు నేడే యీవిషయము ప్రప్రధమముగా తెలసినది-ఏమన-ఈతండ్రి కొడుకుల కోపమునకు గృహయజమానురాలగు తానుకూడా భయపడవలెననెడి భావ ముతో యిచ్చటి దాస-దాసీ జనములు తలచుచున్నారని; కొద్ది కాలము లోనే విలాసుడు యీయింటి యజమానియై కూర్చున్నాడనిన్నీ. తాను అతని అనుగ్రహమునకు పాత్రురాలను కావలసిన దానినైనట్లున్నూ-తెలిసి కొన్నది యిట్టిపరిస్థితిలో తాను వున్నటుల నేడు విజయకు స్పష్టపడినది.

అరగంట గడచినపిమ్మట ముఖప్రక్షాళనాది కముల నిర్వర్తించు కొవి,బట్టలు మార్చుకొవి తయారై, విజయక్రిందికిదిగి వచ్చునప్పటికి అతిధులందరూ టీ త్రాగుచుండిరి. వచ్చిన అతిధులందరూ తమతమ స్థాన ములనుంచి లేచి విజయకు అభివాదన మొనర్చిరి. ఆమెముఖము వాడియుం డుట, నేత్రములు ఉదాసీన భావముతో మండుటనుచూచి, అనేకమంది కంఠములనుండి అస్పష్టమైన ఉద్విగ్న ప్రశ్నలు కూడా వినిపించినవి. కాని, విలాసునియొక్క తీవ్రమగు కటువైనమాటలవల్ల అవన్నియును అణగిపోయెను. అతడు తన చేతియందలి టీపాత్రను నోటినుండితీసి, చలిమని చేబులుపైనుంచి— "ఇప్పటికికూడా నిద్రలేవకనే వుండవలసి నది. నీప్రవర్తనవల్ల నాకు క్రమంగా విరక్తికలుగుచున్నది. ఈమాట చెప్పకుండా నేను వుండలేను" అన్నాడు

కోపాన్ని వెలిబుచ్చే అధికారం అతనికి వున్నది— అనేవిషయం ఒప్పుకోదగ్గదే. కాని. యింతమంది పరాయివాళ్ళ ఎదుట కాబోయేభర్త

యొక్క యీ కర్తవ్య-పరాయణత్వము, చాల అసభ్యముగ అందర్నీ బాధించి విస్మితుల నొనర్చింది. కాని, విజయి అతని వైపు చూడనైనా లేదు. ఏమీ జరుగనరీతిని, అందరకూ ప్రతి నమస్కారమొనర్చి, ముందుకుపోయి, వృద్ధుడగు దయాళబాబుకు దగ్గరగా కూర్చున్నది. వృద్ధుడు చాలా వ్యథ పడ్డాడు. విజయ అతని వద్దకు వెళ్ళి శాంతంగా—"మేటీ త్రాగుటలో విఘ్నం కలుగలేదుకదా? ఇవ్వాళ ఉదయం లేవలేకపోయాను, అపరాధం జరిగింది" అన్నది.

వృద్ధుడగు దయాళబాబు స్నేహార్ద్ర స్వరంతో, 'ఓహో' అని సంబోధించి విజయతో—" లేదు. మాలో ఎవరికీ ఏ యిబ్బందీ కలుగ లేదు. విలాసబాబు, రాసబిహారి బాబులు మా కేవిషయంలోనూ ఏలోటూ రానివ్వలేదు నీ పరిస్థితి బాగుగా వున్నట్టులేదు; శరీరమున స్వస్థత లేదా?"

ఈ ఆచార్య మహాశయుడు ఎప్పుడూ కలకత్తాలోనే వుంటూ వుంటాడు; కాని విజయకు పూర్వపరిచితుడు కాడు. నిన్నటి భోజన కూడా విజయ యితనిని సరిగా చూడలేదు. అయినప్పటికీ, నేడు ఆ మహాసభలో కాలుపెట్టి, ఆ అతిథులందరివైపు ఒకసారి చూడగనే, యీవృద్ధుని సౌమ్య మూర్తి విజయను తనవైపునకు ఆకర్షించింది; అతనిని చూడగనే, అతను తనకు అపుడు అని ఆమె హృదయము చెప్పింది. ఇప్పుదాతడు స్నిగ్ధము, కోమలమునైన కంఠస్వరమున విజయ కర్ణములలో ప్రవేసించి, ఆమె హృదయాగ్నిని చాలావరకు చల్లార్చినది. అతని గొంతు, తన తండ్రిగొంతువలె నున్నటుల కనిపించినది— ఆమెకు.

దయాళబాబు ఒక కోచిపైన కూర్చున్నాడు; ప్రక్కన కొద్దిగా ఖాళీస్థలము ను చూపుతూ— "వుంచున్నావేమి బిడ్డా, ఇక్కడ కూర్చో. జ్వరమేమియూ తగులలేదుగదా?"

విజయ అతనిప్రక్కన కూర్చున్నది: కాని, ఏ జవాబూ యివ్వ జాలకపోయినది; తలత్రిప్పి మరొకవైపు చూడసాగినది. వచ్చుచున్న కన్నీటిని ఆపుజేయుట ఆమెకు రానురాను అసంభవము కాసాగినది.

వృద్ధుడు మరల అదే ప్రశ్నను వేసెను. ఈ పర్యాయము అందుకు జవాబుగా తలఊపి కేవలము 'లేదు' అని మాత్రమే జవాబివ్వగలిగినది.

విచారముతో నిండియున్న కంఠస్వరమును వృద్ధుడు కనిపెట్టెను. ఒక క్షణంసేపటివరకు ఏమీ అనకనే, సంగతినంతనూ అర్థముచేసికొని, మనస్సులో కొంచెముగా నవ్వుకొనెను. ఈ ఇంటి యాజమాన్యమును. స్థిరపడక పూర్వమునుండియే తానే గైకొని, తన కాబోవు ననుకొనెడి గృహిణిని యిప్పటినుండియే కఠినముగా మందలించుచూ మాట్లాడ నారంభించుట మూర్ఖుడగు విలాసునకు వికృతిగనున్ననూ జ్ఞానవృద్ధుడగు దయాళుబాబుకు నవ్వును కలిగించిన వనుటను. ఎవరునూ దోషముగ నెంచరుగా!

దయాళుబాబు తనవద్దకూర్చొనియున్న యౌవనావస్థయందున్న మానవతియగు విజయమనస్సును స్వస్థపరచుటకై నెమ్మదిగా, ఆమెకు కొన్ని ధార్మికవిషయములను చెప్పనారంభించెను. ఇంతచిన్నవయస్సునందే ఈసత్య ధర్మముపై వారికి (విజయ, విలాసుడు) గలశ్రద్ధ, పట్టుదల, భక్తిని గురించి మిగుల ప్రశంసించి, చివరకు—"భగవంతుని ఆశీర్వాదబలము వల్ల మీ ఉద్దేశ్యము జయప్రదముగ నెరవేరుచుండునుగాక। కానిఅమ్మాయీ మీరు వేసిన యీ మందిరప్రతిష్ట సక్రమముగ నడచుటకై మీరు చాల శ్రమపడి, స్వార్థత్యాగమొనర్చవలసియున్నది. నేనుకూడా పల్లెటూరి వాడనే. అందువల్ల ఈ బ్రహ్మధర్మమును పల్లెలలో వ్యాపింపజేయుట చాలకష్టమని అనుభవపూర్వకముగ తెలుసుకొన్నాను. అట్టి పరిస్థితిలో మీరు పల్లెలలో బ్రహ్మధర్మబీజమునునాటి, దానిని వృద్ధిలోనికి తెచ్చినచో, నిస్సందేహముగ మరొక మహత్కార్యము నొనర్చినవారే—ఎంతోకాలమునుండి తీరని యాసయొక్కటి నెరవేరుతుంది. మీ యీ ప్రశంసనీయకార్యమునకు ఏవిధంగా ఏశబ్దములతో ఆశీర్వదించ వలెనో తోచుటలేదు!

ఈమందిర స్థాపన విషయమై తనకేట్టిఉత్సాహమూలేదనిన్నీ ఇందువల్ల ఏవిధమగు ప్రయోజనమూ వున్నట్టుల తనకు కనిపించుట లేదనిన్నీ చెప్పదమని—విజయ నాలుకచివరకు వచ్చినది; కాని ఆభావమును అణచి

వైచుకొని, కోమలకంఠముతో అతనిని "ఒక జటిలమైన సమస్య పరిష్కారమగునని ఎందుకనుచున్నారు?" అని ప్రశ్నించింది.

దయాళు—"అవును బిడ్డా, వంగదేశమందలి పల్లెలలో నివసించుచున్న కోట్లకొలది గ్రామీణుల మాత విశ్వాసములను పోగోలగలది. యీ ఒక్క బ్రహ్మధర్మమేనని నా ఆత్మ విశ్వాసము. ఎచ్చట దేనికి తావు లేదో, ఎచ్చట దేనికి ప్రయోజనములేదో - అచ్చట అది నిలువజాలదు. జీవించజాలదు. కాని, ప్రయత్నముచేసి దానిని అనేకులలో ఏఒక్కనాడైన జీవించియుండునట్లు చేసినచో, నిస్సందేహముగ ఏనాటికైన దానిఫలితము లభించిగలదని ఆశించవచ్చును. మనమతమునందలి గుణ-దోషములు నీ వెరుగని వేమున్నవి! ఒక్కసారి జ్ఞప్తికితెచ్చుకొని ఆలోచించి చూడు."

విజయ మరల ప్రశ్నించుటను మాని, ఆలోచించసాగినది. ఆమె హృదయములో తనదేశమును ఉన్నతస్థితికి తేవలెననెడి కోరిక సహజముగనేగలదు. అది నిజము కూడను. వృద్ధాచార్యుని చివరిమాట ఆమెను ఆందోళనపరచినది. మందిరస్థాపన యనెడిపేర బ్రహ్మాండమైన కీర్తిని సంపాదించవలెననెడి కోరికతో విలాసుడు, వ్యధనొందియున్న విజయ హృదయమునకు యింకనూ వ్యధను కలిగించుచుండెను. విజయ, యీ వేదనవల్ల మిగుల బాధ నొందుచున్నది; ఈ రీతిని బాధను కలిగించుచున్న వానికి ప్రతిగా, బాధను కలిగించుటకు తనకే ఉపాయమూ తోచనందువల్ల, ఆమె హృదయము, యీ మందిరస్థాపన విషయములో పూర్తిగా విరుద్ధముగా వున్నది. కాని, దయాళుబాబు చేసిన ఉపదేశమును వినగానే విజయకు తాను పొరబడితినని తెలిసినది. అంతేగాదు, విలాసుడు వాస్తవముకు హృదయహీనుడూ క్రూరుడూ కాదేమో ననిపించినది—అతని యీ కఠోరమైన మాటలు, అతనికి తన ధర్మముపైగల ప్రబలమైన అనురాగముయొక్క ప్రకాశము అయియుండ వచ్చును. మానవ ఇతిహాసములో యిట్టి దృష్టాంతములకు కొరతలేదు! ప్రపంచమందలి మహాకార్యములెల్లను, ఎవరో వొకరికి కష్టమును కలిగించెడివిగా వుండితీరునని ఎచ్చటనో చదివినటుల విజయకు తోచినది. అంతేగాదు, లోకకల్యాణార్థమై యిట్టి

మహాత్కార్యభారమును తమపై నిడికొనిన మహాసుభావులు ఏ ఒకరిద్దరికో శిష్టులుగనుండినప్పటికి దానిని లక్ష్యపెట్టరు! ఈ కారణమువల్లనే అట్టి వారిని అనేకస్థలములందు, నిర్దయులు విషువులు మొదలుగాగల విశేషణములతో ప్రసిద్ధమొనర్తురు. చాలకాలమునుంచి పొందుచున్న శిక్షణ, సంస్కారముల మూలమున విజయకు బ్రహ్మధర్మమందు ఎవరికిని తీసిపోని అనురాగముగలదు. బ్రాహ్మధర్మప్రచారము పైననే దేశకల్యాణము ఆధారపడియున్నదని, ఆవృద్ధుని నోటి వెంట విన్నప్పుడు, విజయ ఉన్నతవిద్యనభ్యసించినవాడునూ, సత్యప్రీతిగల అంతఃకరణము గలవాడునూ అగు విలాసుని క్షమించకుండ వుండజాలక పోయినది. చివరకు విజయ తనకు తాను యీ రీతిని చెప్పుకోసాగినది-ప్రపంచంలో మహత్కార్యముల నొనర్చువారి ప్రవర్తన నాలాటి సాధారణ మనుష్యుల ప్రవర్తనతో పోలియుండనందువల్ల, వారిని దోషులుగా ఎంచుట అసంగతము—కేవలము అన్యాయము. చాల ప్రొద్దెక్కుటవల్ల, సభాసదులలో ఒక్కొక్కరే లేవసాగిరి. విజయకూడ లేచినది. రాసవిహారి యీసమయముననే కొడుకును చాటుకు పిలిచి ఏదో చెప్పెను. విలాసుడు. అప్పటినుంచి యీ సదవకాశమునకై ఎదురు చూచుచున్న వానివలె. విజయ లేచిన క్షణకాలము పిమ్మట, ఆమెవద్దకు వచ్చి "ఇవ్వాళ నీ శరీరంలో బాగాలేదా విజయా!" అని ప్రశ్నించాడు.

ఈ ప్రశ్ననే ఒకఅరగంటకు పూర్వము వేసినట్లయితే, విజయ పూర్తిగా నిర్లక్ష్యమొనర్చి, కటువుగా జవాబిచ్చి వెళ్ళిపోయెడిదే; కాని, ఇప్పుడు ఆమెమనస్సు అప్రసన్నముగలేదు, అందువల్లవిలాసునివైపుచూచి —"అవునే, బాగానేవున్నది. నిన్నరాత్రిసరిగా నిద్రపట్టలేదు, అందువల్ల అలా కనిపించుచున్నాను." అన్నది.

విజయ ఇచ్చిన ఈజవాబువల్ల విలాసుడుపొందిన ఆనందమునకు మేరలేదు. లోకములో ఎక్కువమంది మనుష్యులు, దెబ్బకు దెబ్బ కొట్టకుండా వుండజాలరు. తనతప్పును తెలిసికొనికూడా సహించజాలరు. విలాసుడు యీ శ్రేణికి చెందినవాడే. విజయయొక్క ప్రవర్తన తనకు ఎంతఅయిష్టకర

మానానున్నదో, అంతే—కాదు, అంతకంటె ఎక్కువగ—తాను ప్రయత్నిం చసాగెను ఈరీతిని ఘాత—ప్రతిఘాతములవలన కలిగిన అగ్ని, ప్రతి క్షణము భయంకరరూపమును ధరించుచున్నయున అనుభవజ్ఞుడు, గడు సరి, తెలివిగలవాడు, వృద్ధుడు అయిన తండ్రి ఆగ్రహపూర్వకముగ ఓపిక పట్టియున్నందువల్ల కలుగబోవు లాభమునుగురించి ఉపదేశపూర్వకముగ ఎన్నిమారులు చెప్పినప్పటికీ, అవి ఏమాత్రమూ పనిచేయుటలేదు. కాని, విజయనోటినుండి వెడలిన కోమలమైన మాటలు, క్షణంలోనే అతని స్వభా వమును మార్చివేసినది. అతడు తన సహజమైన కర్కశకంఠమును శక్తి కొలది కోమలముగమార్చి —"అయితే, యిప్పుడు ఎండలో బయటకు పోవద్దు. వెంటనే భోజనముచేసి, కొంచెము సేపు విశ్రమింపుము. ఇవ్వాళ వీచుచున్నగాలి మంచిదికాదు, జాగ్రత్తగావుండు. ఆరోగ్యాన్ని చెడగొట్టు కోబోకు"

అనిచెప్పి, శక్తికొలది తన ముఖముపై ఆమెయందు అనురాగము చూపుచున్నటుల భావము వచ్చురీతిని ప్రయత్నించి, తాను తొందరపడి నందుకు క్షమాపణ కోరుచున్నాడా అన్నటుల నటించెను. కాని యీవిధముగ చేయుట అతని స్వభావమునకే విరుద్ధము. అందువల్ల, మరేమియూ అనక తొందర—తొందరగా అడుగులు వేయుచూ, అతిథుల వెనువెంటనే వెళ్ళి పోయెను.

విలాసుడు కనిపించినంతమారమువరకు ఏకాగ్రదృష్టితో విజయ అతనిని చూచుచునేయున్నది. ఆతరువాత ఒక నిట్టూర్పువిడచి, నెమ్మదిగా తనమేడపైనున్న గదిలోనికివెళ్ళిపోయినది. కొన్నాళ్ళనుండి ఏదో తెలియ రాని బాధ అరికాల గ్రుచ్చుకొనిన ముల్లువలె, ఆమెను నస్సుపురాత్రింబవళ్ళు వేదించుచున్నట్టిది. — నేడు ఆకస్మికంగా అది నామరూపములులేకుండా పోయినటుల ఆమెకు కనిపించినది.

సంధ్యాసంస్కారము విధిపూర్వకముగ బ్రాహ్మణమందిరస్థాపన జరి గినది. లోపల ఒక ప్రత్యేక స్థానమున రెండు విలువగల కుర్చీలు ఒకటి కొకటి దగ్గరగా వేయబడియున్నవి. వానిలో ఒకదానిపైన మేళతాళములు

క్రమోయ, విజయు ఆసీనురాలుగా నొనర్చబడితేది; తదుపరి ఆనుకొని యున్న మరొక కుర్చీపై, ఎవరుకూర్చొనుటకై నిర్దేశింపబడినో, ఆసంగతి అందరికిని అప్పుడు తెలిసియే యున్నది. ఒక్క క్షణకాలము విజయ హృదయమునుండి అనేకాలోచనలు చెలరేగినవి; కాని, ఇంతలోనే విలాసుడు వచ్చి తనకై నిర్దేశింపబడిన ఆస్థానమున అధికారపూర్వకముగ కూర్చొనగానే, విజయ హృదయమునుండి వెడలిన జ్వాల చల్లారిపోవుటకు ఎక్కువ సమయము పట్టలేదు.

ఉత్సవము అట్టహాస 13 ముగా జరిగెను·

ఉత్సవము అట్టహాసముగా లేకుండా వున్నచో ప్రజలదృష్టి బ్రాహ్మ మందిరముమీద వుండదని, ఇతరవిషయములపైకి మరలుననే సంశయముతో విలాసవిహారి ఉత్సవమును సమాప్తము కానివ్వడాయెను. పనులన్నీ పూర్తి అయినప్పటికికూడా ఉత్సవము పూర్వమువలెనే జరుగుచుండెను. ఇదివరకుమాదిరిగానే విందులు, ఉపన్యాసములు జరుగుచునే వుండెను. కాని, ఉత్సవమునకువచ్చిన అతిధులందరు యిల్లు—వాకిలి పని—పాటులు వున్నవారలే. అందువల్ల యితరుల డబ్బుతో ఆహార—విహారాదుల నొనర్చుచూ సుఖముగా యిచ్చట కాలముగడుపుటకు వీలు లేదయ్యెను. కావున, చివరకు ఉత్సవమును తప్పనిసరిగా సమాప్తమొనర్చవలసివచ్చెను. ఆరోజున, వృద్ధుడగు రాసవిహారి, ఒకచిన్న ఉపన్యాసమునిచ్చి, ఉపసంహార వాక్యములుగా యీరీతిని చెప్పెను:—"ఎవని అపారకృపా విశేషమువల్ల మన మందరమూ పౌత్తలికపు ఘోరాంధకారమునుండి విముక్తులమై ప్రకాశములోనికి వచ్చియుంటిమో, ఆ ఒక్కడే అయినట్టివాడున్నూ, అద్వితీయుడున్నూ, నిరాకారుడునగు పరబ్రహ్మము యొక్క పాదపద్మముల సన్నిధిని యీ మందిరమును అర్పించిన వీరికి, అతడు కల్యాణ మొనగూర్చునుగాక. అతిత్వరలోనే రానున్న యీ యిద్దరియొక్క సమ్మిళితమైన, నిర్మలమైన, నవీన జీవితపు ప్రారంభ దిన సుముహూర్తమును చూచు భాగ్యమును మన కా భగవానుడు కలుగజేయునుగాక." అని చెప్పి, ఆ కానున్న నూతన దంపతులవైపు చూచుచూ-"

బిడ్డా! విజయా, అబ్బాయీ! విలాసూ, మీరిద్దరూ వీరందరికీ నమస్కారము చేయుడు. శ్రోతులవైపు తిరిగి ప్రియమైన బిడ్డలకు మీరందరూ ఆశీర్వదించుడు అనెను.

విజయా విలాసులు ఒకరికొకరు దగ్గరగా నేలపైశిరమునుంచి వృద్ధులగు బ్రహ్మభక్తులకు నమస్కరించిరి. వారుకూడా అవ్యక్తమధుర స్వరములో ఆశీర్వదించిరి. ఆపిమ్మట సభ సమాప్తమైనది.

సంధ్యాసమయానంతరము విజయ యింటికివచ్చినప్పుడు,ఆమె మనస్సున ఏవిధమగు చంచలభావముగాని, విరోధభావముగాని లేదు. ధార్మిక ఆనందము, ఉత్సాహము, ఆమె హృదయమునంతనూ నింపివేసి. ఆమె తనకుతానే యీరీతిని చెప్పుకొనుచుండుట చేసెను—"పార్థివసుఖమే ఏకమాత్రసుఖముకాదు: కాని, ధర్మముకొరకు, పరులకొరకు, ఆసుఖమును బలిఇచ్చుటే ఏకమాత్ర యదార్థ సుఖము, శ్రేయస్కరముగూను."

విలాసుడితో తనకు ఏవిషయంలోనైనా భేదాభిప్రాయము వచ్చినరానీ కాని ధర్మవిషయమైమాత్రము మాయిద్దరిమధ్యా ఏభేదాభిప్రాయమూ రాకూడదు—అని విజయ తనమనస్సుకు నొక్కిచెప్పినది. ప్రక్కమీద పడుకొనికూడా యీమాటలనే మాటమాటికీ- మంచిపనియే జరిగినది, విలాసుని వంటి స్థిరసంకల్పుడు, స్వధర్మపరాయణుడు, కర్తవ్యనిష్ఠునితో నా జీవితము శాశ్వతముగ ఐక్యముకానున్నది. భగవంతుడు అతనిద్వారా తనకార్యముల నెన్నిటినో నెరవేర్చుకొనుటకొరకే నామనోభావములను యీరీతిని మార్పుచేసినాడని—తలంచసాగినది.

విలాసుడు మరునాడు అందరినీ "తాము కనీసము మాసమున కొకమారైనా దయచేసి, మందిర గౌరవమును పెంపొందింపజేయుప్రార్థన. మేము (తానూ, విజయ) జీవితమంతయు తమకు కృతజ్ఞులముగా నుందుము" అని కోరుచూ వారికి నమస్కరించెను. అతిథులలో చాలమంది, ఆనాటి యీ కోరికకు తమ సమ్మతమును వెలిబుచ్చుచూ తమ తమ ఇండ్లకేగిరి.

జయలక్ష్మి

రాసవిహారి వచ్చి—"అమ్మాయీ విజయా. నీవు యీమందిరమును స్థిరముగా నుంచదలచినచో, యీ దయాళుబాబును యిచ్చట వుంచుట శ్రేయస్కరము" అనెను.

అందుపై విజయ ఆశ్చర్యపడి. ఒడలు గగుర్పొడవ "ఇది సంభవమేనా?"

రాసవిహారి నవ్వి—"సంభవము కానియెడల నేను చెప్పెదనా? వారిని నేను బాల్యమునుంచియూ ఎరుగుదును. ఒకవిధంగా ఆయన నాకు బాల్య—బంధువుకూడను. బీదవారైనప్పటికీ దయాళుబాబు చాల మంచి వారు. నీ యెస్టేటులో ఏదైనా వుద్యోగమునిచ్చి, వారిని యిచ్చట వుంచ వచ్చును. మందిరమువున్న భవనములో వారు వుండేందుకు చోటు లేక పోలేదు. వారు కుటుంబసహితముగా వుండవచ్చును"

దయాళుబాబుపై విజయకు నిజముగనే ఎక్కువ భక్తికలదు. ఆయన నీవనాదని వినుటతోడనే యీ భక్తితోపాటు జాలికూడా కలిగినది. విజయ వెంటనే సంతోషముతో రాసవిహారి ప్రసంగమునకు తన సమ్మతిని తెలుపుచూ— "వారిని యిచ్చటనే వుంచుడు. నాకు వీరు వుండుట ఎంతో ఆనందకరము."

అటులే జరిగినది దయాళుబాబు కుటుంబసహితముగావచ్చి, మోహన బ్రాహ్మమందిరములో నివసించసాగెను.

రోజులు గడిచిపోయినవి. పుష్యముగడచినది. మాఘములోకూడ 10-15 రోజులు గడచినవి జమీందారీవ్యవహారములు, మందిరవ్యవహార ములు చక్కగా సాగుచున్నవి, ఏవిధమైన విరోధభావములుగాని, అశాంతి గాని కలుగుననే సంశయముకూడా ఎవరిమనస్సులయందును కలుగలేదు.

నరేంద్రుని జాడలేదు. అతని కుశల—సమాచారములుకూడా ఎవరి వల్లను విజయకు తెలియలేదు. అతడు రెణ్ణాళ్ళమాత్రమువుండుటకు జన్మస్థానమునకువచ్చెను; రెణ్ణాళ్ళు గడువగనే వెళ్ళిపోయెను. అతని కుశల

సమాచారములు తెచ్చువారుమాత్రమెవరు? అయినా కబురుపంపినది ఎవరికి? కాని, విజయదృష్టి మైక్రోస్కోపు మీదపడినప్పుడల్లా హృదయంలో ఎవరో శూలమును గుచ్చినటుల వా[illegible]డెకిది, మరేమీకాదు. ఇటువంటి కష్టసమయమున యీ యంత్రపు ఖరీదుగా మరికొంత దబ్బు అధికముగ నరేంద్రునికిచ్చిన ఎంతో బాగుండెకిది గదా యని ఆమెకు అనిపించెకిది. ఆమె మనస్సున ఒక విషయము సదా మెలగుచుండెకిది ఆ విషయము జ్ఞప్తికివచ్చినప్పుడు విజయకు ఎంత ఆశ్చర్యము కలుగుచుండెదిదో, అంత యిష్టమున్నూ, సంకోచమున్నూ కలుగుచుండెకిది. రెణ్ణాళ్ళ పరిచయమే అతనిపై యింత స్నేహభావమును ఏరీతిని కలిగించినదా! యని. ఈ విషయమును అతని యెదుట బయటపెట్టలేదు! కాదు, ఈ మిథ్యామోహము ఏదో ఒకనాడు నశించిపోతుంది, కాని యిందువల్ల కలిగే సిగ్గును దాచుకొనేందుకు జీవితంలో ఎచ్చటా స్థానం దొరకదు. ఈకారణమువల్లనే: ఆ రెణ్ణాళ్ళ స్నేహమువలన కలిగిన మమత్వ భావము మనస్సున ఉదయించగానే విజయ ఆ భావమును హృదయము నుండి బలవంతముగ పారద్రోలుచున్నది. ఈ విధంగా మాఘమాసము కూడా గడచినది.

ఫాల్గుణమాసం వచ్చిందో లేదో విపరీతమైన ఎండలు ప్రారంభమయాయి. ఎటుచూచినా జ్వరములతో బాధపడుతొన్నారు. ఈ రోజు ఉదయం, ఆయనను చూడవలెనను సంకల్పంతో, బట్టలు మార్చుకొని తయారై, మేడ పైగదినుంచి క్రిందికి వచ్చింది విజయ. వృద్ధదర్వాను కరాహైయాసింహుడు చేతికర్రను తెచ్చుకొనేందుకు తనగదిలోకి వెళ్ళాడు. ఇతడు వచ్చేలోగా క్రిందిగదిలో టీ త్రాగుతూ కూర్చుంది విజయ. విజయ ఏకాగ్రమనస్సుతో టీ త్రాగుతూవున్న సమయములో 'నమస్కారము'— అని ఆమెకు వినిపించింది.

విజయ ఉలికిపడి తలఎత్తింది: చూడగా, ఎదుట నరేంద్రుడు చేతిలోవున్న టీకప్పు. చేతిలోనే వున్నది! విజయ ఆశ్చర్యముతో అతని వైపు చూడసాగింది. ప్రతి—నమస్కారమూ చెయ్యలేక పోయింది రమ్మనిగాని కూర్చోమనిగాని నోటితో అనలేకనూ పోయింది.

నరేంద్రుడు తనచేతికర్రను ఒక కుర్చీ వీపుకు అనించి, ఇంకొక కుర్చీని దగ్గరకు లాక్కొని కూర్చొన్నాడు. 'నాకూ యీపని (టీత్రాగుట) కాలేదు. ఇంకొక కప్పు టీ తెప్పిస్తే"—అన్నాడు నరేంద్రుడు.

తెస్తున్నా "అని, చేతిలోవున్న కప్పును టేబులుపై పెట్టి విజయ లేచింది. కాని, నౌకరుతో టీ తెమ్మనిచెప్పి, వెంటనే తిరిగి రాజాలేక పోయింది. మేడ మెట్లపైన రేలింగ్ పట్టుకొని మెదలకుండా నిలబడి వుంది. భయంకరమైన తుపాను చెలరేగుటవల్ల సముద్రముపు పరిస్థితి ఏవిధంగా వుంటుందో, యిప్పుడు విజయ పరిస్థితికూడా అవిధముగానే వుంది.—అంతఃకరణములో ఒక ఘోరమైన సంచలనము కలిగింది. ఏకారణమువల్లనైనా మానవుని హృదయములో యింతటి సంచలనము కలుగునను జ్ఞానమే ఆమెకు నేటివరకు లేదయ్యెను. ఈ ~~సాత~~ దోశన శాంతించనిదే యితరితోగాని, ఏ విషయమునుగాని స్వాభావికముగ సహజముగ మాట్లాడుట అసంభవమని ఆమెకు ధృవపడిపోగెను. అయిదారు నిముషములవరకు పైరీతిని నిలబడిన పిమ్మట, కాలిపని టీ తీసికొని పోవుటను చూసి, తానుగూడా వానివెనుక క్రిందిగదిలోనికి వచ్చెను.

కాలిపని వెళ్ళిపోయినపిమ్మట, నరేంద్రుడు విజయముఖముపైపు చూస్తూ—"మీకు నామీద చాలా కోపంవచ్చివుంటుంది. ఎప్పటికో వెళ్ళబోయే సమయాన నేను వచ్చి మీకు శ్రమకలిగించినట్లున్నాను. నాల్గయిదు నిమిషములకంటె ఎక్కువ ఆలస్యము కానివ్వను లెండి."

"సరే, ముందు టీ త్రాగండి."

పడమటి వైపు కిటికీ పై అకస్మికముగ దృష్టిపడేప్పటికే ఆశ్చర్యపడుతూ విజయ— " ఈ కిటికీ ఎవరు తెరిచారు"

నరేం—"ఎవరూ కాదు, నేనే"

"ఎలా తెరిచారు?"

"అందరిలాగానే—లాగి. కాదా?" విజయ తలవూపి 'కాదు' అని, అయిదారు సెకండ్లు సేపు నరేంద్రుని దీర్ఘమైన సన్నని చేతి వ్రేళ్ళవైపు

చూచి "మీ వ్రేళ్ళు యినుపవివరె వున్నవే. ఈ కిటికీని పట్టిగానెట్టకుండా; లాగితీసేవారిని నేటివరకు ఎవరినీ చూడలేదు"

ఈ మాటవిని నరేంద్రుడు పక పక నవ్వెను. అందువల్ల గదియంతయు ప్రతిధ్వనించెను. ఇది ఆనవ్వే అని జ్ఞప్తికిరాగానే, విజయ ఒడలు జలదరించినది, రోమములు నిగిడ్చినవి, నవ్వుఆగిన పిమ్మట నరేంద్రుడు—నిజంగా నా వ్రేళ్ళు, కసరతు చేయుటవల్ల చాలా గట్టివి. వీటితో గట్టిగా పట్టుకుంటే, ఎలాటివాడన్నాకానీ, వాడిచేతిని విరుగగొట్టగలను."

విజయ వచ్చుచున్న నవ్వును ఆపుకొని, గంభీరభావముతో—"మీ నుదురు అంతకంటె కఠినమైనది. వింటిని సంధించినప్పటికీ—"

మాట పూర్తికానేలేదు, మధ్యలోనే నరేంద్రుడు మరల అదే విధంగా నవ్వెను, ఈతని నవ్వు ప్రాతః కాలపుసందలి మందమారుతము వలె మధురమున్నూ, అనుభవ యోగ్యమున్నూ ఆగుటవల్ల, అందలి రసమును ఆస్వాదించవలెననే లోభముసుండి ఎవరునూ తప్పించుకొనజాలరు,

నరేంద్రుడు జేబులోనుంచి రెండు వందరూపాయలనోట్లు తీసి, బేబులుపైపెట్టి—"ఆ యంత్రంకోసం యివ్వాళ వచ్చాను, ఈ స్వల్ప ధనం కోసం నన్నుమీరు జూదరి, వంచకుడు— ఇంకేమేమో అని, నిందిస్తూ కబురుచేశారు, మీదబ్బును మీరుతీసికొని, నా వస్తువును నాకు యిచ్చివెయ్యండి."

క్షణంసేపటి వరకు విజయ ముఖం వాడిపోయింది; సరియైన స్థితిలోనికి వచ్చి—"ఏమని కబురుచేశారు, చెప్పండి"

అదంతా నాకు గుర్తులేదు. ఆ యంత్రాన్ని తెమ్మని మనిషిని పంపండి; తొమ్మిదిన్నరగంటల బండిమీద కలకత్తావెళ్ళాలి. కలకత్తాలోనే ఒక మంచి వుద్యోగం దొరికింది— అంతదూరం వెళ్ళాల్సినపని లేకపోయింది."

"మీరు అదృష్టవంతులు,"

"అవును. ఇంక వుండేందుకు వీలు కాదు? రొమ్మిది కావచ్చింది-."

క్షణంసేపటిలో, నోటితోవూది ఆర్పిన దీపమువలె, విజయ ముఖమండలమందలి దీప్తి ఆరిపోయినది. కాని నరేంద్రుడు దీనిని గమనించలేదు. అందువల్ల— "నేను యిప్పుడే వెళ్ళిపోవాలి, తెమ్మని చెప్పండి.

విజయ నరేంద్రుని ముఖముపై దృష్టినుంచి— "ఈ షరతుమీద తీసుకున్నానా? మీరు డబ్బుతెచ్చారు కాబట్టి యీ యంత్రాన్ని యివ్వాల్సిందేగా?"

నరేంద్రుడు సిగ్గుపడి— "కాదు, ఆ షరతు ఎప్పుడూలేదు. మీకు అదిఅక్కరలేదుగా?"

"ఇవ్వాళ లేదనుకోండి."

ఎప్పుడూ వుండదని ఎవరన్నారు?"

నరేంద్రుడు తలవూపి, దృఢస్వరముతో— "నేనే చెపుతున్నాను, అదిమీకు ఎప్పుడూ పనికిరాదని, కాని నేను—"

విజయ అతిగంభీరభావముతో— "మరి, అమ్మేటప్పుడు దానివల్ల నాకు ఎంతోలాభం వుంటుందని మీరే చెప్పారే! అయినప్పటికీ, మోసపుచ్చి తీసుకువెళ్ళారని కబురుచేసేప్పటికే, మీకు కోపంవచ్చింది; అంతేనా! అప్పుడు ఒకటి చెప్పారు. ఇప్పుడు యింకొకమాట అంటొన్నారు, ఇదేమిటి?

నరేంద్రుడికి సిగ్గువేసి, కొంచెం ఆగి—"అసమయాన యీ వస్తువును మీరు వుపయోగించుకుంటారనిన్నీ, యిలా వూరికే వుంచరనిన్నీ అనుకొన్నాను. మీరు తాకట్టు పెట్టుకొని డబ్బు యిస్తూవుంటారుగా?

"దీనిని కూడా అలా ఎందుకు అనుకోరాదు. వడ్డీతో యిస్తానుగా."

"ఎంతవడ్డీతో యిస్తారు."

"న్యాయమైనంత."

విజయ తలవూపి— "నేను వొప్పుకోను. కలెకత్తాలో దాన్ని ... ధర కట్టించాను. నాలుగువందలరూపాయలకు తేలికగా అమ్మకో వచ్చు."

నరేంద్రుడు ... సరిగా అమ్మువలె లేచి నిలబడి, ఆవేశంతో— "సరే, అలాగే చెయ్యండి ... నాకేమీ అభ్యంతరంలేదు. రెండు వందలకు నాలుగువందలు తీసుకుంటా నన్నేవాళ్ళతో చెప్పేది ఏమీలేదు."

విజయ తలవంచుకొని, అతిక్రమతో వచ్చేనవ్వును అపుజేసు కొన్నది. ఆమెతల ఎత్తునప్పటికి, ఆమె ముఖ ... కాలమునుబట్టి ప్రపంచంలో ఎవరివద్దనైనా తన ఆంతరికభావమును దాచుకోవచ్చునుగాని, యితనివద్ద మాత్రము ఆపని తాను చేయజాలననెడి మనోభావముతో వున్నటుల కనిపించినది. కాని నరేంద్రుడు ఆమె ముఖముపైపు చూడకుండగనే, తీవ్రముగ— "మీరు ఒక 'షైలాక్' అయినట్లయితే, అవి అతడనగా - మీరు రానే రానట్లున్నారు." అని వాక్యంపూర్తిజేసింది.

విజయ కొంచెం తాళి మరల "బాకీవసూలు చేసుకునేందుకు మీ ఆస్తినంతనీ అపహరించినప్పుడైనా ఈ సంగతి తెలుసుకోలేదు?"

"లేదు. అప్పుడది మీ చేతిలో లేదు. దాన్ని మీ నాన్న, మా నాన్న కలిసి చేశారు. మనలో ఎవరమూ దోషులముకాము— సరే, వెళుతున్నాను."

"భోజనముచేసి వెళ్ళగూడదూ?"

"వీల్లేదు. భోజనము చేసేందుకు రాలేదు."

"పోనీలెండి. మీరు డాక్టర్లు గాబోలు, నాడి చూడటం తెలుసా?"

ఇప్పుడు ఆమెకు వచ్చుచున్న నవ్వు పెదవులపై ప్రతిబింబించింది. అందుచే నరేంద్రుడు కోపముతో— "నాతో మీకు వేళాకోళాలేమిటి? నన్ను వెర్రివాణ్ణి చెయ్యాలని చూస్తున్నారే! డబ్బు ... వుంటే వుండవచ్చు

మీకు: ఆగర్వంతో పరిహాసం ఆడితే, పడేవారు ఎవరూ వుండరని తెలుసుకొనండి. మాటలు యిక మించనివ్వకండి" అని చెప్పి, నరేంద్రుడు చేతికర్రను పుచ్చుకొన్నాడు.

విజయ— "కాకపోతే, మీ వంట్లో బలమూ, చే– కర్రావున్న దనేగా మీ ధైర్యం?"

నరేంద్రుడు మాటవినేప్పటికి, చేతిలో వున్నకర్రను క్రిందపారవేసి కుర్చీలో కూర్చొని— "ఛీ: నోటికి ఏది వస్తే అదే మాట్లాడతారు. మీలాటివారితో మా(డగూడదు."

"మంచిది, మ(.)నిపోకండి" అని, వచ్చేనవ్వును ఆపలేక ఆపలేక అపుకుంటూ, అక్కడినుండి తొందరగా వెళ్ళిపోయింది.

నరేంద్రుడు ఒంటరిగా ఆశ్చర్యముతో కొంతసేపు కూర్చున్నాడు. విసుగెత్తి వెళ్ళిపోయేందుకు చేతికర్రను పుచ్చుకొని ఏలబడేప్పటికి విజయ వచ్చి— "మీమూలానే యింత ఆలశ్యం అయింది. మీరు అప్పుడే వెళ్ళేందుకు వీలుకాదు. నాకి చూడాలి: నావెంట రండి."

నరేంద్రుడు ఎక్కడికి వెళ్ళాలనే సంగతి నమ్మలేదు. అందువల్ల — "ఎక్కడికి వెళ్ళాలి?"

విజయ నరేంద్రుని ముఖమువైపు చూస్తూ గంభీరభావంతో— "ఇక్కడ ఎవరూ మంచి డాక్టరుగాని వైద్యుడుగాని లేరు. బ్రహ్మ మందిరానికి ఆచార్యులుగా క్రొత్తగా ఒకరు వచ్చారు. ఆయన నాకు ఎక్కువ అభిమానప( )తులు. ఆయనకు రెండురోజులనుండీ జ్వరం తీవ్రంగా వస్తోంది. వా( )ని చూచి వద్దాం, పదండి."

"సరే, పదండి"

"అయితే కొంచెంఆగండి. పరేశునినే కుర్రవాణ్ణి మీరు ఎరుగుదురనుకుంటాను— మొన్నటినుంచీ వాడికికూడా జ్వరం వస్తోంది. వాడిని యిక్కడికు తీసుక( )రమ్మని వాడి తల్లితో చెప్పాను"

మాట పూర్తికానేలేదు. యింతలోనే షరేశుని తీసికొని వాడి తల్లి గుమ్మంవద్దకు వచ్చి నుంచున్నది. నరేంద్రుడు ఒక్కసారి ఆ కుర్రాడి వైపుచూసి— "తీసుకువెళ్ళు, చూశానులే!"

పిల్లవాని తల్లీ, విజయా యిద్దరూ ఆశ్చర్యపడ్డారు. తల్లి బ్రతి మాలుతూ— "బాబూ, వొళ్ళంతా నెప్పిగా వుంటుందిట. నాడిచూసి ఏదైనా మందు చెపితే—"

నరేం—"నెప్పిగా వుంటుందనే సంగతి నాకు తెలుసు; గాలి తగల నివ్వకు; గదిలోకి తీసుకువెళ్ళు; మందు పంపుతానులే."

తల్లి కష్టంతో కుర్రవానిని తీసుకు వెళ్ళింది. అప్పుడు నరేంద్రుడు ఆశ్చర్యముతో వున్న విజయ ముఖమును చూసి— "పిల్లవాడికి మసూచి కం వస్తుంది—దానికి సంబంధించిన జ్వరమే యిది. కొంచెం జాగ్రత్తగా చూడమని చెప్పండి."

విజయముఖము వాడిపోయినది. ఆమె— "మసూచి య... ఎలా వస్తుంది?"

"ఎలావస్తుందో చెప్పటం చాలాకష్టము. కాని మసూచి వస్తుందని మాత్రము దృఢముగా చెప్పగలను; ఈజ్వరము దానికి సంబంధించినదే. ఇవ్వాళకూడా మసూచి పొక్కులు సరిగారావు. రేపు బాగా పొక్కుతాయి. దీన్నిబట్టి చూడగా, అవృద్ధాచార్యుని చూడవలసిన పనివుండదనుకుం టాను. ఆయనకు కూడా మసూచికమే అయివుంటుంది, బహుశః రేపటికి ఆయనకు కూడా పొక్కులు పొక్కవచ్చు."

భయమువల్ల విజయ శరీరమంతయూ ఉడుకెత్తిపోయినది. నిర్జీవ ప్రతిమవలె కుర్చీపై కూలబడినది. అస్పష్టస్వరముతో ఆమె— "నాకు కూడా మసూచి వచ్చేలాగున్నది. నిన్నరాత్రి నాకుకూడా జ్వరంవచ్చింది. నా శరీరం కూడా మంటలెత్తిపోతూంది, ప్రతికీలు పద్దా దారుణమైన నొప్పిగా వుంది."

నరేంద్రుడు నవ్వి—"వ్యాధికి, బాధకు భయపడవలసిన పనిలేదు. కాని మీ యీ భయమే ఎక్కువ భయంకరమైనది. నిన్న ఏదో కొద్దిగా జ్వరం వస్తే యింత భయపడవలసిన పని ఏముంది! ఒకరిద్దరికి మసూచి వచ్చినంత మాత్రాన వూళ్ళో అందరికి వస్తుందని విశ్వసించుటెటుల?"

విజయ కనులనుండి కన్నీరు కారినది. ఆమె—"ఒకవేళ మసూచి వస్తే, నా మంచీ—చెడ్డా చూసేది ఎవరు? నా వాళ్ళెవరున్నారు?"

నరేంద్రుడు మరలనవ్వి—"మీకు సేవ చేసేందుకు కొదువ ఏమి? కావలసినంతమంది దొరుకుతారు! అందుకోసం మీరేమీ విచారపడవద్దు. అదీగాక, మీకి జబ్బురాదు."

విజయ హతాశ భావ[illegible]తో తలవూపి—"[illegible]గాక పోతే మంచిదే; నిన్నరాత్రి నాకు [illegible] జ్వరంవచ్చింది. అయినప్పటికీ, బలవంతంగా దయాళుబాబును [illegible]చూసేందుకు బయలుదేరాను. ఇప్పుడుకూడా కొద్దిగా జ్వరంవుంది[illegible]. చూడండి—"

అని చెప్పి, విజయ కుడిచేతిని అందించింది. నరేంద్రుడు దగ్గరగా జరిగి ఆమె కోమలమైన హస్తాన్ని, తన కఠినమైన హస్తములోనికి తీసుకొని కొద్దిసేపు పరీక్షించాడు; తరువాత నెమ్మదిగా చేతిని వదలి—"ఇవ్వాళ భోజనము చెయ్యవద్దు. వెళ్ళి మెదలకుండా పడుకొనండి. ఏమీ భయంలేదు. రేపో ఎల్లుం[illegible] మళ్ళా నేను వస్తాను."

మీ దయ అని, కన్నీటిని తుడిచికొని విజయ వూరుకున్నది. విజయయొక్క యీ జాలి కలిగించుమాట నరేంద్రుని హృదయమున బాణమువలె నాటెను. జవాబుగా అతడేమియూ చెప్పలేదు. మెదలకుండా కర్రను చేతబూని, వెళ్ళబోవు సమయమున ఆ అసహాయభయార్త్రమనె యగు విజయ నోటనుండి దయాభిక్షను కోరుచూ వెడలినమాట అతని బలిష్ఠమైన పురుషహృదయమును ఆదినుండి అంతమువరకు కలవరపెట్ట సాగెను.

నరేన్ రెండవనాడు పని ఎక్కువగా వుండుటవల్ల కలకత్తా వదలి రాజాలేకపోయెను. కాని, మూడవనాడు ఉదయముననే బయలుదేరి

తొమ్మిది గంటలగునప్పటికే తన గ్రామంలో ప్రవేసించాడు. జమీందారుగారి యింట్లో కాలుపెట్టగనే, కాలీపద్ పరుగెత్తికొని వచ్చి — "అమ్మగారికి జ్వరం వచ్చింది బాబూ! పైగదిలోకి కొంచెంవద్దురూ." అన్నాడు.

నరేంద్రుడు గదిలోకి వచ్చునప్పటికి, విజయ జ్వర తీవ్రతవల్ల పంచముమీద పడుకొని గిలగిల కొట్టుకొనుచుండెను. ఎవరో ఒక, సగం వయసు చెల్లిన యువతి ఆమె తలవైపున కూర్చొని విసనకర్రతో విసరుచుండెను. కొంచెము దూరముగా తండ్రీ- కొడుకులు, రాసవిహారి-విలాస విహారులు, యిద్దరూ కండ్లు తేలవైచి అసాధారణ గంభీరభావముతో కూర్చొని వుండిరి. డాక్టరు వచ్చినందువల్ల తండ్రీ కొడుకులకు ఎవరికీ, ఏమాత్రమూ ఆశగాని, ఆనందముగాని కలుగలేదు.

విలాసుడు ఏ విషయమూ చెప్పకనే ముందుగానే— "మీరు మొన్న వచ్చి మసూచి తగులునని భయపెట్టి పోయారా ?" అన్నాడు.

లాంఛన ప్రాయముగా వేయబడిన యీ ప్రశ్న కుద్దేశబద్ధమున్నూ, జవాబిచ్చుటకు వీలులేనిదిన్నీ అయివుండెను. విలాసుని మాట చెవిని పడగానే విప్పలవలెనున్న తన కండ్లను విజయ తెరచిచూచెను. మొదట ఎవరువచ్చిరో ఆమె తెలుసుకొనజాలక పోయెను. కాని, తరువాత నరేంద్రుని గుర్తించి, రెండుచేతులూ జాపి "రండి" అన్నది.

అక్కడ కూర్చొనుటకు ఏమీలేనందువల్ల విజయ పంచముపైననే ఒక అంచున నరేంద్రుడు కూర్చొనెను" వెంటనే విజయ తన రెండు చేతులతోనూ, గట్టిగా నరేంద్రుని చేతిని పట్టుకొని "నిన్న వచ్చివుంటేనే, ఇవ్వాళ యింత జ్వరం వచ్చేదికాదు— నిన్నల్లా మీకోసం ఎదురు చూశాను" అన్నది.

సాధారణముగ జ్వరతీవ్రతవల్ల రోగి ఒడలుమరచి పెట్టిన హాస్యములైనను బయలుపడునట, నరేంద్రునకు తెలిసిన విషయమే. కాని విజయ పలికిన యీమాటలను విని అక్కడ కూర్చొనియున్న తండ్రీ—కొడుకులు మండిపోయిరి. కోపమువల్ల వారి అపాదమస్తకము దహించుకు పోసాగెను

గేను! నరేంద్రుడు సహజమైన ఓదార్పుమాటలతో, నవ్వుచున్న ముఖముతో— "భయపడబోకండి, రెండుమూడు రోజులలో జ్వరం తగ్గిపోతుంది. కంగారుపడవలసిన పనిలేదు" అన్నాడు.

విజయ, ఆ స్పృహలేని స్థితిలోనే నరేంద్రుని చేతిని లాగి, తన రొమ్ముపై పెట్టుకొని, జాలిని కలిగించుగొంతుతో—"నాకు కులాసా యిచ్చేవరకూ మీరు వెడితే, నేను బ్రతుకను."

జవాబు యిద్దామని నరేంద్రుడు తల ఎత్తేప్పటికి, భయంకరమైన విస్ఫురద్జ్వాలవలె నున్న నాల్గుకండ్లు తనవైపు తీవ్రంగా చూస్తుండటం చూచాడు. చాలదగ్గరగానున్న నిర్భయముగను, విశ్రాంతగనూవున్న ఒక వేట జంతువుపై ఎగిరి గంతువేసి పట్టుకొనబోవుచుండు, ఆకలితోవున్న పులి ఆవేట జంతువును చూచుచుండు రీతిని, మండుచున్న తన నేత్రద్వయముతో విలాసవిహారి తనవైపే చూస్తున్నాడని నరేంద్రుడు గ్రహించాడు.

14

నరేంద్రుడి నోటినుంచి మాటరాలేదు. అందువల్ల అతడు విజయ ప్రశ్నకు జవాబివ్వలేక పోయాడు. కండ్లయందలి క్రోధాగ్నిని మానవులే కాదు, పశువులు కూడ కనిపెట్టగలవు. నరేంద్రుడు ఎంతటి అమాయకుడైనప్పటికీ ఎంతటి బోళాబోళీ వాడైనప్పటికీ, ఎంతలోకజ్ఞుడు కాకపోయినప్పటికీ తనకు ఎదురుగా కుర్చీలో కూర్చొనివున్న తండ్రీ-కొడుకులకు తనపై కోపం ఎంత ఎక్కువవున్నదో తెలుగొనేందుకు ఎక్కువసేపు పట్టలేదు. తండ్రీ-కొడుకులు, విజయకు తనకు గల స్నేహాన్ని చూచి ఓర్చుకోలేరని నరేంద్రుడికి మొదటినుండీ తెలుసు. వారి స్వభావాన్ని విజయకు మొదటిసారిగా మైక్రోస్కోపు చూపించేందుకు, తాను వచ్చినప్పుడు, విజయతో వారికి జరిగిన సంభాషణవల్ల కనిపెట్టగలిగాడు. అంతేగాదు, మైక్రోస్కోపువెల యిచ్చేందుకు రాతవిహారి తనయింటికి వచ్చి, కోపాన్ని అపుకోలేక, ఎన్ని అనరాని మాటలు అనిపోయాడో

కూడా తెలుసు కాని, నేటి, వారి కోపానికి కారణం ఏమిటో నరేంద్రుడికి సరిగా బోధపడలేదు. వాళ్ళు స్వయంగా పరీక్షించుకొని, చౌకవెలకు కొనిన ఆ మైక్రోస్కోపు విషయంలో వారికి ఏమీ ద్రోహం చెయ్యలేదే? మరి, దేనికి తనంటే వారికంతకోపం? విజయకు మసూచి పోస్తుందని చెప్పినందుకా? దానికీ ఆధారం ఏమీలేదే! తనేమీ ఆమెను భయపెట్టలేదు, ఈ మిధ్యాపవాదాన్ని మరెవరున్నా వ్యాపింప చేశారా? లేక స్వయంగా విజయయే చెప్పించా-అనే విషయం తేలక పూర్వమే, విలాసబాబు మరల ఒకసారి ఈసడించుకొన్నాడు. నౌకరు (కాలీపద) ఏమిజరుగుతోందో చూద్దామని గుమ్మముకు కట్టివున్న తెరను తొలగించిచూశాడు. ఖర్మంజాలక వాడు విలాసుడి కంటబడ్డాడు. ఇంకేముంది! విలాసుడు ఒక్కసారిగా మండిపడి— "ఓరి వెధవా! చెయిర్ తీసుకురా" అన్నాడు.

లోపలున్న వాళ్ళంతా కంగారు పడ్డారు. పాపం. నౌకరుకు 'వెధవా' అన్నమాటకు అర్థం తెలిసింది, కాని, చెయిర్ అంటే ఏమిటో వాడికి అర్థం కాలేదు. అందుకని, పాపం, వాడు గదిలోకి వెళ్ళి బెదురు—బెదురుగా అటూఇటూ చూడసాగాడు. వృద్ధ రాసవిహారీ తన క్రోధాన్ని వశపరచుకొని, గంభీరస్వరంతో—"ఒరే, బాబుగారు కూర్చునేందుకు ఒక కుర్చీ తీసుకురారా" అన్నాడు. కాలీపదు 'బ్రతుకు జీవుడా' అని తొందరగా వెళ్ళాడు. తరువాత రాసవిహారి కొడుకువైపు శాంతముతో కూడియున్న ఔదార్యస్వరముతో— "రోగియెదుట అలా మైమరచి మాట్లాడరాదు విలాసూ. అంతేగాదు. ఒడలు తెలియకుండా మాట్లాడుట పెద్దమనిషితరహా కాదు—"

విలాసుడు ఉదృతభావముతో—"మానవుడు ఇలాంటి సమయంలో కాక మరెప్పుడు ఒడలు మరచి మాట్లాడతాడో, మీరే చెప్పండి! దొంగ వెధవ! ఏమీ తెలియని ఆ నౌకరు, అడగకుండా, ఎవరికీ తెలియకుండా, పదువూ మర్యాదా తెలియని ఒకమూర్ఖుణ్ణి తీసుకువస్తే ఊరుకునే దెలా!" అకస్మాత్తుగా, ఏదైన గట్టిదెబ్బ తగులుటవల్ల నిషా తగ్గిన త్రాగుబోతువలె, విజయకు జ్వరతీవ్రతవల్ల కలిగిన నిగ్రహ తగ్గిపోయింది. ఆమె

మెదలకుండా వెంటనే నరేంద్రుడి చేతిని వదలి, గోడవైపుకు ముఖాన్ని త్రిప్పుకుంది.

కాలీపదు కుర్చీ తెచ్చివెయ్యగానే, నరేంద్రుడు మంచంమీదనుంచి లేచి కుర్చీమీద కూర్చున్నాడు. రాసవిహారి, విజయముఖభావాన్ని ధ్యానంతో చూచాడు. అతడు కొంచెం హాస్యంగా కొడుకుతో— "నేను తెలిసికొన్నాను విలాసూ, యిలాటిస్థితిలో కోపంరావటం అస్వాభావికము కాదనికూడా నొప్పుకుంటాను; కాని, లోకంలో ఎందరూ బుద్ధిపూర్వకంగా తెలిసివుండికూడా అపరాధాన్ని చెయ్యరు. అదీగాక లోకంలో అందరికీ అన్నివిషయాలూ తెలిసివుండే విచారమేలేదు। అంచేతని, కోపం తెచ్చుకొనకుండా శాంతభావముతోనే మానవునిలో ఏదైనా దోషమువున్నచో దానిని సంశోధన మొనర్చుట తగినపని"

ఈ దోషం ఎవరిదో తెలిసికొనేందుకు ఎవరికీ ఎక్కువకాలం పట్టలేదు. విలాసుడు—"కాదు నాన్నగారూ, ఇటువంటి పెంకెతనాన్ని సహించలేము। నా యీ- యింటినౌకరులు తుంటరులుగా తయారయారు. రేపే వీళ్ళందరినీ వెళ్ళగొట్టేస్తా."

రాసవిహారి కొంచెము నవ్వి, స్నేహయుక్త తిరస్కార భావమున, యింటిగోడలకు వినిపించరీతిని—"వీడికి చిరాకుపుడితే ఒళ్ళుతెలియదు; నోటికి ఏదివస్తే అదే అనేస్తాడు. వాదివరకూ ఎందుకు, ముసలివాణ్ణి అయాను, నామటుకు నాకు జ్వరంవచ్చిందని వినేటప్పటికే, గాబరా పడిపోయాను! ఇంట్లో ఎవరికో మసూచివచ్చేప్పటికే, అదే భయపెట్టిపోయాడు।"

ఇప్పటివరకు నరేంద్రుడినోటినుంచి ఒక్కమాటకూడారాలేదు. కాని [illegible]నికి వ్యధకలిగించుటవల్ల—"లేదు, నేను భయపెట్టలేదు."

విలాసుడు నేలపై కాలుబాదుతూ బిగ్గరగా—"తప్పకుండా భయపెట్టావు: కాలీపదు సాక్ష్యంవున్నాడు"

నరేం—"కాలీపదు సరిగావినలేదు."

ఈ జవాబునిని, విలాసుడు మరీమూర్ఖంగా ప్రవర్తించబోయేప్పటికి, రాసవిహారి అతనిని అడ్డగించి—"అరే, ఏంచేస్తున్నావు. అతను 'లేదు' అని స్వయంగా చెప్పుతోంటే, కాలీపదు మాటను నమ్మవచ్చునా? అతను చెప్పేది నిజమే."

అప్పటికీ వినక, ఏదో జవాబుచెప్పబోయాడు విలాసు. అదికనుగొని రాసవిహారికూడ కనుసౌంజ్ఞచేసి ఆపి—" ఈసామాన్యమైన జబ్బుకు అంతచేటు ఎందుకు భయపడతావు! ధైర్యంతెచ్చుకో! భగవంతుడు మనను పరీక్షించేందుకు ఆపదలను పంపుతూవుంటాడు. ఈసంగతి మరచిపోకు. కష్టాయిరాగానే, మీరంతా యీసంగతిని ఎందుకు మరచిపోతారో నాకు అర్థంకావటంలేదు."

కొంచెంసేపు వూరుకొని, మళ్ళా, వృద్ధుడు—"ఒకవేళ పొరబాటున మానూచి వస్తుందని చెప్పాడనే అనుకుందాము. అందువల్ల ఏమి ప్రమాదంవుంది? పెద్ద-పెద్ద డాక్టర్లే పొరబడుతూ వుంటారు. ఇతడింకా అనుభవంలేని క్రొత్తడాక్టరు, అందువల్ల పొరబడుటలోకూడా, ఏమీ ఆశ్చర్యం లేదు."

యింతవరకు చెప్పి, నరేంద్రుడివైపు చూస్తూ వృద్ధుడు—"సామాన్యజ్వరం కాదనేగా మీరు చెప్పేది? భయపడవలసిన పనిఏమీ లేదనేగా మీ అభిప్రాయం?"

నరేంద్రుడు మొదటినుంచీ తనకు జరుగుతూవున్న అవమానాన్ని సహించి వూరుకుంటూ వచ్చాడు కాని, ఇప్పుడు వూరుకోలేక పోయాడు. అందువల్ల అతడు— "నేను చెప్పితే ఏంలాభం? నామాట నమ్మటమేమిటి మీరు? ఎవరైనా పెద్దడాక్టర్నిపిలిపించి చూపిస్తే బాగుంటుంది."

ఈ వ్యంగంతో కూడుకొన్న మాటల్లో ఎంత తీక్ష్ణత వున్నప్పటికీ, ఇలా పరిహసించేందుకు నరేంద్రుడికి పూర్తియైన అధికారం వుంది. కాని, విలాసుడు ఒక్కసారిగా దెబ్బలాటకు తలపడి, అరుస్తూ "నువ్వు ఎవరితో

మాట్లాడుతున్నావో. జాగ్రత్తగా తెలుసుకొని మాట్లాడు: ఈ యింట్లో కాకుండా, యింకెక్కడన్నా అయినట్టయితే, నీ పరిహాసాన్ని—"

ఇతడు మొదటినుంచీ ప్రతిదానికీ పేచీపెడుతూ, పోట్లాటకు తల పడటాన్నిచూసి నరేంద్రుడు ఆశ్చర్యపడిపోయాడు అతడీలాగాదా ఎందుకు చేస్తున్నాడో, ఎవరికోసంచేస్తున్నాడో, యిలా పోట్లాడేటప్పుడు పని తాను ఏమిచేశాడో, ఏంచేస్తున్నాడోకూడా అతడి కేమీ బోధపడలేదు. వాస్తవ విషయం ఏమిటంటే, నరేంద్రుడికి విజయా విలాసులు, కాబోయే భార్యా భర్తలనే సంగతేతెలియదు: అందువల్లనే విలాసుడి యీటర్వ్యాలేమికిని గల కారణాన్ని అతడు తెలుసుకో లేకపోయాడు. వూళ్ళోవున్న సంసారులంద రికీ విజయా విలాసులు భవిష్యత్తులో భార్యాభర్తలు కానున్నారనితెలుసు. కాని యితడు పొరుగూరులో వుండుటవల్లనూ, లోకవ్యవహారాలతో సంబంధము పెట్టుకొనక, రోగములందలి కీటాణువులను అన్వేషించుట లోనే పూర్తిగా నిమగ్నుడై వుంటూవుండుట వల్లనూ, ఆతనికి యీసంగతే తెలియదు. వూళ్ళో జనులకు నేసంగతులు అతనికితెలియవు. బ్రహ్మసమాజ మందిర స్థాపనాసమయంలో జరిగిన నిర్ణయాలు. అతడు అవూళ్ళోలేకుండా కలకత్తాలో వున్నందువల్ల అతనికి తెలియదు. తండ్రీ-కొడుకుల సంభా షణవల్ల, వారేదో కారణంవల్ల, బాధపడుతున్నారని అతనికి అర్థమైనప్ప టికీ, దానినిగురించి యోచించవలసిన అవశ్యకతగాని, యోచించినంత అతనికి గలుగు లాభముగాని, ఏమీలేదు. సరిగా, ఆదేసమయాన, ఆమె వీరివైపు చూచింది. క్షణంసేపు బాధతో పీడింపబడిన కనులతో నరేం ద్రునిముఖమువైపుచూసి అతనితో—"నేను జీవించియున్నంతకాలమూ మీకు కృతజ్ఞురాలనుగా వుంటాను. మీరు మరెవరితోనో నాకు చికిత్స చేయించాలని నిశ్చయించుకొన్నప్పుడు, మీరువృథాగా యీ అవమాన మును సహించవలసినపనిలేదు. కాని, మీరు వెళ్ళేటప్పుడు దయచేసి, ఆ దయాళుబాబును ఒకసారి చూచివెళ్ళండి, ఇదే నా ప్రార్థన" అనిచెప్పి జవాబుకై నిరుచూడకుండగనే, విజయ మరొకవైపుకు తిరిగి పడు కొన్నది. రాసవిహారి బాబు ఎప్పుడో యిలాజరుగుతుందని వూహిం

చాడు. అందువల్ల వెంటనే—"నువ్వు పిలిపించినవారిని అవమానించగల వారెవరు?" అన్నాడు.

ఆతరువాత రకరకాల మాటలద్వారా విజయ వ్యాధినిచూచి విలాసుడు అవుర్దా పడుతున్నాడనే భావాన్ని వెలిబుచ్చ సాగాడు; ఈ అవుర్దాలో అతడికి మంచీ—చెడ్డాకూడ తెలియుటలేదు. అతనికి తన స్మృతే లేకుండా పోయింది—ఏమి చేస్తున్నాడోకూడా తెలిసికొనే స్థితిలో లేడు— అని చెప్పసాగాడు. దీనితోపాటు ఆ అద్వితీయ నిరాకార పరబ్రహ్మనుగురించిన ఎన్నో తత్వరహస్యాలను ఏకరువుపెట్టసాగాడు; నరేంద్రుడు యీ సమయమును ఏమియూ అనక వూరుకుండెను. చివరకు ఆతడు తంత్రీ—కొడుకులనుండి లభించిన ఆ త త్త్వ వాక్యాలనూ, అవమాన భారమునూ రెండు భుజములపైన వేసికొని నిలబడి, చేతికర్రను. చేతిసంచిని పుచ్చుకొని మెదలకుండా అక్కడినుండి వెళ్ళిపోయాడు,

రాసవిహారి వెనుకనుండి పిలిచి—"నరేంద్రబాబూ, నీతో కొద్దిగా మాట్లాడవలసివుంది" అని. వెంటనే లేచి, నరేంద్రుడి వెనువెంట క్రిందికి దిగిపోయెను. నరేంద్రుణ్ణి క్రింది గదిలో కూర్చోపెట్టి, భూమికగా—"చూడు నరేంద్రబాబు, నాగురించి నూ నిన్ను బాబూ అన్నప్పటికీ, నీవే నామిత్రుడు జగదీశుడి కొడుకు అనే సంగతి ఎప్పుడూ మరిచిపోను, వనమాలీ, జగదీశులు యిద్దరూ స్వర్గానికి వెళ్ళారు, ఇక నేనే మిగిలివున్నాను. మేము ముగ్గురమూ ఎటువంటి స్నేహితులమో, మా స్నేహము ఎంతగాఢమైనదో నీకాలోజన చెప్పాను. ఆ సంగతిని అంతనూ తలుచుతుంటే గుండె బ్రద్దలైపోతుంది! అబ్బ!—మేము ప్రాణముకంటె ఎక్కువగా ప్రేమించుకొనేవాళ్ళము.—"

వాస్తవానికి, ఆలోజన, మైక్రోస్కోపు వేయచ్చేటప్పుడు రాసవిహారి నరేంద్రుడికి హితోపదేశము చేయుచూ, హితాహితములైన ఎన్నో మాటలు చెప్పాడు, ఆవిషయాన్ని జ్ఞప్తికి తెచ్చినప్పటికీ నరేంద్రుడు మెదలకుండా వూరుకున్నాడు.

అదిచూచి ఆకస్మికంగా ఆనాటిసంగతి జ్ఞాపకమునకు వచ్చినటుల, రాసవిహారి—"నువ్వారోజున దానిని (మైక్రోస్కోపు) అమ్మివేస్తానంటే, నాకు నిజంగా ఎలా కోపం వచ్చింది'' అని, కొద్దిగానవ్వి మరల—"కానీ చూడు, కోపంవచ్చిందని అన్నమాట. వినేందుకు చాలా అయిష్టం గానే వుంది. కాని. లోకవ్యవహారంగా 'కోపంరాలేదు' అనడమే బాగుం టుంది."

అని చెప్పి. వృద్ధ రాసవిహారి కొంచెముసేపు ఆగి. ఒకదీర్ఘమైన శ్వాసను విడచెను. అతరువాత తన మనోభావమును—"నాచేతకాని దానిని గురించి, విచారపడటం వ్యర్థమే. ఎంతో మందికి అయిష్టంగానూ వుండ వలసి వస్తుంది,ఎంతోమంది నిందిస్తూవుంటారుకూడా ఇష్టమిత్రులైనవారు- "రాసవిహారీ! నీకు అబద్ధం చెప్పటం చేతగానేకాదు, మంచిదే మేము అబద్ధం చెప్పమని నీతో చెప్పము. కాని, ఆ చెప్పేమాటను అంత పెడ సరంగాకాకుండా, కొంచెం యుక్తియుక్తంగా చెపితే యితరుల వల్ల నిం దలూ పడవలసిన పనివుండదు" అంటారు, కాని నరేంద్రా, ఈ సలహాను విని, ఏమీ అనజాలక, యుక్తి యుక్తంగా అబద్ధాలు ఎలా చెప్పగలుగు తానో— అని ఆలోచిస్తాను. నాయీ స్నేహితులు నా మేలుకోసమే యిలా చెపుతున్నారని నాకు తెలుసు, కాని ఆ భగవంతుడు నాకు నేర్పని ఆ విద్యను నేను ఎక్కడినుంచి తెచ్చుకోను? అసాధ్యమైన దీనిని ఎలా సాధించను? పోనీలే. లోకులు నన్నుగురించి విమర్శించటము నాకు ఏమాత్రమూ సమ్మతముకాదు— నాకు చాలా అయిష్టము కూడా ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే, నాకటువైన మాటలవల్ల నువ్వు విచారపడ వద్దని చెప్పేందుకే." అని చెప్పి క్షణకాలము ఉదాసదృష్టితో చూస్తూ కూర్చున్నాడు.

ఆ తరువాత మరల—"నరేంద్రబాబూ. యింకొకమాట. సంప్ర పంచ వ్యవహారాలను అన్నిటినీ చూస్తూ చూస్తూ వృద్ధుణ్ణియైపోయాను, కాని. ఏది చేసినందువల్ల, ఎలామాటాడినందువల్ల, సుఖమూ-ఆనందమూ లభిస్తాయో అది ఈరోజువరకు నాకు తెలియలేదు. లేకపోతే, ఈరోజున నీకు అయిష్టంగా మాట్లాడి నీకు కష్టాన్ని ఎందుకు కలిగిస్తాను!"

నరేంద్రుడు వినయపూర్వకంగా—"మీరు నిజంచెప్పారు. అందులో కష్టంగాని, దుఃఖాన్నిగాని కలిగించేది ఏముంది?"

రాసవిహారి తలవూపుతూ-"కాదు, అలా అనకు నరేంద్రబాబువినేం దుకు ప్రియంగావుండని మాటవల్ల కష్టంకలిగితీరుతుంది; వినేవాడికి కష్టంగానే వుంటుంది. కాని చెప్పేవాడికి కూడా కష్టం తక్కువగా వుండదు సుమా! జగదీశ్వర్ - జగదీశ్వర్!"

నరేంద్రుడు తలవంచుకొని మెదలకుండా కూర్చున్నాడు. రాస విహారి మరల—'ఏ మీద నాకు అయిష్టంగావున్నప్పటికీ, నేను పూరుకో లేకపోయాను. ఇదేమిటి— అనుకున్నా. చాలాకష్టాల్లోవుంది. విచారాల్లో మునిగిపోయి యిటువంటి అవశ్యకమైన వస్తువును అమ్మివుంటాడు: దాని వెల ఎంతన్నాకానీ, మాట అన్నతరవాత దాని ఎక్కువ తక్కువ లను గురించి యోచించటం తగనిపని; అంతేగాక డబ్బు యివ్వటానికి ఆలస్యంచేయటం కూడా మంచిదికాదు; అని మనస్సులో అనుకొని— విజయ ఎప్పుడైనా డబ్బు యివ్వనీ, యిప్పుడే వెళ్ళి నరేంద్రుడికి డబ్బు యిచ్చేద్దాము. అతడు యీ డబ్బుతో విదేశానికి వెళ్ళాలను కొంటున్నప్పుడు ఒక్కరోజు కూడా ఆలస్యంచేయుట బాగుండదు. అతడు పరాయివాడు కాడు. నా స్నేహితుడు జగదీశుడికొడుకు అతడికి సహాయం చేయుట కూడా నా కర్తవ్యమే" అని అనుకున్నాను.

నరేంద్రుడు ఆనాటి రాసవిహారి కటువైన మాటలను జ్ఞప్తికి తెచ్చు కొని బాధపడుతూ— "అమెగారికి దాని వెలయివ్వాలని లేదా?"

వృద్ధుడు గంభీరభావముతో "లేదు నాకు అలాకనిపించలేదు. సంగ తేమిటో తెలుసా—అవునా, కాదా అని."

అని చెప్పి మాట ఆపివేశాడు. నాలుగువందల రూపాయీలు వెంకట్టించాలన్నమాట నరేంద్రుడి నోట వరకూ వచ్చింది. దానితోపాటు ఒక విధమైన బాధానుభవము కూడా కలుగుటవల్ల అతడామాటను చెప్ప లేక పోయాడు.

ఇప్పుడు రాసవిహారి తనకు కావలసినమాటలను చెప్ప నారంభించాడు. అతడు ఎదుటివాని మనస్తత్వమును గ్రహించగల నేర్పరి. నరేంద్రుడి నేటి సంభాషణ, ప్రవర్తనలనుబట్టి అతనికి అసలుసంగతి తెలియదని కనిపెట్టాడు. నరేంద్రునివంటి అన్యమనస్కత ఉదాసీనతలు గల స్వభావముగలవారు విషయమును స్పష్టంగా వివరించి చెప్పేటంత వరకు యితరుల విషయములను తెలుసుకొనుటకు ప్రయత్నింపరనిన్నీ తెలుసుకొనవలెననేటి అభిలాషయే వారికి వుండదనిన్నీ, అనుభవనీయుడగు రాసవిహారికి తెలుసు.

అందుకని రాసవిహారి—"విలాసుడి నేటిప్రవర్తనవల్ల నాకు చాలా విచారం కలిగింది. అంతేగాదు సిగ్గువేసింది. ఆ మైక్రోస్కోపుసంగతి చెప్తున్నా. విజయ అతడితో యీ విషయాన్ని సంప్రదించి చేసినట్లయితే యింత గొడవవచ్చేదికాదు, నువ్వే చెప్పు, ఆమె అలా చేయవద్దూ?" అన్నాడు.

విజయయొక్క బాధ్యతనుగురించి అతడికి సరిగా తెలియక పోవుటవల్ల, నరేంద్రుడు జిజ్ఞాసతో వృద్ధుని ముఖమువైపు చూడసాగాడు.

"విజయకు జ్వరంవచ్చిందనే మాటవినేప్పటికి అతడు ఎంత కంగారు పడ్డాడనుకున్నావు! చూచినవాళ్ళకు తెలుస్తుంది. అతడి ఆ కంగారు అతనికి స్వాభావికమైనదే. మంచీ—చెడ్డా, జవాబుదారీ అంతా వాడినెత్తిమీద వున్నది! డాక్టరును మందును తెచ్చేబాధ్యతకూడా వాడిదే, అతడి యిష్టంలేకుండా ఏమీ జరిగేందుకు వీలుకాదు. విజయ చివరికి యీ సంగతి తెలుసుకున్నది; కాని, రెండురోజులకుముందే యీ సంగతి తెలుసుకొనివుంటే యీ శ్రమఅంతా కలిగేదికాదు. ఆమె పోనీ చిన్నపిల్ల ఏమీతెలియనిది అనుకుందామా అంటే అదీకాదు. ముందుగానే యిదంతా ఆలోచించుకోవలసినది." అని రాసవిహారి అన్నాడు.

ఎందుకని ఆమె అలాచెయ్యాలో నరేంద్రుడికి యింతవరకూ బోధ పడని కారణాన రాసవిహారి చెప్పినదానికి 'అవును' అనలేక పోయాడు. కాని అప్పటినుంచి అతని హృదయమును సంశయంతో బాధ

పడ సాగింది. కారణమేమిటో తెలుసుకొనుటకు ప్రశ్నించేందుకు అతడి నోటినుంచి మాటరాలేదు. అతడు కేవలం సంశయంతో కూడియున్న రెండునేత్రాలనూ వృద్ధుడి ముఖముపై లగ్నమొనర్చి చూడసాగాడు.

రాస—"కాని నరేంద్రబాబూ, విలాసుడి ప్రవర్తనను మనసులో పెట్టుకొని, దురభిప్రాయపడవద్దని నా కోరిక. ఇంకొకసంగతి ఈ వైశాఖ మాసంలో వారిద్దరికీ వివాహం జరుగబోతోంది; అప్పటివరకూ నీవు కలకత్తాలోనేవుంటే, ఆ వివాహానికి తప్పకరావాలి. ముందుగానే చెపుతున్నా" అన్నాడు.

నరేంద్రుడి నోటినుండి ఏమాటా రాలేకపోయింది. అతడు కేవలం మంచిదే అన్నటుల తలవూపి వూరుకున్నాడు.

అతడు తలవూపినందువల్ల రాసవిహారి మనస్సు పులకరించింది. ఉత్సాహంతో అనేక విషయాలను చెప్పసాగాడు అలా వివాహము జరుగుట భగవంతునకు మిగుల ప్రియమైనది; వధూవరుల జనన సమయము నుండియే యీ సంబంధము స్థిరపరచబడింది. ఈ విషయమును గురించి పరలోకమునకేగిన విజయ తండ్రి తనకూ జరిగిన సంభాషణలూ మొదలైనవాటిని గురించిన పూర్వగాధ నంతనూ చెప్తూ—చెపుతూ తలవని తలంపుగా రాసవిహారి— "అయితే కలకత్తాలోనే వుంటావా? ఏదైనా పనికుదిరే ఆశ కనిపిస్తోందా?" అని ప్రశ్నించాడు.

నరేం— "ఆ, ఒక విదేశీమందుల దుకాణంలో ఒక సామాన్యపు వుద్యోగం దొరకింది." రాసవిహారి సంతోషముతో—"బాగుంది. మందుల దుకాణంలో పనిచేస్తే చాలా లాభం వస్తుంది. కుదురు గలిగవుంటే తొందరలోనే బాగా డబ్బువస్తుంది"

నరేంద్రుడు యీ మాటను శ్రద్ధతో వినవినానివలె— "అవును."

రాసవిహారి తన కుతూహలాన్ని అణచి వేయలేక తడబడుతూ— "జీతం ఎంత?"

"కొన్నాళ్ళ యీక ఎక్కువ కావొచ్చు కానీ, యిప్పుడు నెలకు నాలుగు వందలు యిస్తాన్నారు."

నాలుగు వందలు ! రాసవిహారికి ఆకాశంనుంచి క్రిందకు పడినట్లు అనిపించింది. ముఖం పాలిపోయింది. లమాయించుకొని— "బాగుంది, చాలా బాగుంది. చాలా సంతోషం అయినవిషయం."

ప్రొద్దెక్కుతుంటంవల్ల నరేంద్రుడు లేచి నుంచున్నాడు.

*　　*　　*　　*

దయాళబాబుకి 3, 4 మసూచిపొక్కులు పొక్కాయి; ఆయనను చూచేందుకు వెళ్ళాలి అనుకొని నరేంద్రుడు—"పరేశునే ఆ కుర్రవాడికి ఎలావుందో, మీకుతెలుసా ?" అన్నాడు.

జవాబుగా రాసవిహారి ఆ కుర్రవాడిని వాని గ్రామానికి పంపివేశా మనిన్నీ, ఎలావుందో తెలియదనిన్నీ చెప్పాడు.

ఇద్దరూ గదినుండి బయటకు వచ్చారు. రాసవిహారి ఒకసారి గది లోకి (విజయవున్నగది) వెళ్ళవలసివుంటుందని చెప్పాడు. కొడుకు యిప్పటివరకూ తనకోసం ఎదురుచూస్తూ వుండవొచ్చు. అతడు వైద్యుని ఏ యేర్పాటు చేశాడో లేదో కూడ తెలుసుకోవాలి. వసారా చివరవరకువచ్చి నరేంద్రుడు ఆకస్మికంగా నిలబడిపోయాడు. ఆతరువాత నెమ్మదిగా వెనుకకు మరలివచ్చి రాసవిహారితో—జ్వరం తీవ్రంగా వున్న ప్పుడు రోగియొక్క శ్వాస అతిసామాన్యమైన ఆవేదనవల్లనే చాల హెచ్చుగా వుంటుందని నేను చెప్పానని, విలాసబాబుతో చెప్పండి, విజయవిషయంలో డాక్టరు చెప్పిన యీ విషయాన్ని నిర్లక్ష్యమొనర్ప బోకండి "అని చెప్పి తొందరగా వెళ్ళిపోయాడు. ఇప్పటివరకు స్నానం చెయ్యలేను. నీరు మరించలేకపోవడా ఆకలితోకడుపు మండిపోతోంది, అట్టిసమయంలో దిఘడా గ్రామానికి పోయేందుకు నరేంద్రుడు నిశ్చయించు కొన్నాడు. అతడికి ఈరోజుజరిగిన ఏ విషయమూ బాగుండలేదు. అందు వల్ల దారిని పోతూపోతూ అనేకసార్లు తనలోతాను నాకేమి అవసరము?

ఎవరో ముక్కూ—ముఖమూ ఎరుగని ఒక పరాయిస్త్రీ తనకు అభిమానం గల ఒకరిని చూచివెళ్ళవలసందిగా బ్రతిమాలింది. అంతమాత్రంకోసం యీ మండుటెండలో తానుఎరుగని పరిచయంలేని ఒకమనుష్యుని చూచేందుకు పోతున్నాను. ఎంతతెలివితక్కువ! ఇలా నన్ను బలవంత పెట్టేందుకు విజయకు ఏమాత్రమూ అధికారములేదు—అని అనుకొనే ప్పటికి నరేంద్రుడి శరీరమంతా ఒక్కమారుగ్గా భగ్గుమన్నది. ఆవిడ కోరికలు నెరవేర్చేందుకు తాను యీ విధంగా పోవుట, తనకు అవమాన కరమనికూడా చాలామారులు అనుకొన్నాడు. అయినప్పటికీ, అతడు వెనుకకు తిరిగి వెళ్ళలేకపోయాడు. ఇలా అనుకుంటూ—అనుకుంటూనే తనకు యిష్టములేని విజయ యొక్క వాంఛను నెరవేర్చేందుకు తన పూర్వ స్వగృహము ముందుకు ఆరోగిని చూచుటకై హాజరయ్యాడు.

15

నరేంద్రుడు ఒక చిన్న కాగితం ముక్కమీద తన పేరు, బిరుదు వ్రాసి, ఆ చీటిని లోపలికి పంపించాడు. ఇంత గొప్ప డాక్టరు తానింతవరకు తనను చూచేందుకు వచ్చాడు. అని వినేప్పటికే దయాళుబాబుకు తా నేదో గొప్ప అపరాధాన్ని చేసినటుల అనిపించింది. దానికి తోడుగా ఆ చూచేం దుకు వచ్చిన వ్యక్తి యింటిలో అతనిని మోసగించి తాను వుంటున్నాడు! ఇట్టి పరిస్థితిలో అతడి ఎదుట తాను సిగ్గువిడచి తల ఎత్తుకోగలనా— అని అతడికి బాధకలిగింది. కొంచెముసేపు అయాక ఒక గౌరవర్ణము గల పొడుగాటి యువకుడు అతనికై నిర్దేశింపబడివున్న ఆసనముపై వచ్చి కూర్చొన్నాడు. దయాళుబాబు ఏమియూ తోచక స్నిగ్ధ దృష్టితో అతనిని చూడసాగాడు. అతనిని చూచేప్పటికే దయాళుబాబుకు, ఏమున్నాగానీ, ఎలాటి రోగమన్నాకానీ, ఎంత భయంకరమైన దన్నాకానీ, యిక తన కేమీ భయంలేదనిన్నీ, బ్రతికి పోగలననిన్నీ ధైర్యం కలిగింది. నిజానికి జబ్బు చాలా సామాన్యమైనదే, భయపడవలసిన కారణం ఏమీలేదు—అని ధైర్యము తెచ్చుకొని, లేచి కూర్చున్నాడు దయాళుబాబు ఆనతితో

పూదుకోలేదు. డాక్టరుగారిని రైలు ఎక్కించేందుకు స్టేషనువరకు పంపించ గల్గ ఓపిక తనలోవున్నదా, లేదా అని ఆలోచించసాగాడు.

విజయ మంచంమీద పండికూడా తనను మరిచిపోలేదు. ఆమె ప్రార్థనవల్లనే యీ డాక్టరు తనను చూచేందుకు వచ్చాడు— అని వినేప్పటికే అతనికి కృతజ్ఞత, ఆనందములవల్ల కళ్ళనీరునిండినాయి. చూస్తూ— చూస్తూ వుండగానే నవీన చికిత్సకునకు, వృద్ధాచార్యునకు సంభాషణ అధికము కాసాగెను. నరేంద్రుడి హృదయంలో నేడు చాలా గ్లాని కూడియున్నది; కాని యీ వృద్ధాచార్యుని సంతోషము సహృదయత్వము, ఆంతరిక పారిశుద్ధ్యముతో కూడియున్న సంపర్కమువల్ల అది సగముకు పైగా తొలగిపోయినది. వారికి జరిగిన సంభాషణవల్ల నరేంద్రుడు వృద్ధాచార్యుడు ధర్మగ్రంథాలను ఎక్కువగా చదువకపోయినప్పటికి ధర్మముయొక్క తత్త్వాని; బాగా అర్థముచేసుకొన్నాడనిన్నీ, ధర్మముపైన అతడికి హృదయపూర్వకమైన అనురాగము కలదనిన్నీ— తెలుసుకొన్నాడు. ధర్మముపై అతనికి గల కృత్రిమములేని ప్రేమయే అతనిని ధర్మము యొక్క సత్యస్వరూపమును తెలుసుకొను నటులచేసి, అతని దృష్టిని స్వచ్ఛమొనర్చినదని నరేంద్రుడు తలచెను. ఏ మతము మీదగాని, ధర్మముపై గాని అతనికి ఏమాత్రమూ ఈర్ష్యలేదు.

అతడు నిష్కపటంగా 'మానవుడు తనను తాను పవిత్రునిగా చేసికొనవలెనని' విశ్వసిస్తూవుండేవాడు. అతడు, నిర్దోషి, నిర్మలుడు అగుచో సర్వసర్మములూ అతనికి నిజమైన ముక్తిని యివ్వగలవు. దయాళబాబు యొక్క యిటువంటి సాంప్రదాయములతో బంధింపబడని మతము విలాస విహారికి తెలిసినట్లయితే, అతడుయీతనిని ఆచార్యపదవినుండి తొలగించేడివాడే కాని, నరేంద్రుడు ఆ వృద్ధుని శాంతముతో కూడియున్న సరళమగునట్టి, విద్వేషలేనట్టి మాటలు విని ముగ్ధుడయ్యెను. దాసవిహారి విలాస విహారులను కూడ అతడు పొగడెను. అతడు ఎవనిని గురించియైన చెప్పునప్పుడు అతనివంటి సజ్జనుని తానెన్నడును ఎచ్చటను చూడలేదని నొక్కి చెప్పును. మనుష్యుని గుర్తించుటకు కావలసిన యీ అద్భుతమైన ఓర్పును

వృద్ధునియందు చూచి నరేంద్రుడు తనలో తాను నవ్వుకొనెను. చివరకు విలాసుని గురించి మాట్లాడుచూ వచ్చే వైశాఖమాసంలో అతడి వివాహము జరుగునని చెప్పెను. అంతేకాక, అప్పుడు తన భార్యతను అతడు గైకొనునని కూడా ఎంతో ఆనందముతో చెప్పెను. బ్రహ్మసామాజిక ఆదర్శ వివాహముగా ఎంచదగురీతిని యీ వివాహము జరుగవలెనని తన ఆశయమని కూడా చెప్పెను. వృద్ధదయాళబాబు తన సౌభాగ్యమును గురించీ ఆనందమును గురించీ అత్యధికముగ పొగడుకున్నాడు.

స్నానముచేసి భోజనము చేయవలసినదిగా దయాళబాబు నరేంద్రుని ఎంత బలవంతపెట్టినప్పటికీ అతడు అంగీకరించలేదు. షుమారు ఒకటిన్నర గంటలు అయిన తరువాత భక్తిపూర్వకముగ వృద్ధునకు నమస్కారము చేసి బయలుదేరాడు నరేంద్రుడు. అప్పుడాతనికి తనకు బాధ ఎచ్చట కలుగుచున్నదో ఎందుకు కలుగుచున్నదో, తనకీ ప్రపంచమంతయూ ఎందువల్ల అసారముగను, ఆనందరహితముగను కనిపించుచున్నదో అర్థము కాసాగెను. నదిని దాటగానే ఎడమవైపున చాల దూరమున వున్న జమీందారుగారి మేడపై అంతస్తుపై అతని దృష్టి పడగానే మరల ఒకసారి అతని నేత్రములు రెండూ ప్రజ్వలితము కాసాగెను. వెంటనే తన దృష్టిని అటునుంచి మరల్చి, తిన్నగా మైదానముగుండా పడి రైల్వేస్టేషను వైపుకు తొందరగా నడుచూ పోసాగెను. నేడు యింత అకస్మికంగా ఒక గొప్ప వ్యథను గలిగించు విషయమును వినవిదే అతడింత త్వరగా తనను తాను తెలిసికొనెడివాడుకాడు. ఇన్నాళ్ళవరకు తన జీవితంలో తన హృదయము విజ్ఞాన విషయములనే ప్రేమించుచున్నదనిన్నీ దానియందే తన హృదయము లగ్నమైవున్నదనిన్నీ తలచుచుండెడివాడు. అచ్చట మరిదేనికీ, మరెవరికీచోటులభించదని ఆతడు నిస్సంశయముగ నమ్ముచుండెడివాడు. ఈరీతిని నిస్సంశయముగ విశ్వసించుటవలనే అతనికి తదితర కామ్యవస్తువులన్నిరయూ అతి తుచ్ఛముగ కనిపించసాగెను. నేడీదెబ్బ తినినపిదప తనహృదయము తనకు తెలియుచున్నది మనొక పరా

ర్థమును యింతతక్కువగా ప్రేమించుచున్నదని అతనికి తెలియగనే. బాధ ఆశ్చర్యమువల్ల అతడు ఉలికిపడుటయేగాదు నేనింతఅల్పుడనా — అని లనుకోసాగెను. నేడు అతనికి ఏమాటయొక్క అర్థమునూ తెలిసికొనుట అసంభవముగ కనిపించలేదు. విజయయొక్క ప్రవర్తన, ఆమె మాట్లాడు మాటలూ ఒక ప్రచ్ఛన్నమైనటువంటి పరిహాసములు; తన ఆమాటలను విలాసుడి ఎదుట తెచ్చి విజయ తనను ఎంతగా వెక్కిరించిందో— అని అనుకొనునప్పటికి ఆతని శరీరమంతయు మాటిమాటికి వణకసాగెను. ఆనాడు తన సర్వస్వమును తీసికొని, వీధిలోనికి పంపించుటకు ఏమూ త్రమూ సంకోచించని, ఆమెనద్దకు తన దైన్యమును వెలిబుచ్చుచూ,తనకు మిగిలియున్న ఆఒక్కవస్తువునూ ఆమెను అమ్మేందుకు ఏమహాపాపము తనకుబుద్ధి పుట్టించిందో ! తనను తాను నిందించుకుంటూ నాకు తగిన శిక్షయే లభించినదని అనుకోసాగెను. ఆ కఠిన హృదయముగల స్త్రీ యొక్క బలవంతముపై తన పనుల నన్నిటినీవదలుకొని యింతదూరము వచ్చిన యీ సిగ్గులేనివానికి, యిది తగిన శిక్షయే. విలాసుడు తనను అవమానించి పంపివైచుట మంచిదే.

స్టేషనుకు చేరగానే యీ విచారమూ అన్నిటికీ మూలమైన మైక్రో స్కోపును పుచ్చుకొని కాలీపదు నుంచొనియుండుట ఆతనికి కనిపించినది. అతడు నరేంద్రుని వద్దకువచ్చి "డాక్టరు బాబూ అమ్మగారు దీన్ని మీ కిచ్చిరమ్మని పంపించారు" అన్నాడు.

నరేం— "ఎందుకు ?"

ఎందుకు పంపినదో, వాని కేమితెలుసు ! కాని యీవస్తువు నరేం ద్రునిది ... దీనివల్ల అనేక తగాదాలు వచ్చాయనిన్నీ, కాలీపదుకు తెలుసు. ఎన్నిసార్లు ఎదటవుండీ కొన్ని పర్యాయములు తలుపుచాటున వుండీ, అతడు విన్నాడు. అతడుబుద్ధిని వ్యయపరచుకొని,నవ్వి—"దీన్ని మీరుయిచ్చివమని ఒడిగారాలేదూ?"

నరేంద్రుడు యింకనూ కోపముచెంది — "లేదు. నాకు అక్కర లేదు. దీనివెంతటిగి యిచ్చేందుకు నావద్దడబ్బులేదు"

కాలీపదు. యిదంతా పన్నాగమని అనుకొన్నాడు. అతడు చాలకాల
నుంచీవున్న నౌకరుగాన డబ్బువిషయంలో విజయ స్వభావం ఎటు
వంటిదో అతనికి బాగా తెలుసు. అందువల్ల తన అజ్ఞానాన్ని యింకనూ
విస్తృతమొనర్చుకొని, నవ్వి, నిర్లక్ష్యభావమునుజూపుచూ—"పోదురూ,
ఏమంతడబ్బేం! అమ్మగారికి మూడు—నాలుగు వందలంటే గవ్వతో
సమానం! దీన్ని తీసుకువెళ్ళండి. వున్నప్పుడు యివ్వొచ్చులెండి."

ధనవిషయంలో విజయకుగల ఔదార్యమును వినగానే అతని
కోపంకొద్దిగా తగ్గింది. కాని అతని కంఠస్వరమందలి కఠోరతను
మాత్రము తగ్గించలేకపోయింది. అందువల్ల వందకుబదులు నాలుగు
వందలు కావాలనే ఆమె ఆశనుగురించి చెప్పుతూ—"వద్దు, దానిఅక్కర
లేదు. రెండువందలకు బదులు నాల్గువందలరూపాయిలు నేను యివ్వ
లేను" అన్నాడు. అప్పుడు కాలీపదు వినయముతో—"కాదు డాక్టరుబాబూ!
అలావద్దు—మీతో తీసుకువెళ్ళండి. బండిలోపెట్టి పోతాను."

ఈ యంత్రాన్ని యిచ్చి పోవటంలో అతడి స్వార్థం కూడా కొంత
వుంది. విలాసుడి ప్రవర్తన అతడికేమాత్రమూ తృప్తికరంగా వుండదు.
అందువల్ల అతడికి నరేంద్రుని మీద ప్రేమ ఎక్కువ. ఈ కారణము
వల్లనే, విజయ పన్నాసుతో మైక్రోస్కోపును తీసుకొని వెళ్ళమని చెప్పి
నప్పటికీ, తాను స్వయంగా యింతదూరమూ ఆ బరువైన పెట్టెను మోసి
కొని వచ్చెను. నరేంద్రుడు వెనుక-ముందులాడుటను చూచి, అతడి దగ్గ
రకు వెళ్ళి నెమ్మదిగా— "డాక్టరుబాబూ, మీరు తీసుకువెళ్ళండి. బహుశా
జబ్బు నెమ్మదించిన తర్వాత, అమ్మగారు మీ వద్దనుంచి డబ్బు తీసు
కొనకపోవచ్చును."

ఈ మాట వినేప్పటికే నరేంద్రుడు ఆకస్మికంగా మండిపడి
పోయెను. ఇదా సంగతి! ఆమె పిలిపించింది, ఆమె ప్రియుడు విలాసుడు
అవమానించాడు; ఇది ఆమెకు కలిగిన ఆ స్వల్పమైన దయతో కూడి
యున్న కానుక గాబోలు!

ప్లాటుఫారం మీద యింకా చాలా మంది ప్రజలు వుండుటవల్ల కాళీపదుని ఏమి అనలేకపోయాడు సరేంద్రుడు. కొంచెముసేపు అయాక, కోపాగ్నిని అణచుకొని, దారివైపు చూస్తూ, కాళీపదునితో "వెళ్ళు, యిక్కడనుంచి వెళ్ళిపో" అని మెల్లిగా అనగలిగాడు నరేంద్రుడు ఈ మాటను అని, అక్కడినుండి మరొక వైపుకు వెళ్ళిపోయెను. కాళీపదు ఏమిచేయుటకును తోచక కొయ్యబొమ్మవలె నిలబడిపోయెను అసలు ఈ విధంగా అనుటకు గల కారణమేమిటో అతనికి బోధపడలేదు

సుమారు పదిహేను నిమిషములు అయినపిమ్మట బండివచ్చెను. సరేంద్రుడు మొదటితరగతి పెట్టెలో కూర్చుండెను. అప్పుడు ఆ పెట్టె దగ్గరకువచ్చి కాళీపదు—"డాక్టరుబాబూ,"

సరేంద్రుడు మరొకవైపుకు తిరిగి కూర్చొని వుండెను. పిలుపు విని, వెనుకకుతిరిగి చూడగనే కాళీపదుయొక్క దీనమైన ముఖముపై అతని దృష్టిపడెను. వానిపై అన్యాయంగా కోపగించుకొన్నందుకు చాల పశ్చాత్తాపపడి చిన్ననవ్వునవ్వి. దయతో—"ఏమంటావురా?

కాళీపదు, వంగితను, పెనసలూ యిచ్చి—"మీ విలాసంకొంచెం—

"నా విలాసంతెలుసుకొన్నందువల్ల నీకేమిలాభం?"

"నాకుకాదు. అమ్మగారు చెప్పింది."

ఆమెపేరు వినగానే సరేంద్రునికి మరల కోపమువచ్చెను. అందువల్ల అతను కోపముతో—"ఇక్కడ్నుంచి వెళ్ళిపో బద్మాష్!"

కాళీపదు ఉలికిపడి అడుగు వెనుకకు వేసెను. ఇంతలో బండి కదలెను.

కాళీపదు మరలివచ్చి, గదిలో ప్రవేశించిన సమయమున విజయ మంచము చివర తలపెట్టుకొని, కనులుమూసి, కూర్చునివుండెను. కాలి చప్పుడువిని, విజయ కనులు తెరువగానే కాళీపదు "తీసుకువచ్చాను, తీసుకోలేదు" అన్నాడు.

విజయ చూపులో బాధగాని, ఆశ్చర్యపుగాని ఏమీ కనిపించలేదు. కాలీపదు రాగిణిపాటను పెన్సిలునూ జేబులోపెట్టుచూ—"ఓయిబాబో, అంత కోపాన్ని నేను ఎప్పుడూ చూడలేదు. విలాసం అడిగేప్పటికే కొట్టబోయారు."

దీనికి జవాబుగా కూడా విజయ ఏమీ అనలేదు.

శశి వచ్చేటప్పుడు దారిపొడుగునా తన యజమానురాలు అడిగే ప్రశ్నలకు ఏమని జవాబులు చెప్పవలెనా—యని ఆలోచిస్తూ వచ్చాడు. కాని, ఆమెలో ఏమాత్రము ఉత్సాహమూ కానరానందువల్ల కనురెత్తి ఆమెవంక చూచి, యజమానురాలిదృష్టి అదేరీతిని నిర్వికారముగను శూన్యముగను వున్నదని తెలిసికొనెను. అతనికి ఒక్కసారిగా యీ విధంగా జరుగునని తెలిసివుండియే తన యజమానురాలు వృథాగా యింత శ్రమపెట్టిందా అని అనిపించింది. అందువల్ల అతడు ఏమిచేయునదీ తోచక కొంతసేపటివరకు అనటనే నిలబడివుండి అపిమ్మట వెల్లగా అక్కటినుండి వెళ్ళిపోయెను.

16

అయిదారు రోజులలో విజయ జబ్బు నిమ్మళించింది. కాని శరీరంలో శక్తి వచ్చేందుకు కొంచెం ఆలశ్యం కాసాగింది. విలాసుడు ఒక మంచి డాక్టరును తీసుకువచ్చి చూపించాడు; టానిక్కులు యివ్వటంలోనూ, పథ్యపానాదులలోనూ ఏ విధమైన లోటూ కలుగనివ్వలేదు. కాని, నీరసము రోజు—రోజుకు హెచ్చుకాసాగినవి. ఫాల్గుణ మాసము గడచిపోయింది. మధ్య చైత్రమాసం మాత్రము వుంది. వైశాఖ మాసం మొదటివారంలోనే తన కొడుకుకు వివాహం చేద్దామనే దృఢసంకల్పంతో వున్నాడు రాసవిహారి కాని, పెండ్లికొడుకు రోజు-రోజుకు బలిష్ఠుడు ఉత్సాహవంతుడుకాసాగాడు; పెండ్లికూతురు రోజురోజుకు నీరసించి, విచారంతో క్రుంగిపోసాగింది. ఇది కాక ప్రతిరోజూ రాసవిహారి విజయను చూచేందుకు వచ్చి తన మనోవేదనను వెల్లడించి పోతూవుండేవాడు. పైగా చేసే ఉపచారాలలోగాని, మందు—మాకులు యిప్పించటంలోగాని

ఏమీలోటు రానివ్వటంలేదు। అలాంటప్పుడు యిదేమిటి) (మైక్రోస్కోపు సంగతి ఎలా తెలిసిందో తండ్రీ—కొడుకులకు తెలిసింది. అది వినగానే విలాసబాబు కోపానికి అంతులేకపోయింది; కాని తండ్రి అతనిని శాంత పరచాడు. చివరకు తండ్రి ఒకనాడు యిలాటి -అతిస్వల్ప విషయముల కన్నిటికీ, నీవు సిద్ధాంతంచేస్తూవుంటే, అందువల్ల ప్రయోజన మేమీ లేకపోగా. విజయ యొక్క యీ అనారోగ్య పరిస్థితిని యింకను హెచ్చు చేసి కష్టము కలిగించుసని కూడ మందలించి చెప్పెను. విలాసుడు ప్రపంచంలో వున్న ప్రతివారినీ ఎంత తుచ్ఛుడని అయినా అనవివ్వండి. తండ్రికి మనసులో అతనంటే ఎక్కువ అభిమానమే, అతడు అంగీకారమునే వెలిబుచ్చెను. ప్రపంచానుభవము అత్యధికముగ కలవాడగుటవల్ల, అతడు చెప్పేది ఏ విషయమునకు సందేహించదగిన కారణము తండ్రికి తోచెడిది కాదు. మైక్రోస్కోపు సంగతి వినేప్పటికే విలాసుడికి ఎంతకష్టం వేసి నప్పటికీ, బయటకు తన కష్టమును ప్రకటించేందుకు సాహసించలేక పోయెను. కాని కోపమును పట్టజాలక, ఒకనాడు ఏదో ఒక అతిస్వల్ప మైన తప్పిదమును నెపముగా గొని మొదట కాలీపదును కొట్టబోయెను: చివరకు, అతడి జీతం యిచ్చేసి పనినుంచి తొలగించవలసినదిగా గుమాస్తాకు ఆజ్ఞాపించి తన కసిని విలాసుడు తీర్చుకొన్నాడు.

ఉదయాన సాయంత్రమున కొంచెముసేపు షికారుకు వెళ్ళరమ్మని విజయతో డాక్టరు చెప్పెను. ఆరోజున ఉదయం నపటద్దుకు షికారుకు వెళ్ళవచ్చి ఇంట్లో కాలుపెట్టగనే కాలీపదుఏడ్చుచూవచ్చి—"అమ్మగారూ, చిన్నబాబుగారు నన్ను వెళ్ళిపొమ్మన్నారు" అనిచెప్పెను.

విజయ ఆశ్చర్యముతో—"ఎందుకు?"

"పెద్దబాబుగారు చచ్చిస్వర్గాన వున్నారు. ఆయన ఎప్పుడూ నన్ను ఒక్కమాటైనా అనలేదు. కాని యివ్వాళ—"

ఇంతవరకుచెప్పి అతడు కండ్లుతుడుచుకొని సాగెను అతరువాత ఏడ్పునుషూని ఏదో చెప్పుకొన్నాడు. అందలి అతనిభావము—తాను

ఏతప్పూ చేయలేదనీన్నీ. అయినప్పటికీ తనంటే చిన్నబాబుకు పడట ల్లేదనిన్నీ, డాక్టరుబాబు దగ్గరకు ప్రైవేటు తీసుకువెళ్ళమన్నసంగతి తనకు ఎందుకు చెప్పలేదనీ, ఆయనను ఎందుకు పిలుచుకువచ్చావనీ—యిలాటి వాటినన్నిటినీ అపరాధాలుగా ఎంచి అతడు వెళ్ళగొట్టాడనీ చెప్పాడు.

విజయ యిదివిని కుర్చీమీద అతికష్టముగా చాలసేపటివరకు ఏమీ అనకుండా కూర్చున్నది. తరువాత—"ఆయన ఎక్కడవున్నారు?"

కాలీపదు—"కచేరీలో కూర్చుని కాగితాలుచూస్తొన్నారు," అన్నాడు. విజయ కొంచెంసేపు ఆలోచించి—"వద్దులే, నువ్వెళ్ళి పనిచూసుకో" అనిచెప్పి, తాను లోపలికి వెళ్ళింది. ఒకగంటసేపు అయినతరువాత విలా సుడుకచేరీనుండి బయలుదేరి యింటికి వెళ్ళిపోవుటను విజయచూచింది. ఇవ్వాళ తన ఆరోగ్యాన్నిగురించి విచారించేందుకు అతడు ఎందుకు రాలేదో విజయ తెలుసుకున్నది.

దయాళుబాబు ఆరోగ్యవంతుడై ప్రతిరోజూవచ్చి, తన పనిని చేసుకోసాగాడు. ప్రతిరోజూ సాయంత్రం అతడు యింటికి వెళ్ళిపోయే సమయాన విజయ కొంత దూరమువరకు ఆయనను పంపించుటకు వెళ్ళి, తిరిగివస్తూవుండెడిది.

నరేంద్రుని పైన దయాళుబాబుకు ఎక్కువ అభిమానం కలిగింది. అతడు నరేంద్రుడంటే ఎంతో కృతజ్ఞుడై వుంటాడు. జబ్బుకు సంబం ధించిన మాటరాగానే, అతడు నరేంద్రుని ప్రతిభను గురించి వేనోళ్ళ పొగడుతూ విజయతో ముచ్చటిస్తూవుండేవాడు. విజయ మెదలకుండా వింటూ వుండేది. మరేమీ అనేదికాదు. అందువల్ల దయాళుబాబు ఆయనను పిలిపించి మందుపుచ్చుకొనుట మంచిదవి విజయతో చెప్పలేక పోయెను. విజయ యిలావుండుటలో గల రహస్యమేమిటో దయాళు బాబుకు యిప్పటివరకు ఏమాత్రమూ తెలియదు. అందువల్ల విజయ యొక్క యీ మౌనమును చూచి చాల బాధపడుతూ, ఈ పెద్ద డాక్టర్లమని చెప్పు కొని వందలకొలది రూపాయిలు తీసికొని వ్యర్థమైన చికిత్సచేసే వారం

దరికంటె నరేంద్రుడు ఎక్కువ తెలిసినవాడూ, అనుభవశాలి కాడని నేను నొక్కి చెప్పగలను. అని తన మనోభావమును విజయతో చెప్పేందుకు అనేక విధముల ప్రయత్నించుచుండెను.

ఈ రహస్యాన్ని తెలుసుకొనుటకు దయాళబాబుకు ఎక్కువ కాలము పట్టలేదు. అయిదారురోజుల తరువాత దయాళబాబు ఆకస్మికంగా విజయవున్న గదిలోకివచ్చి—"కాలీపదును నాయింట్లో వుంచుకోలేను" అన్నాడు.

విజయకు యీ చింత మొదటినుంచీ వున్నది. అయినప్పటికీ—"ఎందుకని?" అన్నది.

"మీకు పనికిరానివాడు నాకునుటుకు ఎలాపనికి వస్తాడు?"

"అదికూడా నాయిల్లేగదా!"

"కావొచ్చు. మేమంతా మీ ఆశ్రితులమే. కాని—"

"ఆయన (విలాసుడు) కాలీపదును వుంచుకోవద్దని చెప్పారా?"

దయాళబాబు మెదలకుండా వూరుకున్నాడు, విజయ సంగతిని తెలిసికొని—"అయితే కాలీపదును నాదగ్గరకు పంపించండి. వాడు నా చంద్రికాలంనుంచీ పనిచేస్తున్నాడు. వాణ్ణి నేను తీసివెయ్యలేను" దయాళబాబు క్షణము సేపటివరకు వూరకొని, సంకోచముతో—"అలా చేయటం మంచిదిగాదు, అమ్మాయీ ఆయనమాటను కాదనుట నీ కర్తవ్యముకాదు"

"అయితే మరి నన్నేమి చెయ్యమంటారు?"

"మీరేమీ చేయగూడదు. కాలీపదు తనంతటతనే యింటికి పోతానంటున్నాడు. వాడికి సెలవిచ్చి పంపిస్తే కొన్నాళ్లు యింటిదగ్గరవుండి వస్తాడు."

విజయ కొంచెముసేపు వూరుకొని, ఒక దీర్ఘమైన నిట్టూర్పు విడిచి—"సరే బాగానేవుంది. ఆవిధంగానే చేద్దాము. వెళ్ళేముందు నన్ను కలుసుకు వెళ్ళమని చెప్పండి."

ఆ దీర్ఘమైన నిట్టూర్పువల్ల కలిగిన శబ్దాన్ని విని దయాళుబాబు తలయెత్తి చూచేప్పటికే, విజయ యొక్క ముఖములో ఆమె పడుచున్న బాధ కనిపించినది. అది చూచి అతడు ఏమీ అనజాలకపోయెను. ఆనాడు యిందును గురించి మరింకేమీ చెప్పేందుకు అతడు సాహసించలేకపోయెను.

దీని తరువాత మరి నాలైదు రోజులవరకు దయాళుబాబు కనిపించలేదు. విజయ కచ్చేరీలో దర్యాప్తు చేయించింది. కచ్చేరికి కూడా రావటంలేదని తెలిసినది. అందువల్ల విజయ చాల బాధపడి. యింటికి కబురుచేసి కారణం తెలుసుకుందామా-వద్దా అని ఆలోచిస్తూవున్నది. ఇంతలోనే ఆమెకు దయాళుబాబు దగ్గుమండుట వినిపించెను. వెంటనే సంతోషముతో లేచి నుంచొని, లోపలికి ఆహ్వానించికూర్చుండబెట్టినది.

దయాళుబాబు భార్య ఎప్పుడూ మూలుగుతూనే వుంటుంది. అకస్మికంగా ఆమెకు వ్యాధి ముదురుటవల్ల అతడు యిల్లు వదలి బయటకు రాజాలక పోయెను. అంతేగాదు, స్వయంగా వంట కూడా చేసికోవలసివచ్చెను. అయినప్పటికీ అతని ముఖముపై విచారభావము కనిపించనందువల్ల ఎక్కువ భయపడవలసినపని లేదనుకున్నది విజయ. "ఇప్పుడు ఏవిధంగా వుంది ?" అని ప్రశ్నించింది. "ఇవ్వాళ బాగానేవుంది. నరేంద్రబాబుకు వుత్తరం వ్రాశాను. ఆయననిన్న మూడపరూము వేళవచ్చి, మందిచ్చి వెళ్ళారు. ఎటువంటి వైద్యంఅనుకున్నావు అమ్మాయీ ! ఇర్వైనాలుగు గంటల్లోనే మూడుపాళ్ళు తగ్గిపోయింది"

విజయ నవ్వి—"మీకు వారిమీద అంతనమ్మకం వున్నప్పుడు జబ్బుఎందుకు తగ్గదు !"

"మీరు చెప్పేది విజమే: వట్టినమ్మకమేకాదు. మేము పరీక్షచేసి చూశాము. అతడు యింట్లో కాలుపెడితేనే రోగంపోతుందన్నంత విశ్వాసం కలుగుతూంది"

"అలాగే వుంటుంది" అని విజయ మళ్ళానవ్వింది. ఈ మారు దయాళుడుకూడా నవ్వి—"అతడు మాయింటి ఆవిడకు మాత్రమే మందిచ్చి

పోలేము. ఇంకొకరికికూడా ప్రిస్క్రిప్షన్ రాసియిచ్చాడు" అనిచెప్పి టేబులుమీద ఒకకాగితం తెరచి పెట్టాడు.

ఆ ప్రిస్క్రిప్షన్ కాగితంమీద విజయపేరు వ్రాసివుంది. అదస్తూరిని చూడగనే అందలి అక్షరములు విజయకు ఆనందమయ బాణములై ఆమె హృదయ ప్రదేశమున నాటెను. ఒకసెకండునరకు ఆమె ముఖము ఎఱ్ఱనై లపిమ్మట నల్లబడి పోయెను. వృద్ధుడు తానుచేసిన ఘనకార్యమునకు సంతోషించుచుయూ వుండుటవల్ల విజయ పరిస్థితిని తెలిసికొనలేక పోయెను. అందువల్ల అతడు—"ఇక మీరు వూరుకునేందుకు వీలుకాదు. ఆ మందు పుచ్చుకొని పరీక్షచేసి చూడాల్సిందే తప్పదు."

"ఇది చీకటిలో రాతిని విసరుట లాటిది—"అందివిజయ వృద్ధుడు సగర్వముగా "అలాకాదు! ఆయనను మీ డాక్టరులాగ, చేతిలో దక్షిణ పడగానే రోగినిచూచీ—చూడకుండగనే మందు చీటీ రాసి యిచ్చేవాడను కున్నావేమో! ఆయన అలాటి వాడుకాదు. విదేశాలకు వెళ్ళి చదివి వచ్చాడు. కళ్ళతో రోగిని చూడనిదే ఏమీ చెప్పడు. ఆయన మాటచెపితే ఆలోచించి సరిగా చెపుతాడు. పెద్దపెద్ద డాక్టర్లు అందరూ అలానే చేస్తారు."

విజయ కపటములేని ఆశ్చర్యముతో, రెండు కనులనూ పెద్దవి చేసికొని. "తన కంటితో ఎలా చూసి యిచ్చాడు? నన్ను చూశాడని ఎవరు చెప్పారుమీతో? అతడు కేవలం మీ నోటమాటలను విని వ్రాసియిచ్చాడు"

"కాదు. కాదు. అలా ఎన్నడూ జరుగదు. నిన్న సాయంత్రం మీరు మీ తోటలో వున్న పనసచెట్టును పట్టుకొని నుంచున్నప్పుడు, ఆయన తిన్నగా మీ ఎదుటనుంచియే ఈ దారినే వెళ్ళారు. మిమ్మల్ని ఆయన బాగా చూశాడు. ఆ సమయాన మీరు ఏదో పరధ్యానంలో వున్నట్లున్నారు. అందువల్లనే—"

విజయ అకస్మికంగా పులికిపడి— "ఆ సూటువేసుకొని నెత్తిన హేటు పెట్టుకొన్నారా?"

అవునన్నటుల నవ్వుతూ దయాళబాబు— "అవును. ఆయన ఆ వేషాన్నిచూచి అచ్చుగా దొరగారు అనుకోవలసిందే. మనవాడని ఎవరూ అనుకోలేరు, నేను కూడా ఆయన ఆ వేషాన్నిచూసి ఆశ్చర్యపోయాను."

నరేంద్రుడు తన ఎదుటినుంచి, సరిగా తన కంట్ల ముందునుంచే వెళ్ళాడు, తనను చూస్తూనే వెళ్ళాడు, అయినప్పటికీ అతడిని తాను ఒక్క సారి మాత్రమే కన్నెత్తి చూచింది, అతడు పోలీసు డిపార్టుమెంటుకు సంబంధించిన ఎవరో ఆంగ్లేయ ఉద్యోగిగా తలచి, అవజ్ఞ-ఏవగింపులతో అతడివైపునుంచి తన దృష్టిని మరల్చింది. విజయ హృదయంలో ఏ విధమైన సంచలనము కలిగిందో వృద్ధుడికి ఏమీ తెలియదు. అతడు స్వగత భావముతో - 'మధ్య ఒక్క చైత్రమాసం మాత్రమేవుంది. వైశాఖ మాసంలో, అయితే మొదటివారంలోనో లేకపోతే రెండవ వారంలోనో వివాహం జరుగుతుంది. అందువల్ల డాక్టరుతో — అమ్మాయికి నీరసం ఏ మాత్రమూ తగ్గలేదు డాక్టరుబాబూ। ఏదన్నా మందుచూసి చెప్పండి: అవి దకు తొందరగా—"

వృద్ధుని వక్తవ్యము ఇచ్చట అసమాప్తముగానే ఆగిపోయింది. వృద్ధుడు ఆకస్మికంగా మధ్యలో ఆపివేయుటను చూచి తలఎత్తి ఆ వృద్ధుని దృష్టిని అనుసరిస్తూ చూసింది; విలాసుడు గదిలోనికి వస్తూవున్నాడు. ఏదో మాట్లాడుకుంటూ మాట్లాడుకుంటూ తాను వచ్చేప్పటికే ఆపివేశారనే భావంవల్ల విలాసుడికి విపరీతమైన కోపమువచ్చింది. అందువల్ల అతడి ముఖము నల్లనయ్యెను, కాని, కొద్దిసేపటికే తన కోపమును తాను తమాయించుకొని, దగ్గరకు వచ్చి ఒకకుర్చీని దగ్గరగా లాక్కొని దానిపైన కూర్చొనెను. సరిగా అతడికి ఎదురుగానే ఆ మందుచీటీ తెరచిపడి వుండెను, దానిమీద తన దృష్టిపడగానే దానిని తీసికొని మూడు నాలుగు మారులు చదివి యథాస్థానమున పెట్టెను. అటుపిమ్మట విలాసుడు —"ఇది నరేంద్రడాక్టరు యిచ్చిన మందు చీటీలావుంది అతడు యిక్కడకు ఎలావచ్చాడు? ఎవరన్నా పిలుచుకువచ్చారా?" అని ప్రశ్నించెను.

ఎవరూ జవాబుచెప్పలేదు, కాని, విజయ తన ముఖమును మరొక వైపుకు త్రిప్పి కిటికీగుండా బయటకు చూడసాగెను.

ఈ ర్త్యాగ్ని నిలువునా దహింపబడుచున్న విలాసుడు ఒక విషపు నవ్వునవ్వి—"ప్రపంచంలో నరేంద్రుడు ఒక్కడే డాక్టరు! అందువల్లనే మందు త్రాగటల్లేదు కాబోలు; సీసాలోమందు సీసాలోనే పాడై పోవటం, ఆతరువాత దానినిపారబోయటం, జరుగుతూవుంది గాబోలు. సరే! ఏమన్నా కానివ్వండి! ఈ కలియుగ ధన్వంతరి యీ చీటీని ఎలా పంపాడు? ఎవ రన్నా ఆయనను పిలుచుకువచ్చారా! ఏమిటి?"

ఈ ప్రశ్నకుకూడా ఎవరూజవాబుచెప్పలేదు. అప్పుడు విలాసుడు దయాళుబాబువైపు చూచి—"ఇప్పుడేగా మీరు ఏదోలెక్కచూ యిస్తున్నారు. మెట్లమీదనుంచి విన్నాను. మీకేమన్నా గీనినిగురించి తెలుసా?"

ఈ జమీందారీలో విలాసవిహారి అధిపత్యంక్రింద పనిచెయ్య మొదలుపెట్టినప్పటినుంచీ దయాళుబాబు అతడిపేమనస్సులో పులివలెతలచి భయపడుతుండెడివాడు. కాళీపదువల్ల సంగతిఅంతా విని కూడా వున్నాడు. విలాసబాబు ఆ చీటీని చూడసాగినప్పటినుంచీ దయాళుబాబు హృదయము తుపానులో వెదురు ఆకు అల్లలనాడినటుల అల్లలనాడ సాగెను. ఇప్పుడు అతడు వేసిన ప్రశ్నవల్ల నాలుక భయముతో పిడచకట్టుకు పోయినది.

విలాసుడు కొంచెముసేపు ఆగి, గద్దించి—"ఒక్కసారిగా పిల్లి వలె ఏమీ ఎరుగనటుల కూర్చున్నారే! మీకేమన్నా తెలుసా? అని అడుగుతున్నాను"

ఒక ప్రక్కన ఉద్యోగభయమూ— ఆహారసమస్య— బీదవానిని ఏ విధముగా దీనుని చేస్తుందో, చూచినచో చాలా వ్యధపడుదుము. దయా ళుడు ఉలికిపడి, తడబడుతున్నమాటలలో— "నేనే తెచ్చాను"

"అదా సంగతి! అత డెక్కడ దొరికాడు?"

అప్పుడు దయాళుబాబు కంగారు పడుతూ, జరిగిన విధమునంతనూ వర్ణించి చెప్పెను.

విలాసుడు కొంతసేపటివరకు స్తబ్దుడై కూర్చొని, ఆ తరువాత— "గుమస్తా పాలు లెక్కలు తయారు చెయ్యమని మీతో చెప్పాను. తయారు

చేశారా ?" "అయిపోవచ్చింది. ఇంకొక రెండు రోజులలో పూర్తి అవుతుంది"

"ఇప్పటివరకూ ఎందుకు కాలేదు ?"

"ఇంట్లో బాగాలేదు. పెద్ద ఆపద వచ్చింది. నేనే వంటచేసుకొని మందూ—మాకూ కూడా నేనే తెచ్చుకో వలసివచ్చింది. ఇందువల్ల రాలేకపోయాను."

ఇందుకు బదులుగా విలాసుడు కుత్సితమైన కటు స్వరముతో దయాళుబాబును అనుకరిస్తూ చేతులు నలుపుకొంటూ— "ఇందువల్ల రాలేకపోయాను। అయితే యింకెందుకు, యింటికి దర్జాచెయ్యవచ్చు, నౌకరీ అనుకున్నారా—మరేమన్నా అనుకున్నారా ! (తీవ్రస్వరంతో) • ఇందుకనే మొదటనే నాన్నగారితో చెప్పాను—ఇలాటి ముసలిపీనుగులతో నాకు పనికాదని"

ఇప్పటికి విజయ తల త్రిప్పి చూచింది. ఆమె ముఖమండలము ప్రశాంతముగను గంభీరముగను వుండెను. కాని, రెండు కనులనుండి అగ్ని వర్షించు చున్నదా అన్నటుల వుండెను. ఆమె నెమ్మదిగా కఠినమైన కంఠముతో—" దయాళుబాబును ఎవరు పిలిపించారో తెలుసా ? మీ నాన్నకాదు, నేను !"

విలాసుడు స్థంభించి పోయాడు. అతడెన్నడును విజయ ఈ రీతిని మాట్లాడుటగాని, చూచుటగాని ఎరుగడు. కాని, విలాసుడు లొంగిపుండు స్వభావము కలవాడు కాడు. అందువల్ల కొంచెమాగి—"ఎవరన్నా పిలిపించనీ, తెలుసుకోవలసిన అవుసరంలేదు నాకు. నాకుకావలసింది పని, పనితోటే నాకు సంబంధం"

"ఇంట్లో జబ్బుగావున్నప్పుడు పని చేసేందుకు ఎలా రాగలరు?"

"ఇలాగే ప్రతివాళ్ళూ ఏదోసాకు చెప్తూవుంటారు. వాటిని అన్నిటినీ వింటూ కూర్చుంటే నా పని కాదు. నేను ఏదో తొందరపనిచెయ్యమని చెప్పాను. అది ఎందుకు కాలేదో నాకు సముజాయిషీ చెప్పాలి. రోగాలతో నా కేమీ పనిలేదు."

విజయయొక్క రెండుచెక్కిళ్ళూ కోపముతో కంపించసాగెను. ఆమె తన కోపాన్ని అణచుకొని—"ప్రపంచంలో అందరూ అబద్ధాలు చెప్పరు. అందరూ దొంగరోగాలుచెప్పుకొని ఎగగొట్టరు కూడా, కనీసము మన మందిరపు వృద్ధాచార్యుడైనా అలాచేయకుండా వుంటారు. సరే, పోనివ్వండి, మీకుతొందరపని తొందరగా చెయ్యాలని తెలిసివున్నప్పుడు, మీరు ఎందుకు చేయలేదు? మీరు ఏల యీ నాలుగురోజులూ హాజరు కాలేదు? మీకు ఏ యిబ్బంది వచ్చింది?—"

విలాసుడు ఆశ్చర్యపోయి ఏమీ అనలేకపోయాడు. అతడి నోటి నుంచి విజయ మాట్లాడిన మాటలే ప్రతిధ్వనించు చున్నటుల—"నేను స్వయంగా కాతావ్రాయవా? నేను ఎందుకు హాజరుకాలేదూ?"

"అవును; మీరు నెలకు రెండువందల రూపాయీలుజీతం తీసుకొంటు న్నారు. ఆ డబ్బు నేను మీకు వూరికే యివ్వటంలేదు; పనిచేసేందుకే యిస్తున్నాను."

"నేను నౌకరునా? నేను మీ దగ్గర పనిచేసే ఉద్యోగినా?"

సహించరాని క్రోధమువల్ల ఆ సమయమున విజయకు హితాహిత జ్ఞానము పూర్తిగా లేకుండాపోయినది. అందుచే ఆమె యింకనూ తీవ్ర ముగా—"పనిచేసినందుకు జీతం యిచ్చేటప్పుడు, అంతకంటే ఏమంటారు? మీరు చేసే అనేక ఘోరకార్యములను యిప్పటివరకు నేను ఉపేక్షించి పూరుకున్నాను; ఉపేక్షించిన కొద్దీ, మీరు మితిమీరు తున్నారు— చెప్పండి, ప్రభువు—భృత్యుడు సంబంధముకు మినహా, నేటినుంచి నా వద్ద మరొకరీతిని ప్రవర్తించ బోకండి అందరితో పాటు ఆ కట్టుబాటులకు లోబడి పనిచేస్తారా చెయ్యండి. లేకపోతే మానెయ్యండి; నా కచ్చేరీలో ప్రవేసించేందుకు ప్రయత్నించకండి."

విలాసుడు ఒక్క గంతువేసి కుడిచేతి చూపుడు వేలిని చూపుతూ బిగ్గరగా "నీకు యింత సాహసమా!" అనెను.

"దుస్సాహసము నాదికాదు నీది. నా సంస్థానములో పనిచేస్తూ నాపైన అధికారము చలాయించటమా? నన్ను 'నీవు' అనే అధికారము

మీకు ఎవరిచ్చారు? నా నౌకరును నా యింట్లోనుంచి వెళ్ళగొట్టేందుకు, నా అతిధిని నా యెదుటనే అవమానించే సాహసం మీకు ఎక్కడినుంచి వచ్చింది?"

విలాసుడు కోపమువల్ల పిచ్చివానివలె అయి ఇల్లంతయూ మారు మ్రోగునటుల—"అతిధి అబ్బపుణ్యమంటూ ఆరోజున వూరికేపోనిచ్చాన, బద్మాష్! పాజీ! ఎప్పుడన్నా నా కళ్ళపడ్డాడంటే—"

ఈ అరుపులకు భయపడి గోపాలుడు కణా హైయాసింహుని పిలుచుకు వచ్చాడు. గుమ్మమువద్ద అతనిని చూడగానే విజయ సిగ్గుపడి తన గొంతును మామూలువిధంగా మార్చుకొని—"మీకు తెలియదు, నాకు తెలుసు అతడిమీద చెయ్యెత్తలేరు, చాలా అదృష్టవంతులయ్యారు. అతడు ఉన్నతవిద్య నభ్యసించినవాడు, గొప్పడాక్టరూను; ఆరోజునమీరు అతనిని కొట్టబోయినప్పటికి జబ్బుతోవున్న ఒక స్త్రీ యింట్లో, అతడు పోట్లాడక వెళ్ళిపోయెడివాడే! ఇకనుంచి ఎప్పుడైనా ఆయనను కొట్టబోయే టట్లయితే జాగ్రత్తగా వెళ్ళండి, లేదా మీలాంటివారిని అయిదారుగురిని వెంట పెట్టుకొని అయినా వెళ్ళండి; యీ మాటమాత్రం మరచిపోకండి— గొడవ జరిగింది. ఇక కట్టిపెట్టి క్రిందికివెళ్ళండి. క్రిందినుంచి చాకరులుకూడా హడలిపోయివచ్చారు!

అని, జవాబుకు ఎదురుచూడకుండానే ప్రక్కనున్న నుంచి ఎప్పటికో విజయ వెళ్ళిపోయినది.

17

కొడుకు వల్ల జరిగినసంగతి అంతా వినేప్పటి అతనికి గలిగిన క్రోధము, విచారము, ఆశాభంగము, వేటి వలన రాసవిహారికి బ్రహ్మజ్ఞానము అందుకు సంబంధించిన కపట వేషమూ, సమస్తము బయటపడెను. అతడు తీక్షమైన కటుస్వరముతో—"అరిబాబు! ఉచ్చజాతి హిందువులు, మనలను 'కొద్ది జాతి' అనటంలో అబద్ధం ఏమీలేదు. బ్రహ్మసామాజకుడు కావటంవల్ల కైవర్తుడు అవుతున్నాడు. బ్రాహ్మణ—కాయస్థులకు పుట్టినవాడైతే కొద్దిగా సత్రప్ప

వర్తన అలవరుచుకొని, మంచిచెడ్డలను తెలసికొంటాను. పో, నాగలి— ఎడ్లనూ తోలుకొని పొలం దున్నుకొని నీ కులవృత్తిచేసుకునే బావు! నీకు లేచినప్పుడు — కూర్చునప్పుడు ఎల్లవేళలా చిలుకకు చెప్పిన రీతిని పెళ్ళి అయ్యేటంత వరకు జాగ్రత్తగా, వుండు. ఆతరువాత యిష్టంవచ్చినట్లు వుండ వచ్చునని చెప్పాను. నీకు ఏమైనా బుర్ర కెక్కిందా? లేదు; పైగా పెత్తనం చెయ్యబోయావు! ఆ పిల్ల రాజవంశపు పిల్ల! పులినీ, అపునూ ఒక రేవులో నీళ్ళు త్రాగించిన హరిరాయులి మనుమరాలు! అలాటి వంశపు పిల్ల కుంకుమలో వేలుపెట్టబోయావు! వెట్టివాడా. పరువూ— మర్యాదా పోయింది. అంతపెద్ద జమీందారీ పోయింది. చివరకు ప్రతినెలా వచ్చే రెండువందల రూపాయీలూ పోయాయి! పో, వెళ్ళిపో, పొలందున్నుకు బ్రతుకు! పైగా కళ్ళు ఉరుముతూ పితూరీచేసేందుకు వచ్చావు! పో! ఇక్కడ్నించిపో, నా ఎదుటనుంచిపో, దరిద్రుడా!"

విలాసుడు విజయతో పోట్లాడిరాకుండా వుంటేబాగుండేది అనుకొనే వున్నాడు. దానిపైన తండ్రి మాట్లాడిన మాటలు, పెట్టినచివాట్లూ అప్పటికే వున్న గోడుకూడా పోయింది. అయినప్పటికీ, తండ్రికోపాన్ని త్రించుకు కొంతప్రయత్నం చేశాడు. కాని, తండ్రి అతని మాటలను వినేదు: తొందరగా లేచివెళ్ళి రాసవిహారి తన గదిలోకి పోయెను. కోపంవచ్చి కొడుకును ఏమన్నప్పటికీ, కార్యముపట్ల రాసవిహారి కలిగిన ఆవేశంతో పనిచెడగొట్టుకొను స్వభావంగలవాడుకాదు, బద్ధకంవల్ల పనిని ఎగగొట్టు స్వభావంకాదు అతనిది. అందువల్ల, ఆరో జున ధైర్యంతెచ్చుకొని శాంతంగావుండి, మరునాడు విజయను కలుసు కొనేందుకువెళ్ళి, ఆమెగదిలోగల ఒకకుర్చీపై ఏమీ ఎరుగనివానివలె కూర్చొనెను.

విజయకు గల. కోపంకూడా క్రమక్రమంగా శాంతించింది. ఆమె తన తొందరకు చాలా సిగ్గుపడసాగెను, తనకూ విలాసునికి జరిగిన పోట్లాట, పీపీకి ఎక్కివుండవచ్చును: స్త్రీపురుషులు సుభాగురుచేరిన ప్రతిష్ఠం మందు ఈవార్తను చెప్పుకొని ఎగతాళి చేయుచుందురు — అని

గువల్ల విజయ బయటకు బయలు దేరుటని
. అంతేగాక, యివ్వాళ నౌకర్లు అందరిఎదుటా
నని, నేడు తన సేవకుడవి చెప్పి అవమానింపబడిన
జుల పిమ్మట, భర్తయని చెప్పుకొనవలసివచ్చునే యనెడి
ఆమెను మరింత బాధించసాగెను.

ఇందువల్ల, రాసవిహారి ఏమీ ఎరుగని వలె సంతోషము నటిం చుచూ కుర్చీలో కూర్చున్నప్పుడు, విజయ తల ఎత్తి అతనిని చూడజాలక పోయెను. కాని, ప్రతిక్షణము తలఎత్తి చూద్దామని తలుస్తూవుండెడిది. రాసవిహారి వచ్చుననిన్నీ, వచ్చి తనను ప్రశ్నించుననిన్నీ, ఏ విధంగా ఆత నితో మాట్లాడిన బాగుండునో అదిన్నీ, ఆలోచించుకొని, ధైర్యముతోనే వున్నది విజయ. కాని అందుకు విరుద్ధముగా రాసవిహారి ఏమీ ఎరుగని వానివలె వచ్చి కూర్చొనియుండుట విజయకు ఆశ్చర్యమును కలిగించెను. రాసవిహారి కొంచెముసేపు వూరుకొని, ఒక దీర్ఘమైన నిట్టూర్పువిడచి— "అమ్మాయీ విజయా! వినేప్పటికే ఎంత ఆనందం కలిగించనున్నావు! నిన్ననే వచ్చి చెప్దామని అనుకొన్నాను. కాని దీర్ఘకాలం నుంచీ వున్న ఆ ఆజీర్తి వ్యాధి నన్ను రానివ్వలేదు. భగవంతుడు నీకు పూర్తి ఆయు వును యిస్తాడు !—"అని చెప్పి మరొక నిట్టూర్పు విడచి—"సుఖంలో దుఃఖంలో, మంచిలో చెడ్డలో, అన్ని సమయాలలోనూ ధర్మబుద్ధి న్యాయ బుద్ధి కలిగివుండే శక్తిని యివ్వమని ఆ భగవానుని నేను ప్రార్థిస్తున్నాను"

అనిచెప్పి, తనరెండుచేతులనూ జోడించి కనులుమూసుకొని, దేవునకు నమస్కరిస్తున్నాడా అన్నట్లు కూర్చొనెను.

తరువాత కనులుతెరచి ఉత్తేజభావంతో—"విలాసుడు నాలాటి ఒక అమాయకుడి కడుపునపుట్టి, యింతటి కార్యనిరతుడు ఎలాఅయాడా అని, ఎన్ని పర్యాయములు ఆలోచించినప్పటికీ, బోధపడుటలేదు. విజయా! నాకు యింతవయస్సువచ్చినప్పటికి లౌకిక వ్యవహారములలో కుశలత్వము రాలేదు. అతడికి ఇంత చిన్నతనముననే యింతటి నైపుణ్యం ఎలా అలవడిందో ఆఈశ్వరుని లీలలను, ఆతని సృష్టిరహస్యమును

తెలిసికొనుట మహాకఠినము!" —అనిచెప్పి, మర
తల వంచుకొనెను.

విజయ మెదలకుండ వూరుకున్నది. రాసవిహారి కి రటం
వరకు వూరకొవి. మరః—"కాని ఏదీకూడ 'అతి'కాగూడ
మంచిదికాదు. విలాసుడికి పని గొడవ తప్పితే, మరేవీ తలకెక్కదు!
'పని'ముందు మరి దేనినీ లక్ష్యపెట్టడు! కర్తవ్య కార్యము ను నిర్లక్ష్య
మొనర్చుట హృదయమున శూలపుపోటువలె బాధించును! అందు
కని పెద్దా—చిన్నా, పరువూ-మర్యాదలను హృదయమునుండి తుడిచి
వేయుట తగునా? దయాళునిలాటి వాని తప్పును క్షమించుట
తగనిపనా? అపరాధము అనేది ధనికునకు-దరిద్రునకు చిన్న-పెద్ద
అందరకు సమానమే; కాని దీని అర్థము దానిని యీషణ్మాత్రము కూడ
తూ-చాతప్పకుండ పాటించవలెనని కాదు. నాకు యిదంతా తెలుసు. పని
చేయకపోవటము కూడా తప్పే! తెలియకుండా హాజరు కాకపోవటము
కూడా అన్యాయమే! ఆఫీసుయొక్క దిసిప్లినును ఉల్లంఘించుట ఆఫీసరుకు
కూడా పెద్దతప్పే. కానీ, దయాళుబాబులాటి వృద్ధుడి విషయంలో అంత
కఠినముగా వుండుట కూడా ఒప్పుకోతగనిదే— కాదా విజయా మేము
ముసలివాళ్ళం అయిపోయాము; మాలో ఆ శక్తీ ఆ బలమూ లేదు. పెద్ద
పెద్ద దొరలు విలాసుడి కర్తవ్యపాలనను చూచి ఎంతగా పొగడినను
సరే, ఎంత గొప్ప వాడన్ననూసరే, కాని మనకు మాత్రము అతని కఠోర
మైన కర్తవ్యపాలన నచ్చదు. నాకొడుకు అయితే మాత్రము నేను
తప్పుగా మాట్లాడతానా? ఎన్నడునూకాదు. పని యింకొక రెండురోజులు
ఆలస్యంగా అవుతుంది. అయితే ఒక పదిరూపాయిలు నష్టంవస్తుంది.
వస్తే ఏమిఅంటానునేను! అందుకోసమని ఒకవృద్ధుడి తప్పునుగాని, అతడి
బలహీనతనుగాని మన్నించరాదా? విలాసుడుచెప్పే ప్రతిమాటలోనూ
నాకు. పీ ఎస్టేటుక్షేమంకోరటమే కనిపిస్తొన్నది నీఎస్టేటుకునష్టం రాకుండా
చేయటం ఎలాగాఅని ఎప్పుడూ ఆలోచిస్తూవుంటాడు. కాని, నన్నుగురించి
దురభిప్రాయపడేవుసుమా! నాకు యీప్రపంచంఅంతే విరక్తియైనప్పటికీ
విషయసంపదను కాపాడుకొనుట గృహస్థులయొక్క పరమధర్మమని

ఉన్నచుంటాను. దానిని కాపాడుకొనుట, వృద్ధిచేసుకొనుటకూడా పరమ ధర్మము. ఏలనన ధనములేనివాడు తనవారికి, లోకమునకుగాని మేలు చేయజాలడు. విలాసుడి కృషివల్ల మీ యిద్దరి ఎస్టేటూ రెట్టింపు. నాల్గురెట్లు, పదిరెట్లు వృద్ధి అయిందని విన్నప్పటికే నాకు ఆశ్చర్యము కలుగదు. చూస్తూవున్నానుగా అలాగే జరుగుతూవున్నది. కానీ విషయ సంపదను వృద్ధిచేసుకొనుటలో ఏదో కొద్ది అడ్డంకువచ్చిన వెంటనే ధైర్యమును కోల్పోవుట కూడా గొప్పతప్పే. అందుకనే నేనా అద్వితీయ విచారపత్రమ్మును, అతడి అభిధేయమునగాను నీవు యిచ్చిన శిక్ష ద్వారా, యికముందునుంచీ జాగ్రత్తగా వుండునటుల అతనిని మార్పుచెందించెడిగా పొగడుతూవున్నాను. పని ! పని ! యంత్రమువలే పనిచేసిందుకేనా మన మీ ప్రపంచంలోకి వచ్చినది ! పనికోసమని దయ, సౌజన్యము, శీలము-అన్నిటినీ బలియిచ్చి వేయవలసిందేనా ! మంచిపని చేశావు విజయా, నేటికి వాడికి నీ వల్ల ప్రపంచంలో సర్వోత్తమమైన శిక్షణను పొందే భాగ్యము లభించినది."

విజయ ఒక్కమాట కూడా మాట్లాడలేదు. రాసవిహారి కొంతసేపటివరకు యీ ప్రపంచమునంతను మరచిన వానివలె తలవంచుకొని కూర్చుని మరల తలఎత్తి చిరునవ్వు నవ్వి కోమలస్వరముతో నా బిడ్డగా యుద్ధములో ఒకడు ప్రచండమైన కర్మనిర్వహణ, రెండవ బిడ్డ యొక్క హృదయమూ, స్నేహమూ-మనుష్యత్వమూ-నిండిన యెదనిండినవాని ప్రమాణము ! ఒక బిడ్డ కార్యనిర్వహణతో పిచ్చివానివలె తన్మయుడై వుంటున్నాడు. మరొక బిడ్డ ఒంటరిగ దయా మనుష్య భావములతో పిచ్చెత్తియుంటాడు ! భగవంతుడు యీ యిద్దరిపై జతచేసి, తనలీలారథమును నడపుచున్నాడు విజయగా స్వర్గము నుండి లోకమునకు దిగివచ్చినా—అని విన్నటినుంచి నేను ఆలోచించుచున్నాను ! ఇట్టి అలౌకిక దృశ్యమును చూచుటకై కనీసము ఒక్కరోజైన బ్రతుకు భాగ్యమును కలిగించుమని భగవంతునితో నా ప్రార్థన" అని మన్ని చేతులపై తలనుంచి నమస్కారము చేసెను. తరువాత మరల తలఎత్తి —"ఆడది చిత్రమోగానీ, అతడికి (విలాసుడు) ధర్మముపైన దృష్టి అను రాగము పెంచ్చి కర్మ, మందిరప్రతిష్ఠాపన పనులు చేసెనో !

ఆ సంగతి చూసినవాడు, అతనిస్వభావం తెలియనివాడైతే, అతనికి బ్రాహ్మ ధర్మ ధ్యానంతప్ప మరేస్వాభావికత గోచరవా పట్టదనుకుంటాడు. ఆ ధర్మానే తన జీవితలక్ష్యంగా నొనర్చుకొన్నాడనిన్నీ, ఇవితప్ప మరేవీ అతనికి తెలియవనిన్నీ అనుకుంటారు. నాకుకూడా ఎంత మతిపోయిందో చూశావా విజయా! విలాసునిసంగతి చెప్తూచెప్తూ ఆతనిసంగతే నీకు తెలియ దన్నట్లుగా చెప్తున్నాను. ఆతడిసంగతి, నీకుమటుకు నాకంటే ఎక్కువగా తెలుసా! పోనీ, నాకంటె ఎక్కువ క్షేమాన్ని కోరేదానివా! (చిరునవ్వు నవ్వి) నాకు యింత ఆనందం ఎందుకో తెలుసా విజయా! నీహృదయం నాకుబాగా తెలుసు. నీవుతప్ప మరెవరూ యీపని చెయ్యలేరని నేను ధృఢంగా చెప్పగలను. నీవు అతనికి ధర్మ, అర్థ, కామ, మోక్షములన్నిటి లోను సహచారిణివి—అర్ధాంగివి! అతనిశ్రేయస్సంతా నీమీద ఆధారపడి వున్నది! అతనిశక్తి, నీబుద్ధి; అతను బరువుమోసేవాడు. నీవు దారిచూపే దానివి. అలావున్నప్పుడే మీ యిద్దరిజీవితము సార్థకమౌతుంది! ఇలా తలచుటవల్ల నేనుపొందే సుఖానికి హద్దులేదు—ఆనందముచే ఉబ్బి తబ్బిబ్బగుచుందును. విలాసుని జీవనపథమునకై ఏవిధమగు విచారమూ పడనక్కరలేదని నేను నేను భావ్యదృష్టివల్ల ప్రత్యక్షంగా చూడగలిగాను. అతని భవిష్యత్తునుగురించి, రెప్పపాటు కాలముకూడ విచారపడవలసిన పని నాకు యికలేదు! ఇన్నిరోజులనించీ, ఇంత అనుభవము భవిష్య జ్జీవనమును సఫలమొనర్చుకొనుటకు కావలసిన సామర్థ్యముకాని బుద్ధి—వీటి నన్నిటిని యింతకాలమునుండి యీ చిన్నిబుర్రలో ఎక్కడదాచివుంచావని ఆశ్చర్యపడుతూ వుండలేకున్నాను. ఒక్కసారిగా నేను ఆశ్చర్యపోవునంతటి వింతను జరిపావు!"

విజయ శరీరమంతయు చెవి చేసి వినది. అయినప్పటికీ, ఆమె ఏమీ మాట్లాడలేదు. గోడగడియారముపై దానిచూపు దృష్టిపడగానే ఉలికి పడి" అబ్బా! పదికావచ్చింది! పాపం దయచేసి భాగ్యం చూడాలి."

"ఆమెకు ఎలావుంది?"

"కులాసాగానే వుంది" అని వీధి గుమ్మము వైపుగా ఒక అడుగు వేసి, అకస్మాత్తుగా నిలబడి వెనుదిరిగింది: వచ్చినసంగతి చెప్పటం మరచి

పోయాను" అనిచెప్పి వెనుకకు తిరిగివచ్చి తన స్థానంలో మరల కూర్చుని నెమ్మదిగా—" నీవు యీ ముసలి పినతండ్రి మాట ఒకటి నిలబెట్టాలి; నిలబెడతావా ?

విజయ లోలోపల భయపడ్డది. విజయ మనోభావమును ఓరచూపు వల్ల కనిపెట్టి, వృద్ధుడు— "అలా భయంకాదు, ఒప్పుక తీరాలి. చెప్పు. ఒప్పుకుంటావా

"చెప్పండి."

అతడు (విలాసుడు) నిద్రాహారాలు మానెయ్యటమే కాదు, పశ్చాత్తాపాగ్నిలో తపమైపోతున్నాడు— యీ సంగతి నాకు తెలుసు. కాని, అయినప్పటికీ, నీవు యీ విషయంలో యింకా కొంచెం గట్టిగా వుండాలి సుమా ! నిన్న ఈ విచారంవల్ల యిక్కడకు రాలేదు. కాని యివ్వాళ రాకుండా వుండలేడు— ఇది నిశ్చయమే. ఇవ్వాళవచ్చి తీరుతాడు. కాని అతడు క్షమాపణకోరగానే వెంటనే క్షమించేవు సుమా! ఇదే నాకోరిక. ఆ శిక్షను కనీసము యింకొకరోజు వరకైనా అనుభవింపనిస్తే బాగుంటుంది" అని చెప్పగానే విజయ ముఖంమీద విస్మయ చిహ్నములు కనిపించుట చూసి, రాసవిహారి చిరునవ్వునవ్వి స్నేహార్ద్రస్వరముతో—"నీకు ఎంత కష్టంగావున్నదో నాకుమాత్రము తెలియదనుకున్నావా అమ్మాయీ! నీ సంగతి తెలియదూ నాకు! నీవుకూడ నాబిడ్డవే. నీవు అతడికంటేకూడా ఎక్కువగా బాధపడుతున్నా వన్నసంగతి తెలుసు కాని అపరాధమునకు పూర్తియైన శిక్షపడనిదే ప్రాయశ్చిత్తంకాదు. ఈ దారుణమైన దుఃఖాన్ని మరొకరోజు అనుభవించనిచో అతడు దోషమునుంచి విముక్తుడు కాజాలడు. అంత గుండెనిబ్బరంలేకపోతే అతణ్ణి కలుసుకోనే వద్దు. ఇంకా కొంతకాలం. యీ విచారంతో అతణ్ణి వుండనివ్వమని, నా ఏకాంతమైన కోరిక విజయా !"

రాసవిహారి వెళ్ళిపోయిన తరువాత విజయకు కలిగిన వాస్తవమైన ఆశ్చర్యమువల్ల, ఎటూతోచక కొంతసేపటివరకు అలానే కూర్చున్నది. రాసవిహారి ఆ విధంగా మాట్లాడుననీ తాను స్వప్నంలోకూడా అనుకో

లేదు. కాని, తాను వినిపడానికి విరుద్ధముగా జరుగుననేది అభిప్రాయముతో అతడు రాగానే తాను చాల కష్టంగానూ, నిష్ఠురముగాను మాట్లాడుదామని మనస్సులో సంకల్పించుకొన్నది. వీలా సుడు ఒంటరిగా దెబ్బతిని వెళ్ళారు. తిరిగి దెబ్బకొట్టబోయే సమయాన, అతడు ఒంటరిగా రాక తన తండ్రి రాసవిహారిని వెంటబెట్టుకొని తనవద్దకు వచ్చినప్పుడు, అతనితో ఏ రీతిని కటువుగా మాట్లాడవలెను—అనేది ఆలోచనలో వున్నందువల్ల విజయకు ఏమాత్రమూ మనశ్శాంతిలేకుండెను.

ఇట్టి స్థితిలో రాసవిహారి బయటకు వెళ్ళగానే ఆమె హృదయము మండి, భయమనేది ఒక శిల తొలగిపోవుటయేగాక, భావాంతరము గూడ తటస్థించెను. ఒకానొకప్పుడు యీతనిని తాను మనస్ఫూర్తిగా ఎంతో గౌరవించుచుండెడిది: అట్టి గౌరవము క్రమక్రమముగ ఏరీతిని క్షీణించిపోయినదో ఎందువల్ల పోయినదో—ఆ కారణములన్నియు జ్ఞప్తికిరాగానే ఆమెకు చాల బాధ కలిగెను. తన బాల్యమిత్రునికి తాను (విజయ) కలిగించిన దుఃఖమువల్ల తన పరలోకమునందున్న తండ్రి దుఃఖించుచున్నాడా అనిన్నీ ఆ వృద్ధుని సంకల్పమును తాను సరిగా అర్థము చేసుకొనక పోవుటవల్ల అతనికి తాను లోలోపల కీడు కలిగింపనెంచుచున్నానా యనిన్నీ ఆమె సంశయించసాగెను. మరల ఆమె తనలో తానే—నా యీ ఊహ తప్పు. చూడు, అతడు తన అపరాధమొనర్చిన పుత్రుని కూడా క్షమించుటలేదు— ఏ మాత్రమూ పక్షపాతిగా లేడు. పైగా, వెళ్ళిపోవునప్పుడు కూడా పొరబాటునైన అతని శిక్షను తగ్గించవద్దని చెప్పిపోయాడు— అని చెప్పుకొనసాగెను.

ఇంకొకసంగతి—వృద్ధుని యీ అన్నివిధములైన అనుభోధ—ఉపబోధ—ఆలోచనాదికములకు మరుగున ఒకవిషయము దాగియున్నది. అది గుప్తముగా వున్నప్పటికి తెలియనిదికాదు. అది విజయపై విలాసునకుగల మిక్కుటమగుప్రేమ, కానున్న దానిఫలము ప్రబలమైనఈర్ష్య!

ఈ వస్తువు (ఈర్ష్య) విజయకు క్రొత్తదికాదు. కాని, బయటి సంచలనమువల్ల అది నూతన తరంగములతో నూతనముగవచ్చి

హృదయమున ప్రవేశించినదా యన్నట్టుల నుండెను. ఇంతకాలమునుండి ఆమె హృదయమున అడుగున పేరుకొనియున్న యీ ఈర్ష్య బయటినుంచి తగిలిన యీ ఆఘాతమువల్ల ఉన్మత్తమై హృదయమునంతటను వ్యాపించసాగెను. ఇందుమూలముననే రాసవిహారి వెళ్ళిపోయినప్పటికీ అతనిమాటలలోగల ఝంకారము ఆమె చెవులలో మ్రోగుచుండెను. ఆమె ఆరేరీతిని మెదలకుండా కిటికీ బయటకు చూచుచూ తన్మయతను పొందినరీతిని కూర్చొనివుండెను. నిజమునకు ఈర్ష్య చెడ్డది నింద్యమైనదే. అయినప్పటికి అనింద్యవస్తువు. నేడు విజయదృష్టిలో విలాసుని నిందను తేలికగా చేసివైచినది. చిన్నటినుంచి యీ చంద్ర-కోడకులను తనకు ప్రతిపక్షులుగా ఎంచి, వారిపై తనకు గల పగతీర్చుకొనవలె ననెడి ఈర్ష్య క్షణక్షణము అధికమై విజయను నిర్జీవముగ నొనర్చుచున్నది. అట్టి బద్ధశత్రువులుగా ఎంచినవారినే తిరిగి నేడు తన వారినిగా ఎంచుటవల్ల ఆమె ప్రాణములు నిలిచినవి.

ఇంతలో, కాళీపదువచ్చి—"అమ్మా! నేనిప్పుడు వచ్చేందుకు వీలుకాదని యింటికి వుత్తరం రాయనా?"

విజయ కొంచెము వెనుక—ముందులాడి—"రాయి—"

కాళీపదు వెళ్ళిపోవుచుండెను. విజయ అతనిని పిలచి సిగ్గుతో కూడియున్న స్వరముతో—"పోనీలే, కాళీపదూ, వస్తానని వుత్తరం రాశావుగా అలాటప్పుడు వెళ్ళి ఏ నెలో రెండునెల్లో వుండిరా. ఆయన (విలాసుడు) మాటా నెగ్గుతుంది. నీవూ ఒకసారి యింటికి వెళ్ళిన వాడివి అవుతావు. ఇంటికి వెళ్ళికూడా చాలా రోజులయింది. ఏమంటావు?"

కాళీపదు లోలోపల ఆశ్చర్యపడ్డప్పటికీ, సరేననుకొని—"సరే లెండి అమ్మగారూ. పదిహేను యిర్వైరోజులు వుండి వస్తాను."

కాళీపదు వెళ్ళిపోయిన తరువాత విజయ తన దౌర్బల్యమునకు సిగ్గు పడ్డది. కాని కాళీపదుని పిలచి, వెళ్ళవద్దని చెప్పుట కూడా ఆమెకు కష్టము గానే వుండెను, అలా చెప్పుట కూడా ఆమెకు సిగ్గుగానే తోచెను,

18

విజయ గదికి, యస్టేటు నౌకరులు కూర్చొని పనిచేసే గదికి మధ్య ఒకపెద్ద చెల్లగుంపువున్నది. అందువల్ల తను మేడపై వసారాలోనుంచి క్రింద ఏమి జరుగుచున్నదో చూడలేదు. ఇదిగాక తూర్పు దిశగా వున్న గోడలో ఒక చిన్న దర్వాజావున్నది. ఆ గుమ్మంలోనుంచి వచ్చే— చూచేటట్లైయితే ఏ గుమాస్తా ఎప్పుడు వచ్చాడో, ఏ గుమాస్తా ఎప్పుడు వెళ్ళాడో తెలియదు.

విజయా, విలాసులకు పోట్లాట జరిగిన నాటినుంచీ దయాకరబాబు విజయ యింటికి రావటల్లేదు. అతడు ఆఫీసుకు కూడా వస్తున్నాడో రావటల్లేదో తెలుసుకొనేందుకు . ఆమెకు సంకోచం కలగటంవల్ల తెలుసుకో లేకపోయింది. అదీగాక, ఎవరినీ అడుగకుండానే విలాసుడు ఆనాటినుంచీ ఆఫీసుకు రావటల్లేదని స్వతఃసిద్ధంగా అనుకొన్నది. ఈ మధ్య ఒక రోజున ఏదో 10-15 నిమిషాలవరకూ వుండి వెళ్ళాడు రాసవిహారీ: వచ్చి కూడా ఏవో సామాన్య విషయాలు కనుక్కొని కుశల ప్రశ్నలను వేసి వెళ్ళిపోయాడు. విజయ ఆరోగ్యాన్ని గురించి మాత్రం కనుక్కొని వెళ్ళాడు.

ఎవరి హృదయంలో ఏమి వున్నదో ఆ భగవంతునికే తెలియాలి: కాని రాసవిహారిబాబు ఆనాడు తన కొడుకు తరఫున వకాలతు పుచ్చుకొని అతడు ముఖమునందుచూపిన ప్రసన్నభావము, మాటలలో చూపిన విప్పుత పాతభావము, క్షేమాభిలాషలు ఏ కారణంవల్ల తప్పనిసరిగా మారిపోయి నవో, విజయ అనుభవపూర్వకముగ తెలసికొనిన పిమ్మట ఆమెకు ఒకవిధమైన అశాంతి వ్యాకులము కలిగెను. స్థూలంగా చెప్పాలంటే ఆమె యీ దినములనన్నింటినీ అసంతృప్తి అశాంతులతో గడిపిం దనవచ్చును. ఈ రీతిని చాలరోజులు గడచెను.

విజయ నేడు మూడవయామువేళ తనయింటికి సమీపముననే వున్న నదిఒడ్డున కొంచెముసేపు విహరించివచ్చుటకు ఒంటరిగా బయలుదేరిపోవు

చుంచెను. ఇదేసమయాన ఒక మునసబుగుమాస్తా చంకలో ఖాతాపుస్తకమును పెట్టుకొని ఆమెవద్దకువచ్చి నుంచొనెను, అతడు భక్తిభావంతో నమస్క-రించి—"అమ్మగారూ, తమరు ఎక్కడికైనా వెళుతొన్నారా? రణాహై యాసింహు ఎక్కడ ఉన్నారు?"

విజయ నవ్వి—"నదిఒడ్డున కొంచెంసేపు తిరిగివద్దామని వెళుతొన్నాను. ఎవరూ వెంట రానక్కరలేదు,—నాతో ఏదన్నా పనివున్నదా ఏమి? ఏమైనా తొందరపనా?"

"అవును అమ్మగారూ, అవసరమైనపనే, పోనీ వెళ్ళండి, రేపు చూద్దురుగాని," అనిచెప్పి గుమాస్తా వెళ్ళిపోసాగెను విజయ మరలనవ్వి —"తొందరగా అయేటట్లయితే యిప్పుడే చూస్తాను, ఏమిపనో చెప్పండి? ఈ ఖాతాపుస్తకాలు ఎక్కడికి తీసుకపోతున్నారు?"

"తమ దగ్గిరికే. పోయిన సంవత్సరపు లెక్కలన్నీ తయారయ్యాయి. వీటిని చూచి తనిఖీచేసి, సంతకంచెయ్యాలి. చిన్నబాబుగారు ప్రతిరోజూ చిత్తగించవ కూడా మీ సంతకాలు చేయించుకు రావాలని చెప్పారు."

విజయ ఆశ్చర్యముతో— "సరే" అని వెనుకకు తిరిగివచ్చి, వసారాలో వున్న కుర్చీలో కూర్చున్నది. గుమాస్తా కూడా వెంట వచ్చి ఖాతా పుస్తకములను టేబులుపై పెట్టి ఆ పుస్తకములలో నుంచి ఒక దానిని తెరువబోవుచుండగా విజయ వారించి— "చిన్న బాబుగారు యిలా చెయ్యాలని ఎప్పుడు చెప్పారు ?

"ఇవ్వాళ ఉదయం"

"ఇవ్వాళ ఉదయం ఆయన వచ్చారా ?"

"వారు రోజూ వస్తూ వున్నారు."

"ఇప్పుడు కచ్చేరీలో వున్నారా ?"

"లేరండీ; నన్ను యిటుపంపి వారు యింటికి వెళ్ళారు."

విజయామోహనులకు జరిగిన వివాదము అందరికీ తెలుసు. గుమాస్తా విజయ ప్రశ్నించుటలో గల భావమును కనిపెట్టి నెమ్మది నెమ్మదిగా ఎన్నో సంగతులను చెప్పెను. ప్రతిరోజూ విజయమోహనులిద్దరు సరిగా పది గంటలకు ఆఫీసుకు వచ్చేవారనిన్నీ, పనిలోనూ ఎక్కువగా మాట్లాడుట లేదనిన్నీ, ఏకాగ్రచిత్తముతో తన పనిని చూచుకొని యింటికి వెళ్ళిపోయేవారనిన్నీ, దయానందు భార్యకు [illegible] వుండే పనిలో ఆఫీసుకు రానక్కరలేదని వారికి సెలవు యిచ్చారనిన్నీ— యీ విధంగా ఎన్నో సంగతులను తన యజమానురాలుకు, గుమాస్తా చెప్పుకొనెను.

విజయ సిగ్గుపల్ల తలవంచుకొని విషయమునంతనూ మౌనముగా వింటూ వుండెను. విజయుడు తనపై కోపము వచ్చినందువల్లనే యీ నూతన నియమములను ఆఫీసులో పెట్టెనని విజయ తెలిసికొనెను. అయినప్పటికీ యిప్పటివరకు సంతకములు చేస్తున్నవారిచేతనే సంతకములు చేయించు కొనుమనిన్నీ, నాతో సంతకములు చేయించుకో నక్కరలేదనిన్నీ విజయ గుమాస్తాతో చెప్పజాలకపోయెను. చివరకు విజయ— "ఆ పుస్తకముల నన్నిటిని అక్కడపెట్టి, రేపువచ్చి సంతకములు చేయించుకొని వెళ్ళండి" అని చెప్పెను.

అలా చెప్పి గుమాస్తాకు సెలవుయిచ్చి స్తబ్ధురాలై విజయ అక్కడే కూర్చొని వుండెను. సూర్యుడు అస్తమించుచుండెను. చుట్టుపక్కలనున్న యిండ్లలో సంధ్యాపూజాహారతి ఘంట, శంఖములు మొదలైనవి మ్రోగ సాగెను. అప్పటికైనా విజయ అక్కడ నుంచి లేవప్రయత్నము చేయలేదు.

ఇలా యింకెంతసేపటి వరకు కూర్చొనెనో ఎవరికెరుక. ఇంతలోనే విజయ కూర్చొన్న గదిలో నౌకరు దీపము వెలిగించుటకువచ్చి, చీకటిలో తన యజమానురాలు ఒక్కతే కూర్చొనుటను చూచి ఉలికి పడెను; అదిచూచి విజయ సిగ్గుపడి లేచి నుంచునెను. అప్పుడు నుంచి లేచి బయటకువచ్చి చూడగానే, విజయకు కలిగిన ఆశ్చర్యమునకు మేరలేదు. కారణమేమన, తానిరీతిని చూచెదనని ఎన్నడునూ ఊహించలేదుకదా.

తానిప్పుడు ఎదుటచూచుచున్న ఆ వ్యక్తి, ఏ కారణము వల్లనైన ఏపని కొరకైనా, యిక మరల యీ యింట కాలుపెట్ట గలుగునా? కాని ఆ సమయమున అంత చీకటిగా వున్నప్పటికీ అతనిని స్పష్టముగా చూడ గలిగినది విజయ. అతడు అనాటి సూటు, హ్యాటు వేసుకొనిన షుమారు ఆరడుగుల పొడవుగల ఆ దొర నరేంద్రుడు. అతడు సాధారణ హిందూ స్థానీ వానికంటె దూరము దూరముగా పెద్దపెద్ద అడుగులు వేయుచూ తన వైపుకు వచ్చుచుండెను.

నేడు అతనిని ఎవరో పోలీసు అధికారియని విజయ భ్రమపడలేదు, కాని ఆ అపరిమితమైన ఆనంద ప్రదీప్తిరేఖ ఆతని మనమున నేడు వ్యాపించియుండలేదు. చెట్లతోను లతలతోను నిండియున్న ఆ వంకర టింకరగా గల దారిలో మధ్యమధ్య ఆ వ్యక్తి యొక్క శరీరము కనిపించకుండ పోవుటలో ఏమాత్రమూ అసత్యములేదు. కాని, దారి యందలి కంకరరాళ్ళకు ఆతని చెప్పులు తలిగినప్పుడు కలిగెడి శబ్దము మాత్రము, ఆతడు క్రమక్రమముగ సమీపించు న్నాడని చెప్పితీరును. విజయ అతనిని ఆహ్వానించి కూర్చోపెట్టుట, గొప్ప అన్యాయమని తలచి నదీ, కాని, గుమ్మము బయటినుంచియే అతనిని నిర్లక్ష్యభావముతో పంపి వేయుట కూడ ఆమెకు సాధ్యము కానటుల తోచెను.

ఈ సంకటావస్థనుండి రక్షించుకొనుటకు ఏ ఉపాయమూ ఆమెకు తోచలేదు. అందుచే విజయ వ్యాకులపడెను ఇదే సమయమునకు దారీ మలుపుపద్ద కామినీ వృక్ష సమీపమున నరేంద్రుని సుదీర్ఘమైన బలిష్ఠ శరీరము తనకు సమీపముననే, ఎదుట కనిపించెను. అమె వెంటనే వెను కకు తిరిగి తొందరగా తన గదిలోనికి మరలిపోయెను. వృద్ధనాయకుకు యిదేమీ తెలియలేదు; అతడు తన గొడవలోనే నిమగ్నుడై యుండెను.

ఆకస్మికంగా ఎదుట, దొరగారిని చూచి అతడు హడలిపోయెను. కాని, దొరగారు వేసిన ప్రశ్నవల్ల నాయకుడు, పీరు అంగ్లదొరలు కారనిన్నీ డాక్టరుబాబు అనిన్నీ తెలిసికొనెను. అతడు భయమును విడచి నిశ్చింతతో నరేంద్రుని ప్రశ్నకు జవాబుగా— "అవునండీ, వాడు బయటిగదిలోనే

వున్నాడు" అనిచెప్పి తన పనిమీద తాను వెళ్ళిపోయెను. విజయ ప్రశ్ననూ విన్నది, జవాబునూ విన్నది. రెండు మూడు సెకండ్ల తరువాత నరేంద్రుడు ఆ గదిలోకి వెళ్ళి విజయకు నమస్కారము చేసెను. టోపీ. చేతికర్ర. రెంటినీ టేబులుపై పెట్టి స్వాభావికమైన నవ్వుతో నరేంద్రుడు— "నా మందు బాగా పనిచేసినట్లున్నదే !" అన్నాడు.

క్షణము సేపటికి పూర్వమే, విజయ తనలో తాను, నేను తాను కను లెత్తి నరేంద్రుని వైపు చూడజాలననిన్నీ, ఏ ప్రశ్నకూ నోటితో జవాబు కూడ చెప్పజాలననిన్నీ అనుకున్నది. కాని, ఆశ్చర్యపడవలసిన విషయ మేమన- అతని మాటలు చెవినిపడుట తడవుగా ఇంద్రజాల మొనర్చినటుల. ఆమె వ్యథ, సంకోచములు మాయమగుటయే గాక, హృదయమందలి మాలిన్యమంతియూ మాయమయ్యె ఆమెహృదయమందలి . ఏ మూడు మూలనో పంచమస్వరముచే సాధింపబడిన, వీణా తంత్రులపై ఎవరో వ్రేలితోమీటినట్లయ్యెను. క్షణముసేపటిలోనే తన విషాదమునంతను మరచిపోయి—"మీకు ఎలాతెలిసింది ? నన్నుచూచి చెపుతున్నారా లేక ఎవరివల్లనైనా విని అంటున్నారా ?"

"నేను యిచ్చేమందు తినేదీ — త్రాగేదీ కాదనిన్నీ దాని (ప్రిస్క్రిప్షను) వేపు ఒక్కసారిచూచి చించివేసినంతటిలోనే సగంగుణం కనిపిస్తుందనిన్నీ దయాళుబాబు చెప్పలేదూ?"

అని చెప్పి తన రసికత్వమువల్ల ప్రఫుల్లితుడై నరేంద్రుడు అదే మాదిరి సరళమైన స్వాభావికమగు నవ్వుతో గదినంతనూ ప్రతిధ్వనింప జేసెను.

నరేంద్రుడు దయాళువల్ల జరిగిన విషయమునంతనూ తెలిసికొని, తనను వేళాకోళ మాడుటకు వచ్చెనని విజయ కనుగొనెను. అందు మూలమున అతడి ఆ నవ్వుకు లోలోపల కోపగించుకొని, ఎత్తి పొడుపుగా—"ఓహో—పాపం, అందువల్లనేకాబోలు, మిగిలివున్న రోగాన్ని కూడా పోగొట్టే ప్రిస్క్రిప్షను రాసేందుకు వచ్చారు ?"

"నరేంద్రుడి ఆ నవ్వు ఒక్కసారిగా ఆగిపోయెను. అతడు "ఇదొక విధమైన తమాషాలాంటిది. నిజంచెప్తున్నాను."

"అందుకనేగాబోలు, మీరు యింతసంతోషంతో వున్నారు."

ఈమాటవల్ల నరేంద్రుడి ముఖభావము మారిపోయెను. అందువల్ల అతడు గంభీరముగా—"ఏమిటి, నేను సంతోషంగా వున్నదా? లేదు, ఎన్నడూలేదు. మొదట యీ సంగతివిని కొంచెం సంతోషించినమాట వాస్తవమే; కాని ఆతరువాత నిజంగా విచారం కలిగింది. విలాసబాబు స్వభావం అంత మంచిదికాదు; అతడు ప్రతి స్వల్పవిషయానికీ కోపం తెచ్చుకొని, ఎదుటివాళ్ళను అవమానించబోతాడు. కాని యిందుమూలంగా మీరుకూడా ఓర్పువిడచి, అవమానం కలిగించేమాటలు అనటం ధర్మంకాదు. నోటనుంచివచ్చే మాటలు భవిష్యత్తులో మనకు ఎంతసిగ్గును, వ్యథనుకలిగించేదిగా అవుతుందో చూడండి! నిజంగా విన్నప్పటికే నాకు చాలావిచారంకలిగింది. నామూలంగా మీ ఇద్దరూ యీవిధంగా పోట్లాడుకొనుట—"అతని హృదయ పవిత్రత్వానికి విజయ లోలోపల సంతుష్టురాలయింది. అయినప్పటికీ పైకి కోపంగా ఆమె" మీరు నవ్వకుండా ఆపుకోలేరు అన్నది.

అనిచెప్పి విజయ తానుకూడా నవ్వింది. ఇప్పుడు పట్టుదలగా గంభీరభావమును ధరించి నరేంద్రుడు—"మీరు మాటిమాటికీ యీ విషయాన్ని ఎందుకు జ్ఞాపకం చేస్తున్నారు? నాకు చాలావిచారం కలిగిందని చెప్తూనే వున్నానుగా; నాకు అసలైన మీ యిద్దరి సంబంధాన్నిగురించీ తెలియదు. (కొంచెంఆగి) ఆరోజున రాసవిహారిబాబు నన్ను క్రిందకు పిలిచి సంగతిఅంతా చెప్పాడు, అదీగాక యిదంతా తుచ్ఛమైనదికాదా యన్న యీ సంగతే చెప్పాడు. ఇదివిన్నప్పటికే సిగ్గువేసి ఏమీమాట్లాడలేక పోయాను. అదీగాక యిందుమూలంగా నా ఒక్కడిమీదే అతనికి అంత కోపమేమి ఎందుకు పుట్టవలసివచ్చిందో నాకు బోధపడటంలేదు; మీరంతా బ్రహ్మసామాజికులు. బ్రహ్మసమాజానికి చెందిన స్త్రీలు అవసరం వస్తే ఎందరితోనూ మాట్లాడతారు. మీరుకూడా నాతో మాట్లాడుతూ వున్నారు. దీనిలో విలాసబాబు అంత బాధపడవలసిన దోషంఏమివుంది?

నాకుమాత్రం ఏమీ కనిపించుటలేదు. సరే అతడే నున్నా అనుకోనివ్వండి. నన్ను క్షమించమని మిమ్ములను ప్రార్థిస్తున్నాను. మీ అందరికీ నా పక్షమున. ఇప్పటినుండియే — ఇదీ— అభి —అభినందనములు చెప్పిపోతున్నాను! మీరు సుఖంగావుండాలని!

నరేంద్రుడు ఆనాటి తన ప్రవర్తనను ఉల్లేఖించి చెప్పునప్పుడుకూడా ఆమె ఆనాడు తానుచేసిన ఆచరణను గురించి ఏమీ జ్ఞప్తిచేకలేదని విజయకు బాగా జ్ఞాపకముకాని. ఎందువల్లనో నరేంద్రుని చివరిమాటవినగానే విజయుయొక్క రెండునేత్రములూ అశ్రుపూర్ణములయ్యెను. తన ముఖమును మరొకవైపుకు మరల్చి అతిశ్రమపై కన్నీటిని ఆపుచేసి కొనగలిగెను.

విజయయిచ్చే జబాబుకై నిరీక్షించకుండానే నరేంద్రుడు— "మంచిది. ఆరోజున మీరు ఆకస్మికంగా కాలీపదుపుయిచ్చి మైక్రోస్కోపు ఎందుకు పంపించారు?"

విజయ తన రుద్ధకంఠమును సవరించుకొని—"మీరే కావా లంటిరిగా!"

"అవును; నిజమే. దానివెలవిషయమై కాలీపదుతో ఏమీ కబురుచేయ లేదు. అయితే మరి"

విజయ—"అవును, కబురుచేయలేదు. జ్వరంవల్ల శరీరంలో బాగాలేదు. అందుచేత మరిచిపోయాను. ఆ మరపుకు మీరేమీ తక్కువశిక్ష వెయ్యలేదే!" నరేంద్రుడు సిగ్గుపడి—"కాని, కాలీపదు—"

విజయ అతనిమాటకు అడ్డువచ్చి—"అంతావిన్నాను. వాడు ఏమన్నా చెప్పవచ్చు. కాని నేను దానిని ఉచితముగా యిస్తానని మీరెలా నమ్మారు? ఒకవేళ నిజంగా అట్టిఅభిప్రాయంతోనే నేను పంపివుంటే, ఆ అపరాధానికి శిక్ష మీరే స్వయంగా ఎందుకుచెప్పకపోయారు? నౌకరుతో కబురుచేసి నన్నెందుకు అవమానించారు? అంతచేటు అవమానించవలసిన అపరాధం నేనేమి చేశాను—?"

ఈ మాటలు అంటూవుండగా విజయ కంఠము రుద్ధమైపోయెను. నరేంద్రుడు సిగ్గుపడి, అంతకంటె ఎక్కువగా ఆశ్చర్యపడి విజయ ముఖము వైపుచూచెను. ఆమె, ముఖము త్రిప్పి, కిటికీబయటకు చూచుచుండెను. నరేంద్రునికి విజయ ముఖమైతే కనిపించలేదుగాని. ఆమె కంఠమునందున్న బంగారుగులాబిందుయొక్క ఒక్క భాగంమాత్రము కనిపించింది. ఆ గులాబిమీద దీపపుకాంతి పడుటవల్ల అతి విచిత్రముగ మెరయుచుండెను. ఇద్దరునూ కొంతసేపటివరకు మౌనంగుండా వూరుకొనిరి. అటుపిమ్మట, నరేంద్రుడు కుంఠిత స్వరముతో, నెమ్మదిగా—"నేనుతప్పుచేసినటుల, నాకు అప్పుడే తోచినది: కాని, అంతలోనే రైలుకదిలింది, ఏమి చెయ్యను! అందులో కాళీపదు తప్పుఏమిలేదు: అతడిని కోప్పడటంకూడా తప్పే! (కొంచెంసేపటివరకు ఆగి)చూచారా! ఈర్ష్య ఎంత ప్రమాదకరమైనదో, ఈ పర్యాయము నాకు పూర్తిగా అనుభవమయింది. ఈ ఓర్వలేమి ఎవరికిగలదో వారిలోనే అధికముగుటయేగాక, అంటువ్యాధివలె యితరులపై తన అధికారమును చలాయించజూచును. కాళీపదుడు నామీద ఈర్ష్యతోవుండుట అతడి భ్రమయేనని నాకు బాగా తెలుసు. అతడి తండ్రికూడా యీ విషయంలో చాలా సిగ్గుపడుటయేగాక విచారపడ్డాడు కూడా. ఆసమయాన నేనుకూడా తక్కువ పొరబడలేదని చెపితే మీకు ఆశ్చర్యం అవుతుంది."

విజయ తన ముఖమును మరొకవైపుకు త్రిప్పివుంచినే"—మీరు ఏమి పొరబడ్డారు?"

"నన్ను నిరర్థకంగా అవమానించుటవల్ల మీకు నిజంగా చాలా కష్టం కలిగింది. అనేసంగతి ఆసమయాన మీమాటలు విన్నవారికి అందరికీ తెలుసు. దానిమీద, రాసవిహారిబాబు నన్ను క్రిందికిపిలిచి, తన కొడుకు నాపై ఈర్ష్యగలిగి వుండుటకుగల కారణము చెప్పినప్పుడు, నాకు చాలా విచారంకలిగింది. అతడు ఈర్ష్యకలిగియుండుటకు ఒక కారణమున్నదని నాకు అప్పుడు తెలిసింది. ఎవరూకూడా వ్యర్థంగా ఎవరిమీదా ఈర్ష్య కలిగివుండరు. నేను ఈనాడు నిజంచెపుతున్నాను—ఆసంగతి జరి

గిన తరువాత 9-10 రోజులవరకు 24 గంటలూ మీసంగతే ఆలోచిస్తూ వుండేవాడిని. మరచిపోదామన్నా మరపు వచ్చేదికాదు. అది ఎంతటి విచిత్రమైన అంటువ్యాధి! పనీలేదు పాటూలేదు. —రాత్రింబవళ్ళు మీగొడవే. మీరేచెప్పండి, అలా వుండవలసిన ఆవసరమేమిటో? రెండుమూడురోజుల పాటు మిమ్మల్ని చూద్దామని పిచ్చివాడిలా యీవైపు తిరిగాను! చాలా రోజులవరకు యీ ఈర్ష్యాభూతము నానెత్తినయెక్కి స్వారీచేసింది!"

అనిచెప్పి నరేంద్రుడు నవ్వసాగెను. విజయ తలత్రిప్పి నరేంద్రుని చూడనూలేదు, అతడి మాటలకు జవాబూయివ్వనూలేదు. ఆమె మెదలకుండా లేచి దగ్గరనున్న గుమ్మములోనుంచి ఇంట్లోకి వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళేప్పటికే, నరేంద్రుడినవ్వుకూడా అదృశ్యం అయిపోయింది. విజయ వెళ్ళిపోయిన గుమ్మమువైపే ఆ అంధకారంలో, ఏకాగ్రతతో చూస్తూ హతబుద్ధియై, నరేంద్రుడు మరల క్రొత్తగా ఏఅపరాధాన్నిచేశానా అని యోచించసాగెను. ఇంతలో నౌకరువచ్చి "వెళ్ళబోకండి. టీ తయారవుతున్నది" అని చెప్పినప్పుడు నరేంద్రుడు వ్యస్తుడై —" నాకు టీ అక్కరలేదు" అని చెప్పెను. అందుకు జవాబుగా అతడు—"అమ్మగారు మిమ్ములను కూర్చోమని చెప్పమన్నారు" అని చెప్పి వెళ్ళిపోయెను. ఇందువల్లకూడా నరేంద్రుడికి ఏమాత్రం తక్కువ ఆశ్చర్యమూకలుగలేదు.

షుమారు అయిదు నిమిషములు అయిన తరువాత, చేత భోజన సామగ్రి పళ్ళెమును పుచ్చుకొని విజయ ప్రవేశించెను. ఆమె వెనుక టీ సామగ్రి తీసుకొని నౌకరుకూడా వచ్చెను. విజయ ఎంతప్రయత్నము చేసినప్పటికీ, తనముఖమునుండి విచారభావమును తుడిచివేయలేక పోయింది. అదీగాక తానింతవరకు విచారమువల్ల ఏడ్చుటచే కారిన కన్నీటిధారల చారికలు మసకవెలుతురులో అతనికి కనిపించవని అనుకున్నది; కాని, డాక్టరు చిరకాలమునుంచి అభ్యసించియున్న ఆతని తీవ్రదృష్టినుండి(విజయ)తన చెక్కిళ్ళపై తుడుచుకొన్న కన్నీటిచారికలను మరుగుపరచలేక పోయింది. అయినప్పటికీ, ఇదివరకువలె, నరేంద్రుడు ముందుగా తానేమీ మాట్లాడలేదు.

విజయకూ తనకూగల యీ కొద్దిపరిచయమువల్లనే అతడామె నెన్నియో ప్రశ్నలను వేయుటకు అలవాటుపడెను. ఒకనాడు, ఒకవిధంగా అపరిచితుడైవుండికూడా, తన హృదయచాంచల్యమును, సాధారణ కుతూహలమును ఆపుచేసుకొనజాలక, విజయ చిబుకమును తనచేతిలో పుచ్చుకొని, ఆమె ముఖమును తన ముఖమువైపుకు త్రిప్పిచూచెను; కాని నేడు ఆరోజుకాదు, అందువల్ల ఏమియూ అనక వూరుకుండెను.

నౌకరు టేబులుపైన టీ సామానులను పెట్టివెళ్ళిపోయెను. విజయ వాటిదగ్గరగా, భోజనపళ్ళెమునుపెట్టి తనచోటున తాను కూర్చొనెను. నరేంద్రుడు వెంటనే భోజనపళ్ళెమును తనవైపుకు యీడ్చుకొని, ఎప్పుడు లభించునాయని ఎదురుచూచుచున్నవానివలె త్వరత్వరగా తినసాగెను.

అయిదారు నిమిషములవరకు వూరుకొన్నతరువాత, విజయయే ముందుగా మట్లాడెను. ఆమె. లేనినవ్వును తెచ్చుకొని—" మీరువిచ్చి భూతపుసంగతి పూర్తిచేశారుకాదు?"

నరేంద్రుడు ఏదోఆలోచనలో వుండియుండవచ్చును, అందువల్ల తలఎత్తి "ఏది" అనెను.

"ఆ పిచ్చిభూతమే, మీనెత్తినయెక్కి స్వారీజేసేదే, అదిః అది దిగిపోయిందా?"

"ఆ దిగిపోయింది."

"బాగుంది. బ్రతికిపోయారు. లేకపోతే యింకెన్నాళ్ళు మిమ్మల్ని బాధపెట్టేదో!"

నరేంద్రుడు టీ పాత్రను నోటివద్దకుతీసికొని—"అవును."

విజయ యింకా ఏమన్నా అడుగుదామని అనుకున్నది. కాని ఏమి అడుగుటకూ వెంటనే తోచనందున గొంతువరకు వచ్చిన దీర్ఘమైన శ్వాసను ఆపుజేసి మెదలకుండా కూర్చున్నది. పరులనెత్తినుండి భూతం దిగిపోయినందువల్ల తనకువచ్చిన ఆనందాన్ని పొందగించేశక్తి ఆమెకు లేకపోయింది.

మరల కొంత సేపటివరకు గదియంతయు నిశ్శబ్దముగా వుండెను. నరేంద్రుడు టీ పాత్రను ఖాళీచేసి టేబులుమీదపెట్టెను. ఆపిదప జేబులో నుంచి గడియారముతీసి, ఎన్నిగంటలైనదో చూచి — "సరే, యింకా పదినిమిషాలా టయిము వుంది. వెడతాను."

ఇవ్వాళకు ఇదేనా ఆఖరుబండి కలకత్తా వెళ్ళేందుకు?"

"కాదు, ఇంకొకబండీవుంది. కాని అది ఇంకొక గంటన్నరకు గాని రాదు. వెడుతున్నాను. నమస్కారములు!"

అనిచెప్పి చేతికర్రను పుచ్చుకొని తొందరగా వెళ్ళిపోయెను.

19

విలాసుడు ప్రతిరోజూ సరిగా ఆఫీసువేళకు వచ్చి, తన పని చూచు కొని యింటికి వెళ్ళిపోతూ ఉండేవాడు. ఏదన్నా అవుసరంవస్తే విజయ వద్దకు ఎవరినైనా పంపి కనుక్కొంటూ వుండేవాడు. అంతేగాని తాను వెళ్ళేవాడుకాదు. తాను కబురుపంపించనిదే అతడురాడని విజయ తెలుసు కున్నది. అతడి యీప్రవర్తనలో తీవ్రపశ్చాత్తాపము వినాక్రోధము ఏమీ కనిపించనందువల్ల విజయయొక్క కోపతీవ్రతకూడా శాంతించింది.

తన ఆనాటిప్రవర్తన జ్ఞప్తికివచ్చినప్పుడు విజయ చాలా సిగ్గుపడుతూ వుండేది. ఎంతమంది తన ఆనాటిచర్యను చెప్పుకొని, తనను ఆడి పోసుకుంటున్నారో — అనుకునేది. ఇప్పటివరకు అందరూ విలాసుణ్ణి తమయజమాని, ప్రభువు అనుకుంటూ వుండేవారు. అందులో విశేషించి తన జమీందారీ కార్యకలాపాలలో నిరంతరశ్రమగా ప్రవర్తించి అనేక మందిని విలాసుడు శత్రువులుగా జేసికొన్నాడు. అట్టివారి అందరియెదుటా తాను, విలాసుణ్ణి తలఎత్తుకొని తిరిగేందుకు వీలులేకుండా అవమానపరి చింది. ఈ విషయములన్నిటినీ జ్ఞప్తికితెచ్చుకొని విజయ చాలా బాధ పడుతూ వుండేది. ఇలాటివేదనలోవున్న ఒకనాటి సమయాన, కచ్చేరీ బంట్రోతువచ్చి విజయతో, "విలాసబాబుగారు తమరిని కలుసుకొనేందుకు వచ్చారు"—అనిచెప్పాడు.

విజయ ఇలా జరుగుతుందని తలచలేదు. అందువల్ల ఆమెకు ఏదో క్రొత్తగా వున్నట్లు తోచింది. ఆ సమయాన విజయ వుత్తరం వ్రాసుకుంటూ వున్నది; తల ఎత్తకుండానే— "రమ్మని చెప్పు" అన్నది. ఆమె హృదయంలో ఏదో తెలియని ఒక శంక బయలుదేరెను. కాని విలాసుడు రాగానే లేచి శాంత భావముతో నమస్కారముచేసి— "రండి" అనెను

విలాసుడు కూర్చొని— "పని ఎక్కువగా వుంటూ వున్నందువల్ల యిక్కడికి రాలేకపోయాను. మీ ఆరోగ్యం బాగా వుంటూన్నదా ?"

"ఆ !"

"ఆ మందే పుచ్చుకుంటున్నారా ? విజయ ఏమీ జవాబివ్వలేదు. విలాసుడు కూడా మరలా ఆ ప్రశ్న వెయ్యకుండా యింకొక ప్రసంగము తెచ్చి— "రేపు సంవత్సరాది. రేపు సాయంత్రం అందరినీ ఒక చోట చేర్చి కొంచెంసేపు యీశ్వర భజనచేయిద్దామని వుంది."

విలాసుడు మొదటి ప్రశ్నను మరల వేయక యింకొక విషయాన్ని గురించి మాట్లాడినందువల్ల విజయలోలోపల ఆనందించినది. ఆమె హృదయమునుండి విచారభారమంతయు వేరువిడినట్లనిపించింది. అందువల్ల సంతోషంతో— "మంచిపనే, బాగుంది."

"కాని, కొన్ని కారణాలవల్ల మందిరంలోకి వెళ్ళేందుకు వీలు కాలేదు. మీకు అభ్యంతరంలేక పోతే, యీ యింట్లోనే—"

విజయ మాట సభ్యతోనే ఉత్సాహం కొద్దీ అంగీకారాన్ని సూచిస్తూ— "అలాగే చేద్దాము, తోరణాలు— పూలమాలలతో యింటిని అలంకరించేలా ఏర్పాటు చేయండి. అక్కడ తోటలో చాలా పుష్పాలు వున్నాయి, అరటిపళ్ళు కూడా చాలా వున్నాయి. రేపుప్రొద్దున్నే వాటిని అన్నిటిని యిక్కడకు తీసుకువచ్చేందుకు తోటమాలికి చెప్పండి. తతిమ్మా ఏర్పాటులన్నీ నేను చేయిస్తాను. ఏమంటారు ? అవునా ?"

విలాసుడు విశేషించి ఎక్కువ ఆనందాన్ని వెలిబుచ్చకుండానే సహజస్వరముతో— "బాగానే వుంది— అలానే కానివ్వండి. నేను ఏర్పాటు చేస్తాను."

విజయ క్షణం సేపటివరకు వూరుకొని— "రేపు సంవత్సరాది కాబట్టి, పేసన్నా విందు చేస్తే—"

విలాసుడు తన అంగీకారాన్ని వెలిబుచ్చి, ఉపాసన అయిన తరువాత భోజనములకు ఏర్పాట్లు చేయించవలసినదిగా నాయకునకు ఆజ్ఞాపించి వెడతానని చెప్పాడు. ఇంకేవో రెండు మూడు సంగతులను గురించి మాట్లాడి విలాసుడు సెలవు పుచ్చుకొనెను. చాల రోజుల తరువాత నేడు విజయ హృదయము ఆనందముతోను, సంతృప్తితోను నిండియుండెను. ఆనాటి వివాదమువల్ల తాను నేటివరకు పొందిన, పొందుచున్న వ్యథ నేడు తొలగిపోగానే ఆమె పొందినట్టి ఆనందము ఆమె ఎన్నడునూ పొందలేదు. దీనితోపాటు విలాసుడు యిదివరకు కంటె ఎన్నోరెట్లు కృశించి శుష్కించి రోగిష్టివాడైనటుల విజయకు కాన్పించెను. అవమానము పశ్చాత్తాపముల వల్ల విలాసుని స్వభావము పూర్తిగా మారిపోవుటను విజయ తన నేత్రములతో తాను స్పష్టముగా ప్రత్యక్షముగా చూడగనే అజ్ఞాతరూపమున అపస్మారకముగ విజయ విట్టూర్పు విడచి ఆనాడు వృద్ధరాసవిహారి చెప్పిన మాటలను జ్ఞప్తికి తెచ్చుకొని ఆలోచించసాగెను. విలాసవిహారి తనను చాలా ప్రేమిస్తున్నాడు, ఎంతగానో ప్రేమిస్తున్నాడు— అన్న సంగతి మాటలద్వారా సౌజన్యం ద్వారా ఆకారప్రకారములవల్ల అన్నివిధములా వ్యక్తమొనర్చబడినది; అయినప్పటికీ, ఒక్కరోజున కూడా ఒక్క క్షణం పేపు కూడా విజయ యొక్క అంతఃకరణములో ఎందువల్లనో అతని ఆ ప్రేమ స్థానాన్ని సంపాదించ లేకపోయింది. కాని, సంధ్యాసమయపు దట్టమైన చీకటి మధ్య, ఒంటరిగా యింటిలోపల ఆమెయొక్క తోడులేని హృదయము, వ్యథవల్ల వ్యాకులముగా నున్నప్పుడు, కల్పనా మార్గమున మెదలకుండా అడుగులు ముందుకు వేయుచూ నెమ్మదిగా వచ్చి తనవద్ద కూర్చొనువ్యక్తి విలాసుడు కాదు. మరి యింకొకడు బద్ధకమును అధికమున చేయు మధ్యాహ్న సమయమున, పుస్తకము చదువుటకు కూడా మనస్కరించని ఆ సమయమున, కుట్టుపనికూడా అసహ్యముగ తోచు ఆ సమయమున, ఇంత పెద్ద మేడ సూర్యభగవానుని తీవ్ర కిరణాగ్నిచే తప్తమై ధగధగలాడుచున్న ఆ సమయమున, సుదూరభవిష్యమున ఒక

నాడు ఆ భావ్య గృహమును పరిపూర్ణమొనర్చునదిగా విజయ తన అంతః కరణములో కల్పనాలేఖినిచే చిత్రించుకొను గార్హస్థ్యమను ఆనందమయ చిత్రమున విలాసునకు యీషణ్మాత్రపు స్థానము కూడ లేదు. కాని ఆ హృదయమునంతను ఆక్రమించియున్నవాని మూల్యము బయటకు విజముగా చెప్పవలెనన్నచో, దుర్గమమైన సంసారయాత్రను సాగించుటకు సహాయకుడు లేక సహచరుడుగా గణించుటకు విలాసునిముందు అత డే మాత్రము నిలువజాలడు. అతడు సోమరి, నిర్లక్ష్యమొనర్చువాడు, అంతే గాక నిరుపాయుడు కూడాను. ఆపత్సమయమున ఆతనివలన ఏ మాత్రమూ సహాయము లభించదు. ఇది నిశ్చయము అయినప్పటికి ఆపనికిమాలిన వాని భారమునంతను తన నెత్తిపై నిడికొని జీవితమంతను మోసినది. ఇలా అని భావించినంతనే విజయ శరీరమునం దంతటను, నరనరమున అపరిమితమైన ఆనందమనెడి మెఱుపు పరుగిడసాగెను.

విలాసుడు వెళ్ళిపోయిన తరువాత విజయకు గల యీ మనోభావములో ఏవిధమగు వ్యతిరిక్తతా కలుగలేదు: కాని నేడు జరిగిన క్రొత్త విషయమేమన- ఆమె నేడు అయాచితముగనే తనంతతాను విలాసుని తప్పునుగురించి పునర్విచారణ మొనర్చు భారమును గైకొన్నది. అంతే గాక ఎవరితోనూ తర్క వితర్కముల నొనర్పకనే తనంతతానే ఘటనా చక్రమునబడి విలాసుని స్వభావమును గురించి తాను చేసుకొనిన నిశ్చయము సరియైనదికాదనిన్నీ, విలాసుడు తాను అనుకొన్నంత హీనుడు కాదనిన్నీ నిర్ణయించుకొన్నది. విలాసునివలె మానసికావస్థలోపడి, ప్రపంచ మందలి జనులలో ఎక్కువమంది అటువంటి ఆచరణమునే ఒనర్తురని కూడా అత్యౌదార్యముతో విజయ తలచినది. విలాసుడు తనను ప్రేమించుచున్నాడు. ఈ ప్రేమించుట యనెడి అపరాధమునకే గదా అత డీ శిక్షను అనుభవించవలసివచ్చుట—— అని మాటిమాటికి తలచుకొని విజయ కరుణా మిశ్రితమైన మమత్వమువల్ల ఆతనిని క్షమించెను. ఉదయమున లేవగనే. విలాసుడు చాల పెందలకడవచ్చి. నౌకరులను వెంటబెట్టుకుని గృహాలంకారకార్యము నొనర్చుచున్నాడని వినెను. వెంటనే లేచి కాలకృత్యములను

తీర్చుకొని, సిగ్గుతో—"నాకు కబురుచేయకపోయాలా ?" అని విలాసుని అడిగెను.

విలాసుడు స్నేహస్వరముతో— అంత అవసరం ఏముంది ? విజయ చిరునవ్వునవ్వి, పరిసన్నముతో— "ఈ మాత్రం కూడా చెయ్య లేని దానిని అనుకున్నారా ? సరే, నేను ఏమిచెయ్యను ?"

చాలరోజులకు నేటికి విలాసుని ముఖముపై హాస్యరేఖ తాండ వించినది. అందు పై అతడు—"మీరుఏమీచెయ్యా నక్కరలేదు. మేము చేసేపనులలో ఏ పొరపాటున్నావస్తోందేమో చూడండి!"

"సరేలెండి" అని నవ్వుచూ విజయ ఒకమంచముపై కూర్చు న్నది. కొంచెముసేపు ఆగి—"భోజనాలకు ఏర్పాటుచేశారా ?"

"చేశాము. దానినిగురించి ఆలోచించనక్కరలేదు."

"అయితే నేను అక్కడికివెళ్ళి ఎందుకుచూడగూడదూ ?"

"మీయిష్టం" అనిచెప్పి విలాసుడు తనపనిమీద తాను వెళ్ళెను.

ఎనిమిదిగంటలలోపలే పనిఅంతా పూర్తిఅయింది. ఈ లోగా అనేకపర్యాయములు, వస్తూ—పోతూ, మొదటివలెనే అనేక చిన్నాపెద్దా సంగతులకు విజయ విలాసుని అడిగి సలహాతీసుకుపోతూ వుండేది. ఏ విషయాన్నిగురించీ ఎవరికీ ఏమీ సంశయముకలుగలేదు. ఇద్దరిమధ్యా వున్న విరోధభావము ఏ విధంగా మాయమైపోయి, యిద్దరినీ యింతసమీ పానికి తెచ్చిందో—ఆ విషయమైఎవరూ ఆలోచించలేదు.

విజయనవ్వి—"నేను ఎందుకూ పనికిరానిదానినని తలచి, వూరికే కూర్చోమన్నారు నన్ను. నేనంత పనికిరానిదానినిగా ఋజువుచేసేందుకు, మీరుచేసినపనిలో ఒకతప్పుచూపించనా ?"

విలాసుడు ఆశ్చర్యముతో—"మీరు దేనికీపనికిరారని నేను ఎప్పుడూ అనలేదు. అనుకోలేదు; ఏమితప్పుచేశామో చెప్పండి."

"ఈ ఉత్సవంలో పాల్గొనేవాళ్ళను. మనం పది—పదిహేను మందిమే; కాని వంటపదార్థాలు ఇరవై—పాతికమందికి చేయించినట్లున్నారు. ఇది తప్పుకాదూ?"

"ఇందులో తప్పేమీలేదు. మీరేపొరబడుతున్నారు. నాన్నగారు వారి మిత్రులను కొంతమందినికూడా ఆహ్వానించారు. అందువల్ల మొత్తం ఎంతమంది వస్తారో నాకుసరిగా తెలియదు."

"వారి బాబాయిగారు నాతో ఏమి చెప్పలేదే."

విలాసుడికి ఆశ్చర్యంకలిగింది. అందువల్ల అడిగాడు—"మీతో మాట్లాడి వెళ్ళినతరువాత. నాన్నగారు యీ విషయాన్ని మీకు చీటీవ్రాసి పంపలేదూ?"

"లేదు"

"రాస్తానని నాతోచెప్పారే"

"ఏమని చెప్పారు?"

"విలాసుడు కొంచెముసేపు ఆగి—"బహుశ నేనేపొరపాటుగా వినివుంటాను. చీటీవ్రాసి పంపుతానని అనుకొని మరచిపోయి వుండవచ్చు."

విజయమరల ప్రశ్నించలేదు. ఆమెహృదయంలో యింతవరకు ప్రకాశించుచున్న ఆనందమనెడు వెన్నెలపై అకస్మికముగ సందేహమనెడి మేఘములు కప్పబడెను.

అరగంట సేపు అయిన తరువాత రాసవిహారి బాబు స్వయముగా వచ్చెను. తొమ్మిది కొట్టిన తరువాత అతడు ఆహ్వానించిన మిత్రులు కూడా ఒక్కొక్కరేరాసాగిరి. వచ్చిన వారిలో అందరూ బ్రాహ్మసామాజికులుకారు; ఎక్కువమంది అన్యధర్మావలంబులై వుండిరి. కాని, వారందరూ ఆ గ్రామమందలి లేక చుట్టుప్రక్కల గ్రామములందలి గౌరవనీయ వ్యక్తులైయుండిరి. చూడగా రాసవిహారి బలవంతముపై తప్పని సరిగా వారు వచ్చినటుల కనిపించెను.

రాసవిహారి అత్యాదరముతో వారిని అభ్యర్థించెను. విజయ బాల్యము నుండియు కలకత్తాలోనే వుండుటవల్ల, వచ్చిన వారిలో కొందరిని ఆమె ఎరుగదు. రాసవిహారి వారినందరినీ విజయకు ఎరుకపరచుచూ, దానితో పాటు వారందరికీ ఆ భాగ్యశాలిని త్వరలో తమ కుటుంబమునకు చెందినదికానున్నదని చెప్పుటను కూడ మరువలేదు. విజయ అస్పష్టస్వరముతో వారినందరినీ అభ్యర్థించి కూర్చొనవలసినదిగా కోరెను. విజయ యీ రీతిని వీరినందరినీ అభ్యర్థించుచున్న సమయమున కొంచెము దూరమున చెను నులో గల యిరుకువారియందు దయాళుబాబు ఆమెకు కనిపించెను. కాని అచ్చట అతడు ఒంటరిగాలేడు. అతని వెంట ఒక అపరిచిత యువతీమణి వుండెను. ఆమె మిగుల అందగత్తెగా కాన్పించెను. వయస్సున విజయ కంటె కొద్దిగా పెద్దదిగా కాన్పించెను. దయాళుడువచ్చి ఆమె తన మేన గోడలు నళిని అనిన్నీ, కలకత్తా యందలి బెథూన్‌కాలేజీలో బి. ఏ. చదువుచున్నదనిన్నీ, మేనత్తకు జబ్బుచేసిన సంగతి వినగానే, ఎండాకాలపు సెలవులు రాకపోయినప్పటికీ సెలవుపెట్టి వచ్చినదనిన్నీ, ఎండాకాలపు సెలవులు ప్రారంభం అగుటవల్ల, సెలవులు అయిపోయేవరకూ యిక్కడే వుంటుందనిన్నీ చెప్పెను.

నళిని విజయను కలకత్తాలో, సంఘంలో చూసింది; కాని ఎన్నడూ యిద్దరూ మాట్లాడుకోలేదు. అయినప్పటికీ యింతమంది పరిచితులు, అపరిచితులలో నళినియే తనకు అంతరంగిక బంధువుగా విజయకు కనిపించింది. విజయ రెండు చేతులనూ జాపి నళినిని ఆలింగనమొనర్చుకొని అభ్యర్థనాపూర్వకముగా తన పడకగదిలోనికి తీసికొనిపోయి కూర్చో బెట్టెను. అచ్చట వారిద్దరూ మాట్లాడుకొనుటలో యిద్దరికీ స్నేహము కలిసెను.

ఉపాసన తొమ్మిదిన్నర గంటలకు ప్రారంభం కానున్నది. అప్పటికి యింకా కొంచెము ఆలస్యం వుండుటవల్ల అందరూ బయటి వసారాలోకి వచ్చి నిలబడి ఏదో మాట్లాడుకొనుచుండిరి. ఆదేసమయమున రాసవిహారి దిగ్గరగా, ఎవరినో అత్యాదరముతో— "రండి, రండి. అబ్బ!

మీరు ఎన్నోపనులు మీరు తీరికచేసికొని రాగలుగుతారని నేను అనుకోలేక పోయాను."

ఇంత తీరికలేని పెద్దమనిషి ఎవరా—అని విజయ తలఎత్తి చూచింది; అతడు నరేంద్రుడు.

అతడు యీ సమయాన వస్తాడనే విశ్వాసం విజయకులేదు. అందు వల్ల తన కండ్లను తానేనమ్మలేకపోయింది. విజయతోపాటు సోనికూడా కుతూహలంతో తలఎత్తిచూచి—"నరేంద్రబాబు" అన్నది.

రాసవిహారిబాబు నరేంద్రుణ్ణి ఆహ్వానించాడు. అందువల్లనే అతని బలవంతముమీద నరేంద్రుడు యీ యింటికివచ్చాడు. ఇలాజరుగుతుందని విజయ ఎన్నడూ తలంచలేదు. తిరిగి తలఎత్తి విజయ అటువైపుచూడలేక పోయింది. కాని, విలాసవిహారియొక్క వినయపూర్వకమైన అభ్యర్థనా వాక్యములు ఆమెకు స్పష్టముగా వినిపించెను. ఒకటి—రెండుసెకండ్ల తరువాత విలాసుని, నరేంద్రుని యిద్దరినీ వెంటబెట్టుకొని రాసవిహారీబాబు ఆగదిముందువున్న వసారాలోకివచ్చెను. వారితోపాటు మరికొందరు ఆహ్వానింపబడిన పెద్దలుకూడా అచ్చటకు వచ్చిరి.

అందరూవచ్చినపిమ్మట రాసవిహారి కొంత గంభీరస్వరముతో ఆ యువకుల నిద్దరనూ సంబోధించుచు యీ రీతిని చెప్పనారంభించెను. "మీ యిద్దరితండ్రులకుగల సంబంధము ననుసరించి మీరు సోదరులు అగుదురు. ఈ విషయాన్నిగురించే నేడు విశేషించి మీతో చెప్పదలచాను. విలాసూ! వనమాలీలేడు, జగదీశుడూలేడు నేనుకూడా వెళ్ళిపోవలసిన సమయం దగ్గరకువచ్చింది. ఈ లోకంలో మేముముగ్గురమూ కేవలం శరీరములుమాత్రమే భిన్నములుగాని, హృదయము ఒకటిగా వున్నటు వంటి మిత్రులము. నేటి మీకు యీ సంగతి తెలియకపోవచ్చును. భుక్త భోగికితప్ప మరెవరికీ యిది తెలసికొనుటకు సంభవముకాదు. అదీగాక మీకు అదంతా చెప్పాలనికూడా నా తలంపుకాదు. నేను యీ నూతన సంవత్సరాది పవిత్రదినమున మీతో యీ ఒక్క ప్రార్థనచేస్తున్నాను

మీనుగల స్వభావిచ్చినవునేని తలంపుతో యీ వృద్ధుని శేషజీవితమందు కొద్దిదినములను అంధకారమయముగా చేయవద్దు"

అతడి నోటినుండి వెలువడివచ్చిన ఈ విపరీతమాటలు పొర్లివచ్చు చున్న దుఃఖమును అణచివేసికొని చెప్పుటచే వణకివచ్చినవానివలె నుండెను. నరేంద్రుడు అతని వేదనచూచి ఆగలేకపోయెను. అతడు వెంటనే లేచి, విలాసునివద్దకేగి, అతని చేతిని తనచేతియందుంచుకొని ఆవేగముతో విలాసబాబూ నా అపరాధములను అన్నింటినీ క్షమించు. నేను నిన్ను క్షమాపణ కోరుచున్నాను."

దీనికి జవాబుగా విలాసుడు చేతిని విడిపించుకొని నరేంద్రుని ఆలింగనమొనర్చుకొని—"తప్పునీదికాదు, నాది. నేనే నిన్ను క్షమాపణ కోరాలి. క్షమించు!"

వృద్ధరాసవిహారి కనులు మూసికొని వణకుచున్న కోమలకంఠ స్వరముతో— "ఓ సర్వశక్తివంతుడవగు పరమేశ్వరా, యీ దయ కోసము, యీకరుణకోసమూ నీ పాదపద్మములకు మాటిమాటికీ నమస్కరించుచున్నాను. అనిచెప్పి, రెండుచేతులను జోడించి మస్తకముపైనిడెను. తరువాత కండువా అంచుతో రెండుకనులను తుడుచుకొని—"మీ యిద్దరి జీవితమూ అక్షయము. సుఖమయము అగుగాక! అని నేటి యీ శుభ ముహూర్తమున మిమ్ములను ఆశీర్వదించుచున్నాను.— ఓ సజ్జనులారా! మీరు కూడావీరిని ఆశీర్వదించుడు!

రాసవిహారి యీ రీతిని చెప్పి విస్మయ—విహ్వలులైన అభ్యాగత సమూహము వైపు ఒకమారు చూచెను. దయామయుడు వినా మరెవరికీ యీ యితిహాసరహస్యము తెలియనందువల్ల యీ పర్యవసానపు కరుణాను స్థానములగల యథార్థతాత్పర్యమును ఏమియూ తెలిసికొనజాలక సభికులెల్లరు ఆశ్చర్యపోయిరి. రాసవిహారి యీ సంగతిని అతివేగముగానే కనిపెట్టెను. వెంటనే అతడు అభ్యాగతులవైపు దృష్టిపాతమొనర్చి స్నిగ్ధభావముతో చిరునవ్వునవ్వి— "ఏమ కనుడండి. ముసలిగొడ్డు, అన్నమాట నా విషయంలో అక్షరశః సరిపోతున్నది. (కంటెసాండ్లతో విలాస నరేంద్రు

లను చూపి) ఇతడూ నా బిడ్డే అతడూ నా బిడ్డే: కుడిచేతికి దెబ్బ తగిలితే ఎలా బాధ కలుగుతుందో అదేవిధంగా ఎడమ చేతికి దెబ్బతగిలితే కూడా బాధకలుగుతుంది. కాని మీదయ వల్ల నాకిది శుభ దినము! ఆనందసమయము! నా విచారము నా వ్యధ అంతా తొలగి పోయింది. నా ఆనందాన్ని మీకు ఏవిధంగా వ్యక్తపరచను!

లోపలి మర్మము చక్కగా తెలియక పోయినప్పటికీ అందరూ దీనికి జవాబుగా హర్షసూచకముగా ఒక అవ్యక్తధ్వనిని చేసిరి. రాసవిహారి మరల యింకొకసారు తలవంచి కండువాతో కండ్లను తుడుచుకొని, దగ్గరగా వున్న తన ఆసనముపై వెళ్ళి మెదలకుండా కూర్చొనెను. అతని ఆనమయపు స్నిగ్ధ గంభీర ముఖమువైపు చూచిన వ్యక్తులలో ఎవరికి కూడా రాసవిహారి హృదయము అనిర్వచనీయ భావరాశివల్ల పరిపూర్ణమై పోయి, ఏ వాక్యమును చెప్పుటకు కూడా అచ్చట చోటులేకుండా వున్నదని భావించకుండుటకు వీలుగాకుండా వుండెను.

అతరువాత దయాళుబాబు తన తెల్లనిగడ్డమును చేతితో సవరించు కొనుచూ లేచినిలబడి పరబ్రహ్మోపాసనకు ప్రారంభభూమికగా—"ఇద్దరు గాని అంతకంటె ఎక్కువగాని పరస్పరము విరుద్ధమైన హృదయములు సమ్మిళితమైనచోట భగవానుడు వసించును. అందువల్ల యిచ్చట పరమసద మావిర్భవించెనని చెప్పుటలో ఏమాత్రమూ సంశయములేదు.

ఆ పిమ్మట అతడు ఉగాదిని గురించి సుమారు పదిహేను నిమిష ములవరకు ఒక చక్కని ఉపన్యాసమును నిచ్చెను. అతని హృదయమునందు నిష్కపటమైన నమ్మిక, అంతరంగిక భక్తి నిండియుండుటవల్ల, అతడు చెప్పిన దంతయు సత్యముగను మధురముగను తోచెను; అంతేగాక అందరి హృదయములను వశమొనర్చుకొనెను. అచ్చటవున్న వారి అందరి నేత్రములయందు భక్తి, ఆనందములవల్ల పవిత్రమైన కన్నీరు నిండెను. కాని రాసవిహారి యొక్క మూసియున్న కనులనుండి కన్నీటి బిందువులు ఎడతెగకుండా ప్రవహించసాగెను! ఉపాసన పూర్తి అయిన తరువాత

కూడా అతడు అదే రీతిని ఏకధ్యానముతో కూర్చొనివుండెను. అతడు స్పృహతోవున్నాడో, నిస్పృహతోవున్నాడో తెలిసికొనుటకు వారికి చాల కష్టపడ్డెను!

మరియొక జీవియున్నది. ఆ జీవి హృదయ పరిస్థితిని కూడా ఎవరూ తెలిసికొనజాలకపోయిరి. ఆమె విజయ. ఉపాసన జరుగుచున్నంతకాలమూ ఆమె నేలవైపు చూచుచూ, శిలాప్రతిమవలె స్థిర-నిశ్చలధ్యానముతో కూర్చొనివుండెను. ఉపాసనానంతరము ఆమె తలఎత్తినప్పుడు రాతితో చేయబడిన అస్వాభావికమైన రక్తహీనప్రతిమవలె కనిపించెను.

దయాళుని శక్తియుక్తమగు బొంగురుపోయిన గొంతు యొక్క ప్రతిధ్వని అప్పుడు కూడా చాలమంది హృదయములలో ప్రతిధ్వనించుచుండెను. ఇదే సమయమున రాసవిహారి కనులుతెరచి, లేచి నిలబడి, రోదన ధ్వనితో చెప్పుచున్నాడా యనునటుల— "నిస్సందేహముగ నాలో ఆసాధనా బలములేదు: కాని దయాళుబాబు చెప్పిన మహావాక్యము నందలి సత్యానుభవము నాకు నేడు అపూర్వరూపమున కలిగినది. ఇచ్చట చేరిన మన అందరి మధ్య ఆ ఏకమాత్ర అద్వితీయ నిరాకార పరబ్రహ్మ ఆవిర్భవించెనని దయాళుబాబు చెప్పిన మాటయందలి సత్యమును నేడు నేను స్వయముగ అనుభవించి నా జీవితమును ధన్యాతిధన్య మొనర్చుకొన్నాను!"

అనిచెప్పి, ముందుకుపోయి రాసవిహారి దయాళుబాబును ఆలింగన మొనర్చుకొని వణకుచున్న గొంతుతో— 'దయాళుబాబా! సోదరా! ఇదంతా కేవలము నీ పుణ్యమువల్ల కలిగి నీ ఆశీర్వాదమువల్ల లభించిన శుభఫలము!

దయాళుబాబు కన్నులయందు కన్నీరు నిండెను. అతడు నోటితో ఏమియూ అనజాలక మెదలకుండా నిలచివుండెను. ప్రక్కనేవున్న సావడిలో విందుకు ఏర్పాటు చేయబడెను. ఈ సమయమున విలాసుడు ఆ సావడిలోనికి పోవుదమా యని సౌంజ్ఞచేయగా, రాసవిహారి వారించి అభ్యాగతులను సంబోధించుచూ— "నేడు యీ సమయమున మిమ్ములను

మరొక శుభకార్యమునకై ఆశీర్వదింపవలసినదిగా వేడుచున్నాను. సోదరుడు వనమాలి నేడు జీవించియున్నట్లైతే, అతడే తన పుత్రిక యొక్క-వివాహమును గురించి మీతో చెప్పియుండెడివాడు.

నేను చెప్పవలసి వచ్చెడిదికాదు. కాని దౌర్భాగ్యవశమున ఆభారము కూడా నా పైననే పడినది. అతడు నేడులేడు నేనిప్పుడు వరునకు వధువునకూ యిద్దరకూ తండ్రినే. ఈ వివాహమును యీ పూర్ణిమాముహూర్తమున చేయుటకు నిశ్చయించుకొన్నాను. ఈ శుభకార్యము నిర్విఘ్నముగా నెరవేరునటుల మీరందరూ ఆశీర్వదించవలెనని నా ప్రార్థన. అని చెప్పి ఒక బంగారుగాజులజతను జేబునుంచి తీసి రాసవిహారి దయాళుబాబునకిచ్చి విజయకు ఆశీర్వాదపూర్వకముగా వీటిని తొడుగవలసినదగా చెప్పెను. దయాళుడు వాటిని గైకొని విజయ సమీపమునకేగి యిట్లనెను—"బిడ్డా! ఈ శుభకార్యారంభసమయమున నేను మనోవాక్కాయ కర్మలతో నీకు కళ్యాణమగుగాక యని ఆశీర్వదించుచున్నాను! ఏదీ! నీరెండుచేతులను కొద్దిగా ముందుకుజాపుము."

కాని, తలవంచుకొని జడమూర్తివలె కూర్చొనియున్న విజయ కదలమెదలలేదు, దయాళుడు మరల చెప్పెను; కాని అదేవిధముగ ఆమె కూర్చొనియుండెను. నళిని ఆమె ప్రక్కనే కూర్చొనియున్నది. ఆమె తన మామయొక్క సంకట పరిస్థితినిచూచి నవ్వుకొని విజయయొక్క రెండు చేతులను బలవంతముగ పైకెత్తెను. అప్పుడు దయాళుబాబు తనకు తెలియకుండగనే అత్యాచారమనెడి యీ సంకెళ్ళ జతను ఆశీర్వాదముతో కూడియున్న స్వర్ణకంకణము లనెడిపేర మూర్ఛపోయిన దానివలెనున్న, ఆ నిరుపాయయగు ఆ నారీమణియొక్క శక్తిలేని, వశముతప్పిన రెండు చేతులకు ఒకటితరువాత ఒకటిగా తొడిగెను.

కాని ఎవరికికూడా విజయయొక్క యథార్థస్థితిని గురించి తెలియదు. కాన వారందరూ పెండ్లికూతురుకు వుండెడి స్వాభావికమైన సిగ్గుగాయెంచి ఆనందించసాగిరి. ఆ సమయమున అచ్చటవున్నవారందరి

యొక్క శుభవాంఛ సూచకమైన అస్పష్టధ్వనితో గదియంతయూ నిండి పోయెను. విందుఆయినపిమ్మట ఆలస్యము అవుతొన్నది అని వచ్చిన అతిధులందరూ ఒక్కొక్కరే వెళ్ళిపోసాగిరి. ఆసమయమున గౌరవం కోసము, లేని ఆనందమును తెచ్చుకొని విజయ వెళ్ళుచున్న అతిధుల నందరకు ఆనందముతో వీడ్కొలిపెను. ఈ సంగతి ఆ అంతర్యామి కొక్కనికే ఎరుక. కాని యీ రహస్యము మరొకవృద్ధునకు మాత్రము తెలును. అతడు రాసవిహారి. కాని అతడు తనప్రవర్తనలోగాని సంభాష ణలోగాని, తనకీసంగతి తెలియనట్టులే నటించెను. విందు అనంతరము ఒక లవంగమును నోటవైచుకొని రాసవిహారి నవ్వుచూ విజయతో "అమ్మాయీ యిక నేను వెడతున్నాను। ముసలివాణ్ణి ఎండఎక్కితే యింటికి పోలేను" అనిచెప్పి మరియొకమారు ఆమెను ఆశీర్వదించి గొడుగువేసికొని మెల్లమెల్లగా వెళ్ళెను.

అందరూ వెళ్ళిపోయిరి: విజయా నళినులు మాత్రము అప్పుడు కూడా బయటి వసారా చివరనుంచొని మాట్లాడుకొనుచుండిరి. అప్పుడు విజయ— "నేడు మిమ్మలను కలసికొని, మాట్లాడి నందువల్ల నేను పొందిన ఆనందాన్ని వర్ణించలేను. కలకత్తానుంచి వచ్చినప్పటినుంచీ, ఒంటరిగా వుంటున్నాను. మంచి చెడ్డా సంప్రదించుకొనేందుకు కూడా ఎవరూలేరు. మీకు వీలు అయినప్పుడల్లా వచ్చి, దర్శనం యిస్తూవుండ మని నా ప్రార్ధన."

నళిని ఆనందముతో సమ్మతించింది. అప్పుడు విజయ— "వీలైతే నేను కూడా వచ్చి మా అత్తయ్యగారిని చూసివస్తా" కాని ఆ ఎండ తీవ్రతను చూసి భయపడి— "దయాళబాబు కచ్చేరీకి వెళ్ళివుంటారు. పిలిపించినా?" "అవి, నౌకరు పాపం పోటోయే సమయాన నళిని ఆమెను ఆపజేసి— "ఆయన యిప్పుడు యింటికి వెళ్ళరు కచ్చేరీపని పూర్తిచేసు కొని సాయంత్రానికి యింటికి వెడతారు" అనేప్పటికే విజయ సిగ్గుపడి— "అయితే యీ సంగతి ముందుగానే ఎందుకు చెప్పలేదు? నేను దర్వా నును పిలిపిస్తున్నా: అతడు మిమ్మల్ని— నళిని— "దర్వానును పిలి

పించవలసిన పనిలేదు. నరేంద్రబాబుకోసం ఎదురుచూస్తున్నా. వారు మా మామయ్యను కలుసుకొనేందుకు వెళ్ళారు; వస్తూవుండవచ్చు." విజయ అత్యాశ్చర్యముతో— "మిమ్మల్ని వారు యిదివరకే ఎరుగుదురా? నాకు తెలియ దీ సంగతి." చాలకాలంనుండి ఎరుగము. మొన్న మామయ్య వుత్తరంరాశాడు. దానిప్రకారం స్టేషనుకువచ్చి చూశాను, వారు అక్కడ వున్నారు. మామయ్యను కష్టాలనుంచి గట్టెక్కించేందుకు వారువచ్చారు. వారితోపాటు నేనుకూడా యిక్కడికి వచ్చాను ఇంతే.

"ఇంతేనా?"

"అవును చెల్లీ నరేంద్రబాబు ఎంతమంచివాడు మీకుకూడా తెలిసి వుండవచ్చు. రెండురోజులలోనే వారు ఎంతోకాలంనుంచి పరిచయము గలవారునూ, ఆత్మీయులుగానూ అయారు. ఇప్పుడు మాయింట్లోనే స్నాన పానాదుల నొనర్చి విశ్రాంతి తీసికొని కలకత్తాకు వెడతారు. మా అత్తయ్య వారంటే కన్నకొడుకులాగ చూస్తుంది!"

"అవును చాలామంచివారు"

"నేను నాకళ్ళారా యివ్వాళజరిగిన సంగతులను చూడకపోతే నరేంద్రబాబు ఆయన జీవితంలో ఎవరితోనైనా పోట్లాడాదనిగాని, విరోధం పెట్టుకొన్నాడనిగాని విని నమ్మేదాన్నికాను. ఇవ్వాళ విలాసబాబు నరేంద్ర బాబులు మళ్ళాస్నేహితులవటం చూచేప్పటికే నాకు ఎంతోసంతోషం వచ్చింది. పాపం విలాసబాబుతండ్రి ఎంతమంచివాడు! మన సమాజంలో వారంతా ఆయనను ఆదర్శంగా వుంచుకొని నడుచుకుంటే ఎంతబాగుం టుంది! అందరూ ఆయన వలెనడుచుకొనేందుకు ప్రయత్నిస్తే బాగుంటుం దని నా అభిప్రాయము ప్రతియింటా రాసవిహారిబాబును ఆదర్శముగ వుంచుకొని ఆ ప్రకారము నడచినరోజున మన బ్రాహ్మధర్మము సఫలమైన దని సార్థకమైనదని ఒప్పుకుతీరాలి! ఏమంటావు? అంతేనా?"

కొంచెము దూరాన. నరేంద్రుడు చేతితో టోపీ పుచ్చుకొని తొంద రగా యిటువైపువస్తూ కనిపించాడు. విజయ నళిని ప్రశ్నకు జవాబివ్వ

రుండానే. నరేంద్రుడి వైపుచూస్తూ నళినితో— "అదుగో వారు వస్తూ న్నారు" అన్నది.

ఇంతలో నరేంద్రుడు వచ్చి విజయను సంతోషించి— "ఓహో ! మీ యిద్దరికీ బాగా స్నేహం కలిసినట్లుందే ! నిజంగా యీ సంవత్సరాది రోజు నాకు యెంతో మంచి రోజు. ఈరోజు ఉదయం అంతా ఎంతో ఆనందంగా గడిచిపోయింది, దీన్ని చూస్తే యీ సంవత్సరం అంతా సుఖంగా గడుస్తుంది అని ఆశకలుగుతోంది. మీ ముఖం అలా వాడిపోయి వాలిపోయినట్లుగా కనిపిస్తూన్నదేమి ? విజయ కష్టంతో— "రోజుకు ఎన్నిసార్లు యీ ప్రశ్న వేస్తారు ? నరేంద్రుడు నవ్వి— "ఇంకొకసారి అడిగాననుకోండి— ఏమి ? అందువల్ల హానిఏమైనా వున్నదా ?— పోనీ, మీకు మాటమాటకూ యింతకోపం ఎందుకు రావాలి ? ఆస్వభావం మంచిదికాదు" అని నరేంద్రుడు నవ్వసాగెను.

విజయకూడా వస్తూవున్న నవ్వును అపుకొని లేని గాంభీర్యాన్ని తెచ్చిపెట్టుకొని—"అందరూమీవలెనే నిర్దోషులుగా ఎలావుండగలరు? చూడండి కాళీపదులాగ నిందించటమే స్వభావంగాగలవారుకూడ చాలా మంది వున్నారు. అలాంటివారు మీవంటి సాధుపురుషుల్నికూడా కోపిష్ఠి వారనే అపవాదు వచ్చేలాగచేస్తారు.

కాళీపదుపేరు వినగానే నరేంద్రుడికి పట్టరానంత నవ్వువచ్చింది. నవ్వు ఆగినతరువాత—"మీరు ఎంతమంచివాళ్ళనికూడా ఏమి అనకుండా వుండలేరు. ఏ విధంగాకూడా ఎదుటివారి దోషాన్ని క్షమించే స్వభావంలేదు. కాళీపదులాంటివారు చాలామంది వున్నారు అన్నాడు. వాళ్ళెవరు? కాళీపదూ, మీరేనా?"

"కాదు స్టేషనుదగ్గర కనిపించినవారుకూడా"

"ఇంకా ?"

"విన్నవారుకూడా"

"లోకంఅంతా నన్నుగురించి యీ అభిప్రాయంతోనే వున్నదంటారా?"

"అవును కనీసం మా అందరి అభిప్రాయమూ యింతే"

"అయితే మీ అందరికీ ఒక నమస్కారము. మరి మిమ్మల్ని గురించి లోకం ఏమనుకొంటున్నదో చెప్తారా?" అని నరేంద్రుడు నవ్వసాగెను.

నరేంద్రుని యీమాటవల్ల విజయ ముఖము క్షణంసేపటివరకు ఎఱ్ఱబారింది. విజయ మరల నవ్వుతెచ్చుకొని "తన నోటితో తనను పొగడుకోరాదు: అది మహాపాపం, పోనీ, నన్నుగురించి లోకము ఏమను కొంటున్నారో మీరే చెప్పండి— పోనీలెండి భోజనం చేశాక చెప్పవచ్చు లెండి. (కొంచెం ఆగి) చాలాసేపు అయింది ప్రొద్దెక్కుతోంది. మీరంతా యిక్కడనే స్నాన–పానాదులను ఎందుకు చెయ్యకూడదూ?" అని చెప్పి ఆమె నళిని ముఖంవైపు చూసింది. నళిని— "కాని అత్తయ్య నాకోసం ఎదురుచూస్తూ వుంటుంది." "యిప్పుడే ఎవరితోనైనా కబురు పంపుతానులే"

అయినా నేను వెళ్ళాలి. అత్తయ్యకు జబ్బుగా వున్నదాయె, మధ్యాహ్నం వేళ, ఆమె దగ్గర ఎవరైనా వుండాలి."

ఆ సంగతి నిజమే అగుటవల్ల, విజయ బలవంతం చెయ్యలేక పోయింది. కాని, విజయ ముఖంవైపు చూసి, ఏమని అనుకున్నదో నళిని వెంటనే— "నరేంద్రబాబు గారూ, పోనీ, మీరిక్కడ స్నాన పానాదులు చేయండి. నేను వెళ్ళి అత్తయ్యతో చెప్తాను. వెళ్ళేటప్పుడు ఒక్కసారి ఆమెను చూసి వెళ్ళండి."

"ఈ మండుటెండలో నిన్ను ఒంటరిగా వదలి పెట్టేటంతటి కృతఘ్నుడినా నేను?"— అని నవ్వుతూ విజయ వైపు చూసి నరేంద్రుడు మరల— "ఎప్పుడో ఒకప్పుడు మీ యింట్లో కమ్మటి భోజనం ఎలాగూ లభిస్తుంది. ఆ రోజునవచ్చి, నేటి లోటుకూడా పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తాను. నమస్కారములు (నళినితో) ఆలస్యం అవుతోంది. పదండి అని చెప్పి నరేంద్రుడు టోపీని తలపైన పెట్టుకొనెను.

విజయ

నళిని క్రిందకుదిగి నరేంద్రునివద్దకు వచ్చెను. కాని సానపట్టిన కత్తిపలె మెరయుచున్న నేత్రములతో చూచుచూ కొయ్యవలె నిలచియున్న విజయవైపు యిద్దరిలో ఎవరునూ చూడలేదు. ఆ విధంగా చూచినట్లైతే

జవాబు నరేంద్రుడు ఒకటి రెండడుగులు ముందుకువేసి, ఆకస్మికముగా వెనుకకు తిరిగి. నిలబడి, నవ్వి, యీ విధంగా చెప్పేందుకు సాహసించడు "సరే ఒకపనిచెయ్యండి ఇంతకాలమునుంచి యిన్నిదు:ఖములకు మూలమై ప్రపంచమందంతటా నాకు అపఖ్యాతిని కలిగించిన ఆ వస్తువును నేటి సంతోషదినమున నాకు కానుకగా యివ్వవద్దు। ఆ రెండు వందల రూపాయిలను రేపో ఎల్లుండో ఎప్పుడో పంపిస్తాను. అనిచెప్పి మరల యింకొకమారు నవ్వేందుకు ప్రయత్నించాడు కాని ఉత్సాహం లేనందువల్ల నవ్వురాలేదు. కాని ఎదటిపక్షమునుంచి వచ్చిన కటువైన జవాబును ఆతడు స్వప్నమునందైన ఆశించలేదు. విజయ వెలిపుచ్చుకొని నేనైనావస్తువును యివ్వటమును కానుకయని నేను అనను అమ్మకము అనే అంటాను. అటువంటి కానుకయిచ్చి మీరు ఏ ఆత్మప్రసాదమునైనా పొందగలరేమో కాని మేము నేర్చుకొనినదానిలో యీ విధంగా చెప్ప బడిలేదు. అందువల్ల యీ ఆనంద దినమున నేను దానిని అమ్మను।"

ఇందలి కారిన్యత నరేంద్రుని ఏ జవాబూ చెప్పనివ్వలేదు. ఇంత వరకు విజయ యొక్క స్వభావాన్ని నగ్నంగా తెలిసికొనేందుకు వీలుగాక పోవుటవల్లనూ: అందుమీద నేడు విజయ హృదయాంతరాళమున రగుల్కొనుచున్న యీ మంట జ్వాలలు ఆకస్మికంగా అకారణముగా బయటకు వచ్చుటవల్లనూ నరేంద్రునకు ఆమె స్వభావమును గుర్తించుటకు సాధ్యము కాకపోయెను. అందువల్ల కొంతసేపటివరకు వేదనతో విజయ ముఖము వైపుచూచుచూ— "నాకు నేడు మీరు జ్ఞాపకము చేసిన నా దీన స్థితిని నేను మరువనూలేను, అంతేగాక ఎవరితోనూ కప్పిపుచ్చి మాట్లాడ నూలేదు. (నళినిని చూపించి) నేను యీమెతో కూడ నా కథ అంతా చెప్పుచూ నా తండ్రి చాల దు:ఖములో కష్టములను అనుభవించుచూ మరణించెనని— యిదివరకే చెప్పాను. ఆయన మరణించిన తరువాత

నాఖిల్లా - వాకిలీ, ఆస్తి అంతా ఋణము తీర్చేందుకు అమ్మదై పోయిం దని కూడా చెప్పాను. నేను దాచింది. ఏమీలేదు. మిమ్మల్ని కానుకగా యివ్వమని కూడా నేను ఎప్పుడూ అడుగలేదు. (నళినితో) మీతో యీ సంగతులన్నీ చెప్పలేదూ ?"

నళిని సిగ్గుతో 'అవును' అన్నది. విజయ ముఖము, వేదన, సిగ్గు షోభలవల్ల వివర్ణమైపోయెను. కళ్ళతో చూచుచూ వూరుకున్నది. ఏమీ అనజాలకపోయెను.

విజయ పొందుచున్న వ్యథను కనుగొని నరేంద్రుడు మలినముఖ ముతో మరల— "నా మాటలవల్ల మీకు తరచు కష్టం కలుగుతూ వుంటొంది. నా స్థితిని మించి మీతో సమానుడనని చెప్పుకొని తిరుగు టకు నేను ప్రయత్నిస్తున్నానని మీరు తలచుచున్నారు గాబోలు. నేను మాట్లాడే ప్రతిమాటలోనూ నా స్థితిని గుర్తింపకుండా వుండి యుంద వచ్చును. కాని, ఆ విధంగా మాట్లాడుట నా పొగరుబోతుతనము అవి ధేయతలవల్ల కాదు; అన్యమనస్కృత. అసావధానతలవల్లనే. సరే, పోనివ్వండి. మీ గౌరవభంగం కలిగేరీతిని నేను ఏమన్నా అన్నచో క్షమించండి"

అని చెప్పి, వెళ్ళిపోయెను.

20

దారి పొడుగూనా, ఇద్దరూ యీ విషయమును గురించియే సంభా షించుకొనుచుండిరి.

నళిని— "ఏమిటి ఆ

నరేం— "ఇంకొక ... యివ్వాళకు వదిలిపెట్టండి."

ఆ వెడురుగడల ... ంద్రుడు అకస్మికంగా ఆగిపోయి— "ఇవ్వాళకు ... ను వెడుతున్నాను."

నళిని ఆశ్చర్యపోయి ఏ ... చి నరేంద్రుని—

"నేను వాలా—అన్యాయ ... ను చేస్తున్నానని

నాకు తెలుసు. కాని, అయినప్పటికీ, మీరు నన్ను క్షమించాలి. నేను ఇప్పుడే రాజాలను. మీ అత్తగారితో యింకొక రోజున వస్తానని చెప్పండి—"

నళినికి, నరేంద్రుడు అకస్మికంగా తన సంకల్పాన్ని మార్చు కొనుటవల్ల కలిగిన ఆశ్చర్యంకంటే, ఆ సమయమున అతడు మాట్లాడిన కంఠధ్వని వినుటవల్ల, ముఖమును చూచుటవల్లా ఎక్కువ ఆశ్చర్యం కలిగింది. అందువల్ల ఆమె అతనిని ఎక్కువ బలవంతపెట్టలేక—

"మీరు భోజనం కూడా చెయ్యలేదు!— మరి ఎప్పుడు వస్తారు?"

"ఎల్లుండి వచ్చేందుకు ప్రయత్నిస్తా" అని చెప్పి నరేంద్రుడు వచ్చిన దారినే తొందరగా రైల్వేస్టేషను వైపుకు పోయెను.

ఆ చవిటిపర్రను దాటేందుకు ఒకటి రెండు నిమిషములకంటె ఎక్కువ పట్టలేదు నరేంద్రుడికి ఇంతలో ఎవరో కుర్రవాడు చెయ్యెత్తి తన వైపుకు అతి త్వరగా పరుగెత్తుకొని వచ్చుటను నరేంద్రుడు చూచెను. ఆతడు చెయ్యెత్తి నరేంద్రుని ఆగవలసినదిగా సౌంజ్ఞ చేయుచుండెను. ఇంతలో పరేశుడు రొప్పుతూ, నరేంద్రుని సమీపించి— "అమ్మగారు మిమ్మల్ని పిలుచుకురమ్మన్నారు, పదండి."

"నన్నా?"

"అవును, పదండి."

నరేంద్రుడు విశ్రంభావముతో కొంచెము సేపటివరకు నిలుచొని, సందేహముతో— "నువ్వ ... శ్రమం— నన్ను కాదేమో."

"కాదు. మిమ్మన్నే. మీ నె ... రండి. పదండి"

"మీ అమ్మగారు నీతో ... ?"

"అమ్మగారు మై ... తొందరగా దిగివచ్చి నాతో పరేషూ—పరుగెత్తుకుపో ... బాబుగారిని తీసుకురా. నెత్తి మీద బోపిస్తున్నా ... ఎత్తు సీస సుంధిగాలి వటము, దారనూ కొ ... — పదండి మరి."

కుర్రవాడు చెప్పినది నరేంద్రుడికి అర్థం అయింది. వెర్రి పిల్లవాడు గాలిపటము— దారముకు లోభించి మండుటెండలో ఇంజనువలె పరుగెత్తుకు వచ్చాడు. ఇక దానినీ వదలి పెట్టడు. అనుకొన్నాడు. మళ్ళా, యింకొకసారి గాలిపటము దారముకూ అయ్యే డబ్బు తానేయిచ్చి కుర్రవానిని పంపివేద్దామా— అనుకొన్నాడు కాని, నేడే మరల ఆమె తనను ఎందుకు పిలిపించుచున్నదో అనే కుతూహలాన్ని అతడు శాంతింపజేయలేకపోయాడు. అయినప్పటికీ, వెళదామా—వద్దా—అని కొంచెం సేపు ఆలోచించాడు. కాని ఏమిచేసేందుకూ తోచలేదు. ఇలాటి ఏమీతోచని అజ్ఞాతావస్థలో అజ్ఞాతముగా అతని రెండు పాదములూ అతనిని విజయ యింటివైపుకే తీసికొని పోసాగాయి దారి పొడుగూనా ఆమె ఎందుకు పిలిపించిందా—అని ఆలోచిస్తూ వున్నాడు, కాని యీ పిలిపించటమే ఒక పెద్ద కారణమని అతనికి తోచలేదు.

బయటిగదిలో కాలుపెట్టగానే విజయ ఎదురువచ్చింది. కన్నీటితో నిండివున్న రెండు నేత్రములతోనూ నరేంద్రుని చూస్తూ తీక్ష్ణ స్వరముతో— "స్నానంలేకుండా భోజనం చెయ్యకుండా మండుటెండలో వెడుతున్నారే। నేను ఎలాగూ చెడ్డదాన్ని మాట మాటకూ కోపం వస్తుంది. మరి మీరో।"

నరేంద్రుడు ఆశ్చర్యపోయి— "అంటే ? మిమ్మల్ని చెడ్డవారని, మీ స్వభావం చెడ్డదనీ ఎవరన్నారు ? ఇదంతా మీతో ఎవరు చెప్పారు ?"

విజయ పెదవులు వణకసాగెను. ఆమె బలవంతం మీద— "మీరే అన్నారు ! మీరు నళిని ఎదుట నన్ను యిలా అని ఎందుకు అవమానించాలి ? నన్ను అవమానించింది కాకుండా నన్ను శిక్షించేందుకు యీ ఎండలో స్నాన— పానాదులు లేకుండా వెళ్ళిపోతున్నారు ! మీకు నేను ఏ అపకారం చేశాను ! "—అంటూవుండగా విజయ రెండు కన్నులూ కన్నీటితో నిండిపోయెను. ఈ కన్నీటిని ఆపు చేసికొనుటకు కాబోలు ఆమె ముఖమును కిటికీవైపుకు త్రిప్పి నరేంద్రుడి వైపు వీపు పెట్టింది. నరేంద్రుడు హతబుద్ధివలె ఏమిచేయుటకూ తోచక ఆమెవైపు చూడసాగెను. ఈ అభియోగానికి జవాబుగా ఏమిచెప్పాలో ఎంత ఆలో

చించినప్పటికీ అతడికి తోచలేదు; ఎందువల్ల ఏమీతోచలేదో కూడా అత నికి తెలియలేదు.

నౌకరు వచ్చి స్నానానికి నీళ్ళుతోడానని చెప్పాడు. విజయ వచ్చి శాంతభావముతో "ఆలశ్యం చేయబోకండి లేచి స్నానంచేసి భోజనం చెయ్యండి" అని చెప్పింది.

నరేంద్రుడు స్నానంచేసి భోజనం చేసేందుకు కూర్చున్నాడు. విజయ, చేత విసనకర్ర పుచ్చుకొని, కొద్దిగా దూరమున, అతనికి విసరు టకు కూర్చునప్పుడు, అత్యంత గుప్తభావమున ఆమె శరీరముపై నుండి అవయవముల నన్నిటిని ఊపుచూ సిగ్గు అనెడి ఒక తుపాను చెలరేగిందా అన్నటుల్లుండెను. విజయ తనవ విసరుటకు సిద్ధమగుటను చూచి సంకో చముతో—నరేంద్రుడు— "వద్దు—వద్దు, అవసరంలేదు; విసనకర్ర అక్కడ పెట్టండి." విజయ మధురముగ నవ్వి—"మీకు అవసరం లేక పోయినప్పటికీ అది నా ధర్మము స్త్రీ జాతి ఎప్పుడూ వట్టి చేతులతో కూర్చోరాదని నాన్నగారు చెపుతూ వుండేవారు" "మీరు కూడా యింకా భోజనం చెయ్యలేదా ?"

"లేదు. పురుషులు భోజనం చెయ్యనిదే స్త్రీలు భుజించరాదు."

"బ్రహ్మ సమాజంలో చేరినప్పటికి మీ ఆచార-వ్యవహారాలు మాకు వలెనే వున్నాయే !"

విజయయిందుకు జవాబుగా బ్రాహ్మసామాజికులు అంతా యీ విధంగా వుండరనిన్నీ, యిందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తారనిన్నీ చెప్పలేదు. ఆమె తండ్రి మాత్రము సనాతన ధర్మావలంబులగు హిందువులయొక్క యీ ప్రాచీన ఆచార విచారములను తనయంటియందు ఆచరణలో వుంచెను. అందువల్ల ఆమె నరేంద్రుడితో—"ఇందులో ఆశ్చర్యపడ వల సినది ఏమీలేదు. మాబ్రహ్మ సామాజికులు విదేశాలనుంచీ రాలేదు. మా ఆచార వ్యవహారాలను కాబూలునుంచి ఎమవుతెచ్చుకోనూలేదు. కాని యిలాటి నియమము చూడకపోయినప్పుడే ఆశ్చరపడవలసి వుంటుంది."

నౌకరు గుమ్మమువద్దకువచ్చి--"అమ్మగారూ, సాయబుగారు ఖాతాపుస్తకాలు పుచ్చుకొని క్రిందవున్నారు. వెళ్ళమని చెప్పమంటారా యిప్పుడు?"

విజయ తలవూపి—"సరే ఇవ్వాళ తీరికలేదు రేపురమ్మనిచెప్పు.

నౌకరు వెళ్ళిపోయినతరువాత నరేంద్రుడు విజయవైపుచూచి, "ఇది నాకు చాలా ఆనందాన్ని కలిగిస్తోంది."

"ఏది?"

"నౌకర్లు 'అమ్మగారూ' అని పిలచుట, (నవ్వి) మీరు బ్రాహ్మ సామాజికలు, చదువుకొన్నవారు. విశేషించి గొప్పసంపదకు యజమాను రాళ్ళు. ఈరోజుల్లో నేను చికిత్సచేసేందుకు ఈనూతనజ్ఞాన ప్రకాశముగల గొప్పవారియిండ్లకే తరుచుగా వెళ్ళవలసివస్తుంది. కాని. వారిఇళ్ళలో గల నౌకర్లు స్త్రీలను "దొరసానమ్మగారూ" అని పిలుస్తూవుంటారు. అసలు దొరసానులు వారిని ఏ దృష్టితోచూస్తారో, ఆసంగతి తెలిసినందువల్ల, యీనకలు దొరసానులు తమ నౌకర్ల ముఖములనుండి తమనుకూడా దొరసానమ్మగారని పిలిపించుకొని, ఆత్మమర్యాదను నిలుపుకొని, తమకు కలిగే లోటువల్ల వచ్చే ఖేదాన్ని యీవిధంగా తొలగించుకోవాలని తలుస్తారు."

అనిచెప్పి, ఏదో పెద్దపరిహాసపుమాట అన్నటుల, నరేంద్రుడు ఆగది పైకప్పు అంతా కదలిపోవురీతిని పెద్దపెట్టున పకపకనవ్వెను. నవ్వు ఆగిపోయినతరువాత నరేంద్రుడు మరల—"ఇంటినౌకర్లవల్ల యీస్వదేశీ మాతృసంబోధనకు బదులుగా దొరసానిగారని పిలిపించుకుంటే ఏమైనా ఎక్కువ ప్రతిష్ఠవస్తుందా? నిన్నఒకచోట యిలాపిలుస్తూవుండగా విని, నౌకరు ఎవరినిపిలుస్తున్నాడాఅని ఆశ్చర్యపోయాను? నేను అడిగితే ఆ నౌకరు ఏమనిచెప్పాడో తెలుసా? అతడు—"డాక్టరుబాబూ, నేను అనేక మంది దొరలదగ్గరకూడా చాలాకాలం పనిచేశాను: అసలు దొరసానులు ఎలావుంటారోకూడా నాకు బాగాతెలుసు. కాని, మీరేచెప్పండి, నేను ఏమి

చెయ్యను? ఈమధ్యక్రొత్తగా ప్రవేసించిన ఒకనౌకరు, ఒకనాడు ఆమె గారిని అమ్మగారూ అని, తెలియక అన్నాడు: చూడండి, ఆమెగారు ఒక్క సారిగా విరుచుకుపడ్డారు: పైగా వాడికి ఒకరూపాయి జరిమానా కూడా వేశారు నౌకరీలోనుంచి తీసివెయ్యలేదు. అది వాడిఅదృష్టము. మీరు కూడా చాలాచోట్ల యీసంగతి చూశేవుంటారు? ఏమంటారు?

విజయ నవ్వి అవునన్నటుల తలవూపెను.

సరేం—"ఈ దొరసానమ్మల పిల్లలు, వీరిని అమ్మా:-అని పిలుస్తారో, దొరసానమ్మగారని పిలుస్తారోచూడాలి!"

అనిచెప్పి మరొకసారి పెద్దపెట్టున నరేంద్రుడు నవ్వెను.

విజయకూడా నవ్వి —" భోజనంచేసిన తరువాత మీరు ఎవరిని గురించన్నా చెప్పండి. నాకు అభ్యంతరంలేదు! ఇలా చెప్తుతూ నన్ను భోజనంచెయ్యనివ్వరా?"

నరేంద్రుడు సిగ్గుపడి, వెంటనే రెండు మూడు ముద్దలుతిని. మళ్ళా అదంతా మరచిపోయి —" నేనుకూడా నాలుగు అయిదేళ్ళు విదేశాలలో వున్నాను: కాని యీదేశీయ దొరలు—"

విజయ తనచూపుడు వ్రేలితో కృత్రిమశాసన మెనర్చుచున్నదానివలె —"మళ్ళా అదే పరవిందు!"

"సరే. ఇకచెప్పను". — అని నరేంద్రుడు భుజించసాగెను. కాని మరల—"ఇక నేను తినలేను" అనెను.

విజయ అసంతృప్తిగా "అబ్బా! మీరు భోజనమే చెయ్యలేదు— అంతా అట్లాగేవుంది. అప్పుడే లేచేందుకు వీలులేదు. పోనీలెండి, సరా యివాళ్ళను నిందుస్తూ పరధ్యానంతోనే తినండి. నేనేమీ అననులెండి."

నరేంద్రుడు నవ్వాలనుకున్నాడు: కాని ఆకస్మికంగా ఆతనిభావము గంభీరమైపోయింది.

నరేం—నేను యింతతిన్నప్పటికీ ఏమీ తినలేదనే అంటున్నా
కాని, నేను రోజూ కలకత్తాలో తినేతిండి చూస్తే మీరు షరీ
పోతారు. ఈకొద్ది మాసాలలోనే ఎంతచిక్కిపోయానో చూస్తున్నార
నాకు వంటచేసిపెట్టేవాడు ఒకబ్రాహ్మడు, వాడికి తగ్గవాడే నౌకరు
దొరికాడు. వాడు చాలా పెందలకడనే, ఆరు-ఏడు గంటలకే.. రా
చేసి పెట్టిపోతాడు. ఎక్కడకుపోతాడో తెలియదు. నేను యింటి
వచ్చేప్పటికే ఒక్కొక్కరోజున రెండుగంటలవుతుంది, ఒక్కొ
నాలుగుకూడా అవుతుంది. ఆచల్లారిపోయిన రొట్టె. అన్నం.
ర్థాలేతినాల్సివస్తుంది. ఒక్కొక్కరోజున వున్నపాలను పిల్లి
తుంది-ఒక్కొక్కప్పుడు కాకులు కిటికీలోనుంచి దూరివచ్చి
అన్నం తినిపోతూవుంటాయి. చూచేప్పటికే అసహ్యంవేసి, అన్న
బుద్ధికాదు. నెలకు సగంరోజులు తిండిలేకుండానే వుంటున్నాను."

కోపంవల్ల విజయముఖం కందిపోయింది. ఆకోపంతో ఆమె —"అలాంటి నౌకర్లను మీరు ఎందుకు వెళ్ళగొట్టరు? తనఇంట్లో, ఇంత సంపాయించుకొంటూకూడా, యింతకష్టపడుతూంటే, ఇంకా ఆఉద్యోగం చేసినందువల్ల లాభం ఏముంది?

"ఒకవిధంగాచూస్తే మీరుచెప్పింది నిజమే. ఒకరోజున పెట్టెలో నుంచి ఎవరో అరువందల రూపాయిలనోట్లు ఎత్తుకుపోయారు! ఒక రోజున నేనే ఎక్కడో ఒక పందరూపాయీలనోటు పోగొట్టుకున్నాను. అజాగ్రత్తగావుండేవాడికి అడుగుఅడుగనా ఏదోవిపత్తు వస్తునేవుంటుంది. (కొంచెంఆగి) కష్టాలనుసహించే అలవాటు నాకు చాలకాలంనుంచి అల వడింది. అందువల్ల నాకు అంతగా బాధ కలగటంలేదు. బాగా ఆకలివేసి నప్పుడుమాత్రం అప్పుడప్పుడు యీకుద్బాధను భరించలేకుండా ఉంటాను.

విజయ తలవంచుకొని మెదలకుండా కూర్చున్నది. నరేంద్రుడు మరల—"నాకు నౌకరీఅంటే అసలు ఇష్టంలేదు. నాకు డబ్బులోఏమంత ఎక్కువఆసలేదు. మీలాటి గొప్పవారు ఎవరైనా రెండుపూటలా కడుపు నిండా అన్నంపెడితేచాలు. నావనిలో నేనువుంటాను. అలాటి గొప్పవాను

"జుల్లో ఏరీ?" అనిచెప్పి ఒక్కసారి పశ్నానవ్వాడు. విజయ ఇది వలెనే తలవంచుకొని మెదలకుండా కూర్చున్నది మరల నరేం —"మీనాన్నగారే ఇప్పుడు బ్రతికివున్నట్లయితే, నాకు చాలా పం చేసేవారు. నన్నీసేవాతావృత్తినుంచి తప్పకుండా విముక్తుణ్ణి రు."

జయ ఉత్సుకదృష్టితో నరేంద్రుడువైపుచూచి "మీకీసంగతి ఎలా వారిని మీరెప్పుడూ కలుసుకోనేలేదేమో? వారిని మీరు ఎరుగు

ఎరుగను. నేను వారిని ఎప్పుడూ చూడలేదు. వారుకూడా నన్ను ండరేమో, కానివారికి నేనంటే చాలాప్రేమ. నాకు డబ్బిచ్చి విదేశా పంపించింది ఎవరో తెలుసా? వారే—మాఋణం సంగతి వారు మీతో ఏమైనా ఎప్పుడైనా చెప్పారా?"

"చెపితేచెప్పవచ్చు. కాని మీరు ఎందుకుఅడుగుతున్నారో చెపితేనే గాని నేను చెప్పను."

నరేంద్రుడు కొంచెం ఆలోచించి—"పోనివ్వండి. ఎందుకువచ్చిన ఆలోచనలెండి."

"కాదు—చెప్పితీరాలి."

"ఏదో అడుగుపోయింది, వివినుటుకు ఏమిచేస్తారు?"

"వీలుకాదు. చెప్పవలసిందే నేను వినితీరాలి"

విజయ పట్టుదలను చూచేప్పటికే నరేంద్రుడికి నవ్వువచ్చింది. అతడు—"ఇప్పుడు అసంగతిచెప్పుట వ్యర్థమేకాదు. నాకు సిగ్గుగాకూడా వుంది. కాని, నేను మీసరళహృదయానికి నొప్పి గలిగించానని మీరు తలుస్తారు—"

విజయమాట పూర్తికాకముందే అడ్డువచ్చి—"ఇక మిమ్మల్ని ఏమని బ్రతిమాలాలో నాకు చేతకాదు, చెప్పండి."

"అంతతొందర ఏముంది? భోజనంచేశాక చెప్తాను"

"కాదు ఇప్పుడే చెప్పాలి"

"సరే చెప్తానులెండి. కాని దానికిముందు నాకు యీమాటకు జవాబుచెప్పాలి. ఆ యింటిని గురించి మీనాన్నగారు ఏమైనా చెప్పారా?"

విజయ ఏమాత్రమూ ఆగలేని స్థితియందున్నది. కాని ఏమీ అనలేదు. ఆమెస్థితినిచూసి నరేంద్రుడు చిరునవ్వునవ్వి — "కోపం తెచ్చుకోకండి. చెప్తాను. నేను విదేశానికి వెళ్ళిన తరువాత, మీనాన్నగారివల్లనే వారేనన్ను విదేశానికి పంపించారని తెలుసుకొన్నాను. మూడురోజుల క్రిందట, దయాళుబాబుగారు పాత ఉత్తరాలకట్ట ఒకటి నాకు యిచ్చారు. ఆకట్ట మాయింట్లో ఒకగదిలో పాత సామానులు వున్నచోట పాడైపోయిన ఒక డ్రాయరు సొరుగులో దొరికిందట. మా తండ్రికి సంబంధించినది అవటంవల్ల వాటిని దయాళుబాబుగారు నాకేయిచ్చారు. వాటిని చదువగా అందులో రెండుఉత్తరాలు మీ నాన్నగారు మా నాన్నకు వ్రాసినవి దొరికాయి. ఋణంపెరిగిపోవటంవల్ల ప్రౌఢావస్థలో మా నాన్నగారు జూదమాడుట మొదలుపెట్టారని మీరు వినేవుంటారు. ఆయన వుద్దేశ్యం జూదంలో గెలిచి ఋణంతీర్చుదామని. ఈ సంగతి ఒకఉత్తరం మొదటిలో వుంది. ఆతరువాత ఆ వుత్తరంలోనే క్రిందిభాగంలో ఉపదేశమనేటి మిషపై మీ నాన్నగారు మా నాన్నకు యిలావ్రాశారు—"ఇంటికోసం ఏమీ బెంగపెట్టుకోవద్దు. నరేంద్రుడు నాకుకూడా పుత్రునివంటివాడే ఆయింటిని ఆతనికి కట్నంగా యిస్తున్నాను."

విజయ తలఎత్తి—"ఆతరువాత ఏమని వ్రాసివుంది?"

"దానితరువాత అన్నీసంగతులూ వున్నాయి. ఆ వుత్తరంచాలా కాలంక్రితం వ్రాసింది. అందువల్ల వారి ఆసంకల్పాన్ని తరువాత మార్చుకొని వుండవచ్చును. అందువల్లనే వారుమీకు ఏమీ చెప్పలేదేమో"

తండ్రి మరణసమయమున చెప్పినమాటలు విజయ హృదయమున హత్తుకొని వున్నాయి. ఆ మాటలు యిప్పుడు గుర్తువచ్చేప్పటికే ఆమె ఒక

దీర్ఘమైన నిట్టూర్పును విడచెను. కొంచెము సేపటివరకు వూరుకొని "అయితే ఇప్పుడు మీ యింటికి దావావేస్తారా? అని విజయ నవ్వసాగింది.

నరేంద్రుడుకూడా నవ్వాడు. విజయ పరిహాసంగా ఆ మాటఅన్న దని తలచి తానుకూడా పరిహాసంగా—"తప్పకుండా దావ వేస్తాను. మిమ్మల్నే సాక్షిగా పిలుస్తా నిజంచెపుతారని నానమ్మకం."

విజయ తలవూపి—"తప్పకుండా. కాని నన్ను ఎందుకు సాక్షిగా వేసుకుంటారు?"

"లేకపోతే, మరినాదావా ఎట్లానెగ్గుతుంది? కోర్టులో ఆయిల్లు నాదే నని ఋజువుచేసుకోవాలిగా."

"వేరే కోర్టుకు వెళ్ళాల్సినపని ఏముంది? నాన్నగారి ఆజ్ఞేనాకు అన్నిటికంటె ఎక్కువ. ఆ యింటిని మీకు తిరిగి యిచ్చివేస్తాను."

ఆమె ముఖకవళికనుబట్టీ, గొంతునుబట్టీ యీమాట పరిహాసంగా కనిపించలేదు. కాని దీనిని పరిహాసముగా ఎంచక మరివేరుగా ఎలా భావిస్తారు? సాధారణంగా విజయ వేళాకోళంగా మాట్లాడినప్పటికీ ఆమె ముఖమునుబట్టి అలాభావించేందుకు వీలుగానంత గూఢంగానూ, గంభీరంగానూ, మాట్లాడుతుంది. ఇందువల్ల నరేంద్రుడుకూడా కపట గాంభీర్యంతో—"అయితే మరి, వారువ్రాసిన పత్రాల్ని మీరు స్వయంగా చూడకుండానే యింటిని యిచ్చేస్తారా?"

"కాదు, పత్రం నేను చూస్తాను. అందులో మీరుచెప్పినట్లే వుంటే. వారిఆజ్ఞను తప్పను."

"చివరకు వారికి యీసంకల్పమేవున్నదనుటకు ఆధారమేముంది?"

"ఈసంకల్పం లేదనేందుకు ఆధారం ఏముంది?"

"నేను తీసుకోకపోతే? దావావెయ్యకపోతే?"

"ఇది మీయిష్టం, అలాంటిపరిస్థితిలో మీమేనత్తకొడుకు వున్నాడుగా. ఆయనతో చెపితే ఆయన తప్పకుండా దావా వేస్తాడని నమ్ముతాను."

నరేంద్రుడు నవ్వి—"నాకూయానమ్మకంవుంది."

నరేంద్రునితోపాటు విజయకూడా నవ్వలేదు. మెదలకుండావుంది.

నరేం—"నేను తీసుకున్నా తీసుకోకపోయినా మీరు యిచ్చి తీరుతారు అంతేనా?"

"బాబుగారు యిచ్చిన వస్తువును నేను తీసుకోగూడదు. ఇది నా ప్రతిజ్ఞ"

విజయయొక్క దృఢసంకల్పాన్నిచూసి నరేంద్రుడు లోలోపల ఆశ్చర్యపోయాడు; ముగ్ధుడయ్యాడు. కొంచెంసేపటివరకూ మెదలకుండా వూరుకొన్న తరువాత స్నేహపూర్ణమైన సహజ స్వరముతో—"మీరు ఆయింటిని ఒక పవిత్రకార్యానికి దానంచేసినప్పుడు ఆయింటిని అన్యాయంగా తీసుకున్నారనే పాపం అంటదు, దాన్ని తీసుకుని నేనేమి చేస్తాను? మీరేచెప్పండి. నా వాళ్ళు ఎవరూలేరు. ఆ యింట్లో వుండేందుకు ఇకనేను వున్నాను. నేను పొట్టకోసం ఎక్కడో బయటనౌకరీ చేసుకోవలసిన వాడినే దీనికంటే యిప్పుడు చేసినపనేబాగుంది. వీటి అన్నిటికంటే విలాసబాబును వొప్పించటం అసంభవం!"

అతని యీ చివరిమాటకు విజయ లోలోపల మండిపడి "నా వస్తువును యిచ్చేందుకూ—పుచ్చుకునేందుకూ పరాయివాళ్ళను వొప్పించవలసిన పనేమీలేదు మంచిది. మీరు యింకొకపని చెయ్యండి మీకు యిల్లు అక్కర్లేకపోతే దానికి సరిపోయే వెలపుచ్చుకోండి. ఇలాచేసినందువల్ల మీకు దాస్యబంధనా తొలగిపోతుంది, స్వతంత్రంగా మీ పని చేసుకోవచ్చు. మీకు యిలాచేయటం యిష్టమేనా?"

ఈ ప్రశ్న ఆకస్మికంగా నరేంద్రబాబు హృదయమును ఆమ్మువలె గ్రుచ్చుకొని అతనిని బాధించింది. అయినప్పటికి విజయ యీ మాటను నిజంగా నే చెప్పుచున్నదనిన్నీ పరిహాసము కాదనిన్నీ తెలిసికొనుటకు నరేంద్రునికి ఎక్కువకాలము పట్టలేదు. తండ్రిచేసిన ఋణంవల్ల తనను యిల్లులేనివానినిగా చేసినందుకు ఆమెకు ఆనందంగా లేదనిన్నీ, యిందును

గాను ఆమె చాలావ్యథపడుతోన్నదన్నీ ఏదోవిధంగా తన యీ వ్యథను తొలగించుకొనేందుకు యీమె నిజముగానే ప్రయత్నిస్తున్నదన్నీ తెలుసుకొన్నప్పటికే నరేంద్రుడికి ఎక్కడలేని ఆనందము వచ్చింది. అయినప్పటికీ, యీ విషయాన్ని అంగీకరించకూడదు. దీనిని వీడనేందుకు అధికారంలేనో దానిని విడిచితే అతడు ఎలా నిలువగలడు? ఇంకొక పెద్దవిషయమున్నది. విజయ ఆవేశవశయై నీలానుగురించి ఏదో చెప్పకపోయినప్పటికీ, చివరవరకు నీలానుని ప్రతిరేకించి తన యీ సంకల్పాన్ని కార్యరూపంలో ఏవిధంగానూ తేలేదు. అందువల్ల ఆమెకు సిగ్గు, వ్యథ ఎక్కువ అవుతోంది కాని, మరేమీకాదు.

కొంచెము సేపటివరకు వంచియున్న విజయముఖము వైపు స్నేహపూర్ణ దృష్టితో చూసి పరిహాసపూర్వకమైన స్వరంతో నరేంద్రుడు "మీ మనసులోనున్న సంగతి తెలిసింది. బీదవారికి ఏదో పెద్ద సహాయం చెయ్యాలని చూస్తున్నారు అంతేనా?"

సహజంగా యీ సంగతి నేడు మరొకసారి వచ్చింది. కానీ మాటల చెప్పటవలె విజయముఖము వెనువెంట ప్రసన్నమైపోయింది. ఆమె ఉదాత్త స్వరంతో మనస్సుపైబడి—"ఈ మాటవల్ల నాకు ఎంత కష్టం కలుగుతుందో మీకు తెలుసా?"

నరేంద్రుడు చిరునవ్వు నవ్వుతూ—"అయితే అసలుసంగతి ఏమిటి?"

నేను మొదటినుంచీ హృదయపూర్వకంగా సత్యాన్ని చెప్తూవస్తున్నాను. మీ మనస్సు పరిశుద్ధంగా లేకపోవటంవల్ల నా మాటలు నమ్మలేకుండా వున్నారు. మీరు చేయలేనివ్వండి నేను కోటీశ్వరురాలినే కావచ్చును, నాకెందుకు? నేను కేవలం మానవత్వంగా లక్షలు పంచిపెట్టటకొంకే ఉంచినవి మీకు తిరిగి ఇస్తున్నాను."

నరేంద్రుడు ఆశ్చర్యంతో గంభీరస్వరములో —"ఇది మళ్లీ మొదటికొచ్చినట్టున్నది— పోనివ్వండి. మీ తండ్రిగారి ఆజ్ఞను.



వారిసంభాషణలో ఏమాటా వినిపించకపోయినప్పటికీ విజయ ఆవృద్ధుని మనోభావమును సులభంగానే గుర్తించగలిగింది. కొంచెంసేపు అయాక, వృద్ధుడు ఆ క్షత్రవాణ్ణి విడిచిపెట్టి కచ్చేరీ భవనంవైపుకు వెళ్ళిపోయాడు పరేశుడు యింటివైపుకు వస్తూవున్నాడు విజయ కిటికీలోనుంచి పరేశుని తనవద్దకు రమ్మని చేసౌంజ్ఞచే పిలచి దగ్గరకురాగానే—"బాబుగారు నిన్ను ఏమిఅడుగుతున్నారురా?" "సాహెబుగారి దగ్గిర్నించి డబ్బులు తీసుకొని గాలిపడగ దారంకొనక్కొనేందుకు వెళ్ళలేదూ రాణీగారూ? డాక్టరుబాబు భోజనంచేసేటప్పుడు నేను యింట్లోవున్నానా?"

"లేదు"

"మరి? పెద్దబాబుగారు అంటున్నారుగదా ఏమిమాట్లాడుతున్నారో చెప్పకపోతే వెధవా నిన్ను సిపాయీలచేత పట్టించి జలగలతో కరిపించేట్టు చేస్తానన్నారు. నేను అన్నానుగదా "ఈకొత్తదర్వాను మీతో అబద్ధాలు చెప్పాడు అమ్మగారు నన్ను పరుగెత్తుకువెళ్ళి ఆ డాక్టరుబాబును పిలుచుకురా; మంచి గాలిపడగ దారంకొనిపెడతానన్నారు, అందుకని నేను పరుగెత్తుకువెళ్ళా అంతేగా? పెద్దబాబుగారితో యీ సంగతి చెప్పటోకండి అమ్మగారూ? మీతో యీ సంగతి చెప్పవద్దన్నారు."

వృద్ధుడితో యీసంగతి చెప్పనని పరేశునికి మాటయిచ్చి, విజయ పరేశుణ్ణి పంపివేసి, తనచేతులోవున్న ఖాతాపుస్తకమును మళ్ళా తెరచింది. కాని అప్పుడు ఆమెదృష్టికి ఖాతాపుస్తకంలోవున్న అంకెలూ, అక్షరాలూ, అన్నీ అలికివేసినట్లు కనిపించసాగాయి. రాత్రంతా నిద్ర లేకుండా మేల్కొనివుండటంవల్ల ఎఱ్ఱనైన నేత్రములు రెండూ సహింపరాని కోపమువల్ల అగ్నిశిఖవలె మండసాగెను. కొంచెంసేపు అయినతరువాత రాసవిహారి కర్రచప్పుడు చేసుకొంటూ లోపల ప్రవేశించెను. విజయదృష్టి తనవైపు మరలునట్లు చేయుటకుగాను ఒకచిన్నదగ్గుదగ్గి, కుర్చీని దగ్గరకు యీడ్చుకొని, దానిపై కూర్చొనెను.

విజయ తన హృదయమును అణచుకొని, తలఎత్తి —"రండి ఇవ్వాళ ప్రొద్దున్నే మ

రాసవిహారి వెంటనే ప్రశ్నకు జవాబివ్వకుండా. అతికంగారుగా —"నీకళ్ళు చాలా ఎర్రగావున్నాయే! జలుబూ గిలుబూ చెయ్యలేదుగదా?"

విజయ తలవూపి —"లేదు.

రాసవిహారి ఆమాటను వినలేనివానివలె—"నువ్వు 'లేదు' అంటే ఎలానమ్మను? కళ్ళు ఎంత ఎర్రగావున్నాయోచూడు? రాత్రి నిద్ర సరిగా పట్టలేదా. లేకపోతే—"

"ఏమీలేదండీ!"

"అయితే కళ్ళు ఈవిధంగా ఎర్రగావుండేందుకు ఏదోకారణం—"

విజయ అతనితో వాదించకుండా తనపనిలో తాను నిమగ్న అయింది, ఆదిచూచి రాసవిహారి మాట మధ్యనే ఆపివేసి, కొంచెంసేపు ఆగినపిమ్మట —" ఎండకు ఘుడిసి ప్రొద్దున్నేవచ్చానువిజయా. ఒకసారి పాతకాగితాలన్నీ చూడాల్సివుంది. చౌదరులు ఘోష్‌పాడ సరిహద్దు విషయంలో దావా వేయబోతున్నారని తెలిసింది."

జమీందారీకి సంబంధించిన అత్యవసర కాగితములను అన్నిటినీ వనమాలి తనవద్దనే వుంచుకుంటూ వుండేవాడు. ఇందుకు ఒకకారణం, యీకాగితాలతో ఎప్పుడూ పనివుండకపోవటమూ. రెండవకారణము ఇతరుల చేతిలోవుంటే అవి పోతాయేమోననే భయమూనూ. ఈ కారణాల వల్ల వనమాలి ఒక్కరోజుకూడా ఆకాగితములను యితరులవద్ద వుండనిచ్చేవాడుకాదు. విజయ కలకత్తానుంచి యీవూరు వచ్చేటప్పుడు ఆకాగితముల నన్నింటినీ తనవెంటతీసుకువచ్చి తన పడకగదిలో యినుప పెట్టెలో జాగ్రత్తగా దాచివుంచింది. విజయ తలఎత్తి —" వాళ్ళు దావా వేస్తారని మీతో ఎవరుచెప్పారు?"

"ఎవరూ చెప్పలేదు. గాలితోమాట్లాడి తెలుసుకోవాలి అవుసరం వస్తే! అలాకాకపోతే యీత పెద్ద జమీందారీ ఎలానడుస్తుందనుకున్నావు?"

"వాళ్ళు ఎంతభూమికి దావా వే[illegible]రు?



రాసవిహారి లోలోపల లెఖ్ఖకట్టి—"తక్కువగా వుండదు. షుమారు రెండు బీఘలు వుంటుంది "

విజయ నిర్లక్ష్యభావముతో—"ఇంతేనా! తీసుకుంటే తీసుకున్నారు లెండి! ఈ కాస్త భూమికోసం దావాచేసి వేలకు వేలు నాశనం చెయ్యటం నాకు ఇష్టంలేదు?"

రాసవిహారి అపరిమితమైన విస్మయముతో—"నీలాటి చదువుకున్న పిల్ల యిలా మాట్లాడుతుందని ఎప్పుడూ అనుకోలేదు! ఇవి జమీందారీ వ్యవహారాలు! ఇవ్వాళ రెండుబీఘలేగదాయని వదలిపెట్టి వూరుకుంటే రేపు రెండువందల బీఘలు పోగొట్టుకోవలసి వస్తుందేమో?"

ఈ మాటకుకూడా విజయ చలించినదికాదు ఆమె సహజస్వభావముతో—"రెండువందల బీఘలు తీసుకుంటారు అనేందుకు ఏమీ అవకాశంలేదు. ఇప్పుడు అంతపోలమూ పోవటల్లేదు. ప్రతిసామాన్య విషయానికీ కోర్టుకెక్కటం నాకు ఏ మాత్రమూ సమ్మతంకాదు"

రాసవిహారికి యీ మాట చాలకష్టాన్ని కలిగించింది అతడు మాటిమాటికీ తలవూపుతూ—"అలా సీలుకాదుబిడ్డా, అలావీలుగాదు నీ స్వర్గస్థుడైన తండ్రి యీ భారమునంతా నాపై వదలిపోయాడు. నేను బ్రతికివున్నంతవరకూ రెండు బీఘలకేకాదు, రెండు అంగుళాలకుకూడా వ్యాజ్యం వెయ్యకుండా వూరికే వదిలిపెట్టను! అలా వదలితే నేను చాలా అధర్మము చేసినవాడను అగుదును! ఇదేగాక పాతకాగితాలు చూడవలసిన పనులు యింకా చాలావున్నాయి. కొంచెంశ్రమతీసికొని వెళ్ళి తీసుకురా అమ్మాయీ"

విజయ లేచేప్రయత్నం చెయ్యలేదు. కాని ఆమె—"ఇంకా కారణాలు వున్నాయా ?"

"అవును"

"ఏమిటీ?"

రాసవిహారి లోలోపల ఎంతకోపంతో వున్నప్పటికీ, పైకి తెలియ విప్పకుండా—"ఒకటా రెండా నోటితో చెప్పేందుకు?" ఇదేసమయములు నాయబు లెఖ్ఖలపుస్తకములను తీసుకొని వెళ్ళేందుకు నెమ్మదిగా గదిలో ప్రవేసించెను. విజయ సిగ్గుపడి వెంటనే—"ఇప్పటివరకూ ఏమీచూడ లేదు: మూడవయామువేళ వచ్చితీసుకువెళ్ళండి."

నాయబు "అలాగేలెండి" అని వెనుకకు మరలెను. ఇంతలోనే విజయ అతనిని పిలచి —" కచ్చేరీలో క్రొత్తగా ప్రవేసించిన దర్వాను వున్నాడే, అతడు వచ్చి ఎన్నాళ్ళయిందో మీకు తెలుసా?"

నాయబు—"సుమారు మూడు మాసాలవుతుంది."

"ఎన్నాళ్ళైనాకానివ్వండి. అతడితో పనిలేదు. ఇంకా ఈ నెల 15-20 రోజులువుంది, అయినప్పటికీ యీ నెలకు పూర్తిగా జీతం యిచ్చేసి అతడికి పంపించివెయ్యండి. తెలిసిందా?"

నాయబు ఆశ్చర్యపడి విజయ ముఖమువైపు చూడసాగెను, అతడు చేసినతప్పు ఏమిటో అడుగుదామని అనుకున్నాడు కాని సాహసించలేకపోయాడు.

విజయ యిది కనిపెట్టి—"అతడు ఏదోతప్పుచేశాడని తొలగించుట లేదు. నాకు అతడు మంచివాడుగా కనిపించలేదు అందుకని వద్దంటున్నాను. జీతం నెలకు పూర్తిగా యివ్వండి"

రాసవిహారి ముఖము ఒకక్షణంసేపటివరకు కందిపోయింది: వెంటనే అతడు తనకోపమును వశపరుచుకొని నవ్వి—"ఏ దోషమూ లేకుండా పనిలోనుంచి తొలగించుట మంచిదా?"

విజయ ఏమీ జవాబివ్వకుండుటచూచి, నాయబు ధైర్యము తెచ్చుకొని—"అయితే అతణ్ణి"

"అవును తొలగించాలి, ఇవ్వాళే." అనిచెప్పి మరల ఖాతాపుస్తకమును చూడసాగింది విజయ. నాయబు అప్పటికీ ఆశపెట్టుకొని

3-4 సెకండ్లపరిమన్నండి వెళ్ళిపోయాడు. రాసవిహారి 4, 5 నిముసిముల వరకు స్తబ్ధభావముతో మూర్ఛసివుంచెను.

ఆవిధంగా కొంతసేపు కూర్చున్నతరువాత రాసవిహారి తనమొదటి విన్నపమును మరల చెప్పుచూ"కొంచెంశ్రమతీసుకొని లేవాలి అమ్మాయీ! పాతరికార్డుఅంతా యివ్వాళ మొదటినుంచి చివరవరకూ చదివితీరాలి!"

విజయ ఎరలఎత్తకుండానే—"ఎందుకు?"
చెప్పానుగా, పనివున్నదని అప్పటికి మాటిమాటికి అదేమాటను వ్యర్థంగా చేప్పేందుకు నాకు తీరికలేదు విజయా!"

విజయ ఖాతావైపుచూస్తూనే నెమ్మదిగా—"అమాట మీరు చెప్పారు లెండి; కాని కారణంఏమిటో ఒక్కటికూడా చెప్పలేదు."

"కారణం చెప్పనిదే నీవు లేవవా?" అని క్షణంసేపు ఆగాడు వృద్ధుడు. కాని అతడు యికధైర్యంతో వుండలేక—"అంటే దానిఅర్థం నామీద నమ్మకం లేదనేదా? అంతేనా?"

విజయ దీనికికూడా జవాబు చెప్పకుండానే తలవంచుకొని ఖాతా పుస్తకములను పరీక్షిస్తూ కూర్చున్నది. ఆమె ఆవిధంగా వూరుకొనుటవల్ల వృద్ధునికి పట్టరానంత కోపంవచ్చింది. అందువల్ల అతడిముఖం నల్లబడి పోయింది. అతడు చేతికర్రను గచ్చుపైకొట్టి—"నీవు ఏ కారణంవల్ల నన్నింతగా అవమానిస్తున్నావు విజయా? ఎందుకని నామీద అపనమ్మకం కలిగింది?"

విజయ శాంత, స్థిరస్వరంతో—"నన్ను మీరూ నమ్మటల్లేదు! నాడబ్బుతో నామీదనే గూఢచారులను నియమిస్తే నామనస్సు ఎలా వుంటుందో మీలాటి అనుభవజ్ఞులైన వృద్ధులకు తెలియకపోదు. అలాంటి పరిస్థితిలో నా ఆస్తికి అంతకూ ప్రాణంలాటివైన కాగితాలను మీకు యిచ్చేందేకు నేను సందేహించుట అస్వాభావికమా? అది మిమ్మలను అవమానించుట యగునా?"

రాసవిహారి ఏమీ మాట్లాడలేదు। నిశ్శబ్దంగా కూర్చున్నాడు। కలకత్తాలో అతిగారాబంగా పెరిగిన ఒక అజ్ఞానబాలిక తన యీ పన్నాగము తెలిసికోగలుగుతుందని అతడు ఎన్నడూ తలంచలేదు. అంతేగాక యీ అమాయిక బాలిక యీ సంగతిని తెలిసికొన్నప్పటికీ తన ఎదుట ధైర్యంగా అడుగగలదని అతడు కలయందైనను భావించలేదు।

రాసవిహారి చాలసేపటివరకు ఏమిచేయుటకునూ తోచక చివరకు ఒకసారి మరల ఆమెతో వాదించుటకు సంసిద్ధుడయ్యెను. ఇలాటివ్యక్తులకు గల అంతిమమైన అమోఘ అస్త్రాన్ని అతడు పొదినుంచితీసి ఆ అసహాయసుగు బాలికపైని నిర్దయతో ప్రయోగించేందుకు సిద్ధపడి "వనమాలి గౌరవాన్ని కాపాడేందుకే యీ పని చేసేందుకు నేను సిద్ధపడ్డాను. మిత్రుని కర్తవ్యం అగుటవల్ల నా కర్తవ్యంగా ఎంచి నీపై యింతశ్రద్ధతీసుకోవలసి వచ్చింది. జారిపోయే ఒకతుంటరిని మనకు ఏమాత్రమూ సంబంధించని వానిని పత్రవాసిని పంపి యింటికి పిలిపించుకొని చిన్నరోజుల్లా అతడితో గడిపి, అన్నపానాదుల నొసంగుటలోగల భావంఏమిటో నేను తెలుసుకోలేను అనుకున్నావా? అంతేకాదు ఆరోజు అర్ధరాత్రివరకూ వాడితోనవ్వుతూ సరసాలాడుతూ కూర్చున్నప్పటికీ నీకు తృప్తికలుగలేదు. ఆరాత్రి అతగాడి కలకత్తాపోకుండా ఏదో తంత్రంపన్ని అతణ్ణి వుంచేశావు. ఇలా పరాయి వాడితో వుండేందుకు నీకు సిగ్గులేదూ! లోకులు ఏమని మనను అనుకొంటారో అని భీతిపడవద్దూ! నలుగురిలోనూ తలఎత్తుకు తిరిగేందుకు వీలులేకుండా పోయింది।"

ఇతడిమాటలు అంత కటువైనవీ, అసత్యమైనవీ, మర్మభేదకలుగానూ వుండకపోయినట్లైతే విజయ అవమానము, క్రోధముల వల్ల విహ్వలయై మొదటిలోనే అతనితో ప్రతివాదమొనర్చేదిది. కాని ఆ ఆఘాతము ఆమెను చివి వూరుకొనునట్లు చేసినది.

రాసవిహారి వక్రమైన నేలచూపులతో విజయముఖంవైపు చూస్తూ, తన బ్రహ్మాస్త్రము ఆమెపై అమోఘంగా పనిచేయుటను కనుగొని మిగుల తృప్తిపొంది క్షణముసేపటివరకు ఏమీ అనక వూరకొని [illegible]

మరల—"ఇదంతా బాగున్నదా? ఈ అపనిందను నివృత్తిచేసుకొనేందుకు ప్రయత్నించుట నా కర్తవ్యముకాదా?"

విజయ అదేరీతిని మెదలకుండా కూర్చొనుటచూచి మరల "వీల్లేదు మెదలకుండా వూరుకొనేందుకు వీల్లేదు. నీవు దీనికి జవాబు చెప్పాలి" అప్పటికీ విజయ ఏమీ జవాబివ్వక పోవుటచూచి, చేతికర్రను నేలపైబాది "వూరుకుంటే పనికిరాదు. ఇవన్నీ సంఘకట్టుబాటులు జవాబు చెప్పితీరాలి."

ఇప్పటికి విజయ తలఎత్తింది. ఆమె పెదవులు కంపించినవి, అయినప్పటికి శాంతభావముతో నెమ్మదిగా—"సంఘకట్టుబాటులు ఏమైనా కానివ్వండి అబద్ధపు మాటలకు నేను ఏమని జవాబు చెప్పను?"

రాసవిహారి తీవ్రముగా—"అయితే వీటిని అన్నిటినీ అబద్ధాలని ఎగరగొట్టాలని చూడదలచావా?"

విజయ మరల కొంచెముసేపుఆగి, కోమలకంఠంతో—"నాకు ఎగురగొట్టాలనిలేదు బాబుయిగారూ! ఈ అపవాదు మిధ్యయని చెప్పవలెనని నా కోరిక ఇది ఎంతవరకు అబద్ధమో మీకే అందరికంటె బాగాతెలుసు అని చెపుతున్నాను. రాసవిహారి తటపటాయించాడు. ఆమె చెప్పిన జవాబులోగల మొదటిభాగాన్ని వినేందుకు అతడు సిద్ధంగానేవున్నాడు కాని రెండవభాగం వింటానని ఆశించలేదు. ఎట్టిపరిస్థితిలోకూడా విజయ తనను (రాసవిహారిని) అబద్దాలకోరుఅనీ, అసత్యారోపణచేసి, అపఖ్యాతి తెస్తున్నావనీ అని తనపై నేరారోపణచేస్తూ తనతోనే అంటుందని అతడు ఎన్నడూ తలంచలేదు. దీనికి ఎదురు చెప్పేందుకు అతడినోటినుండి ఏమాటారాలేదు. కేవలం విజయ మాటలనే—"ఇందలి అసత్యాన్ని నేనే బాగాఎరుగుదునా?" అని రెట్టించుకొన్నాడు.

విజయలేచి నుంచుని—"తమరు గురుజనులు మీతో యిలాటి విషయాలుతెచ్చి తర్క వితర్కాలు చేసేందుకు నాకు మనస్కరించుట లేదు. కాగితాలుమాట అలావుంచండి దావావెయ్యాల్సిన అవసరంవస్తే నేనే కబురుచేస్తానండి" అనిచెప్పి ప్రక్కనున్న గుమ్మములోనుంచి విజయ లోపలకువెళ్ళిపోయింది.

22

విజయ ప్రప్రథమంగా ఏదోవిధంగా రేపుప్రొద్దున్నే యిక్కడ్నించి కలకత్తాకు వెళ్ళిపోయి యీ వేటగాండ్రనుంచి తనను రక్షించుకుందామని అనుకున్నది. కాని ఆ ఉద్రేకము యొక్క మొదటిదెబ్బ బయటపడగానే ఆ విధంగా కలకత్తా వెళ్ళినందువల్ల యీ వేటగాండ్రు పన్నినటువంటి తన కంఠాన్ని బంధించి వుంచు చేకాకుండా అపఖ్యాతి అనే కళంకాన్ని కూడా వెంటదీసికొనిపోయి అచ్చటి వాతావరణాన్ని కలుషితమొనర్చవలసి వస్తుం దని తలచింది. అలాటి పరిస్థితిలో కలకత్తా సమాజములో మటుకు తాను ఏ విధంగా తలఎత్తుకు తిరగగలదు? ఇక యిక్కడకూడా తిసగదివదలి బయటకు వచ్చేందుకు ఆమెకు కష్టమనిపించింది. రాసవిహారి తనను వదలిపెట్టేందుకు యీ పన్నాగం పన్నలేదనిన్నీ, తనను పూర్తిగా చేత పట్టుకొనుటకే యీ అసత్య నిందారోపణచేసినాడనిన్నీ అతడు పూర్తిగా నిరాశచెందేవరకూ యీ అపనిందను బయటకు బాగాతెలుసు. అయినప్ప టికీ పై ఘటనజరిగిన రెండురోజుల తరువాత కచ్చేరీగుమాస్తా ఖాతాపుస్త కములమీద సంతకములు చేయించికొని పోవుటకు వచ్చినప్పుడు ఆరోగ్యం బాగాలేదనే నెపమును కల్పించి విజయ ఆపుస్తకములను తన నౌకరుద్వారా పైకి తెప్పించుకొన్నది. ఎవరిద్వారానైనా తమకు జరిగిన సంభాషణ బయటకు పోయిందేమోననే సంశయమువలన కలిగిన సిగ్గువల్ల తనవద్ద పనిచేయు గుమాస్తాను చూచేందుకుకూడా ఆ విడకు యిష్టంలేక పోయింది.

ఒకవిషయ్యానికి ఆమె ఎలాభయపడుతున్నదో అలాగే జరగాలని హృదయపూర్వకంగా ఆశిస్తూకూడా వున్నది. అది తనతండ్రివ్రాసిన ఉత్త రములను తీసుకొని నరేంద్రుడు స్వయంగా వచ్చునని కాని 5-6 రోజుల తరువాత తపాలాబంట్రౌతుద్వారా యీ సమస్య పరిష్కరింపబడ్డది. వుత్తరాలువచ్చాయి. తపాలాలో కాని నరేంద్రుడు స్వయంగారాలేదు. అతడు ఎందుకురాలేదో తెలుసుకొనేందుకు ఆమెకు ఎక్కువసేపు పట్ట లేదు. రాసవిహారి ఏదో నెపంపెట్టి అతడు తనయింటికి రాకుండా

చేశాడేమోనని ఆమెకు విచారం కలిగింది. ఉత్తరాలు రెండింటినీ చేత పుచ్చుకొని విజయ యీ విధంగా ఆలోచించ సాగింది, ఇంత సులభంగానే అతడు యీ అపనిందను నమ్మి, తన యింటికి వచ్చుటకు మానివేసినచో ఈ అప్రతిష్ఠను అది అసత్యమైనప్పటికీ ఎవరని అంటగాకొని మొయ్యను? అయితే అతడు యీ అసత్యమైన అపకీర్తిని నిజమని నమ్మి తనను కూల ద్రొబ్బి బూడిదపాలొనర్చునా!

ఈ రీతిని కొయ్యబొమ్మవలె చలనములేకుండా కూర్చుని ఆమె ఏమేమో తలపోయసాగినది. ఆమెకు యీ విచారమునకు అంతమే కనిపించలేదు చాలసేపటికి ఆమె లేచి నిలబడింది. అప్పుడు తన స్వర్గస్తుడగు తండ్రి వ్రాసిన రెండు ఉత్తరములను నెత్తిపై పెట్టుకొని ఏడ్వసాగెను. కన్నీరు ధారలుగా ప్రవహించసాగెను. ఎన్నోమారులు కన్నీటిని తుడుచుకొని ఆ వుత్తరములను చదువుటకు ప్రయత్నము చేసెను: కాని మాటిమాటికి వచ్చుచున్న కన్నీటివల్ల దృష్టి సరిగా నిలువనందుచే చదువజాలకపోయెను చివరకు చాలసేపటికి. చాల ప్రయత్నించి, వుత్తరాలు చదివింది; అప్పుడు ఆమెకు తనతండ్రియొక్క కోరికఏమో స్పష్టముగా తెలిసెను. ఒకనాడు తనతండ్రి తనకు తగినవరునిగా నొనర్చు ఉద్దేశ్యముతోనే, నరేంద్రుని విదేశములకు పంపించి. సుశిక్షితు నొనర్చుటకు ప్రయత్నించెను—అని విజయకు స్పష్టముగా అర్థమయ్యెను. ఈ, తనతండ్రియొక్క అభీష్టము మరెవరికీ తెలియకపోయినప్పటికీ. రాసవిహారికి తెలిసియుండుననే నమ్మకము కూడా విజయకు ఆవుత్తరములు చదువుటవల్ల కలిగినవి.

మరి ౫, ౬ దినములు గతించిన తరువాత ఒకనాడు ఉదయమున విజయ నిదురమంచము నుంచి లేవగనే, యింటియందు తాపీపనివాండ్రు, కూలీలు పనిచేయుటను చూచెను. వారు ఇంటియందలి అన్ని భాగములకు సున్నము చేయుట, అలంకరించుట. మరమ్మతులను చేయుచుండిరి. వీనికి గల కారణము అకస్మికముగ ఆమె యోచించగనే ఆమె శరీరమంతయు వేదనతో కూడియుండెను. తన వివాహమును జరిగించుటకు నిర్ణయింపబడిన పూర్ణిమాతిథినాటికి వారము రోజులు మాత్రమే వుండుట. ఆమెకు తెలియనయ్యెను.

పగలల్లా అతిమరుకుగా పవిసాగుచున్నది. కాని, పాపమా అమాయక జాలిక పనివాండ్రలో ఎవరినికూడా ఎవరు చెప్పుటచే చేయుచున్నారని గాని, తనకు తెలియకుండా ఎందుకు చేయుచున్నారనిగాని అడుగజాలక పోయెను.

నేడు మూడవరోజూమున, చాల దినములతరువాత, కళాహైయా సింహాని వెంటవిడుకొని, నదిఒడ్డుకు షికారువెళ్ళుటకు విజయ బయలు దేరినది. అకస్మికంగా దయాళుబాబు, వెళ్ళబోయే సమయమునకు వచ్చి—"నీకోసమే వెతుకుతున్నాను" అన్నారు.

విజయ ఆశ్చర్యపడి, కారణము అడిగినపిమ్మట అతడు—"అమ్మాయీ, యిక ఎక్కువ రోజులు గడువులేదు; త్వరలోగా ఆహ్వాన పత్రములు అచ్చువేయవలసియున్నది. నీచుట్టపక్కములు, ఇష్టమిత్రులు, ఆత్మీయులు మొదలైనవారి నందరినీ ఆదరపూర్వకముగా పిలుచుకురావల సియున్నది. అందువల్ల వారి పూరు-పేరులు మొదలైనవన్నీ తెలుసు కున్నావో—"

విజయ కటువుగా —

"ఆహ్వానాలు నా పేర అచ్చు వేయిస్తాన్నారా,"

దయాళుబాబుకు లోలోపల, యీవివాహము విజయకు సుఖకర మైనదికాదని తెలుసు. అందువల్ల సంకోచించి—"లేదుబిడ్డా, నీపేర వేయించుటలేదు. రాసవిహారిబాబు పెళ్ళికూతురువైపునా ఆహ్వానాలు పంపుతొన్నారు."

"ఆయనే యిలావిశ్వయించారా?

"అవును, వారే"

"అయితే యిదికూడా వారేనిర్ణయిస్తారు. వారియిష్టమువచ్చినవారికి పంపమనండి నావారు ఎవరూ లేరు."

దయాళుబాబు దీనికి ఏమి జవాబుచెప్పలేక పోయారు. నడుస్తూ, నడుస్తూ మార్గమధ్యమున మాట్లాడుకుంటూ వెళ్ళారు, విజయ అకస్మి

కంగా — "ఆరోజున నరేంద్రబాబుకు యిచ్చిన ఉత్తరాలు, మీరు చదివారా?"

"లేదుబిడ్డా ఇతరుల ఉత్తరాలు నేనెందుకు చదువుతాను? వాటిమీద నరేంద్రుడితండ్రిపేరు చూడగానే, అవి అతనివిఅనుకొని, అతనికి, ఇచ్చేశాను. నిన్ను అడిగి యిద్దామా-అని అనుకొన్నాను; కాని-ఏమైనా తప్పు జరిగిందానావల్ల?"

వృద్ధుడు సిగ్గుపడుటనుచూచి, విజయ స్నేహపూర్వకమైన సహజ స్వరముతో—

"ఆయన తండ్రివస్తువును, ఆయనకు యిచ్చారు. తప్పేముంది. ఆయన వీటినిగురించి మీతో ఏమైనా చెప్పారా?"

"లేదు, ఏమీచెప్పలేదు. ఏమైనా తెలుసుకోవలసివుంటే, రేపు అడిగి తెలుసుకుంటాను."

"రేపే ఎలాచెప్పగలరు?"

"చెప్పగలనని నావిశ్వాసము. యిప్పుడు వారు ప్రతిరోజూ మాయింటికి వస్తున్నారు."

విజయ శంకించి, "మీయింట్లో మళ్ళాఏమైనా జబ్బుగావున్నదా? నాతో చెప్పనేలేదే?

దయాళువు నవ్వి — "లేదు, లేదు. నరేంద్రుడి మందు. భగవంతుడి దయవల్ల ఆమె కులాసాగానే వున్నది" అనిచెప్పి, వృద్ధుడు రెండు చేతులూ జోడించి భగవంతునకు నమస్కరించెను.

విజయయొక్క ఆశ్చర్యమునకు మేరలేకపోయెను. ఆమె దయాళువైపు చూచుచూ — "అయితే, వారు రోజూ ఎందుకువస్తున్నారు?"

"ఏమీకారణం లేకపోయినప్పటికీ, జన్మభూమిమీద మమత్వము అంత తేలికగా పోతుందా విజయా? అదీగాక, ప్రస్తుతం కలకత్తాలో పని యేమంతలేదు. అక్కడ నా అనేవారుకూడా విశేషించి ఎవరూలేరు,

అందువల్ల సాయంత్రానికి మాయింటికివచ్చి కాలం గడుపుతున్నాడు. మా యింటిఆడపడు అతడిని కన్నకొడుకువలె అపేక్షగా చూసుకొంటున్నది. అంత ఆపేక్షగా చూసుకోదగ్గవాడు కూడాను.—వస్తూవస్తూ మాటలధోరణిలో యింతవరకూ వచ్చాము. మాయింటికివచ్చి చూద్దుగానిపద."

"పదండి" అని విజయ నూతనసమాజ మందిరముచైపుకు వెళ్ళ సాగింది. దయాళు—"ఇంత నిర్మలచరిత్రగలిగి, సత్స్వభావంకలిగివున్న వానిని నాజీవితంలో యింతవరకూ ఎక్కడా చూడలేదు. నళినికి బి. ఎ., ప్యాసయాక డాక్టరీ చదువుదామనివుంది. నరేంద్రబాబు ఆమెకు యీవిషయంలో ఉత్సాహం కలిగించి, ఎంతోసహాయం చేస్తోన్నాడు. అతడి యీ శిక్షణము, సహానుభూతులకు మేము జీవితమంతా కృతజ్ఞులము ఋణస్థులము అవవలసివున్నది"

విజయకు ఉలికిపడినట్లనిపించింది. ప్రతిరోజూ సాయంకాలం తలకత్తాసుంచి యింతదూరంవచ్చి కాలం గడిపేందుకు గల కారణం ఏమిటా—అని హృదయము కలవరపడసాగింది. దయాళుబాబు వెనుకకు తిరిగిచూచి, స్నేహార్ద్రస్వరముతో—"అలిసి పోయినట్లున్నావు బిడ్డా? పోనీలే, ఇవ్వాళ్ళకు మానవచ్చులే.

"లేదు, పదండి."

ఆమె రానురాను నెమ్మదిగా అడుగులు వేయుచుండుటవల్ల దయాళుబాబు, ఆమె అలసిపోయినదని తలచెను. ఆమె ముఖమునే చూచినట్లైతే, అతడు యీమాటను అనెడివాడుకాదు.

దయాళుబాబువంటి, సరళస్వభావముగలవానికి విజయ అడుగడుగుకూ ఏరీతిని తడబడిఅడుగువేయుచున్నదో కనుగొనుట అసంభవమే. అందువల్ల అతడు తన ధోరణిలోనే "నరేంద్రబాబు సహాయంవల్ల నళిని, యీమధ్యనే ఎన్నో వైద్యగ్రంథాలు చదివింది. వ్రాత-కోతల్లో ఇద్దరికీ మంచి ఉత్సాహంవుంది"

చాల సేపటివరకూ మెదలకుండా నడచినతరువాత విజయ నెమ్మదిగా—"మీకు యింకేసందేహమూ కలగట్లేదా?"

"సందేహం దేనికి?"

విజయ వెంటనే యీప్రశ్నకు జవాబు చెప్పలేకపోయింది. ఆమె గుండె బ్రద్దలైపోతున్నదా అన్నట్లుండెను. మరికొంచెం సేపటికి ఆవేదనను అణచుకొని, విజయ—"నళిని గురించిన ఆయన మనోభావాన్ని స్పష్టంగా తెలుసుకోవటం మంచిది" అంది. దయాళుడు దానికి ఆమోదిస్తూ "అవును. నిజమే. కాని, దానికి యింకా చాలగడువుంది. నా అభిప్రాయంలో వారియిద్దరికీ యింకా ఎక్కువ పరిచయం కావివ్వాలనివుంది. అంతకుముందు ఏమీచెప్పకుండా వుండటమే మంచిది."

విజయ, యీప్రశ్న యితరులకుకూడా తట్టినదని తెలుసుకున్నది. అందువల్ల కొంచెముసేపుఆగి—"ఇలా ఆలసించుటవల్ల నళినికే నష్టం కలుగుతుంది. ఆయన మనోభావాన్ని స్థిరమొనర్చుకొనేందుకు కొంచెం ఆలస్యంకావచ్చు; కాని యీలోగా నళిని—"

సంకోచమువల్ల, వ్యధవల్ల ఆతరువాత విజయ నోటినుండి మాట రాలేదు. దయాళుబాబు యీ సమస్యను గురించి ఎక్కువ శ్రద్ధగా ఆలోచించినట్లు కనిపించదు. అందువల్ల అతడు సంశయముతో —"నిజమే. నాభార్యవల్ల విన్నసంగతి నీకుచెప్పాను. నరేంద్రుడిమీద మాకు బాగా నమ్మకం వున్నది. ఆయనవల్ల ఎవరికైనా నష్టంగాని అన్యాయంగాని పొరపాటునైనా కలుగుతుందని మేమెవరమూ అనుకోము."

అతడు అనుకోకపోవచ్చు. కాని, అప్పటికే, ఎంతన్యాయం జరిగిందో కేవలం అంతర్యామికే ఎరుక.

వారు దయాళుని యింటికి చేరునప్పటికి సంధ్యాసమయపు అంధకారము దట్టమయ్యెను. ఒక టేబులుకు రెండువైపులా వున్న కుర్చీలలో నళినీ, నరేంద్రుడు కూర్చొని, యిద్దరూ దేనినిగురించియో ఆలోచించుచుండిరి. ఎదురుగా ఒక పుస్తకము తెరచియుండెను. చీకటిపడుటచే పుస్తకమునందలి అక్షరములు సరిగా కనిపించకపోవుటవల్ల, యిద్దరూ ఆగ్రంథమునందలి విషయములపై నోటితో ప్రశ్నలు - జవాబులు చెప్పుకొనుచుండిరి. నళిని ముఖము గుమ్మమువైపు వుండెను. అందువల్ల ఆమె

విజయను ముందుగాచూచి, ఆనందపూర్వకముగా ఆదరముతో, ఆమెకు స్వాగతమిచ్చెను. విజయ ముఖము వికటమైన వేదనవల్ల నల్లబడియుం డుటను సందెచీకటిలో నళిని కనిపెట్టలేకపోయెను. నరేంద్రుడుకూడా వెంటనే కుర్చీనుంచిలేచి నమస్కరించి—"కులాసాగా వున్నారా?" అని ప్రశ్నించెను

విజయ, నమస్కారమునకు ప్రతి నమస్కారమూ చెయ్యలేదు, ప్రశ్నకు జవాబూ యివ్వలేదు. నరేంద్రుని తానుచూడనేలేదన్నటుల ఆతని వైపు వీపునుపెట్టి నళినితో—"మీరు ఒక్కరో వైరారాలేదే?"

నరేంద్రుడు ఎదుటకువచ్చి నవ్వుతూ—"మరి, మీకు నన్ను గుర్తు పట్టలేనట్లేవుంది?"

విజయ శాంతితోకూడియున్న అవజ్ఞతో—"గుర్తుపట్టగలిగిన త మాత్రాన గుర్తుతెచ్చుకోవలసిన అవసరం ఏమున్నది?—అని మరల నళినితో—"పదండి, మీ అత్తయ్యగారిని చూచివద్దాము."

అనిచెప్పి విజయ నళినిని పైకితీసుకొనిపోయింది. నళిని నరేంద్రుని వదలి వెళ్ళుటకు ఇష్టములేక, వెళ్ళుచున్నట్లుండెను. ఓ. 4 మెట్లు ఎక్కినపిమ్మట నళిని నరేంద్రుని పిలచి—"టీ త్రాగకుండా వెళ్ళ పోకండి నరేంద్రబాబూ!" అనెను.

నరేంద్రుడు దీనికి జవాబివ్వలేకపోయాడు. ఆశ్చర్యము, అవమానములవల్ల అతడు కొయ్యబొమ్మవలె నుండిపోయెను. దయాశూన్యముగాదా అతని అప్రత్యాశిత. అచింతిత లజ్జాభాగమును వైనట్లైన ఉపాసనా ముతో మెదలకుండా అచ్చటనే అతనికి దగ్గరగా నున్న సోఫాపైన చతికిలబడెను. అతనికి ఎందుకో ఉండి-ఉండి యీసందేహము కలుగసాగెను—. బయటకు పెల్లుబికినభావమే అతని నిజస్వరూపము కాదు— ... అవమానాగ్నిక్రింద, బాహ్యదృష్టిచాటున, ఏది వున్నదో, ఏమున్నదో కాని, ఉపేక్షగాని అవహేళనగాని కాదు.

కొంచెముసేపు అయినపిమ్మట టీ త్రాగుటకు రమ్మని పైనుంచి పిలుపువచ్చెను. గాని, నేను దయాళుబాబు ప్రార్థనకూడా లక్ష్యపెట్టక నరేంద్రబాబు క్రిందనే వున్నాడు. దయాళుబాబు తనను క్రిందవదలి, తాను పైకివెళ్ళుటకు వెనుకముందులాడుచున్నాడని కనిపెట్టి, నరేంద్రుడు నవ్వి —"దయాళుబాబూ నేను యింట్లోవాడనే! మీకు అంత సందేహమెందుకు! మన గౌరవనీయ అతిథిని సన్మానించునే యిప్పుడు మీకర్తవ్యము మీరు తొందరగా పైకివెళ్ళండి."

దయాళుడు విచారముతోనూ, సిగ్గుతోనూ పైకిపోబోవుచు—"కొంచెంసేపు కూర్చుంటారా?"

నౌకరువచ్చి దీపంవెలిగించిపోయాకు. తెరచివున్న పుస్తకమును తనవద్దకు తీసికొని, తలవూపుచూ నరేంద్రబాబు—"ఎందుకు వుండను!"

షుమారు అరగంటఅయిన తరువాత ముగ్గురువ్యక్తులూ క్రిందికి దిగి వచ్చిరి. నరేంద్రుడు పుస్తకము బల్లపైపెట్టి, లేచి నుంచొనెను. నేను నరేంద్రుడు ఆగకుండా వెళ్ళిపోయినట్లైతే వీరికి అనుకూలంగా వుండేదేమో!

నళిని లజ్జాపూర్వకమైన కోమలస్వరముతో—"మీకు క్రిందికి టీ తెమ్మని చెప్పాను—వస్తూవున్నది నరేంద్రబాబూ."

కాని విజయ నరేంద్రునితో ఏమీ మాట్లాడక పోయినది, అతని వైపుచూడనైనా చూడలేదు. ఆమె మెల్లి మెల్లగా గుమ్మము దాటుటకు వెళ్ళెను, కిటికీపైనుంచి పూలను గుమ్మముప్రక్కన [illegible] వుంచెను; అతడు [illegible] లేచినుంచొనెను. [illegible] విజయ బయటకువచ్చి ఆకాశమునందు మేఘములజాడయైనా లేకపోవుటను చూచెను నిండినాటి అర్ధచంద్రుడు సరిగా ఎదురుగా స్థిరభావముతో విరాజిల్లుచుండెను. ఆమెకు తన భావముల అనుగుణముగ [illegible] రగాని, దూరమునగానున్న ఆకాశముబయట [illegible] ప్రదేశము. [illegible]

వెన్నెలలో విలబడి ఆనందించుచున్నవాయన్నటుల తోచెను. ఎవరితో ఎవరికి ఏలాటి సంబంధమూలేదు. పరస్పరమూలేదు. ఆమెకిదంతయూ ఎవరో తనను విదురసమయములో స్వతంత్రజగత్తునుంచి విడదీ. యీడ్చుకువచ్చి. చిందరవందరగాచేసి విసరి పారవేసెను। అప్పుడు దురమత్తు తొలగిపోయినపిమ్మట పరస్పరము ఒకరినొకరు|అజ్ఞాతవ అపరిచితముగనూ వున్న ఆముఖము వైపు మాటలేకుండా చూచు చున్నారో అన్నటులుండెను.

దారినిపోవుచుండగా విజయకనులమండి కన్నీటిధార ఎడతె ప్రవహించుచుండెను. ఆమెవాటిని తుడుచుకొనుచూ మాటిమాటికి– ఇక నేను వహించజాలను. ఇక పహించుట ఆసంభవము" అనుకొ చుండెను.

ఇంటికి రాగానే రాసవిహారిబాబు ఏదో పనిమీద వచ్చి సాయంత్ర నుంచి కూర్చొని వున్నారని తెలపెను. వినగానే ఆమె హృదయము కఠి మయ్యెను. ఆమె ఏమియు అనకుండానే ప్రక్కనున్న మెట్ల మీదుగ పైన గల తన గదిలోనికి వెళ్ళెను. ఎంత ఆలస్యము చేసినప్పటికి, యి వృద్ధుడు అధైర్యపడడని ఆమెకు బాగుగా తెలుసును. అతడు తనన కలసుకొనవిదే వెళ్ళడు. ఎంతరాత్రి అయిననూ తనను కలుసుకొననిదే యింటికిపోడు।

కొంచెముసేపు కాగానే, గుమ్మమువద్దకు పరేశుడు వచ్చి. పెద్ద బాబుగారు వచ్చుచున్నారని చెప్పెను. ఇంతలోనే రాసవిహారి కఱ్ఱ చప్పుడు స్లిప్పర్ల చప్పుడు కూడా విజయకు వినిపించెను.

విజయ— "రండి".

గదిలోకి వచ్చి కుర్చీలో కూర్చుని రాసవిహారిబాబు యీ దిగువ రీతిని చెప్పనారంభించెను— "ఇప్పుడే నేను వీళ్ళతో చెపుతున్నాన ఇంట్లో యింతమంది నౌకర్లు వున్నారు: ఎవరికీ కూడా లాంతరు తీసికొ ఎదుట వెడదామనే తోచలేదు। దయాళబాబు కూడా వెన్నెలను నవ

కాని లాంతరు యిచ్చి పరిపక పోవటం మంచిదికాదు. ఈ ప్రపంచంలో ఆ భగవంతుడు నాకూ యితరులకూ పెట్టిన తేడా యిదే!"

అని చెప్పి అతడు ఒక్కసారి దీర్ఘముగా శ్వాసవిడచెను. కాని విజయ ఏమీ మాట్లాడలేదు. అప్పుడు రాసవిహారి ఒకసారి దగ్గి, యిటూ ఆటూ చూసి, జేబులోనుంచి కాగితం తీసి— "చెయ్యవలసినదంతా చేశాను. దీనిమీద నీవు నీ పేరు మాత్రం వ్రాయాలి. దీనిని రేపే పంపించాలి."

అని చెప్పి విజయ చేతిలో కాగితమును పెట్టెను. బ్రహ్మవివాహ చట్ట ప్రకారం ఆకాగితము వివాహము జరుగుటకు సమ్మతించిన రిజష్టరు దస్తావేజు అని విజయ చూడగానే తెలిసికొన్నది. అచ్చువేసి యుండి మధ్య మధ్య చేవ్రాతతో వ్రాసియున్న ఆ కాగితమును, మొదటినుండి చివరవరకు రెండుమూడు మారులు చదివి తల ఎత్తింది. ఈ కొద్ది సేపటిలోనే ఆమె హృదయములో ఒక అద్భుతమైన మార్పు కలిగెను. ఆమె హృదయమున యింతకాలమునుంచి వున్నవ్యథ ఒక్కసారిగా ఒక విధమైన కఠోరమగు ఉదాసీనత దారుణవితృష్ణగా మారినట్లు ఆమెకు కనిపించెను. లోకములో గల పురుషులందరూ ఒకే అచ్చులో పోతపోయబడినవి ఆమెకు తోచెను; రాసవిహారి దయాళుడు, విలాసుడు, నరేంద్రుడు ఎవరైనాకానీ, అందరూ, ఒకటే; విజాతికి వీరిలో ఏ మాత్రపు భేదమూ లేదు. బుద్ధి, పరిస్థితులలో కొంత తారతమ్యము వున్నందువల్ల మాత్రమున వారిలో కొంతభేదము కనిపించుచున్నది. అంతకంటె వేరేమీలేదు; తన సుఖము తన ఆనందముకొరకు స్త్రీలపట్ల నైచ్యముగను, కృతఘ్నతగను, మమత్వములేకుండా నిష్ఠురముగను ప్రవర్తించుటలో వీరందరూ సమానులే. నేటి దయాళుని ప్రవర్తన ఆమెకు మిక్కుటమగు బాధను కలిగించెను తాను ప్రేమించు వానిని గురించి తానెరింగియూ, దయాళుడు యీ రీతిని ప్రవర్తించుచునాడు. ఇట్టి తనకు విరుద్ధముగా ప్రవర్తించుచున్న దయాళునకు తానేమిచేయలేదు; అతనిని సర్వవిధములా మమకారముతో తనవానినిగా ఎంచి అతనిక్షేమమునకై ఏమేమిచేయలేదు; కాని,

అతడు తన మేనగోడలు సుఖమునకై వీటిని అన్నిటినీ మరచిపోయెను. విషయము అంతయూ తెలిసియుండికూడా అతడీరీతిని ప్రవర్తించు చున్నాడు. అతని కనులఎదుట నేను ప్రతిదినమూ పొందుచున్న బాధను చూచి అతడు ఎంత దుఃఖించలేదు. ఇట్టిస్థితిలో రాసవిహారికి అతనికి గల సంబంధమెట్టిది ? నరేంద్రునిగురించి తాను మొదటినుంచీ ఎక్కువ ఆలోచనపెట్టుకోలేదు. ఇప్పుడుకూడా అతనినిగురించి యోచించనూలేదు. అందరూ ఒకటే అందరూ సమానులే అయితే విలాసుని మాత్రమే ద్వేషించుటకు నాకు అధికారము ఏమున్నది? నిజానికి పాపం అతడే వీరందరికంటే నిర్దోషియూ! అతడే వీదందరికంటె తక్కువఅపరాధియూ నిజానికి అతనిలో మాత్రమేచెప్పెడిమాటకు చేసెడిపనికి పొందికవున్నది అతడు పొరపాటున ఏదైనా అపరాధము చేసినచో అది తన (విజయ కొరకే!

కొంచెముసేపు ఆగి, తనకుతానే యీ విధముగా చెప్పుకొన్నది విజయ—విలాసుని ప్రేమ నిజమైనది. తాను అతనియందు ప్రతికూలయై వుండి, అన్యునకు అనుకూలముగా వుండుటవల్లనే అతని నిజమైన ప్రేమను తాను అంగీకరించి, ఆనందించలేకపోయినది. అతడు శస్త్ర ధారియై తనప్రతిపక్షిపై దెబ్బతీయుటకు బయలుదేరుటకూడా తనను ప్రేమిం చుటవల్లనే! అందువల్లనే 'వెళ్ళిపో' అనగానే అతడుఅంతసులభంగా వెళ్ళ జాలకపోయెను! ఇదే నిజంగా అపరాధమే అయినచో, అతనిని శిక్షించు ఆధికారము తనకులేదు. విజయకు యింకొకసంగతికూడా జ్ఞప్తికివచ్చినది. అది యీ కఠోరమైన గార్హస్థ్యమునకు సంబంధించినది. ఆదృష్టితో చూచినప్పటికీ విలాసుడే అందరికంటే యోగ్యుడుగా కనిపించుచున్నాడు. ఆ పసికిరాని (నరేంద్రుడు) వానిముందు విలాసుని అయోగ్యునిగా చెప్పుట ఏవిధ ముగాను సమంజసముకాదు!

రాసవిహారి విజయ యొక్క గాంభీర్యమును, మౌనముఖమును చూచి వ్యగ్రుడై— "అమ్మాయీ, యిక్కడ కలమూ— సిరాబుడ్డీ వున్నదా. లేకపోతే క్రిందినుంచి తెమ్మనమని చెప్పనా ?"

విజయకు గిలిగింత పెట్టి నట్లనిపించింది. ఆతనివైపు చూచింది.
ఆతనిని చూడగానే ఆతని కుత్సిత బుద్ధి, స్వార్థపరాయణత్వమూ గుర్తుకు
వచ్చుటచే ఆ విదార సూత్రములతో మెల్లమెల్లగా ఆమె ఒక సూక్ష్మమైన
జాలమును తయారు చేయసాగెను. స్వార్థాంధుడగు ఆ వృద్ధుని విస్తార
మైన వ్యగ్రతతో కూడుకొనిన ఆ మాట, ఆ తొందరపెట్టుట ఆమె మెడపై
కత్తిపేటు వేయుటవలె ఆమెకు తోచినది; అందువల్ల ఆమె యింతవరకు
యోచించుచున్న యోచన అంతయూ చెల్లాచెదరై పోయెను. వెంటనే ఆమె
అతికఠినురాలుగను నిర్దయురాలుగను మారిపోయి అయితే, బాబాయిగారూ,
"పాపం ఎంతగొప్పదైనా ధనరాశికి అడుగున అణిగిపోతుందనేనా మీ
అభిప్రాయము ?"

రాసవిహారి యీ ప్రశ్నలో గల భావమును సరిగా గ్రహించజాలక
తటపటాయించి—"ఏమిటి, ఎందుకని ?"

విజయ చలించకుండా దృఢస్వరముతో— "అలా కాకపోతే,
నేను అంతగొప్ప తప్పు చేసినప్పటికీ, నన్ను మీరు ఎందుకు స్వీకరిస్తారు ?"

రాసవిహారి విపరీతమగు సిగ్గుచే వ్యాకులపడి, హతబుద్ధివలె—
"అదంతా అబద్ధం. ఎంతటి పరమ శత్రువు కూడా నీకు ఆ కళంకాన్ని
ఆరోపించలేడు !"

"శత్రువు అలా చెయ్యలేకపోవచ్చు— విలాసబాబు నన్ను గౌర
వంగా చూస్తాడా— అది నా ప్రశ్న ?"

"విలాసుడు నిన్ను గౌరవంగా చూడలేడా ? నిన్ను ? విలాసుడు ?
బాగుబాగు (బిగ్గరగా) విలాస్ ! ఓ విలాస్ !

విలాసుడు దగ్గరలోనే ఎచ్చటనోవుండి ఎదురుచూస్తూవున్నాడా
అన్నట్టుల పిలువగానే లోపలికి వచ్చెను. అప్పుడు రాసవిహారి—"విజయ
ఏమంటున్నదో విను ! నీవు ఆమెను గౌరవదృష్టితో చూడగలుగుతావా?
అటో . వి— విను"

కాని విలాసుడు వెంటనే జవాబుచెప్పలేకపోయాడు. ఈ ప్రశ్న కారణం ఏమిటో తనకు తెలియనే తెలియదన్నట్టుల అతడు చూస్తూ వున్నాడు.

విజయ—అక్కోజున బాబాయిగారు! ఇంట్లోవున్న నౌకర్లను అడిగి నాదగ్గరకువచ్చి అర్థరాత్రివరకూ ఏకాంతంగా నరేంద్రుడితో నవ్వుతూ వేళాకోళాలాడుతూ వున్నప్పటికీ నీకు తృప్తికలుగక, చివరకు రైలుసైము ఐయిపోయిందనే నెపంపెట్టి రాత్రంతా అతడిని యిక్కడే వుంచుకొని ప్రొద్దున్నే పంపించావు. యీ స్థితిలో—"రాసవిహారి బిగ్గరుతో విజయమాటకు అడ్డువచ్చి బిగ్గరగా మాటిమాటికీ—"ఎప్పుడూ లేదు, లేదు అసంభవం! ఇది శుద్ధఅబద్ధం! ఏదో ఒక్కమారే మొదలైన మాటలు అనసాగెను.

విలాసుడి ముఖంవల్లబడ్డది. అతడు— "నేనీసంగతే వినలేదు"

రాసవిహారి మరల అరచుచూ "నువ్వు ఎలావింటావు విలాసూ! ఇది శుద్ధఅబద్ధం! ఇది దారుణమైన ఇప్పుడే ఆ తుంటరి దర్వాణాను ఇదిగోచూడు ఆకుర్రవెధవ పరేశుడినీ ఎలా కఠినంగా శిక్షిస్తానో, నేను"

విలాసుడు శాంతముగా—"ప్రపంచంలో వున్నవాళ్ళంతా సాక్ష్యం చెప్పినా నేను యీ మాటను నమ్మను," విజయ కఠినంగా—"ఎందుకు నమ్మరు? నా ఐశ్వర్యము సంపదకోసమా?"

రాసవిహారి మళ్ళా ఏదో వాగబోయాడు. కాని కొడుకు ముఖం చూసి ఎందుకో ఆగిపోయాడు.

విలాసుడి నేత్రములు రెండూ అగ్నికణములవలె మండుచుండెను; కాని అతడు మాటలలో ఏవిధమైన ఆవేశమూ రానివ్వక — "లేదు. నీ సంపద మీద మాకు ఏమాత్రపు లోభమూలేదు."

గది అంతా నిశ్శబ్దంగా వుంది: ఈ నిశ్శబ్దంలో అందరికీ ఏదో కొరత కనిపించుచునే వున్నది. బజారులో ఏదో వస్తువును బేరమాడుటలో గాని, తూకములోగాని కొనువాడు, అమ్మువాడు యిద్దరూ సిగ్గూ, అభి

మానమూ, లేకుండా. తమతమ స్వార్థములకై నగ్నంగా పోట్లాడుకొను రీతివి, వీరి ప్రవర్తన వుండెను.

అన్నిటికంటె ఆశ్చర్యపడవలసిన సంగతి మరొకటి గలదు. రాస విహారి తాను ఎంతో కష్టపడి— సంపాదించుకొనిన. ప్రౌఢావస్థ నొందిన శాంతమును, గాంభీర్యమును కోల్పోయి పిల్లవానివలె, కాలుకాలిన కోతి వలె గంతులు పెట్టుచుండెను. అట్టి స్థితియందలి విలాసుని సంశయము, శాంతభావములను చూచి వృద్ధుడు చాలా విచారపడెను; విజయ కూడ తన తొట్రుపాటుకు చాల సిగ్గుపడినది. ఎంత గొప్ప ఆపద సంభవించి నప్పటికీ, ఉన్నత వంశమునకు చెందిన నారీమణి, తనను తాను మరచి పోయి, తన శీలమును గురించి పురుషులతో యీ రీతివి మర్యాద విడచి, వితండవాదము నొనర్చుట, ఆక్షణమున ఆమెకు అసంభవమైనదిగా తోచెను. దాంపత్య జీవితమునందలి మాధుర్య పవిత్రత మొదలైన వన్నియూ నగ్నరూపమును దాల్చి బూడిదలో కలసిపోయిన వన్నటుల ఆమెకు తోచెను.

గది యందలి నీరవతను విలాసుడే మొట్టమొదటగా భంగమొనర్చి —"విజయా, విను. నాన్నగారు ఏమైనా చెప్పనీ, ఏమైనా చెయ్యనీ, మనము వారి తత్వాన్ని తెలుసుకోన్నా. తెలుసుకొనక పోయినప్పటికీ. వారు బ్రహ్మదేవుని పాదపద్మములసన్నిధిని తమ ఆత్మసమర్పణ మొనర్చి రవిన్నీ, వారు ఎన్నడూ మనకు అన్యాయముచేయరనిన్నీ మనము ఎన్నడూ మరువరాదు. నీ ఆస్తికోసం కాదనిన్నీ. నీ మీదగలప్రేమవల్లనే ననిన్నీ, నేను మళ్ళా నీతో చెప్పుచున్నాను."

విజయ తలఎత్తి—"నిజమేనా?" విలాసుడు ముందుకువచ్చి విజయ కుడిచేతిని తనచేతపుచ్చుకొని—"నాలో నా హృదయంలో ఏమైనా నిజమనేదివుంటే నేను చెప్పే యీ మాటకూడా సత్యమే."

ఒక గడియసేపు యిద్దరూ నుంచున్నారు. ఆ పిమ్మట విజయ నెమ్మదిగా తనచేతిని యీవలకు తీసుకుని టేబులుదగ్గరకువచ్చి, కలం

పుచ్చుకున్నది. క్షణంసేపటివరకూ ఒకపర్యాయం ఆమెకు శంకకలిగిందో లేదో మనం నిశ్చయంగా చెప్పలేము. కాని ఆమె అప్పుడు ఆకాగితము మీద పెద్దపెద్ద అక్షరములతో తన సంతకమును చేసి, ఆ కాగితమును రాసవిహారికియిచ్చి "తీసుకొవండి" అన్నది.

రాసవిహారి ఆ ఒప్పుదల కాగితమును మడచి జేబులోపెట్టుకొని లేచినిలబడి వనమాలిని జ్ఞప్తికి తెచ్చుకొని ఆశోకముతో మిక్కిలిగా కన్నీరుకార్చి, నిరాకార పరబ్రహ్మయొక్క కరుణనుగురించి గానమొనర్చి "రాత్రి అయింది" అని అచ్చటినుంచి వెళ్ళిపోయెను.

తండ్రి వెళ్ళిపోయినపిమ్మట విలాసుడు లేచినుంచుని విజయతో "నీకు నామీద ప్రేమలేదని నాకుతెలుసు. కాని సామాన్యమానవులవలే నేను కూడా ఆ ప్రేమకే అగ్రస్థానాన్ని యిచ్చువాడను అయినట్లైతే నేను నేడు ముక్తకంఠంతో నీవు ప్రేమించువానినే పెండ్లిచేసుకో అనిచెప్పెడివాడనే నాలో ఆ శక్తి, ఆ ఔదార్యము, ఆత్యాగము వున్నది। తండ్రిగారివల్ల నేను నేటివరకు నేర్చుకున్నది వ్యర్థంగాపోలేదు। (కొంచెము సేపు ఆగి) భ్రమవల్ల ప్రేమగా ఎంచి పొరపడెడి సకామరూపతృష్ణయేనా, బ్రహ్మ ధర్మావలంబులగు కుమారీ కుమారుల వివాహము యొక్క చరమ లక్ష్యము ? కాదు, ఎన్నడును కాదు. ఏవిధముగను కాదు। వారి పరిణ యము యొక్క లక్ష్యము ప్రణయముకాదు, సత్యము।— ముక్తి।— పరబ్రహ్మయొక్క చరణకమలములవద్ద యిద్దరూ కలసి ఏకాంతముగ ఆత్మ సమర్పణ మొనర్చుట। నేను నీకు యిప్పుడే చెపుతున్నాను, ఒక నాడు నా వద్ద నీ వీ సత్యమును తెలుసుకొనగలిగెదవు— తప్పక తెలుసు కొందువు। నరేంద్రుడు, ఆ పేరుతో కాకుండా నిన్నువచ్చి కలుసుకొని నప్పటి మాటలను ఒక మారు గుర్తు తెచ్చుకో విజయా।"

విజయ ఏదో చెపుదామని తల ఎత్తింది, కాని ఆమె పెదవులు రెండూ ఒక్కమారు మాత్రము కదలి ఆగిపోయినవి; ప్రబలమైన బాష్పో చ్ఛ్వాసమువల్ల వాక్యస్ఫూర్తికాలేదు, కంఠావరోధము వలెనయ్యెను ఆమె ఏమీ చెప్పలేకపోయినది. రెండు చేతులనూ మస్తకముపై నిడికొని

ఏదోవిధంగా ఒకమారు నమస్కారముచేసి. ప్రక్కనున్న గుమ్మముగుండా లోపలికి వెళ్ళిపోయినది.

23

దారుణమైన సంశయాగ్నిలో చిక్కుకొని విజయ తన మనస్సు ఎంత బాధ పడ్డదో, దానిని సరిగా తన ఆత్మార్పణను చేయునంత వరకు తెలిసికొనలేకపోయినది. నేడు ఉదయము కనులు తెరువగానే ఆమె మనస్సు ఎంతో శాంతముగ వున్నటుల ఆమెకు కనిపించినది తన మనస్సులో చాంచల్యముగాని, అస్థిరత్వముగాని, వెదకినప్పటికీ కానరాలేదు. బయటచూడగా ఆకాశమంతయూ శ్రావణమాసపు ప్రాతఃకాలమువలె ధూమ—ధూసర వర్ణములుగల మేఘభారముచే భూమిపైన విరుచుకుపడి నదా యన్నటులుండెను. అట్టి పగటియందు ప్రక్కనుంచి లేచుట లేవకపోవుట రెండూ ఆమెకు ఒకటిగానే తోచెను. ఆమెకు యీ రోజున యీ రీతిని ఎందువల్లనున్నదో యింతకుముందు ప్రతిరోజూ నిదురమేల్కొనుటలో ఏ మాత్రపు ఆలస్యమైనప్పటికీ తన అంతఃకరణము ఎందుకు సిగుపడుచుండెడిదో యింతకాలమును వ్యర్థము చేసితినేయని ఎందుకు వ్యథపడుచుండెడిదో ఆమెకు బోధపడలేదు. ఒకటిరెండు గంటలు యింకాపడుకొని యున్నందువల్ల తప్పుగా తలచవలసిన పనేమున్నది. ఇంటియందు కావలసినంతమంది నౌకరులున్నారు. జమీందారీ వ్యవహారములన్నియూ చక్కగా నడచుచున్నవి. తన భవిష్య జీవితమంతయూ యీరీతిని శాంతముగను, సుఖముగను గడచిపోవుచో యింతకంటె కావలసినదేమున్నది? కిటికీగుండా తోటలోనికి చూడగనే నేడు వృక్షములు, లతలు మొదలగు అన్నిటియొక్క సౌందర్యమునందూ ఏదో మార్పువచ్చినటుల నేడామెకు కనిపించసాగెను. వాటి ఆకులు స్థిర గంభీరభావముతో నిండియున్నటుల ఆమెకు కనిపించెను. దెబ్బలాటలు పోట్లాటలు తర్క—వితర్కములు అశాంతి—ఉపద్రవములు బ్రహ్మాండమందెచ్చటనూ లేనటుల ఆమెకు కనిపించెను. ఒక్కరాత్రిలోనే

యీ ప్రపంచమంతయు ఋషీశ్వరుల తపోవనముగా మారిపోయినది ఆమెదృష్టిలో.

తనలోకలిగిన యీ మార్పును మనశ్శాంతిగా ఎంచి పక్షవాత రోగి వలె విజయ మంచముపై పడుకొనియుండెను. ఇంతలోనే పరేశుని తల్లి వచ్చి. ఆమెను పిలచి శాంతి భంగమొనర్చెను. చాల పెందలకడనే లేచు నామె యింత ప్రొద్దెక్కినప్పటికీ లేవలేదు !" అనెడి భావముతో ఆ దాసి వచ్చి. ఆమెను లేపెను.

ముఖ ప్రక్షాళనాదికముల నొనర్చి. బట్టలు మార్చుకొని. క్రిందికి దిగబోవుచుండగానే. నేడు రాసవిహారి వ్యయముగావచ్చి కూలీలతో పని చేయించుచున్నటుల తెలసెను. ఎల్లుండియే పెండ్లిదినము. ఇక రెండు రోజులు మాత్రమే వున్నది. ఈ రెండు రోజులలోనే మేడనంతనూ మరమ్మతు చేయించి, రంగులువేయించి, క్రొత్తదిగా చేయవలసివున్నది.

విజయ ఒక్కక్షణముకు పూర్వమే నిన్నరాత్రి తనను ఎదుర్కొన్న సమస్య పరిష్కారం అయిందనిన్నీ. అది ఆ సర్వమంగళుని యిచ్ఛానుసారము తన క్షేమమునకే అటుల జరిగినదనిన్నీ, దానిని గురించి శంకించుట అనవుసరమనిన్నీ నిశ్చయము చేసుకొన్నది. కాని, యిప్పుడు ఏనో, ఆకస్మికముగ అది సంభవముకానటుల ఆమెకు కనిపించినది. రాసవిహారి క్రిందవున్నాడు: దిగగానే ఎదురుపడును — అనేభావము ఆమె హృదయమున ప్రవేశించగనే, ఆమెకు విముఖత్వము కలిగినది: వెంటనే యంత్రముచే నడుపబడిన కొయ్యబొమ్మవలె ఆమె పాదములు తిరిగి మెట్లపైనుంచి వెనుకకు మరలించెను. చాల సేపటివరకు వసారాలో పచారుచేసినప్పటికీ, కాలము గడువకపోవుటచే, ఆకస్మికముగ ఆమెకు బాల్య— బంధువులు జ్ఞప్తికివచ్చిరి. చాల రోజులనుంచి వారిలో ఎవరినీ కలియుటలేదు; వుత్తర—ప్రత్యుత్తరాలు కూడా లేవు. నేడు వారిని అందరినీ స్మరణకు తెచ్చుకొని. వారందరికీ వుత్తరములు వ్రాద్దామను సంకల్పముతో, విజయ పుస్తకాలయములో ప్రవేశించినది. తన హృదయంలో కరుడుగట్టుకొని వున్న వేదనను అంతనూ ఆ వుత్తర

ముల ద్వారా వ్యక్తమొనర్చుదమని ఆలోచించుచూ, ఆలోచించుచు ఆవేదనలోనే మగ్నయయ్యెను. ఆరీతిని ఎంతకాలము గడచినదో, ఎంత కన్నీటిని కార్చినదో, ఆమెకు ఏమీ తెలియదు. ఇటుల కొంతసేపు అయిన పిమ్మట పరేశునితల్లి గుమ్మము దగ్గరకువచ్చి—"అమ్మగారూ, ఒంటిగంట ఆయింది. స్నానంచేసి భోజనం చెయ్యరూ?" అన్నది.

గడియారం వైపుచూసి విజయ మరల పుత్తరములు వ్రాసేందుకు సిద్ధపడసాగెను. మరల పరేశుడితల్లి లజ్జాపూర్వకమైన కోమలకంఠముతో "అమ్మగారూ, డాక్టరు బాబుగారువస్తున్నారు." అని వెంటనే అచ్చట నుంచి వెళ్ళిపోయినది. విజయ ఉలికిపడి ముఖముత్రిప్పి చూచేప్పటి వసారాచివర పరేశునివెంట నరేంద్రుడు వచ్చుచూ కాన్పించెను.

ఇదివరకు ఎన్నోమారులు నరేంద్రుడుపైకి వచ్చాడు: తనకు తెలియకుండా తనంతతాను యీ విధంగా పైకివస్తాడని ఆమె ఎన్నడూ తలంచలేదు. నరేంద్రుడి ముఖంవాడివున్నది. కేశములన్నియు చెదరి యుండెను. కాని అతడు గదిలో పాదముపెట్టగానే ఆరోజుననన్ను ఎందుకు గుర్తించదలచలేదో చెపుతారా?" అని తనంతటతానే ఒక కుర్చీలో కూర్చున్నప్పుడు అతనిముఖమునుండి గొంతుధ్వనినుండి అతని శరీరమంతటినుండి వెలువడిన హృదయ భారముతో కూడియున్న క్లాంతిని చూచేప్పటికే విజయ ఏమీ అనలేకపోయింది. ఆమె అకస్మాత్తుగా సహింపరాని వేదవల్ల విహ్వలయైపోయినది. అట్టిస్థితిలో ఆమె ఏమని జవాబివ్వగలదు! ఆమె ఉత్కంఠాపూర్ణమైన వ్యగ్రతతో లేచి నుంచుని—"మీరు అలావున్నారేమి నరేంద్రబాబూ? ఆరోగ్యముసరిగా లేదా?" అని ప్రశ్నించినది.

నరేంద్రుడు తలవూపి—"కాదు. ఆరోగ్యంబాగానేవుంది. ఏదో సామాన్యజ్వరమే: కాని ఒక్కసారిగా బలహీనుణ్ణిచేసేసింది: అందువల్ల ఇంతకుముందు యిక్కడికి రాలేకపోయాను. ఆరోజున నేను ? చేశాను?

పరేశుడు అక్కడ నుంచుని ఉన్నాడు. విజయ పరేశునితో —"పరేశూ, తొందరగావెళ్ళి మీ అమ్మతో తినేందుకు ఏమైనా తెచ్చిపెట్ట మనిచెప్పు. (నరేంద్రుడితో) పొద్దుటినుంచి ఏమీ తినలేదల్లేవుంది."

"లేదు. దానికి నాకేమీ తొందరలేదు."

"కాని నాకు తొందరే"

అనిచెప్పి, విజయ పరేశుడి వెనుకగా వెళ్ళింది.

కొద్దిసేపటిలోనే ఆహారపదార్థములు వడ్డించిన పళ్ళెమునూ, వేడి ఋగల ఒక గ్లాసునూ తీసికొని విజయవచ్చి, మెదలకుండా వాటిని తన అతిథిముందు పెట్టింది. నరేంద్రుడు భుజించుచూ నవ్వి—" మీరుకూడ ఒక చిత్రమైనవారే. పరాయివాళ్ళ ఇళ్ళలో మనుష్యుని గుర్తించనైనా గుర్తించరు, కాని మీయింట్లో ఇంతగా గౌరవిస్తారు. అనాటి మీప్రవర్తన చూసి, ఇక నాతో మాట్లాడరని తలచాను. అందువల్లనే నేడు కబురుచేయ కుండానే ఒక్కసారిగా పైకివచ్చాను. నేను మోసపోలేదని యిప్పుడు తెలుసుకున్నాను."

విజయ ఏమీ అనలేదు. నరేంద్రుడుకూడా కొంతసేపు వూరుకొని సంతటితానే మరల—"జ్వరము చాలా సామాన్యమైనదే, కాని చూచిన ట్ళు ఆశ్చర్యపడేటంత బలహీనుణ్ణిచేసింది. మిమ్మల్ని మరల త్వరలో లుసుకోగలననే ఆశవున్నట్లయితే, నేనుకూడా వచ్చేవాడినికాదు. యింత హారం వచ్చేందుకు నాకు చాలా కష్టం అయింది."

విజయ అలాగే వూరకున్నది. ఆమె నరేంద్రుడు చెప్పుమాటలను ర్థము చేసుకొనలేదా యన్నట్లుండెను. నరేంద్రుడు పాలపాత్రము కూడా లీచేసి— "నేను యిక్కడి వుద్యోగమును వదిలివేసిన సంగతి మీకు లియదనుకుంటాను. నేను యింత తొందరగా యిక్కడకు వచ్చేందుకు ొక పెద్ద కారణము. (జేబులోనుంచి ఎర్రరంగులో అచ్చువేసివున్న పత్రమును తీసి, చూపించి) మీ వివాహపు ఆహ్వాన పత్రము —కాని ఆ ఉత్సవమును చూచే భాగ్యము నాకు లేదు. ఆ

రోజునే, ఉదయమున, నేను ప్రయాణం చేసే స్టీమరు—కరాచీ రేవు నుంచి బయలుదేరుతుంది."

విజయ భయపడి—"కరాచీ నుంచియా! మీరు ఎక్కడకు వెడుతున్నారు?"

"దక్షిణ ఆఫ్రికాకు, పంజాబులో కూడా ఒక ఉద్యోగం దొరికింది. నౌకరీ చేసేందుకు బయలుదేరినప్పుడు, పెద్ద జీతం వచ్చేపనే చేస్తే బాగుంటుంది. నాకేమి, పంజాబులాగానే, దక్షిణ ఆఫ్రికాకూ నాను. అంటేనంటారా? ఇక మనము ఎన్నడూ కలుసుకోలేమేమో"

చివరి వాక్యము బహుశ విజయ చెవులలో ప్రవేసించలేదేమో. ఆమె అతి కంగారుగా ప్రశ్నమీద ప్రశ్న యీ విధంగా వేసింది—"నళిని ఒప్పుకున్నదా? ఒకవేళ ఆమె ఒప్పుకొన్నప్పటికీ మీరు యింత తొందరగా ఎలా వెళ్ళగలరు? నాకు ఏమీ బోధపడుటలేదు! ఆమెకు మీరు విషయం అంతా విప్పి చెప్పారా? అంతదూరం వెళ్ళేందుకు ఆమె ఏమని అన్నది?—"

నరేంద్రుడు నవ్వుతూ—"ఆగండి. ఆగండి. ఇప్పటివరకు ఎవరితోనూ యీ సంగతి అంతా చెప్పలేదు; కాని—"

విజయ మాట పూర్తి అయేవరకూ కూడా ఆగలేకపోయింది. మధ్యలోనే ఒక్కసారిగా భగ్గుమంటూ—"అలా జరిగేందుకు వీలుకాదు. మీరు మమ్మల్ని మాకు యిష్టం వున్నప్పటికీ లేకపోయినప్పటికీ, త్రాటితో కట్టి తీసుకుపోయే ఏ పెట్టో, పరుపోవలె తలచుచున్నట్లున్నారు. అలా ఎన్నడుసూ కాదు. ఆమె ఒప్పుకొననిదే, ఆమెను అంతదూరం తీసుకు వెళ్ళలేరు."

నరేంద్రుడి ముఖము మలినమయ్యెను. విహ్వలునివలె కొంతసేపటివరకు వూరుకొని—"ఏమిటో, విశదంగా చెపుదురూ? ఇక్కడికి వచ్చే ముందు దయాళబాబును కలుసుకున్నాను. ఆయన కూడా నా సంకల్పాన్ని విని ఆశ్చర్యపోయారు. ఆయన కూడా యీ విధంగానే అన్నారు.

వాకు ఏమీ అర్థంకాలేదు. ఇంతమంది వుండగా ఒక్కనళిని యిచ్చమీదనే నేను వెళ్ళుట. వెళ్ళకపోవుటా ఎందుకు ఆదారపడివున్నదో, ఆమె నా ప్రయాణానికి ఎందుకు అడ్డుపెట్టవలెనో, నా కేమీ అర్థము కావటల్లేదు. ఈ సమస్యను రచించిన వారెవరు ? సంగతి ఏమిటి ? విప్పిచెపుతారా ?"

విజయ స్థిరదృష్టితో క్షణంసేపు నరేంద్రుడి వైపుచూచి నెమ్మదిగా— "మీరు ఆమెతో వివాహ ప్రసంగం తేలేదా ?"

నరేంద్రుడు ఒక్కసారిగా ఆకాశమునుంచి క్రిందపడినటుల— "లేదు. ఎప్పుడూ తేలేదు."

విజయ ముఖం మీదకు ఆకస్మికంగా రక్తప్రవాహము ప్రవహించి వచ్చినది. కాని అప్పుడు ఆ తొందరను అణచుకొని— "వివాహప్రస్తావన తేలేదు ; తె స్తేమటుకు తప్పేమున్నది ? మీ మనస్సులోగల భావము తెలియని వారెవరు ?"

చాల సేపటివరకు వూరుకొని నరేంద్రుడు— "ఈ అవిష్టాన్ని ఎవరో కల్పించారా అని ఆలోచిస్తున్నాను ; నళిని స్వయంగా చెప్పజాలదు; ఆమెకు మొదటినుంచీ యిలా జరుగుట అసంభవమని తెలుసు. కాని—"

విజయ—"ఎందుకని అసంభవము ?"

"చాలాకారణాలున్నాయి. ఇప్పుడు తెమలదు. వాటిలో ఒక ప్రధానకారణము, నేను హిందువుడను, ఆమె బ్రహ్మసమాజమునకు చెందినది. ఇంతేగాక, మాజాతులుకూడా వేరు."

"మీరుకూడా జాతిభేదాన్ని విశ్వసిస్తారా ?"

"ఎందుకు విశ్వసించను ? హిందూసంఘంలో జాతిభేదము వున్నది. ఒకజాతివాడు మరియొకజాతికి చెందినవారిని పెండ్లిచేసికొనడు. దీనిని మీరుకూడా ఒప్పుకొనరా ?"

"ఒప్పుకుంటాను. కాని అది మంచిపద్ధతికాదని నాఅభిప్రాయము. మీలాటి విద్యాధికులుకూడా దీనిని ఎలా మంచిదని ఒప్పుకుంటున్నారు ?"

నరేంద్రుడు నవ్వి—"డాక్టర్లకు, అంమనను ప్రత్యేకించి నాలాటి. మైక్రోస్కోపు సహాయమున జీవాణువులవంటి తుచ్ఛ వస్తువును గైకొని బ్రతుకు పాడుచేసుకొని, కాలాన్ని అంతా వ్యర్థంచేసుకొనేవారి బుద్ధి సాధారణముగా చురుకుగా వుండదు. ఈ విషయంలో నన్ను క్షమించండి"

నరేంద్రుడు గడుసుతనంతో జాతిభేద సమస్యను త్రోసివేసినాడని విజయ కనిపెట్టినది. అందువల్ల ఆమె రోషంతో—"ఇతరజాతిసంగతి పోనివ్వండి. ఒకేజాతికిచెందినవారలో భిన్నభిన్న ధర్మములకు చెందిన వారుకూడా పెండ్లిచేసుకోరాదనేగదా మీఅభిప్రాయము. మీరు ఎలాటి హిందువులు? మిమ్ములను సంఘము వెలివేసినదిగదా! అలావెలివేయించు కొనిన మీరుకూడా బ్రహ్మసమాజమునకు చెందినపిల్ల పెండ్లిచేసుకొనుటకు తగదనుచున్నారే? మీరు ఏమిచూచుకొని ఇంత గర్వించుచున్నారు? మీ అసలుమతము యిదేఅయితే, మొదటనే ఎందుకు చెప్పలేదు?—"

అంటూవుండగా విజయకనులు కన్నీటితోనిండెను. ఆమె విషయమును కప్పిపుచ్చుటకై తలను మరొకవైపుకు త్రిప్పెను: కాని నరేంద్రుని దృష్టినుంచి తప్పించుకొనజాలకపోయెను. అదిచూచి నరేంద్రుడు ఆశ్చర్యముతో—"నాయభిప్రాయము అదికాదు విజయా!"

"మీ అభిప్రాయము నిజముగా అదే."

"కాదు కాదు, నా అభిప్రాయం ఏదో పరీక్షించిచూస్తే నిజం తెలుస్తుంది. స్వప్నంలోకూడా నాఅభిప్రాయం అదికాదు. అదీగాక, నళినిని గురించి మీరు అనవసరంగా అలా భావించి ఎందుకు వ్యర్థంగా అంత కష్టపడాలి? ఆమె ఎవరిని ప్రేమిస్తూవున్నదో, నేను ఎందుకు ఇంతదూరం వెళ్ళుతున్నానో నాకుతెలుసు. ఆమెకుకూడాతెలుసు. అదీగాక నాప్రయాణాన్ని గురించి మీరంత బాధపడవద్దు."

"నళిని పద్దని అననంతమాత్రాన మీయిష్టంవచ్చినచోటు వెడతారవేగా?"

విజయ అనిన యీమాట అతనికి బాణమువలె గ్రుచ్చుకొన్నది. కాని, అతడు అదేప్రకారంగా కూర్చొనివున్నాడు. అతదిదృష్టి టేబులు మీద ఎదురుగావున్న ఎఱ్ఱరంగుగావున్న ఆహ్వానపత్రముమీద బడ్డది.

నరేంద్రుడు క్షణంసేపు వూరుకొని, నెమ్మదిగా—"మీరు చక్కగా అన్నారు. మీయిష్టానికి విరుద్ధంగాకూడా నేను ఏమీ చెయ్యలేను. కాని, మీకు నాసంగతి అంతాతెలుసు. నాజీవితాన్నిగురించి మీకు తెలియనిది ఏదీలేదు. విదేశాలకు పోయినందువల్ల నాకుగల ఒక కొరత ఏదో ఒక నాదు తీరిపోయినది: కాని యీదేశంలో నాలాటి పనికిరానివాడు. నిరుద్యోగి. దీన - దరిద్రుడు వున్నప్పటికీ, వుండకపోయినప్పటికీ వచ్చే లాభముగాని, నష్టముగాని ఏమీలేదు: నాప్రయాణానికి ఆటంకంచెప్పబోకండి."

విజయ తలవంచుకొని, కొద్దిసేపు వూరుకొని. మెల్లగా—"మీరు మాత్రమూ దీనులూ - దరిద్రులు కారు. మీకు దేనికీ లోటులేదు. మీరు ప్పుడు కావాలంటే అప్పుడు అంతా తిరిగితీసుకోవచ్చు."

"కోరినంత మాత్రాన తీసికోలేను, కాని మీరు తిరిగి యిచ్చి వేస్తానిన సంగతి నాకు జ్ఞాపకమున్నది: ఎల్లప్పుడూ జ్ఞాపక ముంటుంది కాదాను. తీసుకునేందుకు కూడా ఒక అధికారం వుండాలి. ఆ అధికారం కు లేదు."

విజయ అదేవిధంగా తలవంచుకొని వుండియే—జవాబుగా—అధికారం ఎందుకులేదు? ఈ ఆస్తిఅంతా నాదికాదు, నాన్నగారిది. కు ఆ అధికారమే లేకపోతే ఆ రోజున పరిహాసంగా కూడా, మా నాన్న రి ఆస్తికి అంతకూ దావా వేస్తానని అనసే అనరు. కాని, మీ స్థానం నే నేవుంటే, నేను అలావూరుకోను. ఆయన యిచ్చిన ఆస్తిని ంతనూ ఒక్కచిల్లి గవ్వైనా పోనివ్వకుండా వసూలుచేస్తాను."

నరేంద్రుడు ఏమీ అనలేదు. విజయ కూడా ఏమీ అనలేదు. తల ంచుకొని కూర్చున్నది. రెండుమూడు నిమిషాలు యీ విధంగా నిశ్శ ంగా వున్న తరువాత, దీర్ఘముగా నిట్టూర్పు విడచిన ధ్వని విని విజయ

లికిపడి. నరేంద్రుని వైపు చూచింది. అదే సమయాన నరేంద్రుడు కూడా విజయ వైపు చూచాడు. ఒకరినొకరు చూచుకొనగానే నరేంద్రుడు "నని చక్కగానే ఊహించింది విజయా. కాని నాకే నమ్మకం కలుగ దు. నాలాటి పనికిరాని వానితో ఎవరికి ఏ పనీ వుండదనే భావంతో, నేను నన్ను పరిహాసంగా విమర్శించుకున్నాను. పోనీ, యీ అసంగత మైన అభిలాష మీకు కలిగినప్పుడు, మీరు నన్నెందుకు ఆజ్ఞాపించలేదు? దీనిని గురించి కలలు గనుట కూడా నా అభిప్రాయంలో పెర్రితనమనే— విజయా."

నేడు, యింతకాలమునకు, నరేంద్రుని నోటినుంచి, ప్రేమపూర్ణమైన గొంతుతో, తన పేరును వినగానే విజయకు ఆపాద మస్తకము గిలిగింత పెట్టినట్లనిపించినది. ఆమె ఆ పాదమస్తకము కంపించినది. ముఖంమీద చీరకొంగును అడ్డుపెట్టుకొని బయటకు వచ్చుచున్న ఏడ్పును ఆపుకొను టకు ప్రయత్నించింది.

నరేంద్రుడు, వెనకనుంచి ఎవరో వచ్చుచున్నట్లు పాదముల ధ్వని, విని వెనుకకు తిరిగి చూడగా, వచ్చుచున్న దయాళుబాబు కనిపిం చెను. దయాళుడు గుమ్మమువద్ద నుంచుని క్షణం సేపటివరకు యిద్దరినే చూచి, తరువాత నెమ్మదిగా విజయవద్దకు వెళ్ళి, విజయ కూర్చున్న మంచము చివర తానుకూడా కూర్చొని, తన కుడిచేతిని విజయ శిరముపై నుంచి స్నేహాస్వరమున—"అమ్మాయీ," అనెను."

దయాళుడు వచ్చినన్న సంగతిని తెలిసికొని విజయ, తన శక్తి కొద్దీ ఆ లజ్జాజనకమైన క్రందనమును ఆపుచేయుటకు ప్రయత్నించెను. కాని కరుణాస్వరములో ఆ ఆత్మీయుడు సంబోధించినందువల్ల దాని ఫలితము అందుకు భిన్నముగానయ్యెను. లేక ఆతని సంబోధనమును వినగానే తన మరణించిన తండ్రి జ్ఞాపకము వచ్చుటవల్లనే ఆమె తన ధైర్యమునుకోల్పో యినదో తెలియదు. వెంటనే ఆమె, ఆ వృద్ధునితొడపైవాలి, అతని ఒడిలో తన తలనిడుకొని ఏడ్వసాగెను.

ఇది చూడగనే దయాళువి కనులనుండి కూడ కన్నీరు కారెను. ఈ ప్రపంచంలో అతడొక్కడే, యీమె యీ రీతిని ఏడ్చుటలో అంతర్యమును బాగుగా ఎరుగును. అతడు మెల్లమెల్లగా ఆమె తల నిమురుచూ— "నా తప్పువల్లనే యీ భయంకర మైన అన్యాయ జరిగినది బిడ్డా! నేనే దీనికంతకూ కారకుడను! ఇప్పటివరకూ నేనూ నీవీ దీనిని గురించియే మాట్లాడుచుంటిమి. ఆమెకు యిందలి అంతమంతా తెలుసు. కాని యిదంతా ఎవరికి తెలుసు. ఎవరు తెలుసుకోగలరు. నరేంద్రుడు అంతరంగికంగా విన్నా— కాని, నేను కూడా ఎలాటి మూఢుడను! సంగతి అంతా తెలుసుకొనుటలో నేను చాలా పొరబడ్డాను. నేనే నీకు యీ తప్పుడు సమాధానం చెప్పి, యీ యింటికి దుఃఖాన్ని పిలచుకవచ్చాను! ఇప్పుడు యిక దీనికి ప్రతీకారము—"

గోడనున్న గడియారము టంగుటంగున మూడుకొట్టినది. ముగ్గురూ నిశ్శబ్దముగా వూరకున్నారు. దయాళువి ఒడి యందున్న విజయ దుఃఖము క్రమక్రమంగా తగ్గసాగినది: దీనిని కనిపెట్టి, దయాళువు ఆమె వీపుపై మెల్లమెల్లగా చేతితో తట్టి బుజ్జగించుచూ— "దీనికి వేరే ఉపాయము ఏది లేదా బిడ్డా?" విజయ అదే రీతిని తలఒడి యందుంచుకొనియే అవలంబించి— "లేదు, లేదు, చావుకు మినహా మరే ఉపాయమూ లేదు."

దయా— "ఛీ, వూరుకో, కాని—"

విజయ తలవూపుచూ— "లేదు. లేదు— యీ విషయంలో 'కానీ' అనేందుకు వీలేలేదు. నేను మాట యిచ్చేశాను. ఇక ప్రాణం వుండగా మాటతప్పలేను దయాళుమామా! చావుతప్ప, మరిదానికి ఏ—"

ఇక ఏమీ చెప్పలేక పోయింది విజయ. దయాళువు కూడా ఓదార్పుగా ఏమీ అనలేకపోయాడు. అతను మౌనంగా విజయ తలపై నిమురసాగెను.

పరేశుని తల్లి, తన కొడుకుతో— "మాకు పెండిలి అయింది" అని కబురుచేసింది.

ఆ మాటవిని దయాళుబాబు చాలావిచారపడ్డాడు. అతడు ఆమెను స్నాన—పానాదులనొనర్పుటకై బలవంతపెట్ట సాగెను.

వరేశుడు మరలవచ్చి—"మీ మూలాన ఎవరూ అన్నాలుకూడా తినలేదు అమ్మగారూ !

ఆమాట వినగానే విజయలేచి కూర్చుని. ఎవరివైపూ చూడకుండానే అచ్చటినుంచి వెళ్ళిపోయింది.

దయాళు—"నరేంద్రబాబూ మీరుకూడా యిప్పటివరకు భోజనం చెయ్యనేలేదా ?"

నరేంద్రుడు పరధ్యానలోవుండి ఏదో ఆలోచిస్తూ వున్నాడు. అందువల్ల "లేదండీ" అని జవాబిచ్చాడు.

"అయితే మాయింటికిరండి"

"పదండి" అని నరేంద్రుడు, దయాళునివెంట వెళ్ళాడు.

24

ఆరోజు సంధ్యాసమయాన జరుగనున్న వివాహోత్సవానికి సంబంధించిన ఆవశ్యక విషయాలనుగురించి తండ్రీ—కొడుకులు (రాస—విలాసులు) ముచ్చటించుకొని వెళ్ళిన తరువాత, విజవాయలేచి తన పుస్తకాలయములోనికి వచ్చింది. అచ్చటి దృశ్యాన్ని చూచేప్పటికే విజయకు ఏ ...రీతంగా ఆశ్చర్యం కలిగింది. దయాళుబాబు అచ్చటకి, విజయ వచ్చిన స...తే తెలుసుకొన జాలనంతటి తన్మయావస్థలో వుండెను. అతడు ఎప్పుడువచ్చాడో, ఎంతసేపటినుంచి యీ విధంగా కూర్చున్నాడోకూడా విజయకు తెలియదు. అతని ఆతన్మయావస్థను భంగపరచుటకు విజయకు యిష్టంకాకపోయింది; అందువల్ల ఆమె అచ్చటనుండి మెదలకుండా వెళ్ళిపోయింది. కాని ఒకగంట అయినతరువాత విజయ మరలవచ్చి చూచునప్పటికి కూడా అతడు అదేరీతిని ధ్యానావస్థలో వుండుటచూచి, వివశమై నెమ్మదిగా అతని ఎదుటకు వచ్చి నుంచొనెను.

విజయ కనిపించగానే దయాళుడు ఉలికిపడి— "నీకోసమే ఎదురు చూస్తూ కూచున్నాను బిడ్డా"

"అయితే, మీరు నన్ను పిలువకపోయారా ?

"మీరంతా ఏదో మాట్లాడుకుంటూవున్నందువల్ల, బాగుండదని వూరుకున్నాను. రేపు మధ్యాహ్నం నీవు మా యింటికి రావాలి. తప్ప కుండా వచ్చి తీరాలి. నీవు వచ్చేందుకు ఏదైనా అభ్యంతరం చెపుతావేమో నని, నేనే స్వయంగా వచ్చాను. రేపు. ఆ మిట్టమధ్యాహ్న సమయమున ఎండలో నేను రాలేను పల్లకీ, బోయీలనూ మాట్లాడి వుంచాను. వాళ్ళు వచ్చి తీసుకువస్తారు."

వృద్ధుని స్నేహపూర్ణమైన కరుణాజనకమగు మాటలను వినగానే విజయకు కన్నీరు నిండెను. ఆమె వెంటనే— "పోనీ. మీరు యింత శ్రమపడకుండా, వుత్తరంలో యీ సంగతి వ్రాసిపంపితే నేను కాదం టానా ! మీరు వృథాగా యింతదూరం కష్టపడి, ఎందుకు నడచివచ్చారు ?"

దయాళుడు లేచివచ్చి, విజయ చేతిని పుచ్చుకుని "మరిచిపోయేవు సుమా, మాట యిచ్చావు ! నీవు రాకపోతే, నే నా ఎండలో రావలసి వస్తుంది. రాకపోతే వదిలిపెట్టను."

"సరేలెండి."

కాని అతడింత బలవంతపెట్టుటను చూచి, విజయ లోలోపల ఆశ్చర్యపడ్డది, ఇదివరకు ఎన్నడూ దయాళుడు తనను పిలువకపోవుట ఒకటీ, సాయంత్రం భోజనాలకు పిలుచుటకు బదులు మధ్యాహ్నమే భోజ నములకు పిలుచుట రెండవదీ, వాగ్దానం తీసుకొని మరువవద్దని మాటి మాటికి చెప్పుటా— పల్లకి ఏర్పాటుచేయటం యీ నాలుగు కారణముల వల్లా, యిదేదో సామాన్యమైన పనికాదని విజయ తనలో తాను అను కున్నది. నేటి మధ్యాహ్నమువరకు యీ అకారణ ఆహ్వాన విషయమై దయాళునకు తలంపులేదు. ఆ పిమ్మట. ఆకస్మికంగా యీ తలంపు కలి గింది; దానికి తగిన ఏర్పాటులను కూడా వెంటనే చేశాడు.

విజయ తనలో తనకు కలిగిన సంశయమును కప్పి పుచ్చి, నవ్వుతూ— "ఇంత ఆకస్మికంగా ఆహ్వానించుటలో గల కారణాన్ని నేను తెలుసుకోవచ్చునా ?"

"కాదుబిడ్డా, కారణం యిప్పుడు చెప్పేందుకు వీలుకాదు. రేపు ఆ సమయాన తెలుస్తుంది."

"కారణం చెప్పకపోతే ఫరవాలేదుగాని, ఎవరెవరినీ ఆహ్వానించారో చెపుతారా ?"

"అందరినీ నీవు ఎరుగవు. వచ్చేవాళ్ళంతా యీ చుట్టు ప్రక్కల వున్న మిత్రులే. వారిలో నీవు ఎరిగిన వాళ్ళు యిద్దరే— ఒకరు రాస విహారి, రెండవవారు నరేంద్రబాబు."

దయాళుబాబు వెళ్ళిపోయిన తరువాత విజయ ఒంటరిగా కూర్చుని, యీ ఆహ్వానమునకు గల కారణమును ఆలోచించసాగింది. కాని, ఆలోచించిన కొలదీ, ఏదో అశుభ సంశయము కలుగుచుండుటవల్ల ఆమె మనస్సున సందేహము పెరుగుచునేవుండెను.

* * * *

మరునాడు రెండున్నరగంటలు అయినది; ఇంకనూ పల్లకిరాలేదు. వెళ్ళుటకు సిద్ధముగా కూర్చొనియున్న విజయకు అంతులేని ఆశ్చర్యము కలిగినది. కాని ఒకప్రక్కన మనశ్శాంతికూడా వున్నది. పరేశుడు తల్లిని కూడా వెంటతీసుకువెడదామని అనుకున్నది. ఆమె పీడెనిమిది పర్యాయములువచ్చి, ఆలశ్యమగుచుండుటచే ఏదైన అల్పాహారమును పుచ్చుకొనెదరాయని విజయ అడిగిపోయినదికూడా. దయాళుడు తనను పిలచిన సంగతి మరచిపోయాడా? — అనికూడ ఆమెకు ఒకమారు సంశయము కలినది. ఎవరినైనా దయాళునివద్దకు పంపి కబురు తెలుసుకొనుటకుకూడా మెకు యిష్టముకాలేదు. ఈవిధంగా సంశయములో పడివున్నసమయములో, పరేశుడు రొప్పుతూపరుగెత్తుకొనివచ్చి, పల్లకీవచ్చినదనిచెప్పెను.

విజయ బయలుదేరునప్పటికి మూడుఝాములవేళ అయింది. రాస

విహారి కూలీల గొడవలోపడివున్నాడు - అతనికి ఏమాత్రమూ తీరికలేకుం డెను. అయినప్పటికి. అతడు వెంటనే విజయ వెళ్ళుచున్న పల్లకి వద్దకు వచ్చి నవ్వుతూ—"దయాళుడికి ఇంత ఆకస్మికంగా యీ వాంఛ ఎందుకు కలిగిందో తెలియదు సాయంత్రంఅయాక నేనుకూడా వెళ్ళాలి. పనివత్తు డిలో చెప్పిపోయాడు. పల్లకీ పంపించుటలో ఆలస్యంఅయితే. నేను రావాలనని, ఆయనతో చెప్పు."

దయాళుని యింటిగుమ్మమునకు మామిడిఆకుల తోరణములు కట్టారు. అచ్చటచ్చట జలకలశములుకూడా వున్నాయి. ఇదిచూచేప్పటికే విజయకు ఆశ్చర్యం వేసింది. ఆమె ఇతని యింటిలో కాలిడగనే. గ్రామ మందలి పెద్దలితో మాట్లాడుచున్న దయాళుడు లేచివచ్చి. ఆమెను ఆదర పూర్వకముగ మేడపైకి తీసుకొనిపోయెను.

మేడ మెట్లను ఎక్కుతూ ఎక్కుతూ విజయ— "నాకు విపరీతంగా ఆకలి అయింది ; ఇదేనా మీ మధ్యాహ్న భోజనపు ఆహ్వానము ?"

"ఇవ్వాళ మీరిద్దరూ ఉపవాసం వుండాలి. పాపం. నరేంద్రుడ ప్రాణం లేని వానివలె పడుకొని వున్నాడు. కనీసం యీ ఒక్కరోజైన ఆ భట్టాచార్యులవారి ఆజ్ఞ ప్రకారం నడుచుకోవాలి ."

మేడపైన ఒక గదిలో. వివాహ ప్రయత్నాలను చూడగానే, వా గురించి తనకు సరిగా తెలియకపోయినప్పటికీ, విజయ హృద: కంపించింది. ఇదంతా ఏమిటి ? అని కూడా ఆమె అడుగలేకపోయి

దయాళ అతిసరళంగా— "సంధ్యానంతరము. లగ్నము ఇ నీ వివాహం జరుగుతుంది. అదృష్టవశాత్తూ. యివ్వాళ ముహూర్తం కుదిరింది. లగ్నం కుదురక పోయినప్పటికీ, ఇవ్వాళ యీ పెండ్లి తీరేదే. దేవునిదయవల్ల అన్నీ సమకూడినవి. అందుకనే. ! చే తుమే నవ్వి. యీ పెండ్లి లగ్నం యీ వివాహంకోసమే పంచాంగంలో వ్రాయబడివున్నది. అన్నాడు.

విజయ ముఖం పాలిపోయింది. ఆమె— "మీరు నా వివాహాన్ని హిందూమతాన్ని అనుసరించి చేస్తారా?" "హిందూ వివాహం, వివాహం కాదా? నీ పూర్వులు అంతా హిందువులే. వారి పెండ్లిండ్లు అన్నీ యీ పద్ధతి ప్రకారమే జరిగాయి. ఈ సాంప్రదాయాలన్నీ, తన సాంప్రదాయపు ఆవరణనుంచి బయటకు పోయేందుకు వీలులేకుండా వుంటాయి. నేను నిన్నరాత్రి అంతా దీనిని గురించే ఆలోచిస్తూ కూర్చున్నాను. ఎంతకీ సమాధానం దొరకలేదు; కాని నళిని ఒక్కక్షణంలో నాకీ ఉపాయాన్ని చెప్పింది. "మామయ్యా, విజయ తండ్రి ఆమెను, ఎవరికి యిచ్చాడో ఆయనకే విజయనిచ్చి పెండ్లి చెయ్యి. అలాకాకుండా బ్రహ్మ వివాహ మనే భ్రమలోపడి, ఒక అపాత్రుడుకిచ్చి పెండ్లిచేస్తే, గొప్ప అధర్మం చేసినవాడివి అవుతావు. మనస్సులు కలియుటే నిజమైన పెండ్లి; వివాహమంత్రాలు సంస్కృతంలో చదువనీ, మరేభాషలోనైనా చదువని పురోహితుడే చదువనీ. యింకెవరైనా చదువనీ—దీనివల్ల వచ్చేదీ—పోయేదీ ఏమీలేదు—"అన్నది.— ఇంత కఠిన సమస్య ఒక్కసారిగా తీరిపో యింది, అప్పుడు నాలో నేను — పరమేశ్వరా! నీకు తెలియనిదివేదీలేదు. నేను వీరి వివాహము ఏమతప్రకారము చేసినప్పటికీ, నీయెదుట దోషిని కాను! అని అనుకొని, నళినితో—"ఇంకొకసంగతివుంది నళినీ! విజయ ఒక మాటయిచ్చింది, వాళ్ళు ఆమాటను నమ్ముకు కూర్చున్నారు. భంగం ఎలాచేయగలుతాము?" అన్నాను. దానికి నళిని—"విజయ అంతరాత్మ దానికి అంగీకరించలేదని నీకు తెలుసు. అలాంటి ము వంతకంచేసి యిచ్చుట. లేక వాగ్దానంచేయుట ఏమంత మనసులో వున్నదానిని వదలి, నోటితో వున్నదానికే ప్రాధా న్యా?" అన్నది. దానికి నేను ఆశ్చర్యపోయి—"నీవు ఇదంతా నేర్చుకున్నావు!" అన్నాను. అందుకు బదులుగా నళిని—"నరేం నా కిదంతా నేర్పారు. వారు అనేకమారులు సత్యము యొక్క హృదయమనిన్నీ, నోరుకాదనిన్నీ చెప్పారు. అయినప్పటికీ, మనకు బదులు నోటికేప్రాధాన్యతనిచ్చి. అదే సత్యస్థానమని



వాదించువారు. సత్యమునందు తమకు గల ప్రేమవల్ల అలాచెప్పుటకే పిన్నీ. సత్యవాదిని అనే ధంభాన్ని ప్రేమించుటవల్ల అలా చెపుతున్నార తెలుసుకోవాలి" అన్నది. (కొంచెంసేపుఆగి, మరల విజయతో) నీకు నరేంద్రుడి సంగతి తెలియదూ!

అతడు నిన్ను ఎంతగా ప్రేమిస్తున్నాడో నీకు సరిగా తెలియదు. అసత్యభావాన్ని నీ నెత్తినరుద్ది, నిన్ను పెండ్లి చేసుకొనేందుకు ఏ విధంగానూ ఒప్పుకొనే వాడుకాదు. ఒక్కసారి అతడి చేష్టలను మొదటినుండి చివరవరకూ ఆలోచించి చూడు విజయా.''

విజయ ఏమీ అనలేదు. మెదలకుండా తలవంచుకుని కొయ్యబొమ్మ వలె కూర్చున్నది.

* * * *

నళిని, లోపల ఏవోపనులు చేసుకుంటూ వున్నది. విజయ వచ్చిన సంగతి తెలియగానే పరుగెత్తికొనివచ్చి, ఆమెను కౌగిలించుకున్న ఆమె విజయతో రహస్యంగా— "నిన్ను అలంకరించేభారం, నరేంద్ర బాబు నాకు ఒప్పగించాడు, పద. "అని చెప్పి, విజయను ఒక విధంగా బలవంతంగానే తీసుకువెళ్ళింది నళిని.

రెండు గంటల తరువాత, విజయను అలంకరించి నళిని, విజయ వధువు కూర్చునే ఆసనం మీద కూర్చోపెట్టింది. ఎదురువున్న కిటికీ గానే దక్షిణపుగాలి, ఆకాశపు వెన్నెలా— రెండూ ఒక్కసారి యొక్క మరణించిన తల్లి దండ్రులు ఆమెను ఆశీర్వదించు యున్నటుల, సిగ్గుచే ఎఱ్ఱబారిన విజయ ముఖముపై వచ్చి పడి

కన్యాదానం చేసేందుకు వచ్చి కూర్చున్న ఆయన, విజయ వివచిన మేనత్త అవుతుందట. కానే భట్టాచార్య పండితులు మంత్రములు చదువబోవు సమయమున రెండు మూడు పూర్వము, తన వంశపు పూర్వీకులే, యీ జమీందారు సముఃపురోహితులుగా వుండెడివారని చెప్పాను.

దయ

పెండ్లి కార్యం అంతా పూర్తి అయింది. వధూవరులు పీటలమీద
...లిన సమయము రాసబిహారి పెండ్లి మంటపములో ప్రవేశించెను.
దయాళు లేచి నుంచుని, గౌరవపూర్వకముగ అతనిని అభ్యర్థించి
న్నారా. రమ్ము ఏవిఘ్నమూ లేకుండా శుభకార్యము జరిగింది. నేటి
...జ మనసున ఏవిధమైన మాలిన్యమూ లేకుండా, వీరిని ఆశీర్వదించు."

రాసబిహారి కొంతసేపటివరకు స్తబ్ధభావముతో నుంచుని, అపిహృతి
హాస్యరముతో — "వనమాలి కూతురు వివాహాన్ని, చివరకు హిందూ
...ప్రకారమే చేశావా దయాళుబాబూ? నాకు కొంచెం చెప్పినట్లయితే,
...లా చేయవలసి వచ్చేదికాదు; దయాళుడు తడబడాయించి — "వివాహ
...వీ ఒక్కడే."

రాసబిహారి కఠోరస్వరముతో — "ఎప్పుడూకాదు, తన తండ్రిగారి
గ్రామంనుంచి వెళ్ళగొట్టబడుతుండనీ, అందువల్లవచ్చే దుఃఖాన్ని అనమా
... బ్రతికివున్నంతకాలమూ అనుభవించవలసి వస్తుందనీ, వనమాలి
కూతురు ఆలోచించుకోలేదా?"

నళిని ప్రక్కనేనుంచుని వున్నది. ఆమె — "ఆమె వారి తండ్రి
ఆజ్ఞను నెరవేర్చింది — ఆ ఆజ్ఞను ఏరీతిని పాలించాలో: అనే ఆలో
...చించుటకు ఆమెకు అవకాశంలేకపోయింది. వనమాలి కోరిక ...
...గా తెలుసు. అందుకు భిన్నంగా ఏమి కరుగనేయగదా?"

...రాసబిహారి అగమ్యాళీపిల్లతో
...వును, అనిచెప్పి. వెళ్ళితే
...టినుంచి యిలాగే వెళ్ళి
నేను నూమయ్యనోచె
...పించాను." అన్న
...హారి. ...
...తో ఒకమాడు న



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA119B178
పుస్తకం పేరు	విజయ
తారీఖు	28/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	225
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	4
లేని పేజీలు	185,186
తయారు చేసినది	Rehana
పేజీలు విడదీసినది	Rehana
స్కాన్ చేసినది	Susmitha
పరీక్ష చేసినది	KASIMBI
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good